



THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Sixtieth day of the First Session of
The Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 22nd September, 1967.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

EXTENSION OF MILK SUPPLY SCHEME TO GUNTUR

931—

*1484-(Q) Q.— Sri Vavilala Gopalakrishniah (Sattenapalli):— Will the hon. Minister for Agriculture be pleased to state:

whether the Government consider to extend the supply of milk to Guntur town under the Integrated Milk Supply Project ?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy):— Yes, Sir.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎప్పటికుంది అండీ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :— Milk Plant final stages కి వచ్చింది. అది బహుశా ఈ సంవత్సరం ఆఖరు లోపల commission చేయవచ్చును. అది Commission చేసిన తర్వాత, గుంటూరులో మనకి పాల కొరత బాగుగుతుంది. కాని in the present గుంటూరులో Co-operative Banks మీద ఒక Unit ఉంది. దానికి మంచి Directors, కాగా నేనే కొన్ని ఉన్నాయి. 24 వ తారీఖున నేను గుంటూరు పోతున్నాను. అప్పుడు మీ ఎమ్మెల్యేలు అందరిని కలుసుకొని, అక్కడి పరిస్థితులుకూడా తెలుసుకుని ఏర్పాటు చేస్తాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎన్నో సంవత్సరాల నుంచి Milk Plant ఇచ్చారు. దాని capacity లో 5 వ వంతు వాడుకోవటంలేదు. మొత్తం operators అన్నీ సరఫరా చేస్తున్నారు.

గనుక దానిని intensify చేసి, దాని capacity అంతా వాడుకోకపోతే, నష్టపడి పోతాం అని ప్రభుత్వం గుర్తించిందా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :— ఇప్పుడు కొన్ని centres నుంచి పాలు సేకరించి వాటిని విజయవాడ, హైదరాబాదులకు పంపుతున్నాం. అక్కడికే పాలు చాలటంలేదు. అక్కడి పాలు ఏమీ పాడయిపోవడంలేదు ఇంకా ఎక్కువ వస్తే అక్కడ పెద్ద Milk Plant ఉంది. దానిని ఉపయోగించడానికి దాని Construction ఇంకా పూర్తికాలేదు.

(శ్రీ) ఎస్. వేమయ్య (సర్వేపల్లి):—అధ్యక్షా! గవర్న్ మెంటు హాస్పిటల్సులో కనీసం వేయిమంది Patients ఉంటున్నారు. అక్కడ T. B. Hospital ఉంది. Govt. General Hospital ఉంది. నేను స్వయంగా చూచిన విషయం. దానికి పర్మాటు చేయకపోతే చాలా కష్టం కనుక దానికి priority ఇచ్చి మంగళగిరి Sanatorium కి, General Hospital కి పెంటనే తగు సదుపాయాలు చేస్తారా? అని అడుగుతున్నాను.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :— ఇదివరకే Lam Farm నుంచి ఇచ్చాం. ఇప్పుడు ఆ Lam Farm University కి పోయింది గనుక ఆ milk distribution ఇప్పుడు ఎట్లా జరుగుతోందో నాకు తెలియదు. నేను ఎల్లుండి పోతున్నాను అప్పుడు పూర్తిగా విచారిస్తాను.

STATE TRADING IN FOODGRAINS BY F. C. OF INDIA

932— *2696 Q. Sri Ch. Rajeswara Rao (Sircilla):- Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) Whether it is a fact that our State Government have requested the Food Corporation of India to handle the State trading in food grains and other articles essential for daily comsumption;

(b) if so, what happened to such a request; and

(c) what are the steps proposed by the State Government to implement this policy expeditiously and effectively to arrest the anarchy in the prices for such goods?

The Minister for Revenue (Sri V. B. Raju):- (a) It has been decided that a scheme for purchase of chillies, tamarind, millets and other important non-controlled food-stuffs should be proceeded with and the Food Corporation of India should be asked to purchase the stocks of these articles in the open market. The Food Corporation of India has been addressed in this matter.

(b) and (c) It has been decided to afford facility to the Food Corporation of India by way of right of pre-emption to purchase the essential foodstuffs in the regulated markets in the State. It has also been proposed to address the Government of India for appointment of a joint board of management for the operations of the Food Corporation of India in the State.

(శ్రీ) పి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా ! Food Corporation of India వారిని ఈ పద్ధతిలో ఈ విధంగా చేయటం అవసరమని కోరటం జరిగింది ని

కలవిచ్చారు. తర్వాత State ప్రభుత్వంకూడా ఒక Board of Management ని ఏర్పాటుచేయాలని చెప్పటం జరిగిందని అన్నారు. ఈ విషయాలు సరదు బోర్డు గురించి సమాధానంరాలేదు. Food Corporation of India వారి సమాధానం రాలేదు. Food Corporation of India వారి సమాధానం ఏమిటి? ఈ విషయం ఏమి అయినా నిర్ణయం అయిందా లేక ఇవన్నీ ఊహాలేనా?

(శ్రీ) వి. బి. రాజు:— Control లేని ఆహార వస్తువులు కొనేవిషయంలో వారుకూడా ఒప్పుకొన్నారు. మూడు రోజుల క్రిందట Managing Directors అంతా ఇచ్చటకు వచ్చినప్పుడు, చర్చలు జరిగినతర్వాత, ఈ Season లో వచ్చ పెసలు కొనటం మొదలుపెట్టాలనుకొన్నాం. అదేవిధంగా విశాఖపట్టణంలో, Tribal Corporation వారిదగ్గరనుంచి, అక్కడ చింతపండు ఎక్కువగా దొరుకుతుందికాబట్టి దానిని జమచేయాలని అనుకొంటున్నాం. Market వి కూడా సరిగ్గా చూచుకొని, ఈ వస్తువులన్నీ సేకరించడానికి కార్యక్రమం అంతా పూర్తి అయింది. వారు కార్యక్రమానికి ఉద్యుక్తులైవారు. తర్వాత Board of Management విషయంలో నేను ఢిల్లీ వెళ్లి Food Corporation వారితో మాట్లాడినాను. On principle, they have agreed. కాని వారి దగ్గరనుంచి వ్రాతపూర్వకంగా ఏమీరాలేదు.

(శ్రీ) జి. శివయ్య (పుట్టూరు) :— రాష్ట్రంలో ధాన్యం procure చేసి, ఇతరులకు పంపుతున్నాం. ఎక్కువగా procure చేయటంకాదు, ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు పంపటంలేదని ఒక ఆపవాదు మనమీద ఉంది. ఈ సందర్భంలో ఇతర రాష్ట్రాలకోసం ధాన్యం procure చేయడానికి Food Corporation మనకు ముందుగా డబ్బు ఇస్తోందా? ముందుగా డబ్బు ఇస్తేనే procure చేయడానికి వీలవుతుందని ప్రభుత్వం వారికి చెప్పిందా?

(శ్రీ) వి. బి. రాజు :— అధ్యక్షా ధాన్యం procurement విషయమై సమాధానం చెబుతాను. దాని విషయంలోకూడా, రేపు శాసనసభ ముఖ్యులతో ప్రభుత్వం చర్చించబోతున్నది. ముఖ్యంగా ఆహార వస్తువులు ఏవి అయితే ఉన్నాయో, control లేదో, వాటిని Corporation procure చేస్తోంది. ధాన్యం విషయంలోనే డే చెబుతాను.

(శ్రీ) ఆర్. మహానంద (దర్శి) :— Control లేని వస్తువులు, Food Corporation ద్వారా సేకరించాలంటే మంచిదే. Control ఉన్న వస్తువులనే Food Corporation వాళ్లు సేకరిస్తూ ఉంటే క్వింటాలుకు 10 రూపాయలు ఎక్కువ పడుతోంది. దీనిని గవర్నమెంటువారుకూడా ఒప్పుకొంటున్నారు. దానివల్ల consumer దెబ్బతింటున్నాడు. వీటి విషయంలో market కంటె ఈ ధరలు ఎక్కువ కాకుండా చేయడానికి ప్రభుత్వం ఏమి అయినా ప్రయత్నం చేస్తోందా? చేస్తే అటువంటి పర్యాట్లు ఏమిటి?

(శ్రీ) వి. బి. రాజు :— Control వస్తువులు ఏవి అయితే Food Corporation సేకరిస్తోందో, వాటిమీద over head ఖర్చులవల్ల కొంచెం ఎక్కువ అవుతోంది. అదికూడా 10 రూపాయలవరకు మాత్రమే ఉంటే [illegible]

కంట్రోల్ రేటుకన్నా నూటికి నూరుపాళ్ళు ఎక్కువ ఉంది. అట్లాగే control లేని వస్తువులతో పోల్చిచూచినట్లయితే, 200%, 300% కూడా ఎక్కువ ఉంది. అందువల్ల Food Corporation సేకరించటంవల్ల, Food Corporation issue price వల్ల ఎక్కువ లాభం సంపాదిస్తున్నది, అన్నది పొరపాటు. దుబారాఖర్చు చాలావరకు తగ్గించాము. అదీగాక Joint Board of Management ఉండడంవల్ల ఈ ఇబ్బందులన్నీ తొలగిపోతాయి.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) :—అధ్యక్షా. ఇప్పుడు ఈ Controlలేని వస్తువులు సేకరించి, తిరిగి వాటిని అమ్మించడానికి కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్, citiesలోనే గాక, జిల్లా headquarters లోను, మిగితా అన్ని towns లోను ఆలాంటి వస్తువులను అమ్మించడానికి ఏర్పాట్లు చేస్తారా!

(శ్రీ వి. బి. రాజు :—ప్రస్తుతము, ఇది experimental stage అనుకొండి. ఎక్కడైతే density of population ఎక్కువగా ఉన్నదో, ఎక్కడైతే కొనే శక్తి ఉండి ధరలు పెరుగుతున్నాయో ముందు ఆ ప్రాంతాలలో మొదలు పెడతారు. తరువాత వీలును చూచి ఎక్కడెక్కడ దానిని విస్తరింప చేయవలెననేది ఆలోచించబడుతుంది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఏ ప్రాంతాలైనా select చేసుకొన్నడా గవర్నమెంటు?

(శ్రీ వి. బి. రాజు :—అదేమి లేదండి.

(శ్రీ కె. సి. శ్రీతంగయ్య (సింగనమాల) :—ఏ ప్రభుత్వము పప్పు ధాన్యాలకు Control తేదని అన్నారు. మరి శనగ బేడలకు ఈ దినము పట్టుకొంటున్నారు. Court లో కేసులు పెడుతున్నారు మరి, దానికి control ఉన్నదా లేదా అని అడుగుతున్నాను.

(శ్రీ వి. బి. రాజు :—లేదండి. State లోపల అటువంటి ఆటంకము ఏమీ లేదు. అదిగాక శనగలు బయట నుంచి తెప్పించి ఇక్కడ పంపకం చేయడం జరుగుతున్నది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు వారు అన్నట్లు నష్టము వస్తున్నదని ఎక్కువ ధరలు చేస్తున్నారని అనడం లేదు. ఎక్కువ ధర మాత్రం ఉంటున్నది. ఎందువల్లనంటె మన over-head charges అన్నికూడా చాలా high level లో American లెక్కలలోనో, ఇంకెక్కడి లెక్కలలోనో వేసి ఆ అధికారులకు మన జీతాల కంటె ఎక్కువ ఇచ్చి, T. A. మనకంటె double ఇచ్చి, ఇవన్నీ చేసి, మోయలేనంతబరువు అవుతూన్నది. అందువల్ల అది మీరే మైనా అరికడతామంటె అవి, ఆ వంతవమైన విషయం. ఆ విషయం ఆలోచిస్తారా?

(శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఈ విషయంలో ఒక sitting కాదు. నేను ఆ శాఖను తీసుకొనిన తర్వాత 6 సార్లు కూర్చోడం జరిగింది. ఎప్పటికప్పుడు అవి తగ్గించటానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈ మధ్య కూడా కొంత ఇది తగ్గించి తామనుకొండి. ప్రభుత్వము వ్యవహరించిన, ఎవరూ వ్యవహరించినా, ఇంత

కంటె తగ్గించేడానికి అవకాశం లేదు అన్నట్లుగా నా భావన, గోపాలకృష్ణయ్య గారు దుబారా ఖర్చులు అని చెప్పారు. ఈ రాష్ట్రములో Food Corporation చేసేటటువంటి కార్యక్రమలలో, ఆటువంటి దుబారా లేదు ఇంకా ఉన్నట్లయితే, దానిని తగ్గించడానికి ప్రతినిత్యము ఆలోచిస్తున్నాము.

(శ్రీ ఎన్. వేమయ్య :—ఈ over - head charges లోనె State Government అట్లా, Food Corporation ఇట్లా ఒకేకోట business చేస్తే. Food Corporation వల్ల consumer మీద చాలా ఎక్కువ పడుతున్నా అందుచేత State Government ఉద్యోగస్తులే నేకరించి distribute చేసిన కోట చాలా తక్కువగా ఉన్నట్లు మనకు కన్పడుతుంది. ఈ desparity లేకుండా consumer కు తగిలేటటు వంటి దెబ్బను తొలగించేడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నదని అంటున్నారు. కాని మనము experimental గా చూచి దానివి పూర్తిగా State Government నేకరించి దీనికి Food Corporationకు తేడా లేకుండా చేసేదానికి ఎంత కాలము పడుతుంది ?

(శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఇది ఒక వ్యాపార సరళి. అందులో కేంద్ర ప్రభుత్వం యాజమాన్యం క్రింద జరుగుతున్నది గనుక వారి scales of pay వారందరు కూడా ఇస్తూ వచ్చారు. మన రాష్ట్ర ఉద్యోగుల నుంచి తీసుకొన్నప్పుడు deputation allowance ఉంటుంది, అంతకంటె ఎక్కువగా ఉండదు. కనుక ఇంకా over - head charges తగ్గించే విషయంలో I am prepared to actually share the information with the members of this House-sit with them and discuss if there is any possibility for further reduction. I am actually prepared to place the facts before the House.

(శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—అధ్యక్షా, ఇప్పుడు రైతుల దగ్గర నుంచి Revenue Department, మిల్లర్లు తీసుకొంటున్నారు. మళ్లీ Food Corporation ఎందుకండి ? Charges ఎక్కువ అయిపోతున్నాయికదా ? ఈ retail shops కు direct గా ఇక్కడి నుంచి పోయేటట్లు మీరు ఏర్పాట్లు చేస్తే ఈ ఖర్చులు తగ్గేదానికి అవకాశం ఉంటుంది కదా !

(శ్రీ వి. వి. రాజు :—ఒక చిన్న retail shop గాని, ration shop గాని కొన్ని వేలు ఉన్నాయి. ప్రతి మిల్లరు దగ్గర నుంచి, ఎక్కడో, East Godavri నుంచో West Godavari నుంచో ఇంకొక చోట నుంచో రావాలన్నా చాలా కష్టము-పైన కానివ్వండి. wholesale agency Food Corporption గనుక private dealer గాని, Government గాని, wholesale agency ఒకటి అవసరము. అదిలేకపోతే చాలా కష్టము.

(శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :— ఈ non-controlled commodities అంటున్నారే, వీటిని Food Corporation ద్వారానే వ్యాపారం చేయాలనే కొమిటీ ఏమైనా చేస్తున్నారా లేకపోతే private parties కూడా అంచె, వారు purchase చేసుకోవచ్చా ?

(శ్రీ వి. వి. రాజు :—నిజంగా ఏమీలేదండి. Law ఏమీలేదండి. Free market లో purchase చేయవచ్చు, private dealers చేయవచ్చు, Co-opera-

tive చేయవచ్చు, Food Corporation చేయివచ్చు, ఈ మూడు వ్యవస్థల ద్వారా ఈ సామాను సేకరించి black market జరగకుండా, ఏదైన market లో ధర పెరిగినపుడు వెంటనే market లో ఈ వస్తువులు ప్రవేశ పెట్టి black marketను అరికట్టుతారు.

(శ్రీ) సి. సిచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడు ప్రభుత్వములోనె Co-operative శాఖను కూడా మనము అభివృద్ధి చేస్తున్నాము, మళ్లీ Food Corporation of India అనేది ఒకటి ఉన్నది. ఈ విధంగా ఏర్పాటు చేసేదానికంటె, దానివల్ల వచ్చే సాధక బాధకాలు తేక over head charges తగ్గించుకోడానికి Co-operative section ను ప్రొత్సహించి వారిద్వారానే మన State కు ఇక్కడనే కొని ఇక్కడే అమ్మించే విధానాన్ని ప్రధానంగా ప్రభుత్వము ఎందుకు చేబట్టకూడదు ?

(శ్రీ) వి. వి. రాజు :—ఇప్పుడు Co-operative వ్యవస్థ. ద్వారా జరుగుతున్నది. ఇప్పుడు Super Market organisation ఒకటి ఉన్నది అనుకొండి, Consumer Co-operative అని ప్రతిజిల్లాకు ఒక Co-operative వ్యవస్థ ఏర్పాటు అయి జరుగుతున్నది, కాని ఈ అవసరాలకు, ఈ supply కి ఈ రెండిటికీ చాలా తారతమ్యం ఉన్నది తరువాత Co-operative దగ్గర ఇంత capital కూడా లేదు రెండవది, వాళ్ల దగ్గర godown place లేకపోతే, organisation State మొత్తం చేసేటటువంటి శక్తి లేదు. Co-operative వ్యవస్థకు ఎంత శక్తి ఉన్నదో ఆ శక్తిని పూర్తిగా వినియోగించేదానికి ప్రయత్నం చేస్తున్నది. Food Corporation దగ్గర capital ఉన్నది. State Government దగ్గర ways and means position బాగలేకపోవడం వల్ల capital దొరకడంలేదు.

MISAPPROPRIATION CASE AGAINST SARPANCH OF MULUG

933–

*1490 - (Z) Q.–Sarvasri T. Purushothama Rao (Wardhannapet), Santosh Chakravarthy (Mulug), and D. Satyanarayana (Chevella):—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that a case of misappropriation is pending against Sri Pitchireddy, ex-Sarpanch of Mulug, Warangal district;

(b) if so, since how long it is pending; and

(c) what are the reasons for not taking action ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy):– (a) Yes, Sir,

(b) & (c) Since 1961. Action was isitiated even in 1961 by issuing a show cause notice to Sri Pitchi Reddy, to make good Rs. 1846–57 P. fixed as his personal liability. Detailed enquiry was started and as a result of audit accounts for 1963–64 and 1964–65 by Local Fund Audit Department, huge amounts are held under audit objections. Further action is being pursued on the audit reports. Steps are also being taken to get the accounts audited from 1954–55 to 1961–62 by the Local Fund Audit Department.

(a) అవును

(b) & (c)):—1961 లోనే show cause notice పిచ్చిరెడ్డికి ఇవ్వడం అయింది. ఆయన personal liability 1843-55 రూపాయలుఇవ్వవలసియుంటుంది Detailed enquiry, తరువాత 63-64,64-65 సంవత్సరంలో local fund audit చేయడం అయింది. Huge amounts పెద్ద మొత్తాలు audit objections క్రింద ఉంచడం అయింది. ఇంక ముందు action peruse చేస్తున్నారని మనవి చేస్తున్నాను. తరువాత 1954-55 నుంచి 61-62 వరకు Local Fund Audit department చేత audit చేయడానికి కూడా steps తీసుకోబడుతున్నాయి.

(శ్రీ) టి. పురుషోత్తమరావు:—Total misappropriation amount ఎంత అంటున్నాను.

(శ్రీ) టి. రామస్వామి:—Misappropriation కాదండి. Surcharged amount అంటే, 4, 911 రూపాయలు, అందులో ఈయన మొత్తము 1857 రూపాయలు అని.

(శ్రీ) టి. పురుషోత్తమరావు:— 1961 లో Misappropriation క్రింద show cause notice ఇచ్చామన్నారు. అయితే తిరిగి local cess audit అంటున్నాకు clear అర్థం కావడంలేదు. రెండవది 1961 misappropriation అయినప్పటినుంచి ఇప్పటివరకు stages of action ఏమిటి ? ఇప్పటివరకు action ఏమీ తీసుకోలేదుకదా ! మరి కేవలం Fund Local Audit అంటున్నారు.

(శ్రీ) టి. రామస్వామి:—1961 సంవత్సరంలో కలెక్టరు పిచ్చిరెడ్డిగారికి "మీ మీద ఎందుకు ఈ surcharge చేయకూడదు" అని notice ఇచ్చారు. ఆయన దానికి సమాధానము వ్రాసూ "నాకు personal hearing కావాలి" అని అడిగారు తరువాత వెనువెంటనే relevant information inspecting officer యొక్క report కూడా వాకు supply చేయాలని అంటూ ఆయనకు అనుమానం వచ్చింది. ఇది confidential document గదా. అతనికి supply చేయవచ్చా లేదా అని అయినప్పటికి కూడా, ఆయన దాంట్లో ఉండేటటువంటి ముఖ్యమైన విషయాలు ఆయనకు తెలియపరచి దానికి సమాధానము చెప్పాలని అన్నారు. ఆ personal hearing లో తేలింది ఏమిటంటే పిచ్చిరెడ్డివన్నీ కూడా పరిగా కొంతలు ఆవీ వేయలేదు. దానికి మళ్ళీ మీరువిచారణ చేయవలసి యుంటుంది. అంటూ కలెక్టరుగారి కూడా ఆనుమానమువచ్చి D. P. O. ను Executive Engineer ను Assistant Engineer ను B.D.Oనుenquiry చేసిమళ్ళీreportపంపించమనిఅడిగారు. అంతటితో ఈ పిచ్చిరెడ్డిగారు disqualify అయ్యారని ఒక దావా వేయడంవల్ల ఈ పుస్తకాలన్నీ ఆ దావాలో దాఖలుచేయడం జరిగింది. అందుచేత ఆదావాలో నుండి విడుదల చేసేటప్పటికి April 1966 అయింది. అందుచేత ఈ దావాలో ఇంకవల్ల విచారణ కాలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వేమయ్య :— మంత్రిగారు సమాధానము చదువుతూ Misappropriation క్రింద local fund audit లో huge amount తీసుకున్నారు

చెప్పారు. Huge amounts అంటే ఎంతో, అది అస్పష్టంగా ఉన్నది. మరి ఎంత మొత్తమండీ.

మిస్టర్ స్పీకర్:—1961 ముందుకూడా, అంటే 54 నుంచి 61 వరకు అతను ఏదో కొన్ని irregularities ఉన్నాయని చెప్పిన విషయంలో audit చేస్తే కొన్ని బయటికి వచ్చినాయి. ఆ విషయాన్ని గురించి కూడా చర్య తీసుకొంటున్నామని అన్నారు.

(శ్రీ ఎస్. వేమయ్య:—Huge amount అనేది అస్పష్టంగా ఉన్నవి. మరి దీర్ఘకాలం అయిందికదా ! ఆయనకు showcause ఇచ్చి, personal hearing ఇచ్చిన తరువాత immediate గా surcharge క్రింద తేలిన మొత్తము అయినా వసూలు చేయకపోడానికి ఏదైనా ఇబ్బంది వస్తున్నదా.

(శ్రీ టి. రామస్వామి:—ఆ మొత్తము ఏదో తేలితే వసూలు చేస్తాము. అది ఇంకా తేలలేదండి. తరువాత వారు చెప్పిన huge amounts 63—64, 64—65 లో నండి. అది కూడా audit objection అంటే దానికి సమాధానము చెప్పాలంటే అప్పుడు surcharge notice issue చేయాలి !

(శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, రూ. 1,800 లకు సర్‌చార్జి క్రింద అయిన బాధ్యుడు అన్నారు. ఈ సర్‌చార్జి సర్టిఫికేట్సు యిచ్చిన తరువాత ఆయనకు నోటీసు యిచ్చిన తరువాత రెండు మాసాలలోపల జవాబు చెప్పుకోవాలి. లేకపోతే తరువాత రెవిన్యూ రికవరీ ఆక్టుక్రింద కలెక్టరు వసూలు చేయాలని ఉన్నది. కాని మళ్ళీ యిది అడిట్‌కు పంపాలని, జిల్లా పంచాయితీ ఆఫీసరు విచారించాలని అంటే—దానికీ దీనికీ సంబంధం ఏమిటి ? సర్‌చార్జి మొత్తం ముందు వసూలుచేయాలి. కాని దానికి pending లో పెట్టి దీనిని తిరగతోడటానికి కారణం ఏమిటి ?

(శ్రీ టి. రామస్వామి:— పెండింగ్‌లో పెట్టలేదు—రూ. 1,800 చిల్లర యివ్వాలని inspecting Officer report చేశారు. దానిమీద Collector show cause notice యిచ్చారు—ఎందుకు వసూలుచేయకూడదని. దీనిపైన నేను చెప్పవలసి వచ్చింది.

(శ్రీ ఆర్. మహానంద:— రెవిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం వసూలు చేయాలి. Appeal చేసుకుంటే waive చేయడానికి గవర్నమెంటుకు అధికారం ఉన్నదిగాని Collector interfernce కు చట్టములో అధికారం లేదు.

Mr. Speaker:— The Collector is taking necessary steps for the recovery of that amount, as to why that amount should not be recovered. The question came up whether he was disqualified from holding office and the concerned books were marked as exhibits in the court". 1966 లో పరిష్కారం అయింది గనుక again we are pursuing the matter అన్నారు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, దీనికి సిల్వర్ కోటింగో, గోల్డెన్ కోటింగో వేశారు. కలెక్టరు అయనమీద misappropriation charges పెట్టారు—తరువాత అయన influence ఉపయోగించి మళ్ళీ ఆలో

చించ మన్నారు. కాగితాలు చూపించమన్నారు, అప్పుడు డా. లక్ష్మీ నరసయ్యగారు మంత్రిగా ఉన్నారు. Serious action తీసుకొంటామని చెప్పారు. ఇప్పుడు యింకా action తీసుకొంటున్నామంటే యింకొక మంత్రి రావాలా ? ఇప్పుడు యిద్దరు మంత్రులయినారు ? Misappropriation prove అయినది. Last Assembly (3rd Assembly లో) యిది వచ్చింది—వాలుగు సార్లు—అప్పుడు మంత్రి లక్ష్మీనరసయ్యగారు అన్నారు. మొత్తం గవర్నమెంటుకు వప్పచెప్పుతున్నాము—Criminal charges పెట్టుతున్నామని చెప్పారు. ఇప్పుడు, irregular అయినది కనుక డబ్బు వసూలు చేస్తామంటున్నారు. Why is he protected ? పాత కాగితాలు చూపించమనండి. దీనికి సంబంధించి ప్రశ్నలు ఉన్నవి. Assurance కూడ ఉన్నది.

శ్రీ టి. రామస్వామి:— కలెక్టరు రిపోర్టుమంచి చదువుతాను—It is evident from the foregoing that the liability of the ex-President Pitchi Reddy even in the light of the report of the Inspecting Officer is only Rs. 1849-57 and the allegations that huge misappropriations have been brought to light by the Inspecting Officer are, therefore, not correct.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— దానికన్న ముందువచ్చిన కలెక్టరు రిపోర్టు చూడండి. కలెక్టర్ను మారినప్పుడూ, మంత్రులు మారినప్పుడూ, వర్ధతులు మారిపోతున్నాయి.

Mr. Speaker:— On what date did the Collector send that report ?

Sri T. Ramaswamy:— On 28-4-1966, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అంతకుముందు కలెక్టరుగారు యిచ్చిన రిపోర్టు ఉంది. కలెక్టర్ను మారిపోతున్నారు. ఇక్కడ యిది మూడు సార్లు వచ్చిన తరువాత క్రిమినల్ యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. అప్పుడు లక్ష్మీనరసయ్యగారు మంత్రిగా ఉండి చెప్పారు. There were four questions. Continuously this question is coming. It has come last time when Sri Lakshmi Narasaiah was the Minister.

Mr. Speaker :— Perhaps on the strength of assurance given by Sri Lakshminarasiah, the Collector was asked to enquire into the matter and send a report. He sent a report in April 1966 saying that the allegations of misappropriation are not correct calling upon him to show cause why some amount should not be recovered. Then the accounts were audited. The D.P.O. was deputed to go and audit the accounts and to see whether he was qualified to hold the office. The matter was in the court and all the concerned books and records were marked as exhibits in the court. That case was disposed of only in the year 1966.

Sri T. Ramaswamy :—Yes, 1966 April.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇట్లాగే చాలా కేసులు వస్తున్నాయి. protect చేసి time bar అయిన తరువాత రీమి చేస్తామనే పద్ధతిలో ఉన్నారు.

(శ్రీ) టి. రామస్వామి:—Time bar question లేదు. Enquiry అయిన తరువాత action తీసుకొంటాము. The Zilla Parishad Executive Engineer, the D. P. O. and some other Officers are deputed to enqueir into the matter.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—అదీ జరిగిన కథ. అంతకు ముందు misappropriation charges ఉంటే cover up చేయడానికి ఆఫీసర్సు అందరినీ మళ్లీ పంపారు.

మిస్టర్ స్పీకర్:— Previous report of the Collector ఏమిటి ?

Sri T. Ramaswamy :—Previous report of the Collector is not with me, Sir.

(శ్రీ) టి. పురుషోత్తమరావు:— 6 సంవత్సరాలు ఆ file ఆపితే న్యాయం జరగడానికి అవకాశం ఎక్కడ ఉన్నది ?

మిస్టర్ స్పీకర్:— 1961 లో అసలు ఆ point arise ఆయినది.

T. Purushotham Rao:— Previous records are not available, and only basing on the latest report of the Collctor, he is sayin. gHow can we depend upon it, Sir.

Sri T. Ramaswamy:— I am giving out what all has happened before also. నేను చెప్పడం లేదనే క్వశ్చనేలేదు. మొట్టమొదట నుంచి జరిగిన విషయం చెప్పాను. కలెక్టరు రిపోర్టులో అన్నీ ఉన్నవి. తమకు అన్నీ మనవి చేశాను.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:— Misappropriation కాదు, irregular గా ఆ amount వారివద్ద ఉన్నట్లు, కలెక్టరు show cause notice యిచ్చారన్నారు. 64 లో పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ఈ amount due ఉంటే disqualification క్రింద వస్తుంది కదా? తరువాత సమితి ప్రెసిడెంటు ఎట్లా అయ్యాడు? ఎన్నిక కావడానికి ఉద్దేశించేగదా? అవన్నీ అట్లా పెట్టింది? దానికి మంత్రిగారు ఏమి చెబుతారు ?

(శ్రీ) టి. రామస్వామి:—ఇది అవునా, కాదా, అనేకదా dispute లో ఉన్నది. కలెక్టరుగారు వారందరినీ enquiry చేయమన్నారు. D. P. O., Executive Engineer, Assistant Engineer, B. D. O. ను ఎంక్వైరీ చేసి దాని ని తేల్చమన్నారు. అప్పటి వరకు, there was nothing defintie.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:— Notice యిచ్చినప్పుడు బాకీయే కదా! dispute ఎట్లా అవుతుంది ? కాదని ఋజువు చేసేదాకా బాకీ క్రిందకే వస్తుంది. కదా ?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— అది dispute లోకి వచ్చింది. పైవారి interference వల్ల వచ్చింది. తమకు కావాలంటే యీ క్వశ్చన్సు పాతవన్నీ తీసి జవాబులు మాస్తే దాని కథ అంతా బయటపడుతుంది. అదంతా అసెంబ్లీలో వచ్చింది.

Mr. Speaker :—The matter was brought to light in the year 1961. What is the immediate action taken by the Collector ?

Sri T. Ramasmamy :—The Collector has issued a notice to him why this amount should not be recovered from him.

Mr. Speaker :—Yes. Then ?

Sri T. Ramaswamy :—I will give you the dates also, Sir. The Inspecting Officer's reference to the Collector was received on 2-6-61. A show-cause notice to the Sarpanch Sri Pitchi Reddy was sent on 28-6-61, i. e., 26 days after. The reply of the Sarpanch was received on 11-7-61 asking for a copy of the Inspecting Officer's Report. In March 1962, the Collector made a reference to the Director of Local Administration seeking clarification whether a copy of the entire report asken for by the Sarpanch could be given. But no reply was received. On 31-7-62 relevant information from the Inspecting Officer's report was furnished to Sri Pitchi Reddy. On 24-8-62 replies from Sri Pitchi Reddy and other members of the Panchayat were received by the Collector. On the 23-10-62, the Collector gave a personal hearing as requested by them. The Collector then felt that a detailed enqiry should be conducted by the District Panchyat Officer, after obtaining the inforamation from the Executive Engineer, P. W. D., Assistant Engineer, Zilla Parishad and the Block Development Officer, Mulugu about the amounts not accounted for and of the state of execution of works and then the extent of misappropriatson. Accordingly the Executive Engineer and Block Development Officer were all asked to submit their reports and then it was found that accounts books and other relevant records were filed in the suit and they were returned only recently. I have nothing to hide, Sir.—

Mr. Speaker :—That is the full report.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇపుడు మేము ఆ రిపోర్టు క్వశ్చన్ చేయటంలేదు. ఇదివరకు కేసెస్ జరుగుతుంటే ప్రతి స్టేజిలో ఆది ఎవాయిడ్ చేయటానికి ఎన్ని లీగల్‌గా మెట్లు ఉన్నవో అవన్నీ ఉపయోగించారు. అది ఆ రిపోర్టులో క్లియర్‌గా అగుపడుతున్నది.

Mr. Speaker :—Perhaps, you are confusing one with the other. It may be a different one. I do not think, so far as this one is concerned .....

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ములుగు పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్‌గారి సంగతి నేను చెబుతున్నాను.

Mr. Speaker :—Was any charge-sheet laid against him for this misappropriation ? The matter came to light when the Collector issued a show-cause notice to him. The Minister has read out the entire thing.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనిని ఎట్లా పర్సిద్ధుచేయాలని ప్రతి నెలమధ్యం లీగల్ హెల్ప్ తీసుకొంటున్నారు. ఆయన మీరు అంటున్నారు ? నాకు ఎకౌంట్స్ ఇవ్వమని అంటున్నారు. ఆ ఎకౌంట్స్ ఎప్పుడైతే ఇవ్వవలసి వస్తున్నదో అవి కోర్టులో తీసుకుపోయినారు. కోర్టులో తీసుకుపోయి కాగితాలు

అడిగితే పంచాయతీ ఆఫీసర్ నా దగ్గరలేవు అన్నాడు. కలెక్టర్‌ను వెళ్లమంటే పంచాయితీ ఆఫీసర్‌ను వెళ్లమని అంటున్నాడు. అక్కడఉన్న ఇన్‌ఫ్లుయన్స్ అంతా ఉపయోగించి అయనను ఇంతవరకు గార్డ్ చేశారు. కాబట్టి న్యాయం అన్నది ఎక్కడా లేదని దీనివల్ల రుజువు అవుతున్నది.

శ్రీ జి. మల్లారెడ్డి (పెద్దపల్లి) :— మిస్‌ప్రోప్రియేషన్ చేసిన ఫండ్స్ తిరిగి మనం ఇప్పుడు రికవరీ చేయాలంటే మనం కోర్టులో సూట్ వేయాలా? లేక కలెక్టర్‌కు అధికారం ఉన్నదా?

శ్రీ టి. రామస్వామి :—కలెక్టర్‌కు అధికారం ఉన్నది

శ్రీ ఎస్. రాములు :—సర్చార్జి సర్టిఫికేట్ ఇస్యూ చేయబడిందా? లేదా?

శ్రీ టి. రామస్వామి :—ఈ విచారణ అయిపోయిన తర్వాత ఇస్యూ అవుతుంది.

శ్రీ వి. రత్నసభాపతి (రాజుపేట) :—కోర్టులో సూట్ వేసివారవ్వారు. ఆయనను డిస్‌క్వాలిఫై చేశారు అన్నారు. డిస్‌క్వాలిఫై అంటే ఎట్లా చేసివారు? కోర్టులో ఎవరు సూట్ వేశారు? ఎందుకు వేశారు?

శ్రీ టి రామస్వామి :—పంచాయితీబోర్డు తాలుకు సభ్యులు కొంతమంది ఆయనను డిస్‌క్వాలిఫై అయినారు అని దావా వేశారు. దావా జరిగింది. తర్వాత డిస్‌మిస్ చేశారు.

శ్రీ వి. రత్నసభాపతి :—అయితే డిస్‌క్వాలిఫై ఎందుకు అయినారు?

మిస్టర్ స్పీకర్ :—వారి ఎలిగేషన్స్ ఏమిటో మనకు తెలియదు.

He is not qualified to be the President. Some of the Members filed a petition challenging the election as a Member. That was disposed of in the year 1966.

శ్రీ వానిశాల గోపాలకృష్ణయ్య :—ఆ వ్యాజ్యం వేసిన మనిషి కూడ అయన మనిషే. కోర్టుకు రికార్డు పోయినట్లయితే అడ్డం కొట్టినట్లు అవుతుందండీ.

శ్రీ వి. రత్నసభాపతి :—డిస్‌క్వాలిఫై అయిదానికి, సూట్‌కు సంబంధం ఏమిటో అర్థం కావటంలేదు. మిస్ అప్రోప్రియేషన్ అయినది ఒకటి. సూట్ వేసినది ఒకటి. డిస్‌క్వాలిఫై అయినది ఒకటి. ఈ మూడింటికి ఒకదానికి ఒకటి లింక్ ఏమిటో అర్థం కావటంలేదు.

Mr. Speaker :—As to why these records were called for by the Court, we do not know. ఎందుకుగాను వాళ్లు కోర్టులో ఆ రికార్డ్ ఫైల్ చేయాలో మనకు తెలియదు.

శ్రీ టి. రామస్వామి :—10-10-61 వ తేదీన. 28-10-61 న సూట్ ఫైల్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :—ఆ రికార్డ్ ఆ సూట్‌లో ఎందుకు ఫైల్ చేయవలసి వచ్చింది?

శ్రీ టి. రామస్వామి :—అది నా దగ్గరలేదు.

Sri B. Ratnasabhapathi :—What is the suit about ?

Sri T. Ramaswamy :—It is with regard to the disqualification of the President.

Sri B Ratnasabhapathi:—What is that to do with the records. This leads to one conclusion....

Mr. Speaker :—He may draw any conclusion he wants. But that cannot be based....

Sri B. Ratnasabhapathi :—That conclusion can be drawn by anybody including the Speaker.

Mr. Speaker :—He may draw his own inference. Nobody prevents him from drawing his own inference.

GAJULAPADU ROAD.

934—

* 1477 (Q) Q.—Sarvasri K. Ramanatham (Mudinapalli) and K. Venkateswara Rao (Vuyyur) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that the Executive Engineer of the Krishna Zilla Parishad has issued work orders for the construction of Gajulapadu road before the scheme is approved by the Government on the basis of a resolution passed by the Mandavalli Panchayat Samithi is received, inspite of the fact that the Government sanction is required for the excution than what is permissible on population basis ; and

(b) if so, whether the said Executive Engineer is competent to issue the said order ; if not, the action token by the Government in the matter ?

Sri T. Ramaswamy :—(a) No, Sir. The Executive Engineer, Zilla Parishad, Krishna has not yet issued the work order. The work was sanctioned in May, 1967 by the Zilla Parishad, from the funds of the Zilla Pradesh, Samithi, Panchayat and people's contribution. The question whether the orders issued for the utilisation of Community Development and General funds on pursuasion basis will apply in this case and whether the sanction of the Government is necessary for the work, is being examined in consultation with the Zilla Parishad.

(b) Does not arise.

(ఎ) లేదండి.

(బి) కృష్ణాజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆ పని కి ఆర్డర్ ఇవ్వలేదు. ఈ పని కి మే 1967 వ సంవత్సరంలో జిల్లా పరిషత్ చే [illegible] చేయటం అయింది. జిల్లా పరిషత్ నుండి పంచాయితీ సమితి, [illegible] బోర్డు పీపుల్ కంట్రిబ్యూషన్‌వల్ల యీ పని పూర్తిచేయుటకు [illegible] చేయటం అయింది. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫండ్స్‌గాని జనరల్ ఫండ్స్‌గాని యీ పనికి ఉపయోగించవచ్చునా, లేదా, అన్న [illegible] జిల్లా పరిషత్‌తో ఆలోచించి నిర్ణయం తీసుకోబడుతుంది.

(సి) ఉత్పన్నం కాదు.

(డి) ఏస్. రామచంద్రి [illegible] ఆర్డర్ ఇస్యూ చేయకపోయినా [illegible] ?

(శ్రీ టి. రామస్వామి :—ఇంకా అడగలేదు.

MISAPPROPRIATION OF FUNDS IN GRAM SEVAKS TRAINING CENTRE, BAPATLA

935—

*1499 (K) Q.—Sri Ch. Vengaiah (Markapur):—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that huge amounts have been misused and misappropriated in the Grama Sevaks Trining Centre at Bapatla ;

(b) if so, what is the action taken in the matter ; and

(c) whether it is a fact that some Officers of the Panchayat Raj Department in the State Level are also involved in this embezzlement and that they are helping the Warden and others of this Centre to square up the matter ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) Sri K. Bharatha Sastry, Demonstrator in Audio Visual Aids and Deputy Warden of the Gramesevaks Training Centre, Bapatla who was incharge of Mess accounts of the centre has been placed under suspension with effect from 8-2-1967 pending enquiry.

(c) No, Sir.

(శ్రీ పి. హెచ్. వెంగయ్య :—అక్కడ పైప్స్, ఫర్టిలైజర్స్ గురజాలకు లారీలో తీసుకుపోతుంటే ఆ వార్డెన్‌ను, పాడి ఎక్స్‌పోర్టు చేస్తుంటే అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ అందరిని పట్టుకొని వారిపైన ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ప్రభుత్వం చర్య తీసుకోవటంలేదు. మీరు ఒక వార్డెన్ గురించి మాత్రమే—అతనిని సస్పెన్షన్‌లో పెట్టినట్లు—చెబుతున్నారు. ఎక్స్ ప్రిన్సిపాల్ మీద ఏమి చర్య తీసుకొన్నారు ?

(శ్రీ టి. రామస్వామి :—అది వా వద్ద లేదండి. ఈ ప్రశ్న మిస్‌ఎప్రో ప్రియేషన్ గురించి. లారీ పట్టుకొన్నారా, లేదా, అనేదానికి వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పించి ఇవ్వగలము.

(శ్రీ పి. హెచ్. వెంగయ్య :— ఇదే ప్రశ్న అండి. ఆ వార్డన్ యే, గురజాలకు వంవెట్స్ ఫర్టిలైజర్స్ లారీలో తీసుకొనిపోతుంటే అక్కడ పట్టుకొన్నారు. అట్లాగే ఆ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్స్ ప్రిన్సిపాల్ పైపులను తీసుకుపోతుంటే పట్టుకొన్నారు.

(మిస్టర్ స్పీకర్ :—మీకు ఆ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే వేరే ప్రశ్న వేయండి.

(శ్రీమతి వై. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, గ్రామ సేవికాస్ కూడా ఉన్నారా ? What is the amount the Government is spending on them ?

Mr. Speaker :—It is a separate question.

(శ్రీ టి. రామస్వామి :—వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

(శ్రీ ఎ. వెంకటేశం :—అధ్యక్షా, యీ సెంటర్స్ లో మిస్‌ఎప్రో ప్రియేషన్ అయిన డబ్బు ఎంత ? ఏ పద్ధతిలో జరిగింది ?

(శ్రీ) టి. రామస్వామి :—ఎమౌంట్—రూ. 9,189.84 పై. ఇది జులై 64 నుండి జూన్ 66 వరకు జరిగింది. గ్రామసేవక ట్రయినింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ గారు 1966 లో భరతశాస్త్రిగారు సరిగా డబ్బు ఇట్టటంలేదని, డిపాజిట్ చేయలేదని రిపోర్టు చేస్తే ఆడిట్ పార్టిని పంపించినాము. ఆడిట్ పార్టి వెళ్లి యీ తప్పులు ఉన్నాయని కనిపెట్టినారు. రూ. 9,189.84 లో భరత శాస్త్రి రెస్పాన్సిబులిటీ రూ. 6,195.12 పై అని తేల్చారు. మిగతాది ట్రయినీస్, స్టాఫ్ వాడుకొన్నటువంటివి వారు కట్టాలని భరతశాస్త్రి చెబుతున్నారు. స్టాఫ్ తాము పే చేశామని అంటున్నారు.

(శ్రీ) కె. సి. రంగయ్య :—అధ్యక్షా, ఇందులో వార్డెన్ ఒకరేనా, ఇంకా అధికారులు ఎవరైనా ఇరుక్కొన్నారేమో మంత్రిగారు తెలియజేస్తారా ?

(శ్రీ) టి. రామస్వామి :—ఇప్పటికి ఉన్న ఇన్ఫర్మేషన్ బట్టి భరతశాస్త్రి గారు ఒకరే చేసినట్లు కనబడుతున్నది.

Upper Primary Schools

936—

*1443 Q.—Sri G. Sivaiah :—Will the hon. Minister for Educaton be pleased to state :

(a) how many upper primary schools are there in each Panchayat Samithi in Chittoor district;

(b) whether there is any G. O. that B. Ed. trained graduate teachers alone should be the Headmasters for Upper Primary Schools;

(c) if so, how many schools in Puttur and Karvetinagaram Panchayat Samithis were B. Eds. posted ; and

(d) if not the reasons therefore?

The Minister for Education (Sri T. V. Raghavulu) :—

(a)	1.	Chittoor	9
	2.	Rangadharanellore	5
	3.	Bangaripalem	10
	4	Palamaner	6
	5.	Kuppam	9
	6.	Punganur	7
	7.	Chowdepalli	7
	8	Madanapalle	5
	9.	Thamballapalli	9
	10.	Voyalpad	5
	11.	Chinnagottigal	8
	12.	Pulicherla	5
	13.	Chandragiri	6
	14.	Kalahasti	8
	15.	Thottanbedu	5
	16.	Puttur	8
	17.	Karvetinagar	6
	18.	Pichatur	2
	19.	Sathyavedu	7
		Total ..	127

(b) No, Sir. But as per the proceedings of the Director of Public Instruction, when the schools become full blown Upper Primary Schools with classes I to VII there should be complete staff including B. Ed. Assistant as Headmaster.

(c) Puttur .. 2
Karvetinagar .. 1

(d) Due to acute financial position of Government.

ఈ విధంగా మొత్తం 127 స్కూల్ను యీ 19 సమితులలో ఉన్నవి.

(బి) గవర్నమెంట్ ఆర్డర్ అటువంటిది ఏమీ ఇవ్వలేదు. కాని, 18-4-1964 లో డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్స్ వారి ఇన్స్ట్రక్షన్లో చెప్పింది ఏమిటంటే—ఒకటి నుండి ఏడవతరగతి వరకు ఉన్న అప్పర్ ప్రైమరీ పుల్ బ్లోన్ స్కూల్సులో మాత్రం బి. ఇడీస్ హెడ్ మాస్టర్స్‌గా ఉంటే మంచిది అని చెప్పటం జరిగింది.

(సి) పుత్తూరులో 2—కార్వేటినగరం 1—బి.ఇడి; హెడ్ మాస్టర్స్‌గా వేసినది.

(డి) ధనాభావంవల్ల తక్కినవాటిల్లో చేయలేదు.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—Upper Primary Schools అన్నిటిలో B.Eds. యివ్వజేయలేకపోతున్నారు. Selection చేసే వాటిలో వాటికి ఏదైన basis పెట్టుకొని యివ్వమంటారా? సమితికో ఏదో ఒక school కు యివ్వమంటారా?

శ్రీ టి. వి. రాఘవులు :—ఏకో ఇక school అని కాదు. ఆ school progress ను బట్టి చేస్తున్నాము. 7th class open చేసి ఉన్నట్లయితే ఖచ్చితంగా దానికి priority యిస్తున్నాము.

శ్రీ వి. పాలవెల్లి :— చాల schools లో 7 వ class open చేసి ఉన్నాయి. మా జిల్లాలో ఎక్కడ అయితే చాల తక్కువ strength ఉన్నదో అక్కడ B.Ed. post యిచ్చారు.

శ్రీ టి. వి. రాఘవులు :— అది వాదృష్టికి రావాలి. ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లా గురించి నేను యిప్పుడు చెప్పలేను.

శ్రీ వి. హెచ్. వెంగయ్య :— విధిగా B. Eds; ను Upper Primary Schools లో Head Masters గా వేయాలని ఉన్నది. మంత్రిగారు ధనాభావం వల్ల వేయలేకపోతున్నాము అని అంటున్నారు. అటువంటప్పుడు ఆ schools మూసివేస్తే మేలు. Qualified Head Masters B. Eds. లేకుండా Secondary grade teachers తోనే చెప్పిస్తున్నారు. మిత్రుడు పాలవెల్లిగారు చెప్పినట్లుగా 6 వ తరగతి చెప్పినవాటికి B. Eds; ని వేస్తున్నారు. రేపు తరగతి ప్రారంభించిన వాటికి వేయడంలేదు. ఇటువంటి లేకుండా ప్రభుత్వం తప్పనిసరిగా Upper Primary Schools లో B. Eds ను విధిగా వేయాలని, అందుకు తగు చర్యలు తక్షణం తీసుకోవాలని కోరుతున్నాము.

(శ్రీ) టి. వి. రాఘవులు :— విధిగా వేయాలనే ఉద్దేశ్యము. improve చేయాలని 1964 లో మనం అనుకున్నాము. కాని ధనాభావం మనకు ఎప్పటి కప్పుడు అడ్డురగులుతూ ఉన్నది. వారు చెప్పినదంతా school improvement కు చాల అవసరం. ఉబ్బు పరిస్థితులు మెరుగు అయితే దీనిని గురించి బాగా ఆలోచిస్తాము.

STOPPAGE OF ADMISSION TO TEACHETS TRAINING SCHOOL

937—

*1503-(W) Q.— Sri K. Muniswamy (Bangaripalem):—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that admissions into teachers training schools at (1) Nayudupet (2) Venkatagiri (3) Pallipadu of Nellore District were stopped;

(b) if so, the reasons thereof;

(c) whether the admission was allowed in the teachers training school at Vakadu; and

(d) if so, the reasons therefor ?

Sri T. V. Raghavulu :—(a) Yes, Sir.

(b) For effecting economy in Government expenditure for the year 1967-'68, Government ordered in G. O. Ms. No. 986, Education dated 29-6-1967 to keep in abeyance 104 Secondary grade training sections and only 22 secondary grade training sections have been permitted to be continued in various training schools in the state keeping in view the number of unemployed trained teachers in the Districts.

(c) Yes, Sir.

(d) The training section at Vakadu comes under Plan provision for which central assistance would be available.

(శ్రీ) కె. మునుస్వామి:— నెల్లూరు జిల్లాలో training schools రాంపూరు పేట, పల్లెపాడు old schools మంచి results, ఎప్పుడూ 80% above వస్తున్నాయి. అలాంటి వాటికి encouragement యివ్వకుండా వాకాడులో నిన్న మొన్న పెట్టిన బానికి-యివ్వడంలో అర్థం ఏమిటి ?

(శ్రీ) టి. వి. రాఘవులు :— అర్థం ఏమిలేదు. ఇప్పటికి teachers training అయి ఉన్నవారు మన requirements కంటె surplus లో ఉన్నారు. వారిని absorption చేసే స్థితి కనబడడంలేదు. అందుచేత state మొత్తం మీద 122 లో 100 sections తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. అందు చేతనే ఇప్పుడు కూడా రాపూరు పేట, పల్లెపాడులలో మూసి వేయడం జరిగింది. వాటిలో Central Assistance cent per cent వచ్చింది కనుక అక్కడ యివ్వడం జరిగింది అంతకుతప్ప మరొక విశేషము లేదు.

(శ్రీ) కె. అంజనరెడ్డి (హిందూపూరు) :—ఇంతవరకు training schools లో training పొందినవారు అనేక మంది నిరుద్యోగులుగా ఉన్నారు. అటువంటి పరిస్థితులలో training schools మూసివేయడం మంచిదికదా! యిప్పుడు training అయినవారు ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారు?

(శ్రీ) టి. వి. రాఘవులు :— ఆ సంఖ్య ప్రస్తుతం నాదగ్గరలేదు. చాల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వారిని absorb చేయాలి అంతవరకు క్రొత్తగా నిరుద్యోగం తయారు చేయడం మంచిది కాదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి (అనంతపురం) :— ఇది 10 % cut లో ఒక భాగమా? అలా అయ్యేటట్లయితే దాదాపు 2½ మాత్రమే పెట్టి 100 మూసివేయడం. అది 10 % కంటె మించిఉన్నదనే విషయం ప్రభుత్వానికి తెలుసునా? అయినప్పుడు 10 % cut కన్న మించిపోవడానికి అవసరమైన ప్రత్యేక G. O. వివిధ డిపార్టుమెంటులకు ప్రభుత్వం జారీ చేసినదా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—100 మూసివేయడం అంటే 10 % cut కాదు. Efficiency చూడాలి. Employment potential చూడాలి. ఆ దృష్టితో యిది చాల అవసరం అనిపించింది.

(శ్రీ) ఎస్. వేమయ్య :— నిరుద్యోగులు చాలమంది ఉన్నందువల్ల ఒక భాగంగా యిది నిలిపివేశాము అని చెపుతున్నారు. ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ training మరల open చేసేది ఉన్నదా? Phased Programme arrange చేసుకొని, వీలైనప్రభుత్వం దగ్గర డాఖలా ఉంటేవేగదా ఈ పథకాన్ని అవలంబించాలి. లేనప్పుడు 10 % cut అనే పేరుతో మళ్ళీ un-employment problem ను దానితోజోడించి ఈవిధంగా cut చేయడం భావ్యంగాకనిపిస్తున్నదా ప్రభుత్వానికి?

(శ్రీ) టి. వి. రాఘవులు :— మనం Block grants జిల్లా అధికారులకు సమితులకు యిస్తున్నాము. Recruitment అంతా వారు చేస్తున్నారు. వారి దగ్గర నుంచి వచ్చిన report ను బట్టి చూస్తే, ఉపాధ్యాయులు ఒక post ఉంటే దాదాపు 10 మంది తిరుగుతున్నారని తెలుస్తున్నది. అందుచేత phased programme గా careful గా watch చేసి, జాగ్రత్తగానే చేస్తాము అని చెపుతున్నాను.

(శ్రీ) బి. పి. వెంకన్న (ఉర్లగొండ) :— ఇప్పుడు పంచాయితీ సమితులలో క్రొత్తగా training pass అయివచ్చిన వారికి ఉద్యోగం యివ్వడానికి vacancies లేవు. Old people కు extension యిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మధ్య G. O. వేశారని వింటున్నాము. మెంటనే ఆ G. O. ను అమలు పరచి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—గౌరవ సభ్యులు వెంకన్నగారు చెప్పిన భావం [illegible] ఈ సందర్భంలో గౌరవ మంత్రిగారు, [illegible] ప్రశ్నించడం జరిగింది. young people ను, అవస్థ పెట్టే [illegible] full గా వదిలింది. పెద్దవారికి extension యిచ్చిన వారిని

తగ్గించగలమా, age of retirement మళ్ళీ 55 కు తేగలమా అనేసూచన, యింకా యితరత్ర పొదుపు చేయడానికి అవకాశం ఉంటే చెప్పండి అని వారిని కోరడం జరిగింది. ఇంకా G. O. అవలేదు.

మిస్టర్ స్పీకర్ :— చాల మంది secondary grade teachers ను 4 సంవత్సరాలు, 5 సంవత్సరాలు service ఉన్నవాళ్ళను. క్రొత్తగా ఏదో selection చేశారనే కారణంపైన oust చేశారు. దాదాపు రెండు వేల మంది teachers ను oust చేశారు. 4 years, 5 years 7 years, 8 year's service ఉన్నటువంటి వారు పనిచేస్తున్న వారు secondary grade teachers, వారి విషయం ఆలోచిస్తారా ?

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :— ఇది మొన్ననే నేను సమాధానం చెపుతూ చెప్పాను. ఇప్పుడు attendance ప్రకారం 1:80 పెట్టినట్లయితే 12 వేల మంది teachers surplus అవుతారు. 12 వేల మంది అనగానే చాల పెద్ద నంబరు రెండు విషయాలు నిర్ణయం చేయవలసి ఉన్నాయి. ఇప్పుడే గౌరవ మంత్రిగారు చెప్పినట్లు ఆలోచనలో ఉన్నది. 55 age వచ్చిన వాళ్ళను retire చేయిస్తే above 2,500 can be absorbed అది ఒక issue రెండవ issue, untrained teachers ఉన్నారు. Especially in the Telangana area there are thousands of teachers who are untrained untrained తీసివేస్తాము అంటే తెలంగాణా area లో practically చాల మంది పోతారు. ఇక్కడ domicile regulations వగైరా ఉండడంవల్ల యింకొకరిని తీసుకు వచ్చి absorb చేయడానికి అవకాశంలేదు. అందుకని యిది దీర్ఘంగా ఆలోచన చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :— Secondary grade teachers qualified అయిన తరువాత, 4 years, 5 years service అయిన తరువాత వాళ్ళను oust చేస్తే వాళ్లు ఉద్యోగం లేకుండా బ్రతుకు తెరువు లేకుండా బాధపడుతున్నారు. ఆ విషయాన్ని గురించి గోపాల కృష్ణయ్య గారు short notice question యిచ్చారు.

Sri K. Brahmananda Reddy :— That is why, Sir, this whole problem is being considered.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీనిలో ఒక మాట వస్తున్నది. Andhra area లో అయితే తీసివేసినా ఫరవాలేదు తెలంగాణ area లో తీసివేయడం సాధ్యంకాదు. 55 సంవత్సరాల వాళ్ళను ఏమి చేద్దాము అది ఒకటి ఉన్నది. ఎక్కడ ఉన్నప్పటికీ వాళ్ళను ఉంచే పద్ధతి ఆలోచించాలి. తీసివేస్తాము అంటే ఎట్లా ? Efficiency దెబ్బ తింటుందని మరచి పోయారా ? ఇందాక పంచాయితీరాజ్ మంత్రిగారు చెపుతూ efficiency కోసం యిదంతా maintain చేశామంటున్నారు, ఇదికూడ efficiency అని జ్ఞానకం ఉండేట్లయితే వాళ్ళను ఉంచడం అవసరం అవుతుందిగదా ? వీడో ఒక పద్ధతి కాకుండా ఎక్కడికక్కడే పద్ధతి అయ్యేటట్లయితే ఎలా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—5వ సంవత్సరాలు అయినప్పటికీ వారికే చెన్షన్ యిస్తారు. అయితే వయస్సులో వున్నవారు, కొత్తవారు యింత మంది నిరుద్యోగులుగా వుండడం బాధగా వుంటుంది. అందువలన ఆ రకంగా ఆలోచించడమే తప్ప యిందు యింకొకర్ని బాధించాలనే ఆలోచన ఏమీలేదు.

శ్రీ జి. వి. అప్పారావు (జామి) :—మంత్రిగారి సూచన మేరకు యీ సర్వీసులో వున్నవారు వుంటుండగా, సెకెండరీ గ్రేడ్ టీచర్సును, కొత్త టీచర్సును appoint చేయకూడదని జిల్లా పరిషత్తులకు స్పెసిఫిక్ యిన్ స్ట్రక్షన్స్ యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—సెలెక్టు అయినవారి లిస్టు తయారు జేస్తారు. ఆ లిస్టు ప్రకారమే ఆప్పాయింట్ చేయాలిగాని యింకొకరిని చేయడానికి వీల్లేదు. 4, 5 సంవత్సరాలుగా వుంటున్నప్పటికీ సెలెక్టు కాకపోతే వూస్టు చేస్తున్నారు. అదీ జరుగుతున్న విషయం.

శ్రీ జి. వి. అప్పారావు :—దీంట్లో యింకొక అన్యాయంకూడా జరుగుతూ వున్నది. 60 వ సంవత్సరంలో సెకెండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పాస్ అయిన వాళ్ళు వుంటుండగా 67 లో పాస్ అయినవారికి యివ్వడం అన్యాయంకాదా ? ఆ విషయమై జిల్లా పరిషత్తులకు స్పెసిఫిక్ యిన్ స్ట్రక్షన్స్ యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—వారు 4, 5 సంవత్సరాలుగా సర్వీసులో వున్నప్పటికీ సెలెక్షన్‌లో వచ్చినప్పటికీ వారి సర్వీసు కన్సిడర్ చేయడంలేదు. ఆ విధంగా అన్యాయం జరుగుతున్నది.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—జిల్లా పరిషత్తుల లిస్టులో వున్న వారిని ఆప్పాయింట్ చేస్తున్నారు. తతిమ్మావారిని విడిచిపెట్టవలసి వస్తుంది అంటున్నారు. ఆ లిస్టులో వున్నవారినికూడా విడిచిపెట్టి కొత్తవారిని వేసుకోవడంకూడా జరుగుతున్నది. అలాంటి విషయమై ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందా ?

మిస్టర్ స్పీకర్ :—అది యిరకాటమే. లిస్టులో వున్నవారినిగాకుండా సర్వీసులో వున్నవారినిగాకుండా యింకెవరినో తీసుకొచ్చి వేస్తున్నారంటే అది అన్యాయమే అవుతుంది. It is rather unjust. To-day is the last day. Unfortunately we don't have much time. It is a very important matter for which we could have allotted half-an-hour.

Sri K. Brahmananda Reddy :—Let there be no impression that the Government are doing anything.

Mr. Speaker :—They are not saying anything against the Government.

Sri K. Brahmananda Reddy :—I am also not saying anything. On mere allegations. సెలెక్ట్ కమిటీ వేస్తాము. సర్వీసు కమీషన్ వుంది. వి. ఎ. రెండేళ్ల ట్రెయినింగ్ పాస్ అయినవాళ్ళు వుంటారు. వాళ్ళకి గాక ముందు ఆ తరువాత పాస్ అయినవాళ్ళని సెలక్టు చేస్తున్నామంటే ? అవి ఎట్లా అడుగుతాం ? అందులో సెలెక్టు అయినా, కాకపోయినా అదే మాట్లాడాం.

మిస్టర్ స్పీకర్ :—మెరిట్ వున్నవారిని సెలెక్టు చెయ్యవలసిందే. రూల్సు చెయ్యడం, సెలెక్షన్ కమిటీస్ నియమించడం బాగానే వుంది. కాని, 4, 5 ఏళ్లుగా కాంపొరరీగా సర్వీసులో వున్నవాళ్లు వుంటారనుకోండి—that also must be taken into consideration by the Selection Committee.

The Minister for Co-poeration(Sri K. Vijaya BhaskaraReddy):-There is no discretion for the Selection Committee. It is just by marks.

మిస్టర్ స్పీకర్ :—వారికి వున్న సర్వీసును కన్సిడర్ చేస్తున్నారా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—లేదు.

శ్రీ దావీలాల గోపాలకృష్ణయ్య :— ఆ మార్కులలోకూడా ప్లస్ మార్కులు వున్నాయి. అంటే—సెలెక్షన్ కమిటీలో వున్నవారు స్వయంగా కొన్ని మార్కులు ప్లస్ చేస్తూ వుంటారు.

Sri K. Vijaya Bhaskara Reddy —That is not correct. Discretion is very little. Suppose a candidate gets below a particular percentage he cannot be helped even if he appears before the Committee for ten years.

శ్రీ వి. పాలవెల్లి :—వారికి సీటు యివ్వడం, వారు రెండేళ్లు ట్రైయినింగ్ పొంది, పాస్ అయి రావడం యిదంతా జరిగినతరువాత తిరిగి వారికి సెలెక్షన్ పెట్టడం దేనికి? ఆ విధంగా పెట్టడంవల్ల చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. అసలీ సెలెక్షన్ కమిటీ వుండడమే అనవసరమనుకుంటున్నాను. దానిని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాము.

Mr. Speaker —Let us not go into detailed discussion about it.

శ్రీ జి. సి. వెంకన్న :—అసలు యిదంతాకూడా అక్కడ ప్రక్రమంగా జరగడానికి వీలులేకపోతున్నది. ప్రభుత్వం రూల్సు చేసింది. జిల్లా పరిషత్తు సెలెక్షన్ కమిటీవారు యింటర్వ్యూకి కాల్ ఫర్ చేసిన తరువాత, నిజంగా పిలిచే సరికి సరిగ్గా ఆరు నెలలకు పైగా పడుతున్నది. సెలెక్టు అయిన తరువాత వారికి తెలియజెయ్యడానికి సంవత్సరానికి పైగా పడుతున్నది. అందువల్ల ఎవరు సెలెక్టు అయినారో, ఎవరు సెలెక్టు కాలేదో ఎవరికి తెలియడంలేదు. వెంటనే సెలెక్టుచేసి, వెంటనే ఆ లిస్టు ఒకటి ప్రకటించకపోతే మాత్రం తతంగాలు జరగడానికి అవకాశం వుంది అందువల్ల ఆ రకంగా చెయ్యవలసిందిగా పరిషత్తులకు ప్రభుత్వం యిన్ స్ట్రక్షన్స్ యిస్తుందా?

(No answer)

శ్రీ పి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—ఈ రిక్రూట్‌మెంట్ పేరుతో చేస్తున్న పనులు హరిజనులకు, క్రైస్తవులకు గొడ్డలి పెట్టుగా వున్నది. పంచాయతీ సమితులలో, హరిజనవాడలో వున్న స్కూల్సు మూసివేసి ఎలిమెంటరీ గ్రామాలలో కలిపివేశారు. అందువల్ల హరిజన వాడలో టీచర్సును తగ్గిస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసా? తెలిస్తే దీనిని ఏ విధంగా నివారించడానికి ప్రయత్నిస్తున్నారు?

Mr. Speaker:—I don't think it concerns the Minister for Education. No, it does not concern him.

(శ్రీ టి. వి. రాఘవులు :—నాకు తెలియదు.

Mr. Speaker:—All these questions have nothing to do with it. But the point is people with 5, 6 or 7 years service are unfortunately bei ıg thrown out. Their services may be taken into consideration. That is all.

NOMINATION TO SRIKAKULAM CO-OPERATIVE CONSUMERS STORES

938—

* 1506 (O) Q.—Sri M. Subbanna (Put by Sri Vavivilala Gopa- a Krishnaiah) :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether the nominations for the 1st Board of Directors of the Srikakulam Co-operative Consumers Central Stores have been finalised by the Go ernment long back ;

(b) if so, the reasons for the delay in communicating the nominations by the Registrar to the concerned individual ; and

(c) is it a fact that the nominations have been withheld by the Deputy Registrar, Srikakulam without communicating the same to the persons concerned ?

Sri K. Vijaya Bhaskara Reddy :—(a) No, Sir.

(b) and (c) ;—As per byelaw I8 of the byelaws of the Srikakul- am Consumere Coop. Central Stores Ltd. Srikakulam, the Register of Coop. Societies has to nominate the first set of directors. In his letter dt 13-7-67, the Regr of Coop. Societies issued Proceedings nominating the first set of directors. The Dy. Regr. of Coop. Societies, Srikakulam reported that there were some mistakes in the names of the persons nominated. The Regr. of Coop. Societies therefore instructed the Dy. Registrar to withhold the proceedings dt. 13-7-1967 and issued revised proceeding on 31-7-1967.

(ఎ) వరికాదు.

(బి) (సి.) కన్స్యూమర్స్ కోఆపరేటివ్ సొసైటీ, శ్రీకాకుళం బైలా-18 ప్రకారంగా గవర్నమెంటుకు ఏమి సంబంధంలేదు. రిజిస్ట్రార్ గారే మొట్టమొదట డైరెక్టర్లను నామినేట్ చేస్తారు. వారు 13-7-67 న డైరెక్టర్సును నామినేట్ చేసి పంపించారు. ఆనామినేట్ చేసిన పేర్లలో, కొన్ని అడ్రసులలో పొరపాటు వున్నది అని డెప్యూటీ రిజిస్ట్రార్ గారు చెప్పినందువల్ల రిజిస్ట్రార్ గారు దానిని ఆపి 30-7-67 న ఆ అడ్రసులు సరిజేసి పంపించారు.

(శ్రీ టి. పాపారావు :—ఆ పేర్లను కూడా కన్సర్న్డ్ మెంబర్స్‌కు కమ్యూనికేట్ చేయకుండా డెప్యూటీ రిజిస్ట్రార్ గారి వద్దనే యింత వరకూ ఉంచుకోవడానికి గల కారణమేమిటో చెబుతారా?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—నేను చెప్పాను. ఆ అడ్రసులలో కొన్ని పొరపాట్లు వుండడం వల్ల ఆపినారు. డెప్యూటీ రిజిస్ట్రార్ గారు యీ పాటికి వారికి కమ్యూనికేట్ చేసి వుంటారు.

(శ్రీ) టి. పాపారావు :—ఆ పేర్లలో మార్పులేమైనా వచ్చాయా ? కొత్తపేర్లు ఏమైనా వేశారా ?

(No answer)

(శ్రీ) జి వెంకటరెడ్డి (పరచూరు): —ఈ కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎర్పాటు చేయడంలో ఏదైనా పరియాను దానికి ఫిక్స్ చేశారా, చేసినట్లయితే ఎంత జనాభా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—దాదాపుగా మన రాష్ట్రంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులో కన్స్యూమర్స్ సొసైటీలు వున్నవి. ఆ వివరాలు గవర్నమెంటాఫ్ ఇండియా వారు పర్చాటు చేశారు. దీని ప్రకారంగా ఉంటుంది.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—అడ్రసులలో పొరపాట్లు వుండటం వల్ల అపారు అన్నారు. నామినేట్ చేసేటప్పుడు కన్సెంట్ తీసుకోవడం ఉంటుంది. అటువంటప్పుడు యీ పరిస్థితి ఎందుకు వచ్చిందో అసలు విషయమేమిటో వివరంగా చెబుతారా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—ఇందులో వారు అనుకున్న దేమిలేదు. నామినేట్ చేసిన తరువాత వారి అడ్రసు సరిగా లేదని డెప్యూటీ రిజిస్ట్రారుకు అనుమానం వచ్చి క్లారి కేషను అడిగారు. అంతేతప్ప అందులో ఏమీ లేదు.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—ఆ రెండు లిస్టులు మాకు చూపించండి.

మిస్టర్ స్పీకర్ :—అడ్రసులు లేని వారిని కూడ నామినేటు చేస్తారన్న మాట ఒక్కొక్కసారి.

(శ్రీ) ఎన్. రాములు :—పేర్లు పొరపాటు పడ్డాయన్నారు. మొదట వున్న పేర్లు ఏవి, సవరించిన పేర్లు ఏవి ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—అవి నాదగ్గర లేవు. ఇప్పుడు నామినేట్ చేసిన డైరెక్టరుల పేర్లు మాత్రం వున్నాయి. కరెక్టుగా చెప్పలేను కాని మార్పు ఏమీ లేదనే నా భావం. మార్పు ఏదైనా వుంటే, సవరించినది, చెబుతాను. మొట్ట మొదట దానికి, తరువాత దానికి తేడా లేదని నా ఉద్దేశం. ఇప్పుడు డెఫినిట్‌గా చెప్పడానికి ఆ ఇన్‌ఫర్మేషను లేదు కాని ఇక్కడ 12 పేరులు వున్నాయి, చెప్పమంటే చెబుతాను.

(శ్రీ) టి. పాపారావు :—మార్పు చేశారా ? లేక అడ్రసులు మాత్రమే మార్చారా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—కరెక్టు ఇన్‌ఫర్మేషను లేదు, కాని, మార్పు ఏమీ లేదనే నా భావం.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—మార్పు లేక పోతే—అసలు యీ మార్పు ఎందుకు వచ్చింది ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—అర్థం చేసుకోకుండా గోపాలకృష్ణయ్య గారు చెబుతూంటే....కొందరి అడ్రసులు సరిగా ఫిపు, ఇవేనా, కాదా అని డెప్యూటీ రిజిష్ట్రారు గారు క్లారిఫికేషను తప్ప అంతకంటె ఏమీ లేదు.

Sri K. Brahmananda Reddy :—For purposes of rehabilitation of the Emergency Commissioned Officers, on the advice of the Government of India 9 per cent of the vacancies to be filled by direct recruitment for all non-technical gazetted posts of State have been reserved for them in G. O. No. 484, General Administration (Services -A) dated 30-5-1967. This concession will be in force for a period of 4 years from 30-5-1967, the date of the order. The number of vacancies available in each category will be intimated to the Andhra Pradesh Public Services Commission which is the recruiting agency, before 1st June of every year. The Commission will consolidate the particulars and advertise the post making it clear that the recruitment is exclusively for reserved vacancies. A copy of the Advertisement will also be sent to the Government of India, Ministry of Education, with a request to circulate the information among the officers released or likely to be released from the armed forces. At present, direct recruitment has been stopped in view of the need to absorb retrenched employees of the State Government. Two persons, viz. Captain S. K. Sastri from Tirupathi and Late N. S. Narayana applied for absorption in suitable posts. They have been informed to apply whenever vacancies are advertised by the Andhra Pradesh Public Services Commission. As the Government will not entertain any applications direct from the Emergency Commissioned Officers, a register of applications received is not maintained by Government.

re:—Alleged Murder of Two Harijans in Pachikapallam, Puttur Taluq, Chittor District.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, ఇంతవరకు శాసనసభ్యులుగా ఉన్నటువంటి బాలకృష్ణ వాకు రెండు సార్లు telephone లో యీ information అందించారు. అందువల్ల నేను దీనిని యివ్వడం జరిగింది. 13-9-67 న 40 ఇండ్లు గలిగిన హరిజనులైన కొంతమంది రెడ్డిలమతీసుకొని ఈ Caste-Hindus-వారిని 300 ఇండ్లు వున్నట్లుగా తెలుస్తుంది. చాలా దౌర్జన్యపూరితంగా ఆ గ్రామం మీదపడి, ఇద్దరు హరిజనులను చంపడం, అక్కడ వున్నటువంటి ఇండ్లను తగులబెట్టడం, స్త్రీలను చాలా అవమానకరమైన అనాచారమైనటువంటి దుండగాయ చేయడం జరిగింది. కాని మేము దీనిని ఎందుకు యిక్కడ move చేయవలసి వచ్చిందంటే అక్కడ వున్నటువంటి హరిజనులు Telegrams యిచ్చినప్పటికి,

చెప్పినప్పటికి local officers కు, అక్కడ ఏమాత్రం move కాకపోవడంవల్ల, వారు చెల్లాచెదురై పోయి 40 కుటుంబాలవారు ఏమి దిక్కులేక అక్కడ ప్రభుత్వము వుందా లేదా అని తోచని పరిస్థితులలో, ఇక్కడకు తీసుకురావలసి వచ్చింది. వెంటనే చర్యలు తీసుకోకపోవడంవల్ల జరిగింది. ఇది ఎందువల్ల జరిగిందంటే— మాకు వచ్చిన information ను బట్టి—అక్కడ చాలా సంవత్సరాలనుంచి Forest lands ను హరిజనులు సాగుచేసుకుంటుంటే, నక్కలపాలెం ప్రదేశానికి సంబంధించినది— యీ తకరారు వచ్చినట్లు తెలుస్తుంది. దీనిపై వెంటనే చర్య తీసుకోక పోవడంవల్ల యిది తెచ్చాము. ముఖ్యమంత్రి గారు వారికి రణతయిచ్చి వారియింట్లలో వారు ఉండేట్లు చేయాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, పాచికపాలెం రైతులకు, నక్కలపాలెం హరిజనవాడ హరిజనులకు కొంత long standing dispute వుంది. కొన్ని cultivable poromboke lands విషయమై—200 ఎకరాల cultivable land హరిజనులకు allot చేశారు. అయితే exact portion demarcate చేయలేదు. Inspector, Sub-Inspector ఆ గ్రామానికి వెళ్లుతున్నారు. One Chellampalli Papaiah of Nakkalapalem Harijanawada, 14—9—67 న సాయంత్రం నాలుగుగంటలకు ఒక రిపోర్టు యిచ్చారు Caste Hindus హరిజనవాడను raid చేశారని, ఉదయం పది గంటలకు, హరిజనులను కొట్టారని, పాపయ్యగారి గుడిసెను పీకివేశారని, నారాయణమ్మ ఒకగుడిసెను తగలబెట్టారని, యిచ్చారు. 436, 323, 147 క్రింద ఒక case ను rigester చేశారు. Sub-Inspector గారు ఆ గ్రామానికి వెళ్లారు. 12 మందిని అరెస్టు చేశారు. Remand కు పంపించారు. 9 మంది హరిజనులకు Simple injuries జరిగాయి Murders ఏమి జరగలేదు. మళ్ళీ Inspector of Police ఆ గ్రామానికి వెళ్లారు. They are supervising Sir. The situation is under control.

re:— Alleged agricultural labour trouble in Damaramadugu, Kovur Taluq, Nellore District.

(శ్రీ) టి. నాగిరెడ్డి:— అధ్యక్షా, సాధారణంగా agricultural season వచ్చినప్పుడు వ్యవసాయ కూలీలు తమ కూలీని పెంచుకోడానికిగాను ప్రయత్నము చేయడం సర్వసాధారణమైన సంఘటన. ఆ పద్ధతులలోనే దామరమడుగు గ్రామములో వున్న వ్యవసాయ కూలీలుకూడా ధరలు పెరుగుతున్న యీ సందర్భములో తమ కూలి పెంచమనడానికి గాను వారు, అక్కడ తమ సంఘం ద్వారా ఒక నిర్దిష్టమైన చర్యతీసుకొని ధర పెంపకాన్నిగురించి ఒక విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని పాటించనందువల్ల ఆ గ్రామములో వ్యవసాయ కూలీలనమ్మె జరిగింది. ఆనమ్మె సందర్భములో అక్కడ వున్నటువంటి పరిస్థితులను అదుపులో పెట్టడానికి అనే పేరుతో, అక్కడ police అధికారులు camp వేశారు. పోలీసు అధికారులు camp చేయడం, ఆ గ్రామములో 144 వ section జారీ చేయడం, ఇదంతా

కూడా జరుగుతూ వచ్చింది. సరే. పోలీసువారు చర్య తీసుకోవడం సర్వ సాధారణమైన విషయం. అయినా ఏ ఒక్క వర్గం వైపు మొగ్గి చర్య తీసుకోవడం న్యాయమైనటువంటిది కాదు. ఈ సందర్భములో అక్కడ వున్న వ్యవసాయ కూలీలు, వారికి సంబంధించిన వ్యవసాయ సంఘ కార్యకర్తలు, యీ Circle Inspector కు Report పంపిస్తే ఆయన ఆ రిపోర్టును తీసుకోకుండా వారి ఎదుటనే చించి పారవేయడం కూడా ఒక సంఘటనగా వస్తూ వచ్చింది. అంటే అది ఏమి తెలియజెబుతుందంటే అసలు యీ police అధికారులు ఒక పైపు మొగ్గి పోయారనే విషయాన్ని తెలియజెబుతోంది. ఈ విషయాన్ని అదే రోజున బహుశః 18-8-67 న District Superintendent of Police గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇది అక్కడ వున్నటువంటి పోలీసు అధికారుల యొక్క ప్రవర్తనకు సంబంధించిన ఒక దృష్టాంతము. అంతే కాకుండా 16 వ తేదీన ఆ గ్రామములో 144 వ section విధించారు. బహుశః 19 ఆ ప్రాంతములో ఆ గ్రామములో Tear-gas ను ప్రయోగించారు తరువాత బహుశః గాలిలో తుపాకులు కూడా కాల్చినట్లుగా విన్నాము మేము. అసలు ఆశ్చర్యకరమైన సంఘటనలు ఏమంటే యీ పోలీసు అధికారులు ఆ గ్రామము వెళ్లి ఆ గ్రామములో మకాం వేసింది. వారు ఆ గ్రామములో తిండి తిన్నది, ఆ గ్రామములో తిరుగాడినది. భూస్వాముల ఇళ్లలోను వారి జీపులలోను —ఇంత బహిరంగంగా యీ పోలీసు అధికారులు భూస్వాముల వైపు నిలబడి, వారి ఇండ్లలోనే భోంచేసి. వారి జీపులలోనే తిరిగి ఆ గ్రామములో శాంతి నెలకొల్పు తారని అనుకోవడం అసాధ్యమైన విషయము. అసంభవమైన విషయం. ఈ విషయాలన్ని ప్రభుత్వదృష్టికి రకరకాలుగా తీసుకరాబడినాయి. తంతులు యివ్వబడినాయి. మహజర్లు యివ్వబడినాయి. అయినప్పటికి జరిగిన సంఘటనలమీద, సక్రమంగా పద్ధతిలో జరుగుతున్న యీ పోరాటములో ప్రభుత్వం ఒకవైపు మొగ్గకుండా ఉండడానికి చేసిన ప్రయత్నాలు ఏమీలేవు. ఆ గ్రామములో వున్నటువంటి పరిస్థితి, పోలీసులయొక్క చర్యలవల్ల తీవ్రమైన స్థితికివచ్చి తద్వారా వారి provocation వల్ల అక్కడ తీవ్రమైన స్వరూపం తీసుకుందనే విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికి దాదాపు గత నెల అంతా Superintendent కు telegrams యిచ్చినా, ప్రభుత్వానికి telegrams యిచ్చినా. ఎవరికి మహజర్లు పెట్టుకున్నా. ఉన్నటువంటి పరిస్థితులను మార్చడానికి ప్రభుత్వం పూనుకోలేదనే విషయం కూడా యీ శాసనసభ దృష్టికి తీసుకురావలసి వున్నాను. అక్కడ అందరికి న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని అడిగితే అది propaganda కు చేస్తున్నామని అంటుందని నాకు తెలుసు—అయినా ఒక గ్రామములో యింత తీవ్రంగా ప్రయత్నాలు జరిగిన తరువాత భూస్వాముల ఇండ్లలో తిని వారి జీపులలో తిరిగి, వీరు న్యాయంగా ప్రవర్తించలేదని రైతులు యిచ్చినటువంటి, వ్యవసాయ కూలీలు యిచ్చినటువంటి మహజర్లను చించి పారవేశారని, ఎన్నోసార్లు విజ్ఞప్తిచేసినా పాటించలేదు. జరిగినటువంటి సంఘట

నలు చాలా శీఘ్రమైనటువంటివి. అశాంతికి దారితీసినవి. కనుక నేను ప్రభుత్వాన్ని కోరుతున్నది, వారి మేలుకు మీ మేలుకు మరొకతూరి న్యాయ విచారణ జరిపించడానికి ప్రభుత్వము పూనుకుంటుందా అని అడుగుతున్నాను—పూనుకోదు అని ఇన్ని రోజులనుండి వచ్చినటువంటి వార్తలనుబట్టి, వారు యిచ్చే జవాబులనుబట్టి నాకు తెలుసు—అయినా మాపైననే నెపం మోపడానికి సిద్ధంగా వుంది కాబట్టి నేను వారిని కోరుతున్నాను, మామీద మోపినా మాకు చింత లేదు. కాని న్యాయమైన విచారణ జరిపి మోపండని కోరుతున్నాను. అప్పుడు న్యాయాన్యాయాలు బయటపడుతాయని విజ్ఞప్తిచేస్తున్నాను.

(శ్రీ) పి. రామచంద్రారెడ్డి (ఆత్మకూరు) :— అధ్యక్షా! కోవ్వూరు తాలూకా దామరమడుగు గ్రామంలో జరిగినటువంటి అల్లర్ల విషయంలో వాగి రెడ్డిగారు చెప్పింది యదార్థంకాదు అని మనవిచేస్తున్నాను. కారణం ఏమంటే, అక్కడి రైతులు బయటనుంచి కూలీలను తీసుకువచ్చి వార్లు వేయించుకొంటూ ఉంటే, వారిని గ్రామస్తులు రానీయకుండా ఆ గ్రామ రైతులుకూడా ఉండడానికి వీలులేని అల్లర్లు చేయటం—అందరికి తెలిసిన విషయమే. అప్పుడు రైతులు అందరూ పోయి Police Superintendent గారికి, ప్రభుత్వానికి తెలుపుకోవటం జరిగింది. అప్పుడు పోలీసులు సరిఅయిన రక్షణ ఇవ్వకపోతే; గ్రామాల్లో ఉన్న రైతులు పొలాల్లో నాట్లు వేసుకోవటమేగాదు, ఊరిలో లేకుండాపోయే పరిస్థితి ఏర్పడింది. ఆ సందర్భంలో సరిఅయిన రక్షణ ఇవ్వటం యదార్థం. కాని రైతుల జీపులలో తిరగటం, రైతుల ఇళ్లలో ఉండటం అసంభవం. అది కాదు.

(శ్రీ) ఎ. వేమయ్య:— అసలు ఏమిటంటే, ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతున్నారు. కాని రామచంద్రారెడ్డిగారి పేరు ఇందులో లేదే. మీరు మహానందను పిలిస్తే, రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతున్నారు.

Mr. Deputy Speaker:— He has not given notice.

Sri S. Vemayya:— That is why I have brought this to your notice Sir.

Mr. Deputy Speaker:— Sri Mahananda may please speak.

(శ్రీ) ఆర్. మహానంద:— అధ్యక్షా! రామచంద్రారెడ్డిగారు ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించినవారు కాబట్టి, వారిని మాట్లాడమన్నాం. రామచంద్రారెడ్డిగారు ఏకరువుపెట్టిన విషయాలలో ఏమాత్రం అబద్ధం, పొరపాటు లేదని మనవిచేస్తున్నాను. బైటి గ్రామాలనుంచి కూలీలను తెచ్చుకోవటం అనేది 1922 సంవత్సరం నుంచి ఉంది. కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి కూడా కూలీలు వస్తూ ఉంటారు. అన్ని గ్రామాలలో ఒక్కసారి నారు వేస్తారు కాబట్టి కూలీలు పరిపోరు కాబట్టి కూలీలను తెచ్చుకోవటం ఎప్పటినుంచో జరుగుతోంది.

కాని ఇలాంటి తగాదాలు ఎప్పుడూ జరిగినట్లు లేదు. మొట్టమొదట 1922వ సంవత్సరంలో ఇట్లాగే ఒకసారి జరిగితే, అప్పటి కలెక్టరుగారు ఆ పరిస్థితులను సమీక్షించి, తగాదా లేకుండా చేశారు. దురదృష్టంకొద్దీ ఈ సంవత్సరం ఈ తగాదా వచ్చిందికాని ఇది రావలసిన అవసరంలేదు. ఎందుకంటె, అక్కడ కూలీల విషయంలో, రేట్ల విషయంలో తగాదా రాలేదు. ఆ గ్రామంలో ఉన్న రైతులు మామూలు రైతులు. నెల్లూరు, కోవ్వూరు తాలూకాలలోలాగా, 300, 400 ఎకరాలు ఉన్న రైతుల గ్రామంకూడా కాదు అది. వాళ్లు అంతా middle class రైతులకు సంబంధించినవారు. అంతా 30, 40 ఎకరాల లోపువాళ్లు తప్ప, 100, 50 ఎకరాలు ఉన్నవాళ్లు కాదు. పరాయి ప్రాంతాల నుంచి తెచ్చుకొని ఈ పద్ధతిని అడ్డగించినట్లయితే, ఇక్కడ monopoly చేయవచ్చు, ఎక్కువ కూలి సంపాయించడానికి, వారిని లోబర్చుకొనడానికి వీలు ఉంటుందనే పద్ధతి ప్రకారంగా జరిగిందితప్ప, ఇది ఇంకొకటికాదు. ఇంకొకటి ఏమిటంటే, ఈ పెన్నానది Flood Bank ఉండే ఆనకట్టకి, ఈ మాగాణికి మధ్య ఉండే ప్రాంతం అంతాకూడా వాళ్ల పశువుల మేతకు ఉపయోగించుకొనే అలవాటు ఉంది. అది పంచాయితీబోర్డే క్రిందకు వచ్చినప్పుడు, పంచాయితీబోర్డు దానిని Lease కి ఇచ్చి, రైతుల దగ్గరనుండి డబ్బు వసూలుచేసి, పంచాయితీకి ఇమకట్టటం జరుగుతుండేది. పంచాయితీబోర్డు, కమ్యూనిష్టు పార్టీ క్రిందకు వచ్చినప్పుడు, ఇదే పద్ధతిని జరిగింది. రైతులకు ఇచ్చి, వారి దగ్గరనుండి వసూలు చేసుకోవటం, తసీదులు ఇవ్వటం, పంచాయితీబోర్డుకి కట్టి, దానిని ప్రజోపయోగంకోసం ఖర్చు చేయటం జరుగుతూ ఉండేది. ఇప్పుడు వచ్చినటువంటి చిక్కు ఏమిటంటే, ఆ రైతులు అందరూకూడా, అక్కడ మేపుకొన్నట్లయితే, అవతలకు పోవలసి వస్తే కష్టం. అదీ, కాలువలు, మిట్టలు దగ్గర వచ్చిన తగాదా అన్నికలసి ఇంత పెద్దది అయింది. ఈ తగాదా, ఈ కూలీ రేట్లకు సంబంధించినది కాదు. కలెక్టరుగారుకూడా ఆ గ్రామాన్ని సందర్శించారు. Superintendent Police వారు కూడ పోయివారు. రెవిన్యూ అధికారులు కూడా పోయినారు. రాజీ కోసం ప్రయత్నంచేసి, ఈవిధంగా కూలీరేట్లు తీసుకోవాలని చెప్పారు. అయినా అవతలివర్గంవారు ఒప్పుకోక పోవటంవల్ల వీలులేని పరిస్థితులు ఏర్పడటం వల్ల, కూలీలకు, రక్షణ, మద్దతు ఇవ్వవలసివచ్చింది. గుంటూరు, కృష్ణా నుంచి వచ్చిన కూలీలకు ప్రభుత్వ మద్దతు లేకపోయినట్లయితే, అక్కడ సాయంలేని పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ న్యాయంగా కూలీలకు కొంత రక్షణ ఇవ్వవలసిన పరిస్థితిలో జరిగిందితప్ప, ఇతరత్రా పార్టీ తత్వంతోగాని, మరొక విధంగాగాని జరిగినది కాదు. ఇది political అంటే, అన్యాయం అనే చెప్పాలి. జిల్లా కలెక్టరులాంటి పెద్దలు అక్కడ రాజీ చేయడానికి ప్రయత్నం చేశారు. అచ్చట ప్రభుత్వంతో పరిస్థితులు పర్యాటుచేయడానికి ఎంత ప్రయత్నం చేసినవ్యక్తికి కూడా, అవతలివాడు ధిక్కరించటంవల్ల, ఇటువంటి జరిగింది. ఈ పరిస్థితులలో పోలీసు అక్కు వింధించటం అన్యాయం అని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎస్. వేమయ్య :— ఇప్పుడు మాట్లాడిన సోదరుడు, మహానంద చెప్పినట్లు ఈ బంజరు భూములు, పొరంబోకులు పట్టిగట్టున మేతకు సంబంధించి కాదు. వ్యవసాయ కూలీలకు సంబంధించినది. వారి, అయ్యా మా కూలి పెంచండని అడగటం జరిగింది. కూలి పెంచుకొనేందుకు ప్రయత్నాలు చేస్తూ సంప్రదింపులు జరిగే సందర్భంలో ఘర్షణ వచ్చింది. ఆ ఘర్షణలో వచ్చిన రెండు పార్టీలకు దెబ్బలు తగిలాయి. రెండు ప్రక్కల కూడా తప్పు జరిగింది. పోలీసు వాళ్లు నిష్పాతంగా ఉన్నారా ? లేదా ? ఉన్నారంటే నిదర్శనం ఏమిటి ? Arrest చేస్తే రెండు ప్రక్కల చేయవచ్చుగదా ? 100 పైగా హరిజనులనే ప్రత్యేకించి, ఒక ప్రక్క వాళ్లనే arrest చేయటం, అవతలి వారిని ఒక్కరిని arrest చేయకపోవటం. పక్షపాతం అనిపించుకోవటం లేదా—అన్నదే నా ప్రశ్న. రెండవ కారణం, బైట నుంచి కూలీలను తెచ్చుకోవటం తప్పా అని అడిగారు. బైట నుంచి వచ్చిన వాళ్ళని, పిల్లు కొట్టడంలేదు. తిట్టటం లేదు, మేము ఏదో కూలి అడుగుతున్నాం. మా కడుపు కొట్టవద్దు న్యాయమైన కూలి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం, మీరురావద్దని, బ్రతిమిలాడి చెప్పుకొంటూఉంటే, వారిని అక్రమంగా కొట్టటం కూడా జరిగింది. వారిని arrest చేయటం జరిగింది. ఆడవాళ్ళని, పిల్లలను, ఒక గుట్టగాజేర్చి గాస్ వదలటం, వాళ్ళందరిని మూసి పెట్టటం జరిగింది. వారికి మద్దతుగా ఉండడానికి, police తీరులలో ఇంటి నుంచి జనాన్ని తీసుకువచ్చారు. ఇది చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎర్రంరెడ్డి వెంకురెడ్డి మొదలైనవారు, ఆ ప్రక్క గ్రామాల నుంచి రావద్దని చెబుతూఉంటే, వారిని ఆ ప్రక్క ఊరిలో ఎందుకు arrest చేయవలసివచ్చింది. రేవాలా అనే ఆ గ్రామంలో, అక్కడ కూలీకి పోవద్దని చెబుతూఉంటే, ప్రక్క ఊరిలో ఎందుకు arrest చేయవలసివచ్చింది. ఇది Collector వద్దకాల దృష్టికి కూడా తీసుకువచ్చాం. నేను పత్రికలో కూడా ఒక statement ఇచ్చాను. Collector అక్కడకు రాజీ చేయడానికి వెళ్లాడు చేస్తానన్నాడు. వారు చెప్పింది విన్నాడు. ఏమీ చేయకుండా పోయాడు. జిల్లా కలెక్టరు నిజంగా ప్రయత్నం చేసిఉంటే, రాజీ కుదిరేది. కాని ఆయన ఏమీ ప్రయత్నం చేయలేదు. కాని Deputy Collector, తహసీల్దారు, బాలా sincere గా, మేము చెప్పినట్లు పోండి అని ఎంతో ప్రయత్నం చేశారు. చాలా సమంజసంగా చేశారు. కాని Deputy Collector చేసినటువంటి న్యాయాన్ని ఈ కూలీలు ఒప్పుకోలేదు. ఈ direction భూస్వాములు ఒప్పుకోలేదు. కొంత మంది రైతులు కూడా, వ్యవసాయ కార్మికులు కోరిన Demands అంగీకరించారు. కొంత మంది వ్యవసాయ పనులు కూడా సక్రమంగా చేసుకొంటున్నారు. కాని పోలీసు వాళ్లు, ప్రత్యేకించి Circle Inspector వీళ్ల మీద చర్య తీసుకోవటంలో, పక్షపాతం చూపిస్తూ, ఒక ప్రక్క మాత్రమే arrest చేశారు. వాళ్లు ఇచ్చిన report తిరిగివేసి, తప్పకుండా report నేకరించి, ఒక పద్ధతిగా వ్యవహరించారన్నది ముఖ్య

మైనది. ఈ విషయంలో సరి అయిన విచారణ చేయించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా ! గౌరవ సభ్యులు, ఉభయులు చెప్పిన version విన్నాను. నాకు వచ్చిన information ని బట్టి దామర మడుగు గ్రామంలో agriculture labour, wages ఎక్కువ కావాలని కోరుతూ ఒక agitation start చేయాలని programme వేసుకొన్నారు. అది 8-8-67 నుంచి 20-8-67 వరకు advance గా agitation start చేస్తున్నారు. కాబట్టి Police బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రక్క గ్రామాదుల నుంచి పని చేసే కూలీలను, ఆ గ్రామాలవారు తెచ్చుకొన్నారు. 11-8-67 న వారు ఆ దారిన పోతున్నప్పుడు Sub Inspector warn చేసినప్పటికీ కూడా, The pelted missilies and caused injuries to 13 persons. Labour లో ముగ్గురికి injuries అయినాయి. బందోబస్తులో ఉన్న నలుగురు constables కి దెబ్బలు తగిలాయి. అప్పుడు లాఠీచార్జీకి resort చేశారు. అది ఏమీ effect లేనందున ఈ situation గ్రామంలో tense గా ఉన్నది కాబట్టి, Section 144 promulgate చేశారు. ఈ labour group led by Sri Dakka Vemu Reddy, Sri Palicherla Venku Reddy వీళ్లు ఏమి చేశారు. వి. దశరాధరామరెడ్డి అనే ఆయన పోలాలు వైపు defying 144 బయటవాళ్లను రానివ్వకుండా obstruct చేయడానికి పోయినారు.

The Police Party and the Taluk Magistrate stopped that party. As the situation was going out of control, tear gas was used: this had the desired effect, and the crowd dispersed. Later, some men and women were arrested and sent for judical custody. On 22-8-1967, two persons were found obstructing coolies being brought to Damaramadugu and were arrested after due warning by the police. Inspite of propaganda by the Leftist leaders, outside coolies from neighbouring villages attended to work along with local laboures. However, stray incidents like pelting of stones by local labourers and skirmishes continued. The Deputy Superintendent of Police' Nellore, and the Revenue Divisional Officer, Kavali visited the place and suggested that the labourers should come to some agreement. The District Collector, Nellore also visited the village and heard both parties. The Collector suggested to the ryots to take the local labourers first and then employ outside coolies' if ncessary, for which the ryots agreed, whereas the labour leaders were not satisfied. Telugu printed pamphlets were issued by both the rival parties making allegations against each other The allegations made agains the police are baseless. The Circle Inspector of Police, Kovur and the Sub-Inspector of Police, Butchireddipallem, are camping in the village with an armed reserve party. The Taluk Magistrate extended the order and S. 144 for a period of 30 days from 13-9-'67 to 12-10-'67. The atmosphere in the village is calm now and the agricultural work is progressing steadily.

నేను మనవిచేసేది, అక్కడ agricultural work unimpaired గా unhampered గా పోవాలంటె, అది చాలా అవసరం. వాళ్లకు, మనకు అవసరము. అదే విధంగా న్యాయంగా ఏదైనా ఆ argicultural labour కు వాళ్లకు ఎక్కువ కూలి కావాలంటె వాళ్లు అడగవచ్చు. తెచ్చుకోవచ్చు. దానికి సమంజసంగా ఏ కార్యక్రమమైన చేయవచ్చు. తప్పేమిలేదు. కాని దీని వాసన చూస్తే, ఇతరుల interference ఎక్కువ ఉన్నట్లు కన్పడుతున్నది నాకు. Political పార్టీలు మనకు ఏమీ అవసరంలేదు. మనం మెదలకుండా ఉండే వాళ్లు కాగు పడేటట్లు ఉన్నారు. వాళ్లు వాళ్లు ఏదో agreement కు వచ్చేటట్లు నేను భావిస్తున్నాను. Let us stay our hands. After all, if the agricultural labour gets a little more, we are happy. Certainly, అక్కడి రైతులు అక్కడ పొలాలు బీడుపెట్టుకోవాలని ఉండరు. కాస్తోకూస్తో ఎక్కువ కార్యక్రమం చేసుకోనేటటువంటి వర్ధతి దేశం మొత్తం మీద ఉన్నది, ఇక్కడ ఒక చోటనే కాదు. అందుచేత, ముఖ్యంగా ఆ pressure వచ్చినప్పుడు నాట్లువేసేటప్పుడు ఆ కార్యక్రమం వచ్చినప్పుడు ఇస్తారు. వారు కోరుకోవడంలో తప్పేమీ లేదండి. మేము అడ్డగించము, ఎవరూ అడ్డగించరు కూడా. కాని ఈ printed pamphlets కూడా వేస్తున్నారు అంటే దీని వెనుక ఏదో ఒక కథ ఉన్నదని తెలుస్తున్నది. అందుకని ఉభయ పార్టీలకు మన ఔక్యం గనుక లేకపోయినట్లతే వారు సర్దుకొంటారని నేను భావిస్తున్నాను.

re: BOAT TRAGEDY AT MYLIGANOOR IN ADONI TALUQ

Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :— Mr. Speaker, Sir: On or about 27th August 1967 a ferry plying across the river Tungabhadra near Mylaganoor in Adoni Taluk capsized. About 9 persons were drowned and 4 persons survived in the tragedy. The cause for the capsize was over-loading of the ferry boat due to the cupidity of the ferrymen who loaded 13 persons instead of 7 to 8 persons Among those who died is one Mr. M. Narsappa, Sarpanch of Arlamanda panchayat in my constituency. The ferry service in that area is absolutely not efficient, as it is a backward area and is bordering Mysore State. In the circumstances, I would appeal to the Government to take adequate steps to ensure efficient maintenance of ferry system at Mylaganoor and the adjoining ghats besides conducting an enquiry into the circumstances of the tragedy to prevent the repetition of such catastrophe in public interests.

Sri K. Brahmananda Reddy :— The incident referred to in the Call-Attention notice has not taken place in the limits of the State. It is reported that the Superintendent of Police, Rayachur, Mysore State, has informed the Superintendent of Police, Kurnool, on 3-9-67 that a ferry boat carrying 14 passengers capsized on 31-8-1967 at 10-30 Hours in Tungabhadra river in the limits of Yegnal village, Sindhanoor Taluk, due to harsh and negligent act of the accused ferry-men, namely, Mobba Vemappa and Kistappa, as a result of which 4 passengers were reported to be missing and 10 passengers

reached the shore safely. He has also reported that both the ferry men were absconding. A case under S. 304-A I. P. C. has bee registered at Bulaganoor Police Station and investigation has bee taken up. A sharp look-out is being maintained for the missin persons and also for the accused persons. I am sorry that one of th voters of Mr. Satyanarayana Raju died in this unfortunate incident I convey my condolences.

re : NON DISPOSAL OF COTTON TO THE EXTENT OF TWO LAKH KILOGRAMS IN KRISHNA AND GODAVARI DELTA AREAS.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇప్పుడు మనము పత్తిని ఇతర దేశాలనుంచి తీసుకొంటున్నాము. మనము పత్తిని ఇతర దేశాల నుంచి తెప్పించుకోకుండా మన దేశంలో నే వేస్తాము అనే అభిప్రాయముతో delta areasలో గవర్నమెంటు చాలా encourage చేసి, subsidies ఇచ్చి వారికి అన్ని సౌకర్యాలు కలిగించి, పత్తి ఉత్పత్తి చేయమని అంటున్నారు. రైతాంగం ఏమైన ఇతర పంటలన్నీ మానుకొని పత్తిని కావలసినంత ఉత్పత్తి చేశారు. కాదు వాళ్లస్థితి ఇప్పుడు ఎట్లావచ్చింది. ఆ పత్తిని కొనేవాళ్లు లేకుండా మిగిలి పోయేటటువంటి పరిస్థితి వచ్చింది. పత్తి లేదు అనే పేరుతో factories అక్కడ మూసివేస్తున్నారు. అమెరికావాళ్లు ఏమైన మా పత్తిని మా edible oils రెండూ తీసుకొంటేనేగాని మీకు గింజలు ఇవ్వము అని ఆ పత్తిని మన పత్తిని పెడుతున్నారు. అందువల్ల, ఇక్కడ రైతాంగము ఏమైనా చాలా కష్టపడి పోతున్నారు. పోనీ పండించవద్దు అంటె మానుకొంటారు. కాని పత్తిని పండించేది మనము encourage చేసి; Department పెట్టి, మనము వాళ్లకు protection ఇవ్వకపోతే అసలు India లో production ఎట్లా జరుగుతుంది? production అయినదాని ఉపయోగం ఎట్లా జరుగుతుంది? గుడ్డలు లేకుండా ఇతర దేశాల నుంచి పత్తి మనము తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల, ఈ industrial policy, agricultural policy రెండూ కూడా mix up చేసి ఒక central policy ఉండేటట్లు, ఇప్పుడు తేవాలి. ఆ తరువాత Krishna District లో, West Godavari లో కొన్ని ప్రాంతాలలో వేసినటువంటి పత్తిని కూడా వేంటనే release చేసేటట్లు ప్రభుత్వము చర్య తీసుకొని ఈ క్లిష్ట పరిస్థితి నుంచి రైతాంగాన్ని రక్షించాలని దీనిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ వి. తిమ్మారెడ్డి):—అధ్యక్షా, మన పత్తి అమ్మకం కాకుండా తిరిగిపోయినమాట వాస్తవమే. కాని ధర రైతాంగము ఆశించినంత రావడం లేదు. కారణం ఏమిటంటే, ఈ పత్తి అమ్మకం మీద, movement మీద, ధరలు మీద కొన్ని ఆంక్షలు ఉన్నాయి. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వము మిగతా పంటలతోపాటు, మన ప్రభుత్వముకొన్ని rules సడలించారు. ఇప్పుడు ఈ పత్తి ఎవరైనా ఎక్కడికైనా వచ్చి కొనుక్కొని పోయేదానికి అవకాశం ఉన్నది, వచ్చిన ఇబ్బంది ఏమిటంటే ఆంధ్రలో ఈ సి.సి యేండ్లనుంచి చక్కని పత్తి నుండి [illegible] కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు పంట పండించేదానికి

సహాయలన్నీ చేస్తున్నారు. కాని దీనిని అమ్ముకొనేదానికి కొన్ని ఇబ్బందులు ఇంకా ఉన్నాయి. వాటిలో యీ పత్తిని bales గా press చేసేదానికి machine లేదు. దానికి అసలు 3, 4 లక్షలు అయ్యేటట్లు ఉంది. మన ప్రభుత్వము Co-operative department నుంచి 6, 7 లక్షలు వాళ్లకు సహాయం చేసింది. అది చాలడంలేదు. ఇప్పుడు మన ప్రభుత్వములో proposals ఉన్నాయి. దానికి Co-operative Minister గారు శ్రద్ధ చూపుతున్నారు. త్వరలోనే వాళ్లకు ఒక pressing machine పెట్టుకొనే దానికి సహాయ పడగలరని ఆశిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం దగ్గరికి మొన్న ఒక officer పోయినాడు, ఇంకా రాలేదను కుంటాను. నేను 3,4 రోజులలో పోతున్నాను. ఇంకా పైనా రైతులకు సహాయపడగలిగిన చర్యలు ఉంటే అవన్నీ తీసుకొనే దానికి ప్రభుత్వము సిద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ పత్తి ఇప్పుడు కొంచెముగా అమ్మకం అవుతూ ఉన్నది. 140 నుంచి 180 నయాపైసలవరకు K.G. ధర ఎక్కువ పెరుగుతూ ఉన్నది. కొంత lift చేసినారు. మిగతాది కూడా lift అవుతుందని ఆశిస్తున్నాను.

re:—Non-purchase of Country tobacco from the producers in Guntur District

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, నాటు పొగాకు గురించి క్రిందటి తడవ ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. ప్రభుత్వం ఆ విషయంలో కదిలింది అనుకొన్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా ఏమి చేయలేదు. నేను డిల్లీ వెళ్లినప్పుడు ఆ కార్పొరేషన్ వారిని పటేల్ గారిని, కేంద్రమంత్రి దినేష్‌సింగ్ గారిని కలుసుకొని యీ విషయాలు విపరం చేయడం జరిగింది. వారు జులో చిమ్మ్వాన్నామన్నారు. ఇదివరకు రు. 280 అమ్మ్వి క్వింటల్ పొగాకు ఇప్పుడు 200 కక్కూర్తికి అమ్ముకొంటున్నారు మళ్లీ ఇప్పుడు పంటకు కావలసిన డబ్బు లేనందున పరోపిధంగా కాకాలని అమ్ముకొంటున్నారు. తమవద్ద ఉంచే టాక్సెస్ యివ్వాలని, రైతులయిండ్లలో పొగాకు ఉండిపోతే గాలికి ఎక్స్‌పోజ్ అయిపాడయిపోతుందని అమ్మేస్తున్నారు. అది స్పెక్యులేటర్సు కొంటున్నారు. ప్రభుత్వం సహాయం చేయలేక పోవడమేకాక చాల తక్కువ ధరకు మధ్యదళారుల చేతులలోకి పట్టుపోయి, అసలు ప్రొడ్యూసరుకేమీ లాభంలేకుండాపోతోంది. ఆ ప్రమాదం పోవాలి. ఏ ధరకుపడితే ఆ ధరకు అమ్ముకునే పరిస్థితులు లేకుండా ప్రభుత్వం సహాయపడాలి. ఒక ఉదాహరణ చెబుతాను. రెల్లు పొగాకు అని ఉన్నది. అది 15, 20 ఉంటుంది ఒకరు కొందామని వెళ్లి బేరము చేస్తే ఆ ప్రక్కన ఉన్న రైతు మంచి పొగాకే రు. 25 లకు యిస్తామని చెప్పారు. అతడు గణితేక రు. 30 అయినా వస్తుందని యిస్తే వీళ్లుకొని 150కు, 200కు అమ్ముకొంటారు. ఆ ధర ఏ ప్రొడ్యూసరుకైతే రాకూడదని అనుకొంటున్నామో వండించే రైతు ఆ ప్రయోజనం పొందాలని అనుకొంటున్నామో అది మాత్రము జరగడంలేదు. ఆ పొగాకు యీ వెలలో అమ్ముడుకాకపోతే మళ్లీ కొనడానికి కొంతమంది ఆ రైతుకక్కూర్తి ధరలకు ఆబ్లిగ్ అవుతున్నారు. మీ ద్వారా

గురించి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌గాని, సెంట్రల్ గవర్నమెంటు కామర్సు డిపార్టుమెంటుగాని, మన ప్రభుత్వంగాని ఏమి చర్యలు తీసుకొన్నారు. మన ప్రభుత్వం ఏమిచేయబోతున్నదో చెప్పాలని మంత్రిగారి దృష్టికి తీసుకవస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అధ్యక్ష, ఇది యీనాటి సమస్యకాదు. చాలా కాలంనుంచి ఉండిన సమస్య. మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడ కేంద్ర ప్రభుత్వంతో యీ విషయాలగురించి చర్చించడం జరుగుతోంది. ఈ మధ్య ఆల్ ఇండియా టొబాకో కమిటీ ఇక్కడ జరిగితే, అక్కడ చీఫ్ మినిస్టర్ గారు స్టాటిస్టిక్స్ మాట్లాడ వలసివచ్చింది. ఏ పొగాకువల్ల యీ దేశంలో ఎక్సైజ్ డ్యూటీ పేరుతో చాచాపు మారుకోట్లరూపాయలు కేంద్రప్రభుత్వానికి ఆదాయం వస్తోందో, మన రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యే పొగాకుతో కేంద్ర ప్రభుత్వానికి 25 కోట్లరూపాయలు ఫారిన్ ఎక్స్‌చేంజ్ వస్తోందో, అటువంటి పొగాకు పండించే రైతాంగానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు చూపినట్లు కనబడదు. పండించేదానికి యింతో అంతో సహాయపడుతున్నారు. కాని పండించే రైతుకు గిట్టుబాటు ధర రావడానికి పంట చెడిపోయినప్పుడుగాని ఎక్కువపంట పండినప్పుడుకాని రైతుకు నష్టం రాకుండ చేయవలసిన సహాయ కార్యక్రమం యింతవరకు చేయలేదని చెప్పవలసివస్తుంది. ఈ పొగాకు పంట యీ సంవత్సరం ఎక్కువ పండింది. గ్లట్ వచ్చిందని వింటున్నాము; చూస్తున్నాము అనుభవిస్తున్నాము. వచ్చే సంవత్సరం ఏకరేజ్ తగ్గుతుంది; అప్పుడు ధర కొంచెం పెరుగుతుంది. ఏకరేజ్ తగ్గి ధర పెరిగినప్పుడు అవతల సంవత్సరంలో ఏకరేజ్ పెరిగి, పంట పెరిగి, ధర పడిపోతుంది. ఇది ఒక సర్కిల్‌గా జరుగుతూంటుంది. అందువల్ల ప్రొడక్షన్ లిమిట్సు కంట్రోల్ చేస్తే బాగుంటుందని ఆలోచన ఉన్నది. దీనికి కేంద్రప్రభుత్వంలో మూడుసార్లు దినేష్‌సింగ్‌గారితో, మూడు పార్లు జగ్‌జీవన్ రామ్ గారితో మాట్లాడినాను. లేటెస్టుగా జగ్‌జీవన్ రామ్‌గారితో మాట్లాడితే నివ్వారు—I have referred it to the Agriculture Ministry, Finance Ministry, వారు చేసే ప్రయత్నం వారు చేస్తున్నారు. ఇక్కడ వ్యవసాయశాఖ పరిస్థితి ఎట్లా ఉన్నదో, కేంద్రంలో కూడ అగ్రికల్చరల్ మినిస్ట్రీ పద్ధతి దాదాపు అదే విధంగా ఉంటుందని ఊహించుకోవలసి వస్తుంది. ఈ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటు ఎంత వేవటికి వరాధీనంమీద బ్రతకవలసిన డిపార్టుమెంటు. నలుగురూ దయవడివమ్మితేకే గతులు ఉన్నవి. ఎందుకు జరగవలసిన వ్యాయం జరగదు అని చెప్పుకొనేస్థితికి యీడిపార్టుమెంటు యింకారాలేదు. సభ్యుల అభిమానం ఆదరణ ఉంటే, పరిస్థితి పరివర్తన తుందని ఆశిస్తున్నాను. కరువులు కాటకాలు వచ్చి దేశంలో తిండి లేకుండ, బేడలు లేకుండ, చక్కెర లేకుండ వస్తే దేశంఅంతా హాహాకారాలు వినబడతాయి. అది చేయాలి, ఇది చేయాలి అంటారు. తరువాత అదంతా మరచిపోతారు. ఇది దేశంలో రాజకీయనాయకులు, ఆర్థిక శాస్త్రజ్ఞులు గొప్పవారు అంతా మరచిపోకుండ దృష్టిలో పెట్టుకుంటే ఏమైనా జరుగుతుంది. నేను 25. 26. తేదీలలో ఢిల్లీకి పోతున్నాను; మళ్ళీ యీ విషయాలు వారిదృష్టికి

తెస్తాను. వావిలాల గోపాలకృష్ణయ్య పొగాకు వాడకూడ యిన్చగించరని మనిషి. పొగాకు పండించే వాళ్ళు, నష్టపడుతున్న రైతులు, గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి మిగతా జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులు యిక్కడ ఉన్నారు. వారు ఆయా జిల్లాలలోని పరిస్థితులగురించి చెబుతూనే ఉన్నారు. నేను చేయ గలిగింది చేస్తున్నాను. వాళ్ళు కొంచెం మించిన పరిణామంతో ఉన్నట్లు కనబడుతోంది. వారు చెప్పినట్లు 5 మిలియన్లు లేదు. 2½ మిలియన్ల కె. జి లకు తగ్గింది యిప్పుడున్న quantity for disposal. దానికి సంబంధించి ఎస్సెన్షియల్ కామొడిటీ ఉండి ఇండియా గవర్నమెంటు సరిగా చూసేట్లు కనబడము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ తగ్గినదికూడ తక్కువ ధరకు అమ్ముడు పోయినది. అందువల్ల రైతులకద్ద స్టాకు లేదన్నమాటేగదా, వారికి ఉపయోగం లేకుండ పోయినది; అది వారు నష్ట పడ్డారన్నమాట.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కరువు వచ్చినప్పుడు వ్యాపారస్థులకే ఎక్కువ లాభాలు వస్తూంటాయి. దానిలో కొంతమంది ఎక్స్‌పర్ట్స్ ఉంటారు. మనబోటి వారంకూడ కొంచెం సహాయపడటం జరుగుతూ ఉంటుందేమో అప్పుడప్పుడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మీరేమైనా చేస్తున్నారేమో గాని నేను ఎన్నడూ చేయలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—పాతివ్రత్యం ఒకరు చెప్పేదిగాని తను చెప్పుకొనేది కాదు. ఈ పొగాకు గురించి సాధకబాధకాలు చాల ఉన్నవి. ప్రభుత్వం తీసుకునే చర్యలు తీసుకుంటోందని మనవి చేస్తున్నాను.

re:—SERIOUS FOOD SITUATION IN ANANTAPUR DISTRICT.

శ్రీ కె. అంజనరెడ్డి:—అధ్యక్షా, ఈ విషయంలో క్రితం రెండుసార్లు కాల్ ఎటెన్షన్ మోషన్ ఇవ్వటం జరిగింది. ఇది మూడవ కాల్ ఎటెన్షన్ మోషన్. క్రితం ఇది మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినపుడు హామీలు ఇచ్చారు. కాని ఆ హామీలు ఇంతవరకు హామీలుగానే నిల్చిపోయాయి. శ్రీ తిమ్మారెడ్డిగారు అనంతపురం వచ్చినపుడు ఆ ప్రాంత శాసనసభ్యులతో, ఇతర ముఖ్యులతో ఆ ప్రాంత పరిస్థితి సమీక్ష చేసినతర్వాత వారు ఒక హామీ ఇచ్చారు. "ఈ ప్రాంతంలో ధాన్యం చాలా అవసరము; ధాన్యం ఎక్కువ పండించే రాష్ట్రంలోనే ఒక మూల ఉపవాసాలు ఉండటం మంచిదికాదు; ఆ దృష్టితో మీకు తప్పకుండా 4000 టన్నుల బియ్యం, 2000 టన్నుల వైలో, 2000 టన్నుల గోధుమ మొత్తం 7 వేల టన్నులు ప్రతినెల పంపించేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ కూడ అట్లాగే నిలిచిపోయింది. దురదృష్టవశాత్తు ఇంతవరకు అక్కడ వర్షం పడలేదు. ఆ ప్రాంతంలో మొన్న పండుగ జరిగిన రోజునకూడ పదిమందిఉన్న ఒక కుటుంబానికి ఒక కిలో బియ్యంకూడ ఇచ్చే స్థితి లేకపోవటం దురదృష్టకరమైన విషయము. హిందూపురం తాలూకాలో చిలమత్తూరు అనే ప్రాంతంలో గత మూడు వాలుగు సంవత్సరాల నుండి పంటలు పండలేదు. అక్కడివారు తమ ఇండ్లలో ఉన్న

పాత్రలుఅన్నీ అమ్ముకొన్నారు. చేయటానికి ప్రజలకు పనులు దొరకటంలేదు. మడకసిర, హిందూపురం, కళ్యాణదుర్గం ఇవన్నీ బెల్ట్ ఏరియాస్ క్రింద ఉన్నవి. ఆ ప్రాంతంలో ప్రజలు చేయటానికి పనులులేవు ? ఆహారధాన్యాలు సరఫరా లేదు. అనంతపురంజిల్లా మొత్తానికి 7 వేల టన్నులు పర్మితి నెల పంపించే దానికి వీర్పాటు చేయాలి. ఆ బెల్టు ఏరియాలో ఉన్న రిస్ట్రిక్షన్ అట్లాగే ఉంచుతూ అక్కడ తప్పకుండా ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టి అక్కడ పనులు కల్పించటానికి అత్యవసరంగా కొంత డబ్బు కేటాయించి పనులు కల్పిస్తే తప్ప ఆ ప్రాంతంలో ప్రజలు బ్రతికేస్థితి లేదు. అక్కడ వరుసగా క్షామాలు వస్తున్నవి. మళ్ళీ 52-53 కరువు జ్ఞాపకం చేసే పరిస్థితి ఏర్పడుతుందనే భయంగా ఉంది. అసలు హిందూపురం పెనుకొండ తాలూకాలోని ప్రజలు చైతన్యం లేనటువంటి వారు. అటువంటివారు విధిలేని పరిస్థితిలో సబ్ కలెక్టర్ గారివద్ద ఘోరావో చేయ వలసిన పరిస్థితి ఏర్పడిందంటే. అక్కడి పరిస్థితి ఎంతవరకు దారితీసిందో మీరు యోచించవలసిఉంది. మంత్రిగారికి మాపై చిన్నచూపు లేకుండా తప్పకుండా ఆ ప్రాంతానికి ధాన్యం సరఫరాచేసి ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టాలని, కరువు పనులు కల్పించటానికి డబ్బు శాంక్షన్ చేయటానికి శాయశక్తులా కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ టి. నాగిరెడ్డి: —అధ్యక్షా, మేము యీ కాల్ ఎటెన్షన్ నోటీసు ఇచ్చిన తర్వాత కూడ ఏదైనా వర్షంవస్తే పరిస్థితి కొంత బాగుపడుతుందని ఆశించాము. కాని మాకు వస్తున్న వార్తలనుబట్టి ఒక్క అనంతపురం జిల్లాలోనే కాకుండా, దాని చుట్టుప్రక్కల జిల్లాలోకూడ చాలా తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది అన్నదిప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి.ఇప్పటికప్పుడే యీవర్షాకాలంలోనే గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడి దాదాపు 6, 7 గ్రామాలలో ప్రభుత్వం మంచినీరు లారీలలో సప్లయి చేస్తున్నది అనే విషయం మంత్రిగారికి తెలిసే ఉంటుంది. ఇన్ని నెలలు వర్షాకాలం గడచిపోయిన తర్వాతకూడ అక్కడ ఒక్క చెరువులోకూడ నీరులేదు; అనే విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. వా దృష్టిలో—ఈ సంవత్సరం ఉండబోయేంత గడ్డు సంవత్సరం గత వది సంవత్సరాలలోను లేదు అనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు చాలా తీవ్రమైన దుస్థితి ఏర్పడిఉంది. మొదటి తొలకరి వర్షానికి వేసిన పంట దాదాపు ఎండిపోయింది. ఇపుడు వర్షం వచ్చినా ఆ పంట పండుతుందనే ఆశ ఎవరికీలేదు. పేరో తుంగభద్ర ఎగువ కాలువ ఉన్న ఆ కొద్ది ప్రాంతంలో—తడిపైరు వేసుకొన్న వారు మాత్రం అంతోఇంతో కొంత పంట పండించుకోగలుతారు. మిగతా మెట్ట ప్రాంతంలో, బావుల క్రింద చెరువుల క్రింద సేద్యం అంతా ఏ పరిస్థితిలోఉన్నదో— అనంతపురం జిల్లా మొత్తంమీద, దానిచుట్టుప్రక్కల ఉన్న జిల్లాలలో ఎట్టి పరిస్థితి ఉన్నదో, ఆ వార్తలు ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాయలసీమ ఎడిషన్‌లో మేము చూస్తుంటాము. ఈ వార్తలు ఆంధ్రప్రభ, ఎక్స్‌ప్రెస్ బెజవాడ ఎడిషన్‌లో కూడ వస్తే ఎంత బాగుండుము అవి వాకు అవిపిస్తుంది. ఎందుకంటె మంత్రిగారికి మాకు ఆంధ్రప్రభ, ఎక్స్‌ప్రెస్ బెజవాడ ఎడిషన్ వస్తుంది. ఆంధ్రప్రభ,

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాయలసీమ ఎడిషన్ ఒక కాపీ మంత్రిగారు స్వయంగా తెప్పించుకొన్నాసరే, లేదా, ఆ పత్రికలవారు మంత్రిగారికి ఫ్రీగా ఒక కాపీ పంపించినట్లయితే వారికి యీనాడు రాయలసీమలో ఉన్న దుర్భరమైన దుర్భిక్షం అర్థం అవుతుందని నేను ఆశిస్తున్నాను. కాబట్టి ఇప్పటి నుండి తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే చాలా పెద్ద ప్రమాదం ఏర్పడుతుంది. గత సంవత్సరం ఒక కదిరిలోనే కరువు తీవ్రంగా తాండవించింది. ఈ సంవత్సరం ఆ కదిరి ఝామం మొత్తం అనంతపురం జిల్లాకు ఆ చుట్టుప్రక్కల ఉన్న జిల్లాలకు వ్యాపించబోతున్నది; ఇది చాలా ప్రమాదకరమైన విషయము అని నేను ఇవాళ ఇక్కడ నిష్కర్షగా చెప్పకపోతే, నా డ్యూటీ నేను చేసిన వాడిని కాకుండా పోతాను. మంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకొని తగుమైన చర్య ఇప్పటినుండే తీసుకోంచేతప్ప, ముందు ముందు రాబోయే దుర్భరమైన దుస్థితిని అధిగమించటానికి తగుమైన శక్తిసామర్థ్యాలు సంపాదించుకోలేమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంజనరెడ్డిగారు కోరినట్లు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ గ్రామాలలో ప్రవేశపెట్టటమేగాక, అక్కడ కరువు పనులు కూడ ప్రారంభించాలి. అమెరికావారు మైలో పంపుతున్నారో లేదో తెలియదు. ఆ మైలో వచ్చేటట్లయితే అనంతపురం జిల్లాలో ఆ మైలో సప్లయి చేస్తే బాగుంటుంది. మేము మైలో తినేవారమే, మాకేమీ బాధలేదు. డెల్టా జిల్లాలకు పంపిస్తే మైలో ముట్టుకోకపోవచ్చుగాని అనంతపురం కడప కర్నూలు జిల్లాలలోని వాళ్లకు మైలో తినటం అలవాటు ఉంది ఈ కష్టపరిస్థితులలో దానిని సప్లయిచేయటం, ప్రజలకు అవసరమైన పనిపాటలు కల్పించటం చేయాలి. అక్కడ ఎన్నో టాంక్స్ ఉన్నవి. అవి పూడిపోయి ఉన్నవి. కొన్ని సగం పూడిపోయి ఉన్నవి. వాటిని తిరిగి ఒకసారి సిల్ట్ క్లియరెన్స్ చేయవచ్చును. ఆ టాంక్స్‌కు నీరు వచ్చే వనరులు పూడిపోయి ఉంటే, వాటిని వెంటనే రిపేర్ చేసినట్లయితే మనం ఒక కన్‌స్ట్రక్టివ్ వర్క్ చేసినట్లు ఉంటుంది. ప్రజలకు పని కల్పించినట్లు ఉంటుంది. తద్వారా మునుముందు ఉపయోగపడేటట్లు ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు తగుమైన చర్యలు తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, అసలే అక్కడ ధాన్యం లేదని అనుకొంటూంటే—పెనుకొండనుండి 500 టన్నులు ధాన్యం మైసూర్‌కో, ఎక్కడికో పంపించటంకోసం ప్రొక్యూర్ చేస్తున్నారని తెలుస్తున్నది. అది మరీ అన్యాయంగా ఉంది. చినముత్తూరు అనే గ్రామం నుండి మొత్తం రెండొందలు మంది లేచివెళ్లిపోతున్నారు. నేను పంపించిన దానిలో ఇతర జిల్లాలను గురించి కూడ ఇచ్చాను. నెల్లూరు జిల్లా మెట్టప్రాంతాలలో కూడ అదే పరిస్థితి ఉంది. విశాఖజిల్లాలో ఆరు తాలూకాలలో అసలు వర్షం లేక తారు పంటల సంగతే మరచిపోయిన పరిస్థితి ఉంది. అనంతపురం జిల్లాలో ఉన్న పరిస్థితి ఇతర జిల్లాలకు కూడ రాబోతున్నవి. ఇప్పటికే కొన్నిచోట్ల వచ్చినవి, విశాఖ, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలతో ఆ

పరిస్థితులు కొంత వచ్చినవి. వర్షాభావం వచ్చేటపుడు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నది. అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితిని పోటనే ఆరికట్టటం. అట్లాంటి పరిస్థితి తక్కిన ప్రాంతాలకు రాకుండా ఉండటానికి ప్రయత్నం చేయటం చాలా అవసరం. శ్రీకాకుళం జిల్లాలో కృష్ణగవరపుకోట తాలూకాలో పరిస్థితి సీరియస్‌గా ఉన్నది. వీటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ముందే పెచ్చరికగా కావలసిన చర్యలు తీసుకోనటానికి ప్రిపేర్ అయిఉండటం మంచిది. అనంతపురం జిల్లాలో, దాని చుట్టుప్రక్కల ఉన్నటువంటి కడప చిత్తూరు జిల్లాలలోని పరిస్థితులను పరిష్కారం చేయటానికి పెంటనే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri T. C. Marappa (Kalyandurg):—Mr. Speaker, In Anantapur District, famine is continuous, chronic and serious. Government, inspite of all the plans, subsidies and famine works, could not root out famine from Anantapur District and from Rayalaseema. Famine, in some parts of the State like Srikakulam and other Districts might be occurring often, but in Anantapur District it does not occur; it is prevailing. Therefore, Rayalaseema, especially Anantapur requires special attention and special grants to root out and remove this chronic diseases rather a chronic curse on the people of Anantapur District. There are so many minor irrigation schemes which could probably be attended to immediately. As Mr. Nagi Reddy and other friends had said, there are about 125 minor irrigation schemes in my own constituency Kalyandurg and there are 20 to 30 tanks with 200, 300 or 500 acres under each. They are kept without water because of failure of rains.

Failure of rains is very natural there. Because it is under the rain-fed area, tanks are without water not only for one year but continuously for 4 or 5 years. When water is not supplied into tanks in that area, naturally the ayacut is left without crops. This year, in the month of June or July, the people with the hope of getting the harvest sold all the seeds in their houses. Then having no grains with them to eat and having no crops either, this year people are starving since 3 months. If that is the position in my constituency, what steps are the Government going to take? We have complained to the District Collector and the R. D. O. of Penukonda. They have sent some persons to visit the area and they got some reports. The people expect from the Government some tangible help, some immediate actsion like taking up famine works which means not laying of roads. Formation of roads is there under the samithis and zilla parishads. Especially in famine areas, I would like to suggest that silt clearance should be given top priority. If that is done it will give two-fold benefit. If at all rains come there, the water will flow in and that will be reserved in the tanks for water supply to the fields. The ayacut under the tank will be sown and harvest can be expected. I would request the Government to take serious and immediate action in faging these human conditions now prevailing in the Anantapur District.

re : Serious food situation in Anantapur district.

Sri G. Siviah :— The legislators from Chittoor district have presented a memorandum to the hon. Chief Minister and a copy of it was given to the hon. Minister for Revenue and Civil Supplies regarding some famine conditions in Chittoor district also. The hon. Minister may kindly have that also in view.

(శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొంత ఆందోళనకరమైన పరిస్థితి అకస్మాత్తుగా ఏర్పడ్డది. ఈ వర్షా కాలంలో వర్షం కురవడం బాగా మొదలు పెట్టింది. ఆలస్యంగా కురవడం మొదలు పెట్టినప్పటికి అకస్మాత్తుగా అని ఆగిపోయింది. వేసిన పంటలు పాడై పోయినాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, అనంతపురం జిల్లాలో కొన్ని తాలూకాలు, చిత్తూరు జిల్లా, కర్నూలు జిల్లాలలో కొన్ని కాటక పరిస్థితులు ఏర్పడినాయి. అటు విశాఖపట్టణంలో కొంత యిబ్బందికరంగా ఉన్నది. మొత్తం మీద వర్షం మీద ఆధారపడ్డ ప్రతి తాలూకా యిటువంటి యిబ్బందికి గురి కాబోతున్నది. నిన్న కొంత వర్షం కురిసిందేమోనని నేను విశ్వసిస్తున్నాను. అక్కడక్కడ కొద్దిగా అనంతపురంలో కొన్ని చోట్ల వర్షం పడ్డది అని ప్రొద్దునే తెలిసినది. వచ్చిన యిబ్బంది ఏమంటే—నేను ఆహార మంత్రిని, రామ మంత్రిని. పురాణాలలో చెప్పుతారు సృష్టిలయం ఈ రెండు ఒక వ్యక్తిలోనే యిమిడి ఉన్నాయని. Nutritive function, destructive function కూడ మన శరీరంలో ఉన్నది. ఈ రకమైన పరిస్థితులకు మనం అకస్మాత్తుగా గురి అవుతున్నాము. నాగిరెడ్డిగారు తెలిపిచ్చినట్లు ఒక పరిస్థితి రాకముందే జాగ్రత్తపడి మనం దానిని ఎదిరించడం కోసం, విషయాలన్నీ anticipate చేసి ప్రయత్నం చేసుకోవాలి. నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారు తెలిపిన్నకముందే మొన్న మధ్యాహ్నమే నేను కమిషనర్ గారితో చెప్పినాను. మీరు వెళ్ళిరండి అని, వారు ఢిల్లీ, Food Ministers' Conference కు పోవలసివస్తుంది. Chief Ministers' Conference కు నేను వెళ్ళడం లేదు. వారు వెళ్ళి రావాలి అదీగాక అనంతపూర్ గాని ఎక్కడ గాని వేద వాళ్ళకు కొనే శక్తి లేదు బియ్యం యిచ్చినా తీసుకొనే శక్తి లేదు. Milo కావాలి. Milo యిప్పుడు మన దగ్గర stock లేదు. Government of India కు telegram కూడ పంపించాము. వెంటనే ఎక్కడ ఉన్నా సరే అనంతపురం జిల్లాలో 1000 టన్నుల milo పంపించమని ఎక్కడ ఉన్నా సరే, ఏ port లో ఉన్నా సరే అదే కాదు broken rice మీద కూడ ఆంక్షలు తీసివేసి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుకు ఫోన్‌లో చెప్పినాము. అనంతపురం జిల్లా నుంచి ఎవరైన broken rice తీసుకుపోయేటట్లయితే వెంటనే ఏర్పాటు చేయవలసిందని, ఏర్పాటు చేయవలసిందని ఇదివరకే కలెక్టరుగారికి కొన్ని వేల క్వింటాళ్ళ లక్షల రూపాయలు ఏర్పాటు చేసి ఉంటిమి. ఎందుకంటే అక్కడ వర్తకుల దగ్గర శక్తి లేదు, వాళ్ళు పోయి కొనుక్కొని వచ్చి అక్కడ సరఫరా చేసేందుకు అందుకనే కలెక్టరే ఆ ఏర్పాటు చేసి డబ్బు యిచ్చి తెప్పించి అమ్మించమని పోగా లక్ష 47 వేల రూపాయలు మిగిలి ఉన్నాయి. ఇవి

సరిపోవు అంటే ఇంకో 5 లక్షలు యివ్వమని వెంటనే నేను కమిషనర్ గారికి చెప్పి ఉన్నాను. అందరికి తెలిసిన విషయమే. ఒక నెల క్రిందట రాయలసీమ 4 జిల్లాలను ఒక zone గా చేసి ఉంటిమి. ఆ 4 జిల్లాలలో ఎక్కడ ఆహారం ఉన్నా ఒక జిల్లా నుంచి యింకో జిల్లాకు పోవడం కొరకు ఏర్పాటు చేశాము ఇన్ని చేసినప్పటికి యిది చాలదు. నిన్న ఉదయం వెళ్ళి ఉండాలి. లేకపోతే నిన్న సాయంత్రం వెళ్ళి ఉంటారు. CARE Organization వారు చిన్న పిల్లలకు, disabled persons కు లేక working people కు, వాళ్ళకు సహాయం చేసి ఆహారం పంచడం కోసం కొంత ఏర్పాటు చేస్తారు. 3, 4 నెలల క్రిందట మహబూబ్‌నగర్‌లో అటువంటి కార్యక్రమమే చెప్పినప్పుడు CARE Organization వారు చేశారు. ఇది వరకు అనంతపురంలో కూడ కొంత పని చేశారు. CARE Organization యొక్క director ను వెళ్ళి అక్కడ వెంటనే అటువంటి ఏర్పాటు చేయమని చెప్పి ఉన్నాము. గోపాలకృష్ణయ్యగారు తెలిపిచ్చారు. అక్కడ నుంచి బియ్యం వసూలు చేసి బైటికి పంపిస్తున్నారని. అటువంటి పొరపాటు ఏమి చెయ్యము. అది జరగదు కూడ 147 టన్నుల బియ్యం అక్కడ ఈ బోనస్ స్కీము క్రింద procure చేయబడ్డది. అది అక్కడ ఆ జిల్లాలోనే ఉంటుంది గాని అది బైటికి తీసుకుపోవడం అనే విషయం లేదు. ఇప్పుడు మనకు ముఖ్యమైన సమస్య—అసలు ఆహార కొరత కాదు. ఆహారం ఎక్కడ నుంచో, కృష్ణా జిల్లా నుంచో తెప్పిస్తాము పంపిస్తాము. కాని కొనే శక్తి కావాలి. Most important thing is the purchasing power. ఎట్లా create చేయాలి అనే విషయం మన మందరము ఆలోచించవలసి యున్నది. దానికి ముఖ్యంగా నేను పంచాయితీరాజ్ మంత్రి రామస్వామిగారితో, ఇరిగేషన్ మంత్రి సిద్ధారెడ్డిగారితో చర్చించడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఇది వరకు తీసుకోబడ్డ పనులు ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తి చేయడం. Relief works తరువాత వస్తాయి. General గా ఉన్న పనులన్నిటిలో tempo తీసుకొని వచ్చి ఆ పనులు పూర్తి చేయడానికి general funds నుంచి అయినా పరే, అన్ని funds ను divert చేసి ఒక integrated programme తీసుకొని, ముందు productive works చేతిలోకి తీసుకొని సుష్టిగా దీనిలో కార్యక్రమం జరపడం కేవలం ప్రభుత్వ యంత్రంవల్లనే యిటువంటి సమస్య పరిష్కారంకాదు. ఇదివరకు కూడ ఒ టి ఆలోచించి ఉంటిమి. మన State లో famine వచ్చినప్పుడు గాని, drought వచ్చినప్పుడు గాని, floods వచ్చినప్పుడు గాని pestilences వచ్చినప్పుడు fire వచ్చి devastation అయినప్పుడు గాని వెంటనే ఏదైన ఒక organisation వెళ్ళి అదుకొని, ఈ administrative bureacratic, ఈ restrictions కు లోబడే ట్లయితే, అదంతా అయిపోయిన తరువాత, చచ్చిపోయిన తరువాత మనం మేమ్తా ఉంటాము. కలెక్టర్కు ఎంత freedom యిచ్చినప్పటికి ఎంత scope ఇచ్చినప్పటికి; వారు కూడ ఒక పద్ధతికి లోబడి ఉన్నారు కనుక వెంటనే act చేయలేకపోతాము. అందుచేత Quasi official, non-official organization

ఒకటి promote చేసి, continuous గా దానికి కొంత funds, urban areas లో గాని లేక industries దగ్గర నుంచి గాని ఎక్కువైతే purchasing power ఉన్నదో వాళ్ళదగ్గర ప్రొగుచేసి, ఏ ప్రాంతంలో అయినప్పటికి వెంటనే పోయి ఆదుకొని కొంత relief యిచ్చేటటువంటి Red Cross type of organization ఏదైన ఒకటి promote చేయాలి తప్పదు. లేకపోయినట్లయితే యిది ప్రతినిత్యం, ఎండా కాలంలో fire accidents, వర్షా కాలంలో వరదలు, లేక drought conditions. ఈ రకంగా ఉన్నట్లయితే, యివ్వాళ ఒక్క రోజున ఏదో ఒకరు చెప్పారుగదా అని ప్రసాదం యిచ్చినట్లుగా దానధర్మాలు చేస్తే relief వచ్చేది కాదు. అది కూడ ఆలోచిస్తున్నారు. నేను ఒక request చేస్తున్నాను. రేపు ఉదయం 9 గంటలనుంచి food policy మీద meeting ఉన్నది. కమీషనర్ గారిని రమ్మనమని చెపుతున్నాను. అది ఒక గంటన్నరలో అయిపోతుంది.. అది అయిన తరువాత at about 10-45 a.m. or 11 O'clock. రాయలసీమ మెంబర్సు వచ్చినట్లయితే రాయలసీమలో ఉన్న famine conditions విషయంలో మనం తీసుకోబోయే steps గురించి ఆలోచిద్దాము అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తీసుకొన్న చర్యలు నేను మీతో మనవి చేశాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ conditions Central Government కు ప్రాని వంపితే వారు కూడ జాగ్రత్తగా ఉంటారు. అప్పుడు పోయే టట్లయితే మేము చాల late అయినాము అంటారు.

(శ్రీ) వి. బి. రాజు :—ముఖ్యమంత్రిగారు 26 వ తారీఖు వెడుతున్నారు. అగ్రికల్చర్ మంత్రిగారు కూడ conference కు వెడుతున్నారు. నేను వెళ్ళలేక పోతున్నాను. ఎందుకంటె Council ఉన్నది. ఈ విషయాన్ని అక్కడ take up చేయమని వారితో నేను మనవిచేస్తున్నాను.

re :—NON-PAYMENT OF SALARIES TO THE TEACHERS OF AIDED ELEMENTARY SCHOOLS IN GUNTUR DISTRICT.

(శ్రీ) కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, ఇప్పుడు recent గా మనకు వచ్చిన retrenchment మూలాన Education Department లో కొంత అనిశ్చయ పరిస్థితి ఏర్పడ్డది. ఏ కారణం చేతనో గాని గుంటూరు జిల్లాలో నాకు తెలిసినంత మటుకు aided schools లో చాదాపు 4, 5 నెలల నుంచి grants మంజూరు కావడంలేదు. అది ఎందుకు ఆపుతున్నారో, Government orders మూలాన ఆపారో, D. E. O. యే స్వంతంగా ఆపుతున్నాడో తెలియడంలేదు. ఆఖరికి వారు తిండికి కూడ యిబ్బంది పడే stage కి reach అయినారు. అంతేగాకుండా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులోనేమో పదిపర్సెంట్ ఎకానమీ అని యివ్వవలసిన గ్రాంటులో ఎన్‌ఫోర్స్ చేస్తున్నారు. స్టాఫ్‌ను ఏమాత్రం కూడా రిట్రెంచ్ చేయడానికి వీల్లేదు. వున్న స్టాఫ్ అంతా కూడా వుండవలసినదే అని సంజాయిషీ ఛాక్ డిపార్టుమెంటు ఆర్డర్సు వున్నాయి. అందుచేత, కంప్లీట్‌గా వున్నవారంతా

వుండాలంటే 90 శాతం గ్రాంటుతో వారికి అందరికీ జీతాలు యివ్వడానికి అవకాశం లేదు. వారికి వున్న జనరల్ ఫండ్స్ నుండి తీసి ఉపయోగించడానికి గవర్నమెంటు ఆర్డర్సులేవు. అందుచేత యిదంతా కూడా కాంప్లికేటెడ్‌గా తయారైనది చాలా కన్‌ఫూజ్డ్ స్టేజ్ ఏర్పడినది. నేను యీ కాలచెన్షన్ నోటీసు యిచ్చిన తరువాత యీమధ్య ఒక విషయం విన్నాను. ఇంతవరకూ ఎక్స్‌టెన్షన్ 55 సంవత్సరాలనుండి 60 సంవత్సరాలవరకూ యిస్తూవుండేవారు, యిప్పుడు 58 సంవత్సరాలకే యివ్వవలయునని గవర్నమెంటు ఒక నిర్ణయం చేసినట్లుగా నాకుతెలియవచ్చింది. దీనిలో ఒక యిబ్బంది వున్నది. అదేమిటంటే—మనకు టి. ఇడి ట్రెయిన్డ్ టీచర్సుచాలా తక్కువగావున్నారు. అడిషనల్ పోస్టుచాలా వున్నప్పటికి పదిమంది యిరవై మంది కంటే ఎక్కువగా ఏమాత్రం రావడంలేదు. కనుక, వీరికి ఎక్స్‌టెన్షన్ యివ్వకపోయినట్లయితే సెకెండరీగ్రేడ్ టీచర్సును మనం అప్పాయింట్ చేయవలసివస్తుంది. అప్పుడు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ దెబ్బతింటుంది. అందువలన, యీ సాధకబాధకాల నన్నింటినీ గమనించి, టి. ఇడి ట్రెయిన్డ్ టీచర్సుకు యిదివరకుమాదిరిగానే ఎక్స్‌టెన్షన్ యివ్వవలసివుంటుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, చాలామంది ఉపాధ్యాయులనుండి వారి జీతాల విషయమై పెటిషన్స్ వచ్చాయి. వాటిని తమకు అందచేస్తున్నాను.

(శ్రీ) టి. వి. రాఘవులు :—అధ్యక్షా, గౌరవసభ్యులు (శ్రీ) ప్రభాకరరావు గారు ముఖ్యంగా గుంటూరుజిల్లాలో ప్రభుత్వసహాయంపొందుతున్న ఎలిమెంటరీ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అయిదారు మాసాలుగా జీతాలు యివ్వబడడంలేదనే విషయం చెప్పారు. ఈ సందర్భంలో తమకు ఒక విషయం మనవిచేస్తాను. గుంటూరుకు సంబంధించినంతవరకూ 250 ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్సువున్నాయి. డి.ఇ.ఓ. గ్రాంట్సు నేరుగా ఆ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ వారికి యిస్తున్నారు. కాని, యీ సంవత్సరం నూటికి పది రూపాయిల కోత గ్రాంటులో చేయాలనే నిర్ణయం తీసుకోబడిందికాబట్టి యిది ప్రతినెలా చేయాలా, లేక తరువాత చేయాలా అనే అయోమయంలోబడి యీ డి.ఇ.ఓ. మూడుమాసాలు మాత్రం ఆలస్యం చేసిన మాట యదార్థం. ఈ నెలలో వారందరికీ జీతాలు బట్వాడా చేసివట్లు మన ఉద్యోగులు ఫోనుపై తెలుసుకుని చెబుతున్నారు. (శ్రీ) ప్రభాకరరావుగారు యింకొక విషయం కూడా చెప్పారు. పంచాయితీరాజ్ యిచ్చినటువంటి, విద్యాశాఖయిచ్చినటువంటి జి.ఓస్ పరస్పరవిరుద్ధంగావున్నవని, గందరగోళమును సృష్టించినవని అన్నారు. కొంతవరకు గందరగోళపరిస్థితి అనేది ఆర్డరుచేయుటలో ఏర్పడివుండవచ్చు. కాని సాధ్యమైనంతవరకూ ఉపాధ్యాయులను రిట్రెంచ్ చేయకుండావుండడమెలాగ అనే దృష్టితో నే పంచాయితీరాజ్‌మంత్రిగారుగాని, విద్యాశాఖమంత్రిగాని ఆలోచించడం జరిగిందని

మనవిజేస్తున్నాను. మొట్టమొదట గ్రాంట్స్‌లో వది దూపాయిలుగనుక తగ్గించినట్లయితే పంచాయితీసమితులకు సంబంధించినంతవరకూ అడ్జస్ట్ చేయగల రేమోనని అనుకున్నాం. కాని, వారి పరిస్థితులను వారు చూసుకున్నప్పుడు తెలినదేమంటే—వారు పరకంగానూ మేకప్ చేయగల స్థితిలో లేరని తమకష్టాన్ని సూచించడం జరిగింది. సెన్సులు యిత్ర క్రా లేక పోవడంవలన యిది మేకప్ చేయడం వారికి కష్టంగా కనిపించింది. వారు ఎంత కో-ఆపరేట్ చేద్దామనుకున్నప్పటికి వారికికూడా పరిస్థితి కష్టంగా కనబడింది. అప్పుడు యీ సిట్యుయేషన్ అంతాకూడా రెప్యూ చేయడం జరిగింది. నిర్భంధ జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టినప్పుడు కేవలం ప్రతి గ్రామంలోనూ మాటికి 140 మంది స్కూల్ గోయింగ్ చిల్డ్రిన్ వున్నారనే ప్రాతిపదికపై ఉపాధ్యాయులను వుంచడమూ, లేక పిల్లలువున్నా, లేకపోయినా ఉపాధ్యాయులకు జీతాలు యిచ్చుకుంటూ పోవడమా? రిట్రెంచ్ చేయవలసి వస్తే పన్నెండువేల మందివరకూ పోతారనే వ్యవహారంకూడా వున్నది. లేక, సర్‌ప్లస్‌గా వున్నవారిని తీసివేయడమా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఆ విషయాలు కాలెటన్షన్‌లో లేవు.

(శ్రీ) కె. ప్రభాకరరావు :—కాలెటన్షన్‌లో వున్నాయి.

(శ్రీ) టి. వి. రాఘవులు :—పంచాయితీ సమితుల స్వాధీనంకాని, ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ క్రింద వున్న ఎలిమెంటరీ స్కూల్సు యింకా 250 వరకూ వున్నాయి. అందుచేత యీ విషయాలన్నీ చెప్పవలసివస్తున్నది. అక్కడ మూడు మాసాలు ఆ ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడంలో ఆలస్యం జరిగిన మాట యథార్థమే. ఈ నెల పదవతేదీన చాలావరకు జీతాలు అందజేసినట్లు నాకు వచ్చిన సమాచారం.

తరువాత, ప్రభాకరరావుగారు యింకొక విషయంకూడా చెప్పారు. బి. ఇడి. క్వాలిఫైడ్ టీచర్స్ పార్ట్ సప్లయ్ అన్నారు. ఎక్స్‌పీరియన్స్‌డ్ పర్సన్స్‌ను తొలగించినట్లయితే ఏమవుతుందనే విషయంకూడా వుంది. ఆదికూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. హెడ్‌మాస్టర్‌గా వుండేవారు ఎక్స్‌పెన్షన్‌లో వుంటే వారిని తొలగించినప్పుడు వారి తరువాత, వారి అసిస్టెంట్ బి. ఇడి అయ్యే వుంటారుగాని బొత్తిగా తక్కువవారేమీ వుండరు. వీటన్నింటిని సమన్వయం చేసే విధంగా ఆలోచించడం జరుగుతుంది. ఇందులో ఉపాధ్యాయుల క్షేమం ముఖ్యమైన విషయం.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక చిన్న క్లారిఫికేషన్. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటునుండి ఒక జి. ఓ యిచ్చారు. అందులో వదిశాతం కట్‌కు సంబంధించి మీ అరేంజ్‌మెంట్స్ మీరు చేసుకోండి అన్నారు. అది విత్‌డ్రా చేయాలని పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌ను సంప్రదించాము, యీ విషయాలన్నీ ఆలోచించాము. అన్నారు. అయితే యిప్పుడు ఆ జి. ఓ. విత్‌డ్రా చేశారా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—ఆ జి. ఒ. విత్‌డ్రా చేయవలసిన అవసరం ఎట్లా వున్నదో నాకు అర్థం కావడంలేదు. మాటికి పదిశాతం గ్రాంటులో తగ్గించి యిచ్చిన విషయం యదార్థమే. అయితే రిట్రెంచ్‌మెంట్ మాత్రం చేయ కూడదనే వ్యవహారంగా మేము చెబుతున్నాం. వారుకూడా వారి సిబ్బందికి చెబుతూ వచ్చారు. తరువాత మళ్లీ సమీక్ష చేశాము. (interruption) ఈ పెర్సంటేజ్ అనేది, టోటల్ బ్లాక్ గ్రాంట్‌లో పెర్సంటేజ్ మినహాయించి యివ్వడమైనది. దీని నర్దుబాటుకు ఉపాధ్యాయుల జీతాలు కొయ్యమని గాని, ఉపాధ్యాయులను తగ్గించమనిగాని చెప్పలేదు. ఆ రకమైన సూచన యివ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఉపాధ్యాయులను తగ్గించకుండా, జీతంలో తగ్గించకుండా అది ఎట్లా సర్దుబాటు చేయడానికి వీలవుతుంది ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—ఇంకా ఇతరత్రా పద్దులమీద ఎకానమీ అబ్జర్వ్ చేయగలరా అనే మాట వారిని అడిగాము. వారుకూడ అదేమాట క్రిందివారికి తెలియజేశారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మేనేజిమెంటు షూటు పది పర్సంటు తగ్గించమన్నారు. పది పర్సంటు ఉద్యోగాలు తీసేయమంటారా లేకపోతే మీ జీతాలలో తగ్గించుకొని పంతకాలు చేస్తారా అంటున్నారు. డెవిల్ అండ్ ది డీప్ సి.—ఈ రెండింటిలో ఏదో ఒకటి తేల్చుకోండి అంటున్నారు. ప్రభుత్వం చెప్పలేదు కాని పది పర్సంటు రిట్రెంచిమెంటుకు మీరే అరేంజిమెంటు చేసుకోండి అన్నాడు. అది కాస్త క్లాకివైజ్ చేయకపోతే ఉద్యోగుల జీతాలలో పది పర్సంటు తగ్గించేస్తున్నారు. జయప్రదగారు చెప్పినది కరక్టే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మంత్రిగారు మళ్లా ఒకసారి రెప్యూ చేసుకోవాలి.

(శ్రీ) టి. వి. రాఘవులు :—చేస్తున్నాము. పది పర్సంటు కట్ అంటే గ్రాస్‌లోనా నెట్‌లోనా పది పర్సంటు. పది శాతం స్టాపుమ తగ్గించడమనేది మరొక అపోర్థం. ఏ ఉపాధ్యాయునికూడ తొలగించడానికి వీలులేదని ప్రతి జి. ఒ. లో కూడ చెబుతూనే వచ్చాము. ఇది వారి జీతాలను తగ్గించడంకాదు. ఉపాధ్యాయులతో లేనిపోని గందరగోళం ప్రవేశపెట్టకూడదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—చాలా స్కూల్సులో మేనేజిమెంటు ఇట్లా చేస్తున్నది. నేను పర్సనల్‌గా చూచినది చెబుతున్నాను. పది పర్సంటో కట్ అంటున్నారు; టీచర్సునైనా తక్కువ చేయాలి, మేనేజిమెంటుతో తక్కువ చేయడానికి వీలులేని పరిస్థితులు వున్నాయి. ఎక్స్‌పీరియన్సుతో చెబుతున్నాము. మీరు మళ్లా రెప్యూ చేసుకోండి.

public importance :

re Misuse of loans by cert in societies under Khadi Gramodyog Trust, Kalvakurthi.

(శ్రీ టి. వి. రాఘవులు :—పంచాయితీరాజ్ అనేది పెద్ద డిపార్టుమెంటు. ఆ డిపార్టుమెంటులో ఇతరత్రా ఏమైనా ఎకానమీస్ అబ్జర్వ్ చేయగలరా అని అడగటములో తప్పు ఏమి వుంది? The whole situation is being reviewed Sir.

re; Mis-use of loans by Certain Societies under Khadi Gramodyog Trust, Kalvakurthi.

(శ్రీ డి. గోపాలరెడ్డి (కల్వకుర్తి) :—అధ్యక్షా, కల్వకుర్తి గ్రామోద్యోగ సంఘానికి యిచ్చిన లోన్సు, గ్రాంట్సు 89, 740 రు.లు లోను, 29, 392.67 రు.లు గ్రాంటు. ఇప్పుడు ఆ సంఘం నుంచి వసూలు చేయబడిన మొత్తం 87, 987.40 రు.లు ఇంకా కేలి ఇండిస్ట్రీస్ అని వున్నాయి, దాని వివరాలు నాకు దొరకలేదు. లతకు పైగా వసూలు చేయబడవలసిన మొత్తం ఇంతవరకు ప్రభుత్వం వసూలు చేయలేదు. ఈ గ్రాంటు, అప్పుకూడ సరిగా ఉపయోగపడ లేదని మీ దృష్టికి తెస్తున్నాను. గత ఒకటి రెండు నెలలలో చిన్నకారు రైతుల నుంచి—దుర్భరంగా-వారి ఎద్దులను, భూములను హరాజుచేసి ప్రభుత్వం వసూలు చేసిన విషయం మనందరికీ తెలిసినదే. నేను ఆ తాలూకా నివాసిని. ఆ సంఘానికి యిచ్చిన హ్యాండ్ పౌండింగు, ఖాదీ అబర్ ఛర్ఖా, శాంతి సోప్ ఇండస్ట్రీస్ అనునవి-వాటికిచ్చిన మొత్తమును ప్రభుత్వం ఎందుకు వసూలు చేయడం లేదు? ఈ దుర్వినియోగమైన డబ్బు తక్షణమే వసూలు చేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

(శ్రీ కె. రామిరెడ్డి (పరిగి) :—అధ్యక్షా, గౌరవ సభ్యులు గోపాలరెడ్డి గారు వివరంగానే చెప్పారు. ఆ సంఘంవారు మొత్తం ఒక లక్ష రూపాయలకు పైగా లోను రూపంలోను, గ్రాంటు రూపంలోనూ తీసుకోవడం జరిగింది. అక్కడ నామ మాత్రంగా ఒక బోర్డు అయినా లేదు. చిన్న గోడలు మాత్రం వున్నాయి. గోదాము కట్టడానికి పదివేల రూపాయలు—గ వేల రూపాయల లోను, 4 వేల రూపాయల గ్రాంటు తీసుకున్నారు. దాని రేకులు కూడ అమ్ముకున్నారు. ఆ గోడలు కూడ శీణ దశలో వున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇది క్లియర్ మిస్‌అప్రోప్రియేషను కేసు అని తెలుస్తోంది. ఆ సంఘానికి మాజీ శాసన సభ్యులాలు సెక్రటరీగా వుండి వారి పలుకుబడి దుర్వినియోగపరచుకున్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ప్రభుత్వం వెంటనే ఒక స్పెషల్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసరును సి. ఐ. డి. క్రైమ్ బ్రాంచి నుంచి డెప్యూట్ చేసి ప్రత్యేకంగా ఖాదీబోర్డు కేసు ఇన్వెస్టిగేటు చేయడానికి ప్రభుత్వం ఆదేశించాలని కోరుతున్నాను అంతేగాక, ఇటువంటి కేసులను ఐ. జి. పి. గారు ప్రత్యేకంగా చూడవలసిందనికూడ ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

(శ్రీ బి. హెచ్. విజయకుమార్ రాజు :—అధ్యక్షా, ఇది చాలా దుర దృష్టకరమైన విషయం. చాల అదర్శవంతముగా వుండాలని ప్రారంభించిన ఖాదీ బోర్డు ఆంధ్ర రాష్ట్రములో ప్రజాస్వామ్యములో చాలా చెడ్డపేరు పొందినది.

ప్రతి ఒక్కరికి కూడ ఫండీ బోర్డు అంటే బాగా డబ్బు తినడానికి అందుబాటులో వున్నదనే అభిప్రాయం ఏర్పడింది. కల్వకుర్తి సంఘం విషయం అందుకు ఒక ఎగ్జామ్‌పుల్ అనుకోవచ్చు. కల్వకుర్తి గ్రామోద్యోగ సంఘము నేది ఐటమ్స్‌వారీగా ఖాదీ ఫ్యాక్టరీ క్రింద, సోప్ ఫ్యాక్టరీ క్రింద, అంబర్ చర్ఖా క్రింద—చాల ఐటమ్సుకు డబ్బు తీసుకోవడం జరిగింది. కన్‌స్ట్రక్షనుకు కాపిటల్ ఇన్వెస్టిమెంటు క్రింద, వర్కింగ్ కాపిటల్ క్రింద, అనేక రూపాలలో తేదీలవారీగా అప్పు తీసుకున్నట్లు పెద్ద లిస్టువుంది. ఇదంతా చదవాలంటే ఇప్పుడు సైము తీసుకుంటుంది. కాని, మొత్తంమీద ఒక లక్ష రూపాయల వరకు అనేక రూపాలలో లోను తీసుకుంది యీ సంఘం. ఇది నిజంగా అక్కడ ఫంక్షను చేయడం లేదు. ఇది సత్యం. ఫంక్షను చేయకుండా లోన్సు తీసుకుని యింకొకవిధంగా ఉపయోగించి దానివల్ల లాభాలు పొందడమే కాని యీ బోర్డుకు కట్టడం లేదు. ఇట్లాగ చాలా చోట్ల జరుగుతోంది. ఈ విషయాలలోకి మంత్రిగారు తగు ఇన్వెస్టిగేషను చేయించి, యాక్షను తీసుకుంటారని అనుకుంటున్నాము.

శ్రీ వి. ఏ. గురుమూర్తి:—అధ్యక్షా, పలువురు గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు చాలవరకు నిజమే. ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డువారు అంబర్ చర్ఖా గురించి, నాన్ ఎడిబుల్ ఆయిల్స్ గురించి అప్పులు అప్పుడప్పుడు యివ్వడం జరిగింది. ప్రత్యేకంగా యీ సంఘానికి సంబంధించిన విషయాలు వారు కోరారు కనుక ఆ వివరాలు చదివి వినిపిస్తాను.

"The Andhra Pradesh Khadi and Village Industries Bord sanctioned, under different heads of account, loans and grants totalling to Rs. 1,05,600 and Rs. 30,571 respectively, to the Gramodyoga Sangh Fund, Kalawakurthy, Mehboobnagar District for the development of Khadi and Non-edible oil and Soap and Handpounding of rice Industry. The amounts were released to the Sangh on different dates between 1958 and 1962. Out of this the Sangh repaid an amount of Rs. 7,902-30 only under loans. As notices for payment of over-due instalments issued several time during 1962-64—12-3-62, 31-3-62; 11-3-64; 29-5-64; 26-6 64 and 3 12 64-filed to evoke any response, the Andhra Pradesh Khadi and Village Industries Board referred the case to the Collector, Mahboobnagar District in October 1965 for recovery of the dues from the Sangh as arrears of land-revenue under Section 19 of the Andhra Pradesh Khadi and village Industries Board 1958.

దీనికి కలెక్టరుకు ప్రాసిన తరువాతకూడ రిమైండర్లు వున్నాయి. రిమైండర్లు. డి. ఒ. లెటర్లుకూడ 15-1-66, 7-3-66, 4-6-66, 12-8-66, 15-12-66, 27-3-67, 14-7-67 తేదీలతో యివ్వడం జరిగింది. 15-9-67 న ఒక రిమైండరు కూడ యిచ్చి కలెక్టరును ఆరియర్స్ ఆఫ్ లాండ్ రెవిన్యూ క్రింద వసూలు చేయవలసిందని చెప్పడం అయింది.

p blic importance :
re : Misuse of loans by certain societies
under Khadi Gramodyog Trust,
Kalvakurthi.

The Collector has not sent any report to the Board on the action taken in the matter. ఎన్నిసార్లు వ్రాసినప్పటికీ. రెమిండర్లు యిచ్చినప్పటికీకూడ కలెక్టరుగారు ఏమీ జవాబు యివ్వడంలేదు.

The matter will be taken up with the Collector at the Government level. ఇప్పుడు గవర్నమెంటు వ్రాయాలనే ఉద్దేశం వుంది. ఖాదీ బోర్డు కాకుండా, సెక్రటేరియట్ లెవెల్ లో కూడ వ్రాయాలనే వుద్దేశంవుంది.

The Gramodyoga Development Fund did not also produce its records and books of accounts for inspection on the scrutiny of the Board's Officers. వీరుపోతే వారు లెక్కలు కూడ చూపించిన వుద్దతిలేదు. ఈ క్రిందివారు ఆఫీసు బేరర్సు.

As the office bearers of the Sangh (1) Sri Abdul Khader, President, (2) Smt. Shanta Bai, Ex M. L. A. and Secretary (3) Smt. Rukmini Bai Director (4) Sri Chenno Reddy, Director and (5) Sri SankaraRao, Director, have been found to be reluctant to repay the loan instalments or render accounts of the funds placed at their disposal, the Board has sought legal opinion in regard to the future course of action, i. e., whether the Sangh can be proceeded against in a Civil Court or a Criminal Court for the default and it is awaited, Sir.

(శ్రీ) డి. గోపాలరెడ్డి :—ఈ సంఘానికి ఇచ్చిన aloan mounts చెప్పారు. Grants కూడ ఇచ్చినట్లు తెలుస్తున్నది. దానిని గురించి చెప్పలేదు.

(శ్రీ) బి. వి. గురుమూర్తి :—Respectively అని చెప్పాను — loan రు. 1,05,600 లు grant రు. 30,571 లు.

(శ్రీ) వై. మోహన్ రెడ్డి (బుగ్గారం) :—ఎన్ని డి. వోలు వ్రాసినా 'No action is taken by the Collector' means what is the Government going to..

Mr. Deputy Speaker :— He says that he would take up at the Government level and why the did Collector not send the report. The Government is seized of the matter.

Sri Y. Mohan Reddy :— Why the Government has taken such a long time ?

Mr. Deputy Speaker — No more clarification. The Government is now seized of the matter.

(శ్రీ) బి. హెచ్. విజయకుమారరాజు :—ఇది అంతా misuse, misappropration క్రిందకు వస్తుంది, చాలా serious విషయం, అంతా ప్రముఖ రాజకీయ నాయకులై ఉన్నారు, దీనిని subside కాకుండా శీఘ్రమైన విషయంగా తీసుకుని వెంటనే తేల్చాలని కోరుతున్నాను, లేకపోతే ప్రజలలో వ్యతిరేకంపోతుంది.

re:– SERIOUS SITUATION PREVAILING IN PENNAR DELTA AND CONSEQUENT DRYING UP OF TANKS IN NELLORE AND ANANTAPUR DISTRICTS

(శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఋతుపవనాలు సరిగా లేకపోవడంవల్ల చాలా ఇబ్బంది వచ్చింది. నెల్లూరు డెల్టాలో రెండులక్షల ఎకరాలవరకు కరువు ఎచ్చే పరిస్థితిలో వున్నది. కొద్దిగా వర్షంపడి, లేక నారుమళ్లలో వున్న standing crop కు రక్షణ యిస్తే వర్షము వచ్చినతరువాత మిగిలిన ప్రదేశానికి transplantation చేయడానికి చర్యలు తీసుకోవచ్చును. రెండు లక్షల ఎకరాలు దెబ్బతినే ప్రమాదం వున్నందువల్ల జిల్లాపరిషత్తు మీటింగ్‌లో ఒక తీర్మానం చేసి mid-pennar కుకాని, కె. సి. కెనాల్‌కుకాని సంబంధించిన నాయకు negotiate చేసి, పైన వున్నవారికి యిబ్బంది కలిగించి క్రిందివారికి యివ్వాలనే పద్ధతిలో కాక పైవారి requirements ను దృష్టిలో పెట్టుకునే పైరు పాడైపోకుండా standing crop కు రక్షణ కల్పించే విధానం ప్రభుత్వం తీసుకోకపోతే కరువు వచ్చే పరిస్థితి వున్నది. చాలాప్రాంతాలకు బియ్యం సప్లైచేసే డెల్టాప్రాంతం అది, పెన్నారు డెల్టాలో నీళ్లు లేవు. కవిగిరి, పర్వేపల్లి రిజర్వాయర్లలోకూడా నీళ్లు లేవు. Non-delta గ్రామాలలోకూడా త్రాగడానికి నీళ్లులేని ప్రమాదం ఏర్పడింది. మా నియోజకవర్గం డెల్టా అని పేరు వున్నప్పటికి నాన్ డెల్టాగ్రామాలుకూడా చాలా వున్నాయి. రాయలసీమ, తెలంగాణా పరియాలతో పోల్చి చూస్తే తీసిపోయేవి కావు. అటువంటి గ్రామాలున్నాయి, త్వరలో వర్షంవస్తే ఫరవాలేదు. కాని లేకపోతే drinking water కూడా లేనందువల్ల చాలా ప్రమాదం. దీనికి చర్య తీసుకోవాలని standing crop protection కు కూడా ఏమైనా రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

(శ్రీ కె. సి. శ్రీరంగయ్య :—అనంతపురం జిల్లాలో పెనకచర్ల ప్రాజెక్టుక్రింద హైలెవెలు కెనాల్, గుత్తి తాలూకాలో లోలెవెలు కెనాలు రెండూ ఉన్నాయి. వాటిక్రింద భూములకు నీరు పారుదల యిచ్చారు. ఇపుడు వర్షము లేకుండా రైతులు చాలా బాధపడుతున్నారు. ఇటువంటి సమయంలో పారుదల అయ్యే నీరు పక్రమంగా పారడంలేదు. కాలువలు పూడిపోయాయి. ముందున్న భూములకు పారకాయికాని వెనుకవున్న భూములకు పారవు. ఈ విషయంలో Executive Engineer కు Chief Engineer కు వివరించాము. మేము యేమి చెప్పినా చెయటానికిముందు శంఖము ఊదినట్లు వున్నది. ఆ విషయమై తక్షణం చర్య తీసుకోవాలి. పెన్నారు river లో spring channels నుంచి కొన్ని canals తీసుకుని రైతులు wet land క్రింద చేసుకుంటున్నారు. వర్షము లేనందువల్ల spring channels లో నీళ్ళు లేవు. వెదుళ్లపల్లి చెరువు అని వున్నది, అక్కడ కొంత నీటి సౌకర్యం కలిగితే అక్కడనుంచి పెన్నార్ side భూములకు నీరు పారుతుంది. తక్షణం వెదుళ్లపల్లి చెరువుకు నీళ్లు వదలడానికి ఉత్తరువులు యిచ్చి రైతులకు పరిహారం కలిగిస్తారని భావిస్తున్నాము.

వీటిపారుదలశాఖామంత్రి (శ్రీ ఎన్. సిద్ధారెడ్డి) :—గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆగస్టు సెప్టెంబరు నెలలలో మొత్తము పది రోజులలో వర్షాలు ఎక్కువగా లేవు. దానివల్ల కలిగిరి, పర్వేపల్లి రిజర్వాయర్లలో నీళ్ళులేక పంటలు నష్టం కలిగినమాట

యదార్థమే. నీరు కావాలంటే నేనుకాని గౌరవసభ్యులుకాని చేసేది ఏమీలేదు— భగవంతుని ప్రార్థించడంతప్ప. ఇపుడు వచ్చిన వర్తమానంబట్టి 20 వ తారీఖున కొద్దిగా వర్షము కురిసినది అని అంటున్నారు. ఇంకా వర్షము కురవాలని పంటలు రక్షించబడాలని కోరుతున్నాను. ఇంతకంటె ఎక్కువగా చెప్పలేను. అనంతపురం జిల్లాకు సంబంధించి వున్న కాలువలలో నీరు సరిగా ప్రవహించడంలేదని ఇంజనీర్లు లెక్కచేయడంలేదని చెప్పారు. ఆ విషయం వారి దృష్టికి తీసుకువెళ్ళి నీళ్ళు ప్రవహించేటట్లు చేస్తాము, నెమళ్ళచెల్లి చెరువులోనికి నీరు పట్టి తిరిగి వెన్నారు లోనికి తెచ్చి అక్కడ open channels ద్వారా నీరు యివ్వాలని అన్నారు. ఆవిధంగా చేయడానికి తుంగభద్ర హైలెవెలు కెనాలు స్కీములో అది భాగంగా లేదు. వీలైనంతవరకు ప్రయత్నంచేసి సాధ్యమైనంతవరకు రక్షిస్తామని మనవి చేస్తున్నాను.

re : Withering away of crops under ayacut of Moosi Project in Nalgonda District.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నల్గొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకాలో రావులపెంట అనే గ్రామంలో మూసీ ప్రాజెక్టుక్రింద 1500 ఎకరాలు మాగాణి నిక్మించబడింది. అది మూసీ ప్రాజెక్టు చివరిభాగం అయినందువల్ల నీళ్ళు ఎప్పుడూ సక్రమంగా వస్తె కావడంలేదు. రైతాంగం అయకట్టు డెవలప్ చేయడానికి చేసిన కృషి వృథా అయే పరిస్థితి ఉన్నది. ఆ గ్రామానికి పైన అనంతకల్లు అని ఉన్నది. అక్కడ చెరువులోనికి మూసీ tributaries లోని waste water అందులోనికి వస్తుంది. తిరిగి మూసీలోపడి వృథా అవుతోంది. ఆ tank నుంచి పోయే waste water మళ్ళించి మూసీ కాలువలో కలిపితే regular గా వస్తె కావడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయమై అక్కడి రైతులు పిటిషన్ పెట్టుకున్నారు. S. E. గారు కలెక్టరుగారు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి వాస్తవమే అని ధ్రువ పరిచారు, రెవెన్యూవారి అభిప్రాయం తీసుకున్నారు. అది మంజూరు చేసేముందు పట్టాదారులు అభ్యంతరం చెబుతున్నారేమో అని వారి అభిప్రాయంకూడా తీసుకో బడింది, వారుకూడా అంగీకరించారు. అన్నీ విచారించేసరికి కాలుగైదు సంవత్స రాలు పట్టింది ఇపుడు డబ్బు లేదని ఆపే పరిస్థితి కనబడుతోంది. 1500 ఎకరాలలో పైరులు వేశారు. నీరు వస్తెకాక ఎండిపోతున్నాయి. రైతులు వచ్చి S.E. గారికి చెప్పుకున్నాడు — మీరు డబ్బు తేకపోతే పర్మిషన్ యిస్తే మేమే కాలువలు త్రవ్వు కుంటాము ; ఇపుడైనా యివ్వండి త్రవ్వుకుంటాము ; గవర్నమెంటు ఇచ్చినపుడే తీసుకుంటామని ప్రాసియిచ్చి పోయారు, అయినా పర్మిషన్ ఇవ్వడంలేదు ; జాప్యం చేస్తున్నారు, వెంటనే దయచేసి కాలువ త్రవ్వడానికి రైతులకు అనుమతి మంజూరు చేయిస్తే వారే న్యాయంగా త్రవ్వుకుంటారు. మీరు డబ్బు యిచ్చినపుడే తీసుకుంటారు. పర్మిషన్ ఇవ్వడానికి యెందుకు అభ్యంతరం వుండాలని అడుగు తున్నాను. ఇప్పటికైనా మంజూరు యిప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— వారు చెప్పింది కొంతవరకు నిజమే. మూసీ ప్రాజెక్టు యెప్పుడూ నిండదని నిండినా ఉన్న కాలువలు సరిగా మరమ్మతు తీసుకొనే

పరిస్థితిలో లేవని చెయిలెండు భూములకు యిబ్బంది జరుగుతుందనే మాట యదార్థము. యింజనీర్లు అనుమగల్లు చెరువుకు రెండు వైపుల కాలువలు తీసి చెయిలెండు లాండుకు నీరు యిస్తే బాగుంటుందని ప్రపోజల్సు పంపించినారు. ఒక వైపు కెనాలుకు యెస్టిమేటు శాంక్షను అయినది. రెండవవైపు శాంక్షను కాలేదు. రెండూ పూర్తి కావాలంటే ఒకటి 18 వేలు, రెండవది 88 వేలు మొత్తం 56 వేల వరకు ఖర్చవుతుంది. ఇవన్నీ శాంక్షను చేసేవరకు వారు చెప్పినట్లుగా డబ్బు యిబ్బంది వచ్చింది. రైతులు స్వయముగా చేసుకుంటా మంటున్నారు. కాని డబ్బు యెప్పుడు వీలుంటే అప్పుడు యివ్వమంటున్నారు. కాని స్వీచ్చి వేసినతరువాత వచ్చే సంవత్సరం యివ్వమంటే యిబ్బంది అవుతుంది. యే భూములలోనుంచి అయితే కాలువలు త్రవ్వుతున్నారో వానికి నష్టపరిహారం యివ్వవలసి ఉంటుంది. ఆ డబ్బు యివ్వకుండా కాలువలు త్రవ్వనివ్వరు. వారు నష్టపరిహారం యెప్పుడు యిస్తే అప్పుడు పుచ్చుకొనడానికి అంగీకరిస్తే కాలువలు త్రవ్వినందుకు కూలి యెప్పుడు యిచ్చినా ఫరవాలేదని అంగీకరిస్తే పరతులేకుండా చేస్తే అది సరియైన సూచనే అంగీకరించతగినదే.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—వారు చెప్పినారు. వారు స్వయంగా చేసుకుంటారు, మంజూరు యిస్తే చాలునని చెప్పినారు.

(శ్రీ) ఎన్. సిద్ధారెడ్డి :—వారు చెప్పినది బాగానే ఉంది. ఆ విధముగా కాగితం మీద వ్రాసి యివ్వాలి.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—వ్రాతపూర్వకంగానే యిచ్చారు.

(శ్రీ) ఎస్. సిద్ధారెడ్డి :—ఇచ్చినదానిలో సంతకాలు యెవరివి ఉన్నాయో చూడాలి దానికి సంబంధించినవారివి ఉంటే తప్పకుండా ఆలోచిస్తాము.

re: DELAY IN ENHANCING THE BOARDING GRANTS TO THE HARIJAN AND GIRIJAN HOSTELS.

(శ్రీ) ఆర్. మహానంద :—అధ్యక్షా. ఈనాడు మన స్టేటులో హరిజన, గిరిజన, తదుపరి వెనుకబడిన తరగతులకు సంబంధించినవారి హాస్టల్సులో ఉండే విద్యార్థులకు నెల ఒక్కంటికి ప్రతి విద్యార్థికి 20 రూపాయలు మాత్రమే యిస్తున్నారు. అది యీనాడు పెరిగిన ధరలకు యే పరిస్థితిలోనూ అంచు కాటుతో లేక విద్యార్థులకు రెండు పూటలయినా సరిపడే భోజనం పెట్టలేని దుస్థితి వచ్చింది. అందుకొరకు సాంఘిక సంక్షేమ పద్దులక్రింద యింక యే పద్దుల క్రిందయినా తగ్గించి కనీసం యివ్వడున్న బోర్డింగు గ్రాంటు రేటు ప్రతి విద్యార్థికి 30 నుంచి 50 వరకైనా పెంచి యీ దుస్థితి నివారించవలసి ఉన్నది. కనుక ప్రభుత్వం వారు యీ విషయాన్ని చాలా సానుభూతితో పరిశీలించి 20 రూపాయలను 30 రూపాయలకు గ్రాంటు పెంచడానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాము.

The Minister for Social Welfore (Sri A. Ramaswamy) :—The Government increased the rate of boarding charges both in Government and subsidised hostels from Rs. 17 to Rs. 20 per mensem with effect from 1965–66. At present, the Government are giving boarding grants to boarders in subsidised hostels at the rate of Rs. 20 per head per month for a period of ten months in the year. Similarly the Government are meeting boarding charges in respect of boarders in Government hostels at the rate of Rs. 20 per month per boarder for the period of 10 1/2 months in a year. During 1967-68 a sum of Rs. 115.15 lakhs is provided by Government towards boarding grants to boarders in all subsidised and Government hostels in the State. If the rate of boarding grant is enhanced from Rs. 20 to 30 per month the additional commitment on account of the increase in the rate of boarding grants will be Rs. 54.09 lakhs per annum, recurring. There have been several representations from the management of the subsidised hostels and from the public and students to increase the rate of boarding grants from Rs. 20 to 30 per month in view of the abnormal increase in the prices of the foodgrains. But the present ways and means position of the Government does not permit the incurring of such a large expenditure.

BUSINESS OF THE HOUSE.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా. ఒక చిన్న మనవి. (శ్రీ) చెంచురామానాయుడుగారు పుష్కరాలకు డబ్బు వసూలుచేయలేదని చెప్పారు. కాని 20-9-67 తేదీన వసూలు చేసిన రసీదులున్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దానికి సంబంధించిన మంత్రిగారు యిక్కడ లేరు.

Sri P. V. Narasimharao :—I do not mind accepting on behalf of the Minister.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—వారిబదులు వేపర్సు మాముందు ఉంచుతున్నారు కాబట్టి నేను అడిగిన దాని గురించి యేమిచెబుతారో చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—క్వశ్చనవరులో వారు చెప్పారు.

Sri P.V. Narsimha Rao :—I will find out and send it to the Secretary.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది మీరు అందజేయండి.

PAPERS LAID ON THE TABLE

ADMINISTRATION REPORT OF THE MUNICIPAL CORPORATION OF HYDERABAD FOR THE YEAR 1965–66.

Sri P.V. Narasimha Rao:–On behalf of the Minister for Municipal Administration) and Forests I beg to lay on the Table a copy of

Administration Report of the Municipal Corporation of Hyderabad for the year 1965-66 as required under sub-section (2) of Section 181 of the Hyderabad Municipal Corporation Act, 1955.

Mr. Deputy Speaker :—Paper laid.

PRESENTATION OF THE FIRST REPORT OF THE COMMITTEE ON GOVERNMENT ASSURANCES

Sri G. Sivayya :—Mr. Speaker Sir, on behalf of Sri Mohammad Kamaluddin Ahmed, Chairman, Committee on Government Assurances., I beg to present the First Report of the Committee on Government Assurances.

Mr. Deputy Speaker:—Report presented.

MOTION UNDER RULE 265 OF THE ASSEMBLY RULES
Leave of Absence to Sri Badri Vishal Pitti M.L.A.

Sri B. Ratnasabhapati :—Under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules I beg that leave of absence be granted for this Session to Sri Badri Vishal Pitti as he is outside India.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause).

Mr. Deputy Speaker :—The question is :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules leave of absence be granted for this Session to Sri Badri Vishal Pitti, M.L.A.

The motion was adopted.

NON-OFFICIAL BUSINESS-BILLS

THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISMENTS (AMENDMENT) BILL, 1967.

Sri Vavilala Gopala Krishnaiah—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1967.

Mr. Deputy Speaker:—Motion moved.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆదివారాలు కలవు అవడం వల్ల యిబ్బంది వచ్చింది. శాంతి యాక్టుకు అమెండుచేయవలసిన అవసరం ఉంది దానికి పంపించిన బిల్లుకు లీవు అడుగుతున్నాను.

(శ్రీ) వి. వి. సుబ్రమణ్యం :—అధ్యక్షా. 1966 లో షాపు అండు యెస్టా బ్లిష్‌మెంట్సు ఆక్టును సెలెక్టుకమిటీ రిపోర్టును ఆధారం చేసుకుని యేకగ్రీవంగా సభ ఫార్వర్డ్ చేసినవిషయాలు అందరకు తెలిసినదే.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—లీవు యివ్వడానికే ఆ పోజు చేస్తున్నారా ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి :—అవసరం కేదనేదానికి చెబుతున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—లీవు యిచ్చే స్టేజిలోనే అపోజు చేస్తున్నారా ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి :—నేను చెప్పబోయేది కొంచెం వింటే వారే ఒప్పుకుంటారు. యునానిమసుగా యీ హౌసులో లేబరు లీడర్స్ చెప్పారు, పిక్నిక్ వాలిడే యేదయినా ఒక రోజని చెబితే మిస్యూజు కావచ్చు. కొందరు మండే అనవచ్చు కొందరు సోమవారం పెట్టామనవచ్చు ఆ విధముగా యెస్కేపు కావడానికి వీలుంది. అందుచేత ఖచ్చితంగా యాక్టులో పెట్టితీరాలని కార్మిక నాయకులు గట్టిగా పట్టుదలతో చెప్పారు. అది దృష్టిలో పెట్టుకొనే act లోకి తీసుకుని రావడం జరిగింది. లేకపోతే ఆది Act లో రావలసిన అవసరం లేదు. ఒక సంవత్సరముగా వున్న అనుభవములో holiday sunday వున్నట్లయితే కొనుక్కోడానికి ఇబ్బందిగా వుందనే విజ్ఞప్తి అన్ని సంఘాలవారు చేశారు. ప్రభుత్వము ఆలోచించినది. కాని ఒక జి. ఓ. వల్ల రూల్సును అమెండు చేయడానికి వీలులేదు. Act ను amend చేయవలసి వస్తుంది. దానికి సంబంధించిన registration వుంది. Registration renewal వుంది. Act ను amend చేయడానికి అసెంబ్లీకి రావలసి వుంటుంది. Amendment తీసుకొని రావాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. Sec. 9. దానికి సంబంధించిన sub-sections amend చేయాలని వారు non-official bill ను move చేస్తున్నారు. ప్రభుత్వము దీనికి సంబంధించిన చర్యలు తీసుకున్నది కనుకవారిని press చేయవద్దని కోరుతున్నాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, Money circulation companies ని నిషేధించాలని నేను బిల్లుతెస్తే దానికి House యొక్క leave ఇవ్వడానికి ఒప్పుకున్నారు. గవర్నమెంటు బిల్లును తెచ్చినపుడు నేను వా బిల్లు గురించి press చేయలేదు. అప్పుడు నేను ప్రభుత్వ బిల్లును accept చేశాను. ఇప్పుడు మంత్రిగారు oppose చేస్తే argument చెప్పుకోవలసి వస్తుంది.

(శ్రీ) పి. వి. నరసింహారావు :— జనరల్‌గా గోపాలకృష్ణయ్యగారుకూడ cooperate చేస్తూ వచ్చారు. మేము తెస్తున్నాము వారుకూడ press చేయడములేదు. ఆ పరిపాటి వుంది. వారు తెచ్చినది oppose చేయకూడదు అనే పరిపాటి వుంది. Leave stage లో oppose చేయడములేదు. In view of the fact that the same thing is being brought by the Government, he may consider it, Sir.

Mr. Deputy Speaker :— He is considering to withdraw it when you bring it.

Sri Vavilala Gopalakrishnayya :— Exactly. If they are doubtful, I cannot help it.

ii. The Andhra Pradesh Official Language (Legislative) Commission Bill, 1967.

(శ్రీ పి. వి. నరసింహారావు :— అంటే మేము తెస్తామో లేదో అనే మాటా. Leave stage లో oppose చేయకూడదు అనేది సాధారణముగా follow చేస్తూ వచ్చాము. వారుకూడ press చేయకుండావుండే convention follow చేస్తూ వచ్చారు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— లేదు లేదు. వారు మరిచి పోతున్నారు.

(శ్రీ బి. వి. గురుమూర్తి :—రెండు conventions లో యేది పరిపాటిగా వుంది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇటువంటి బిల్లును వారు తీసుకుని వచ్చినపుడు మేము withdraw చేసుకొనడము ఒక understanding.

Sri P. V. Narasimha Rao :—If he insists that the Bill should be given leave, we have no objection.

Mr. Deputy Speaker :— The question is: "That leave be granted to introduce the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1967.

The motion was adopted.

THE ANDHRA PRADESH OFFICIAL LANGUAGE (LEGISLATIVE) COMMISSION BILL, 1967

Sri T. C. Rajan :—Sir, I beg leave of the House to introduce a Bill to provide for the establishment of Official Language (Legislative) Commission in the State of the Andhra Pradesh and for the matters connected with it.

Mr. Deputy Speaker :—Motion moved :

(శ్రీ పి. వి. నరసింహారావు :—దీనికి legislation అవసరమని ప్రభుత్వము అనుకొనడములేదు. Official Language Commission ను ఈ financial year లోగానే set up చేయడానికి నిర్ణయము జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు కూడ అంగీకరించారు. దానికి కావలసిన చర్యలు వెంటనే తీసుకొనడం జరుగుతున్నది. The entire file has been processed, Sir. The matter has been finally decided and it is only a matter of a few weeks before it is going to be set up. ప్రతి సంవత్సరము 4, 5 లక్షలు ఖర్చు అవుతుంది. Financial stringencyవుందవే సందేహముతో 1, 2 సంవత్సరాలవరకు దీనిమీద తుది నిర్ణయము తీసుకొనడము జరగలేదు Processing అంతా పూర్తి అయివది. అందుచేత దీనిని ఇక్కడ introduce చేయడం అనవసరం. Statute కావాలని, అ గుర్తింపు ఇవ్వడము కాగా వుండదు. ఇండియా గవర్నమెంటు Official Language (Legislative) Commission కూడ statute తో పెట్టినది కాదు. (ఈ సౌరవ సభ్యులు గమనించాలని మనవిచేస్తున్నాను.

ii. The Andhra Pradesh Official Language (Legislative) Commission Bill. 1967.

It was done by a Presidential order. Therefore, this can be done by an order of the Governor here. Therefore what is unnecessary for legislation we should not take up. Moreover in view of my categorical statement and categorical assurance that it is going to be set-up, under the authority of the Chief Minister I am saying, that it is going to be set up before the current financial year is out. ఈ పరిస్థితులలో దీనిని press చేయకూడదు అని గౌరవ సభ్యులకు అప్పీలు చేస్తున్నాను.

(శ్రీ) టి. సి. రాజన్ :— ఆ కమీషన్ terms of reference ఏమిటో చెబుతారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :— Same as the Central Commission. ఇంగ్లీషులో మనదగ్గర ఇంతవరకు ఏదయితే చట్టాలున్నవో వాటన్నింటిని, వాటి క్రిందవున్న rules ని, forms ని అన్నింటిని తెలుగులోకి అనువదించడము ముఖ్యమైన కార్యక్రమము. From time to time స్టేటు గవర్నమెంటువారికి translation కి సంబంధించిన ఏ కార్యక్రమము అప్పగించినప్పటికి వారు చేయవలసి వుంటుంది. ప్రస్తుతానికి ఒక కమిటీ వుంది. అసలు ఈ వని జరగడము లేదు అనేమాట కాదు. గౌరవ సభ్యుల information కొరకు చెబుతున్నాను. List of Acts and Statutory forms so far translated in the Translation Cell. ఒక cell వుంది. పని జరుగుతున్నది. దానిలో ఇదివరకు శాసన సభ్యులుగావున్న రాజగోపాలవాయుడుగారు మెంబరుగా వున్నారు. I will just read in a few minutes, Sir. The Andhra Pradesh Revenue Recovery Act, Land Acquisition Act, Nagarjunasagar Project Acquisition of Land Act, Telengana Area Land Revenue Act, Andhra Pradesh Town Planning Act, Andhra Pradesh Telangana Area Land Special Assessment Act, Andhra Pradesh Land Revenue Assessment Standardisation Act, Tenancy and Agricultural Land Act.

పెద్ద పెద్ద చట్టాలు translate చేయడము జరిగింది. కాని authenticate చేయడం జరగలేదు. 22 చట్టాలను translate చేయడం జరిగింది. 20 డిపార్టుమెంట్సుకు సంబంధించిన forms కూడ translate చేయడం జరిగింది. కార్యక్రమము ఎక్కడా కుంటుపడ్డములేదు. అయినా ఒక కమిషన్ అవసరమని మొదటనుంచి భావిస్తున్నాము. దానికి కావలసిన ఏర్పాట్లు అన్నియు జరిగినవి. దీనికి లెజిస్లేషన్ అనవసరమని మనవి చేస్తున్నాను.

Sri T. C. Rajan:—In view of the assurance given by the Minister and that too as I have full confidence in that particular Minister, I would not press my Bill.

The bill was, by leave of the house withdran,

Sri Vavilala Gopalakrishnayya :— Highest confidence in the Minister's words. (Laughter)

Sri P. V. Narasimha Rao :— I am very grateful to the hon. Member. He has always been reposing confidence in my words and I have always been acting up to it.

RESOLUTIONS

re: APPOINTMENT OF A LANGUAGE COMMISSION

Mr. Deputy Speaker :—Now non-official resolution. Further consideration of the following non-official resolution moved on 28-7-1967.

This Assembly recommends to the Government to appoint a Language Commission at the Centre."

There are six members who participated on that day.

Sri P. V. Narasimha Rao :—The subject-matter is the same as the Bill. But still if the Members are prepared to speak, I do not have any objection.

Mr. Deputy Speaker :—If anybody wants to make further observations, he can speak.

(శ్రీ వి. పాలవెల్లి :— అధ్యక్షా, భాష నిత్య ప్రవంతి. నిరంతరముకూడ ప్రవాహమువలె ఆనేక భాషలలోని శబ్దాలను తనలో ఇముడ్చుకొనే పరిణామ గతమైన శీలముకలది భాష. అయితే తెలుగుభాషయొక్క స్వరూపాలు చూచినట్లయితే, తెలుగుభాష పెరుగుదల చూచుకొంటే నన్నయ భారత రచనకు పూర్వమువున్న స్థితి, నన్నయ దగ్గరనుంచి నారాయణరెడ్డివరకు ఈ మధ్య పెరుగుతున్న దశలు పరిశీలిస్తే ఈ భాష నిరంతరముకూడ పరిణామశీలమైన ప్రకృతితో కూడుకుని వున్నదని మనకు అర్థమవుతుంది. ఈ పరిస్థితిలో ఈ భాషాభివృద్ధికి ఒక ప్రత్యేకమైన కమీషన్ వుండటం చాలా అవసరమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో అనేక భాషలువచ్చి సమాజికంగా మన భాషలో చొరబడటం జరగడం కొత్త విషయంకాదు. ఇంగ్లండు దేశంలో వారి భాషాభివృద్ధికి ఒక కమీషన్ ఏర్పాటు చేసుకొని తద్వారా వారి భాషను పెంపొందించుకొనే కృషి జరుగుతూనే వుంది. ఈ దేశంలో వచ్చిన అనేక చారిత్రాత్మకమైన మార్పులదృష్ట్యాచూస్తే— మనదేశాన్ని మొట్టమొదట మహమ్మదీయులు, అరబ్బులు పరిపాలించినప్పుడు వారి భాషలోని పదాలు మన రక్తంలో జీర్ణం అయి వాటిని ఉపయోగించుకోవటం జరిగింది. అలాగే ఆంగ్లేయుల పరిపాలనలోకి వచ్చిన తరువాత ఆంగ్ల పదాలు మన భాషలో భాగంగాచేరి వున్నాయి. ఈ దృష్ట్యా చూస్తే అనేక భాషల ప్రభావం మన భాషమీద పడివుంది. అందువల్ల తెలుగు భాషను నిర్దుష్టమైన భాషగా తయారు చేసుకొని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో వుంచుకొని ఆనేక సాంకేతిక పదాలు- వైజ్ఞానికావసరాలను దృష్టిలోపెట్టుకొని చక్కగా పరిశీలన చేసుకొని నిర్దుష్ట పదజాలంతో మన భాషా స్వరూపాన్ని, మన భాషయొక్క తేజాన్ని, మనభాషయొక్క శక్తిని నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా వుందని నా అభిప్రాయం. మనభాష శక్తిసామర్థ్యాలు పెంపొందించటానికి, మన భాషయొక్క పరిమితిని పెంచడానికి లాంగ్వేజ్ కమీషన్ అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. దీనిని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని శీఘ్రంగా లాంగ్వేజ్ కమీషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈవాడు చట్టాలన్నీ ఆంగ్ల

భాషలో వున్నాయి. వీటి నన్నింటిని మనభాషలోకి మార్చవలసిన అవసరం వుంది. ఏ చట్టంక్రింద ఏ శిక్ష పొందవలసి వుంటుంది, ఏ చట్టంలో ఏ సెక్షన్ క్రింద ఏవిధమైన లాభనష్టాలు వున్నాయనేవి సామాన్యులుసైతం తెలుసుకొనటానికి ఇవన్నీ మన మాతృ భాషలో తెలుగు భాషలో వుండటం అవసరం. మన భాషలో రెండు రకాలైన భాషలు వున్నాయి. గ్రాంధిక భాష, వాడుక భాష. ఈ రెండు భాషలపట్లవున్న వివాదాంశాన్ని దృష్టిలో పెట్టుకోకుండా సామాన్య జనులకు అందుబాటులోవుండే భాష, వాడుక భాషలో శక్తివంతమైన పద జాలాలతో ఈ చట్టాలను అనువాదం చేసుకోటానికి ఈ భాషా కమీషన్ ఉపయోగపడుతుంది కనుక ఇవన్నీ దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం వెంటనే భాషా సంఘాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ సమస్యపై ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఇంతకుముందు సమస్యపై మంత్రిగారిచ్చిన ఎస్యూరెన్స్ దీనికికూడా వర్తిస్తుంది. దీని తరువాత subject కూడా చాల ముఖ్యమైనది. కనుక దీనిపై మంత్రిగారిచ్చిన ఎస్యూరెన్స్‌దృష్ట్యా, ఈ తీర్మానంపై చర్చను సమాప్తంచేసి తరువాత తీర్మానం తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మంత్రిగారి reply అవసరంలేదా ?

Sri P. V. Narasimha Rao :—The same assurance which I have given previously applies to this resolution also. So it may be withdrawn.

Sri K. Muniswami :—I beg leave of the House to withdraw the resolution :

The resolution was by leave of the House, withdrawn.

re: ASSIGNMENT OF GOVERNMENT WASTE LANDS TO THE LANDLESS POOR.

Sri S. Vemayya :—I beg to move :

"This Assembly recommends to the Government to assign all the Government waste lands to the landless poor for the purpose of cultivation within a period of one year."

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ) ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఈ తీర్మానం చాలా ముఖ్యమైనది. దేశానికెంతో ముఖ్యమైనది, దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యను కొంత మెరుగు పరచటానికి ఉపయోగపడేదని మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. బంజరు భూములకు పట్టాలు ఇచ్చేవిషయంలో ప్రభుత్వం వైపునుండి అప్పుడప్పుడు కొన్ని అడ్డంకులు వచ్చి సాఫీగా జరగటంలేదు. లోగడ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఉగాదిలోపల అందరకూ పట్టాలు ఇవ్వబడతాయని ఎస్యూరెన్స్ ఇచ్చారు. దానికి కొంత సిబ్బందిని వేయడం, కొంతవరకు పట్టాలు ఇవ్వటం జరిగింది. కాని ఆ సమస్య పూర్తిగా పరిష్కరింప బడక మధ్యలోనే ఆగిపోయింది. బంజరుభూముల చరిత్రతీసి కొంతడబ్బు వున్నవాళ్ళే ఆ

భూములను వేలంలో కొనటం జరిగింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1949 లో బంజరు భూములన్నిటికి పట్టాలు ఇవ్వాలని జి. వో. ఇస్యూచేశారు. కాని అది ఇంప్లిమెంటు కాలేదు. దాని తరువాత ప్రకాశంగారు వచ్చినప్పుడు సంవత్సరం లోపల ఇంప్లిమెంట్ చేయాలని సిబ్బందిని వేయటం, ban impose చేయటం, మళ్ళీ lift చేయటం స్థానికంగా ఉద్యోగులతో పట్టాలు ఇవ్వబడాయని చెప్పటం కొన్ని చోట్ల సిబ్బందిని వేయటం కొన్ని చోట్ల వేయకపోవటక జరుగుతూవచ్చింది కాని దానికి సిబ్బంది వేసి త్వరగా పూర్తిచేయాలని, వీకర్ సెక్షన్‌కు సదుపాయాలు కలుగచేయాలని ప్రభుత్వం భావించలేదు. ఇందులో ప్రధానంగా అడ్డు వచ్చేది Procedure సమస్య. అందులో రెడ్ టేపిజం విపరీతంగావుంది. నోటీసు పబ్లిష్ చేయటం, objection call for చేయటం, పోరంబోకు lands గా వుంచే transfer proposals చేయటం గ్రామ level నుండి state level వరకు అనేక దొంతరలు దాటిపోవాలి. తెలంగాణాలో పూర్వం కమిటీలు వేసి ఆ కమిటి రికమెండేషన్స్ అనుసరించి త్వరత్వరగా పురోగమించటం జరిగింది. దానికి సంబంధించి సిబ్బందివున్నప్పటికీ వారు ఎంతవరకు పనిచేస్తున్నారో అర్థంకావటం లేదు. కాని గ్రామాధికారుల level మండి పై వరకు పనిలో మాత్రం progress కన్పించటంలేదు ఏది work జరుగుతున్నట్లు లెక్కలు చూపవచ్చు కాని వేదవాడు భూమిని సంపాదించుకొనే పరిస్థితులు కన్పించటంలేదు. పలుకుబడి వున్న వాడికి, లంచాలు ఇచ్చుకొనేశక్తి వున్నవాడికి, ఆఫీసుల చుట్టూ తిరిగి పని చేయించుకొనే వాడికి తొందరగా లభించటానికి వీలున్నది కాని సామాన్యుడు ధరఖాస్తు పెట్టుకుంటే అతనికి భూమి అందే పరిస్థితిలేదు. వీటిని నిరూపించటానికి వీలులేదు. క్రిందినుండి పైవరకు రెడ్ టేపిజంలో కరప్షన్‌లో ముందుకు పోవలసిన పరిస్థితులు వున్నాయి.

ఇక భూములలో అనాధీన భూములు వున్నాయి. యిక్కడ గట్లునెంబర్లు అంటారు. ఆంధ్ర వరియాలో అనాధీనం, మాగాణి. అనాధీనం మెట్ట ఎనెస్ట్ వెట్ ఎనెస్ట్ వీటికి immediate గా పట్టాలు ఇవ్వాలి. Procedure ను దృష్టిలో పెట్టుకొని delay చేయవలసిన అవసరంలేదు. తరువాత పోరంబోకులలో వున్న classifications తీసికొంటే బంజరు భూములలో forest భూములు వున్నాయి tank bed పోరంబోకులు. గ్రేజింగ్ లాండ్స్, గైరాన్ వగైరాలు వున్నాయి. కమ్యూనల్ లాండ్స్ ఇవ్వటానికి objection వుంటుంచనేమాట వుంది. కృష్ణ గోదావరి జిల్లాలో చెలువులు ఉన్నాయి. చెలువులు వుండవు. స్లిటప్ అయి వుంటుంది. ఎప్పుడో విర్మించివవి. వీటి క్రింద పట్టాలు ఇస్తే ఎక్కువగా ధాన్యం పండించటానికి వీలుంటుంది. వాటి ఆర్థికోత్పత్తి పెంచటానికి వీలుంటుంది. అవి కమ్యూనల్ లాండ్స్ కాబట్టి ఇవ్వటానికి వీలులేదని క్రింది అధికారులు పలుకుబడి భూస్వాములు వాటిని ఇవ్వకుండా అట్లాగే వుంచుతున్నారు కమక అది రెండు విధాల నష్టం. Weaker Sections ను బాగుచేయాలని మనము పెట్టుకున్న ఆశయము విఫలము అవుతుంది. పై పెచ్చు అక్కడ ఉన్నటువంటి వృధ అయిపోతుంది. ఇవ్వదు forest భూములున్నాయి. అక్కడ forest లేదు ఆక్షేపణ

లేదు – సాగుబడి చేస్తున్నవి. కొన్ని చేయకుండా అట్లాగే వున్నాయి – మేము ఎప్పుడో Forest చేస్తాము కాబట్టి చేయడానికి లేదని అపుచేస్తున్నారు – నిజంగా ఆహార ధాన్యాలను అభివృద్ధి చేసుకోడానికి – యిది చేయాలంటే మాకు ఒక మాట చెప్పారు – 33 % Forest కు తగ్గుతుంది కాబట్టి దానిని abandon చేయడానికి లేదని అక్కడ Forest లేదు ఏమిలేదు – సాగుకు లాయిక్కైన పొలము అయినప్పుడు దానిని వెంటనే సాగుబడికి యిచ్చినట్లయితే, పేదలకు సహాయం చేయడానికి వీలు అవుతుంది. నేను చెప్పినట్లుగా Tank bed Poramboke లో చాలా భాగాలలో సాగుబడి చేస్తున్నారు – అక్కడ వున్నటువంటి పేదల, ప్రజాప్రతినిధుల, మరి అనేక సంఘాల, వ్యవసాయ కూలీల సంఘాలైతేనేమి, రైతు సంఘాలైతేనేమి, కృషివల్ల, ప్రభుత్వము యొక్క Policy లో మార్పువల్లనైతేనేమి, కొన్ని Tank-bed Lands కూడా సాగుబడి చేయడానికి యిచ్చారు Above F.T. L అన్నీ సాగుబడిచేసుకోవచ్చునన్నారు. కాని అనేకమైన కారణాల వల్ల above F. T. L గాని Below F.T. L గాని Tank bed బాండ్ పోరంబోకుకోడానికి వీలులేని పరిస్థితి వుంది. Abandon చేయడానికి తగినటువంటి పద్ధతులు ఉన్నాయి – list కూడా పంపించాము – ఇది abandon చేయకూడదని మీరు చెప్పినటువంటి కారణాలు తీసుకొన్నట్టయితే మాకా ఆధార రహితమనిపిస్తుంది, ఎవరికోసమో లేక పోతే ఏ భూస్వాములకో సహాయం చేయడానికి అట్టి పెట్టినట్లు కనబడుతుంది. చెరువు ఉంటుంది. దాని క్రింద ఆయకట్టులేదు – ఆ చెరువు ఉన్నందువల్ల ఎవరికైన ఉపయోగం ఉందా అంటే లేదు. కాబట్టి కంగా కొంత నీరు వస్తుంది, పోతుంది – వారు నష్టము ఉపయోగించడానికి మనికి వస్తుంది కాబట్టి నీరు చెరువును ఎత్తి వేయడానికి లేదు, పశువులకు Drinking water కొరకు పనికి వచ్చునంటాబట్టి యిది ఎత్తివేయడానికి వీలులేదనే నిబంధనలతో దీనిని ఆటంక పర్చడం సరిలేదు – Standard Areas ఎక్కడైతే వున్నాయో, Above F.T.L అనండి, within F.T. L లో కూడా: యిది వరకు ఒక policy తీసుకున్నారు – అది చాలా పాత కాలపు పద్ధతి. Tank bed Areas లో, ఏదైతే Tank bed purpose serve కాదో దానిని abandon చేసి వెంటనే పట్టాలకు యివ్వాలి. State అంతటా కూడా అమలుపరచాలని అప్పట్లో Board member ము నియమించి కొన్ని తెరువులను మనిషి చేసి వారు ఒక రిపోర్టు యిచ్చారు అది కమిటీలో వుంది. ఆ Board member మాట్లు వెంటనే సబ్ కమిటీలను పాటించి వెంటనే abadon చేసి యివ్వడం జరిగింది. అయితే కొందరు ప్రజలు ఎక్కడైన పట్టుబడితే కొన్ని తెరువులను మాత్రం abandon చేసి కొంత మంది రాజకీయ ప్రజలకు యివ్వడం జరిగింది – అదేరీతిగా మన రాష్ట్రంలో మిగతా అనేక చోట్లలో abandon చేసేవి అన్నీ చేయడం, abandon చేయడానికి వీలు కానటువంటివాటిని partial abandonment చేయడం, అవసరం అనుకున్నప్పుడు, దానిలో కొంత తంగా, యిది అవసరముగాబట్టి యిది పాడు చేయడానికి వీలులేదని చెప్పడానికి వీలు అవుతుంది. కాని యిప్పటికి దగ్గరదగ్గరగా 30 సంవత్సరాలనుండి తుంది

సాగుబడి చేసే ఘటనలు వున్నాయి- మా నెల్లూరు జిల్లాలోనే పదివేల కుటుంబాలవరకు సాగుబడిచేస్తున్నాయి-ఈ మధ్యన కొన్ని ఘటనలు జరిగాయి—10 ఏండ్లనుండి సాగుచేసే పొలాల్లో, పశువులను తోలించి పైరునంతా నష్టపరచాలని, కొంతమంది భూస్వాములు, అటువంటి చర్యలకు పూనుకున్నారు—వెంటనే అక్కడున్నటువంటి పేదవారు పై అధికారులకు చెప్పడం వల్ల, నేను కూడా, ఆరోగ్యం బాగా లేకపోయినా ఆసుపత్రినుండి ఉత్తరం వ్రాస్తే, పైరులు మేపకుండా చర్యలు తీసుకొన్నారు-భూ స్వాములయొక్క దౌర్జన్యాలు పలితంగా వున్నాయనేదానికి యిదొక తార్కాణం. Tank beds విషయములను మాత్రం ప్రభుత్వం ఉదారంగా G.O pass చేసింది. అది పంచాయతి రాజ్ నుండి వచ్చింది. పంచాయతిరాజ్ డిపార్టుమెంటు ఏమన్నదంటే,F.T.C లో గాని, ఎక్కడగాని ఆహార ధాన్యాలకు గాను వెంటనే తాత్కాలికంగా పైరులు వేసుకోడానికి సాగుకు యివ్వమన్నారు. Within F. T.L గాని Above F.L.L. గాని whatever it may be, యిది బాగానే వుంది. కాని దీనిలో ఒకటి పెట్టారు- only dry crops చేయమన్నారు-ఇప్పుడు Krishna Godavari లలో, నెల్లూరు జిల్లాలోని కొన్ని parts లో dry crops చేయడానికి వీలుపడదు-paddy crops raise చేయడానికి వీలు అవుతుంది. అందువలన, మీరు యిచ్చినటువంటి పరిమితిని యింకా కొంచం, ఏ crop అయినాగాని అని, ఆయకట్టుదారులకు యిబ్బంది లేని రీతితో యివ్వాలి. Tank bed విషయం లో ప్రత్యేకమైన Committee ని వేసి దీనిని తేల్చినట్లయితే, సాగుకు లాయికైనా భూమిని. బాగా పండే పొలాన్ని యివ్వడానికి వీలు అవుతుంది. అలా చేయాలని మనవిచేస్తున్నాను- పోతే యితర పోరంబోకులున్నాయి-grazing porom boke ఎక్కడెక్కడ వందలాది ఎకరాలు ఉన్నాయో అనేది గట్టా వుంది. గవర్నమెంటు ఎక్కువ భూమి లేదని చెబుతుంది-7 లక్షల వరకు అయితేముందే మంజూరు చేశాము, వీ వది లక్షలో వుంటుందని చెబుతుంది-మేము లెక్కలు సేకరిస్తే, 40 లక్షల ఎకరాల వరకు కూడా యీ అటువంటి భూమి వుందని మాకు ఆనధికారికంగా తెలిసింది. కాని ఇది correct కాదా అంటే, Correct అని మేము చెప్పవచ్చు, Correct కాదని ప్రభుత్వమువారు చెప్పవచ్చు—Correct అంటే ఇప్పుడు నేను చెప్పిన రీతిలో— tank-bed lands, సాగుబడికి లాయికైన forest పొలాలు, grazing poramboke, అటువంటి ఎకరాలు వున్నాయి. అవన్నీ ప్రభుత్వమువారు లెక్కలోకి తీసుకోరు. ఈ సాగుకు లాయికైన భూములు నిజంగా 40 లక్షలు గాకుండా ఇంకా ఎక్కువగాకూడా మన రాష్ట్రములో వుండవచ్చు — వాటినికూడా పట్టుదలగా కృషిచేస్తే, మన ఆర్థిక స్థోమతను పెంచుచేయడమే గాకుండా, revenue ఎక్కువ రాబడమే గాకుండా దేశములో ధాన్యాలు అందుబాటులో వుండడానికి వీలు అవుతుంది. దీనిని ప్రభుత్వము ఆలోచించాలని, ప్రత్యేకంగా forest lands, garazing porambokes, tank-bed lands లతో కూడిన విశాలముగా వున్నటువంటి యీ పొలాలను, ఎక్కడో తీసుకున్నట్లుంటే

గైరాన్ పేరుతో వున్నటువంటి దానియొక్క మినహాయింపు లేకుండా, ఇంతకు ముందు 10%, 5% తగ్గించారు. అంతకూడా లేకుండా—సాగుకు లాయిక్‌గా ఉంటే, అవి తప్పకుండా వేదలకు పంచిపెట్టాలి. దీనిలో కొన్ని పెట్టారు - ఎక్కడైనా భూస్వామి పట్టాకు ఆనుకుని ఉన్నట్లయితే, ఆ ఆనుకున్న బంజరు భూమిని అయనకే పట్టాకు, market value కు ఇవ్వాలనే మినహాయింపు యిచ్చినట్లయితే, అది ప్రతిబంధకంగా ఉంటుంది. కాని ఎక్కడైన చాలా Isolated plot అనే పదం వాడారు—బాగానే వుంది. నిజంగా Isolated plot ఒక పది, ఇరువది సెంట్లు—పాతిక ఎకరాలలోపు, అంతకు మించి వుంటే అది Isolated plot, ఆయన పొలంతో అనుకుని వుందిగాబట్టి ఇతరులకు ఇబ్బందిగా ఉంటుందనే దానిని ఎవరు కాదనరు. కాని బంజరు భూములు, భూస్వాముల పట్టాలను అనుకుంటే వారికే మార్కెట్టు value కు ఇవ్వవచ్చుననేది విస్తరణ చేసినట్లయితే ఎక్కడైన ఉన్నవాడే భూములు సంపాదించుకోడానికి వీలు అవుతుందిగాని లేనివాడికి భూమి వచ్చే పరిస్థితి ఉండదు. అందువల్ల యీ భూస్వాములకు యీ విధంగా ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలి. మూడవదేమంటే బంజరు భూములను అనేకచోట్ల పెద్దపెద్ద భూస్వాములు lease అనే పేరుతో తీసుకొని వున్నారు. ఇది తాత్కాలికంగా lease కు యిచ్చామయ్యా, permanent పట్టా చేసేవ్వడైతే, 2½ ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట భూములకు మాత్రమే పట్టాకు యివ్వబడును. అంతకుమించి ఇవ్వబడదని చెబుతూ ఒక G. O. issue చేశారు. దీని రీత్యా వేదవారికి 2½ ఎకరాలకు పట్టా ఇచ్చేప్పుడు lease కావాలనేది వస్తుంది. ఎవరైన వలుకుబడి వున్నవారు వెళ్ళి ప్రయత్నం చేసుకుంటే 50 గాని, 100 ఎకరాలుగాని ఇవ్వడం జరుగుతుంది. కాని యీ పద్ధతి మాత్రం మంచిది కాదని మనవిచేస్తున్నాను. వేదవారికి ఇవ్వాలనుకుంటే, lease విషయము వచ్చినప్పుడు ఆ lease కూడా వేదవారి పేరుమీదనే ఇవ్వవచ్చు—తాత్కాలికంగా temporary అనే పేరుతో మీరు వందల ఎకరాలను భూస్వాములకుగాని వలుకుబడి గలిగిన వారికిగాని యిస్తే, వ్యవసాయ కార్మికులకు, ఇతర వేద రైతులకు రక్షణ ఉండదు. ఇచ్చి ఉన్నవి అనేకము ఉన్నాయి. అటువంటి leases ను వెంటనే cancel చేయాలి. "ఎవరైన వేదవారు, landless poor" అని ఏదైతే G. O. లో నిర్వచనం ఇవ్వబడిందో దాని పరిమితంగానే lease కు కూడా ఇచ్చే పద్ధతులు అవలంభించాలి. ఈ ఇచ్చినటువంటి leases అన్ని cancel చేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. మొదట్లో నేను చెప్పిన రీతిగా యీ procedure విషయములో వెంటనే మీరు decision తీసుకోవాలి. ఈ procedure matter లో చాలా ఆలస్యం జరుగుతున్నది. రాజకీయ బాధితులకు ఇచ్చినప్పుడు procedure matter తీసివేసి వెంటనే పట్టాలు ఇచ్చేయమన్నారు—అదే రీతిగా వెంటనే అక్కడికక్కడ పట్టాలు యివ్వడానికి ప్రయత్నము చేయాలి. దానికిగాను స్థానికంగా తాలూకా level లో అవసరమైన అధికారులతో కూడిన ఒక committee ని form చేసి వారి సలహాలతో అప్పటికప్పుడే on the spot పరిష్కారంచేసే పద్ధతిని అవలంభిస్తేనే మీరు progress చూపించడానికి నిజంగా వేదవారికి పట్టాలు యివ్వడానికి వీలు అవుతుందిగాని మీరు

procedure ప్రకారము, Board standing orders పెట్టుకొని, వాటి ప్రకారమే నడవాలంటే పట్టాలు వచ్చే మార్గం ఉండదు. ఏదో పలుకుబడి కలిగి డబ్బు ఖర్చు పెట్టగలిగినవారికే పట్టాలు రావడానికి వీలు అవుతుంది. కాని progress మాత్రము కనబడదు. మీరు ఇచ్చిన సిబ్బంది, దరఖాస్తులు సేకరించి వారు ఏదో ప్రయత్నం చేయబోయేటప్పుడు period అయిపోయిందని సిబ్బందిని dispense చేస్తున్నారు. ఇది మంచిపద్ధతి కాదని మనవిచేస్తున్నాము. Procedure తగ్గించాలని కోరుతున్నాను. అంతేగాక భూములకు పట్టాలు ఇచ్చే విషయంలో, ఈ గ్రామాధికారులు చేసే పోకిరితనాన్ని చాలా వరకు దృష్టిలో పెట్టుకోవాలి. ఎవరో పేదవాడు సాగుబడిచేస్తూ ఉంటే, ఇంకొకడి పేరు సాగుబడి వ్రాస్తారు. పేదవాడు సాగుబడిచేసుకొంటున్న దానికి శిస్తు కట్టమంటారు. కాని రసీదు ఉండదు. శిస్తు కట్టినాడానిమీద నెంబరు ఉండదు. సంతకము లేకుండా ఇచ్చిన రశీదులు చెల్లుగా ఉన్నాయి. ఏ ఫసలీకి కట్టుకొంది ఉండదు. సాగుబడి ఎవరి క్రిందో ఉంటుంది. వారు చేసుకొని అనుభవిస్తూ ఉంటారు. తీరా పట్టాలు గనుక తీసుకొన్నట్లయితే, సాగుబడి ఒకరు చేసుకొంటూవుంటే, ఇంకొకరి పేరుట పట్టాలు పుట్టాయి. విజామా పట్టాలు కూడా విచిత్రంగా ఉన్నాయి. ఈ మధ్య నేనుకొన్ని మీ దృష్టికితీసుకువచ్చాను. పట్టుకుబల్లి అనే గ్రామంలో 900 ఎకరాలు ఉంటే, అక్కడ ఉన్నటువంటి భూస్వాములు, 20, 10, 15 ఎకరాలు ఉన్న భూస్వాములే. ఆ 900 ఎకరాలు కాజేయడం ఎవరెవరి పేర్లో పెట్టి వేసి, ఆ 900 ఎకరాలు కూడా పట్టాలు తీసుకొన్నారు. అయ్యా, ఇది cancel చేయని, ఈ పేర్లు గలవారు, ఈ ఊరిలో లేరు. తిరుభూస్వాములు దీన్ని పంచుకొన్నారని Report చేస్తే Enquiry జరుగుతోంది అనుకోండి. పని చర్య తీసుకొంటారనుకోండి. మన Staff లో ఉన్నటువంటి Defect, మన Administration లో ఉన్నటువంటి లోపం, ఈ Procedural Matter లో ఉన్నటువంటి corruption ని అరికట్టకపోవటం వల్ల భయంకరంగా జరుగుతోంది. ఈ పట్టాలు ఇచ్చినవాటికి అనేక తోట్ల cancel చేసి, వీళ్ళకి ఇవ్వడానికి వీలైనటువంటి ఘటనలు మీ దృష్టికి తీసుకురాబడినవి. అవి కూడా pendingలో ఉంటున్నాయి. తర్వాత్వరగా Government resolution చేసి చర్యలు తీసుకోవటం లేదు. మరొక విషయం British Government లో మొన్నటిదాకా C. T. Lands అని, criminals కు కొంత reserve చేశారు. అట్లాగే depressed class Dr. C. Lands అని కొంత reserve చేశారు. ఇట్లా కొన్ని ఎకరాలు reserve చేసి పెట్టటం జరిగించి. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇవన్నీ కూడా మాయం కర్వారం లాగా మారిపోవడం కూడా జరిగింది. ఈ depressed class నుంచి వీళ్ళని తొలగించి వేసి రాజకీయ కారణాల చేతను పట్టాలు ఇచ్చారు. ఇది ఇట్లా చేయకూడదని, depressed class లో ప్రధానంగా ఉన్నటువంటి ఎరుకలు, యాదాదులు మొదలైన వారికి పంచిపెట్టాలని వరే వరే, వీటిని కారణాలతో చెబుతూ వచ్చాం. దాని మీద చర్య తీసుకోవటం అనేది బహుశా లేదు. కాని వాటిలోంచి కొన్ని తీసి ఇతరులకు ఇవ్వటం కూడా జరిగింది. ఈ depressed

class పేరిట ఉన్న భూమిని, అనేక మంది ఈ భూమిని బినామ Transactions చేస్తున్నారు. అటువంటి cases కొన్ని మీ దృష్టికి తీసుకురావటం, 1, 2 కేసులు గవర్న్‌మెంటు cancel చేయటం కూడా జరిగింది. ఈ రోజున, depressed class పేరట ఉన్న భూములలో 90% భూభాగందులు ఆధీనంలో చేరిపోయి ఉన్నాయి. వాటిని వెంటనే re sume చేసి, Stastics తీసుకొని, పంచిపెట్టితే, అనేక మంది depressed class people కి ఉపయోగపడుతుంది. వాటిలో సాగుకు లాయకీ అయిన భూములు అనేకం ఉన్నాయి, వ్యవసాయం కాకుండా కావలసినంత బంజరు భూమి ఉంది. ఆ సందర్భంలోనే—

(శ్రీ) టి. వి. రాఘవులు :—గౌరవ సభ్యులు వేమయ్యగారు చెప్పారు. ఈ depressed class కి conditional grants ఇవ్వటం, ఆ condition ని violate చేసినట్లయితే, ఈ lands ని resume చేసి, గవర్న్‌మెంటుకి ఇవ్వటం, ఇదివరకటినుంచికూడా జరుగుతోంది. ఇప్పుడు ప్రభుత్వం assessment policy లో ఏమీ మార్పు చేయలేదు. స్వరాజ్యం రాకముందే, ఈ భూములు అన్యాక్రాంతం అయిపోయాయి అన్న దానిలో ఏమీ అసత్యంలేదు. ఇది ఏ విధంగా అన్యాక్రాంతం అయిందంటే—హరిజనులు, హరిజనేతరుల మధ్య, అది ఏ రకంగా అన్యాక్రాంతంగాని, lease కి గాని, తనఖాకి గాని, ఇచ్చినా చెల్లదనే condition విధించినప్పటికీ, మరొక హరిజనుడు నిలబడి, మా దొరగారు, నా పేరు పెట్టితే చాలునని అనుకుంటే, పన్ను హరిజనుడు పేర చెల్లుతూఉంటే, condition violate అయితే, resume చేయాలంటే, కోర్టు ఎట్లా action తీసుకొంటుంది, గవర్న్‌మెంటు ఎట్లా స్వాధీనం చేసుకొంటుంది? దీనిని కొంచం గౌరవ సభ్యులు తెలియజేయాలి. మా గ్రామం లోనే నేను ఎదుర్కొన్నాను. దానిని హరిజనుడికి స్వాధీనం చేయటం జరిగింది. మరి వేమయ్యగారు ఆ విషయాలు కూడా చెప్పాలి.

(శ్రీ) ఎస్. వేమయ్య :— రెవిన్యూకు సంబంధించినంతవరకు నేను కొంచం తుణంగానే చూస్తు ఉంటాను. Board standing order 15 paragraph లో 88 లో స్పష్టంగాఉంది. ఇది transaction జరగకూడదు. జరిగితే, వెంటనే గవర్న్‌మెంటు resume చేసి, దానిని cancel చేసి, మరొక హరిజనుడికి ఇవ్వాలనిఉంది. మొట్టమొదట ఉన్నటువంటి assignee లకు కాకుండా, మరొకరికి ఇవ్వాలనిఉంది. rules అయితే ఉన్నాయి. "అంగట్లో అన్ని ఉన్నయిగాని, అల్లుడి నోట్లో శని" అన్నమాదిరిగా rules ఉన్నాయిగాని, దానిని implement చేసే నాధుడు ఎవ్వడు? ఆడే చేయటంలేదు. అది గాకుండా resume చేసిన.....

(శ్రీ) టి. వి. రాఘవులు :— Conditional grant ఇచ్చినప్పుడు, village, taluka level లో ఒక Register maintain ఆవుతుంది. taluka లో conditions violate అయినట్లయితే, వెంటనే కలక్టరు report చేయటం, తహసీల్దారు వచ్చి resume చేయాలంటే— condition violate

గాకుండా, Literal గా ఒక హరిజనుడు వచ్చి నామక నిలబడుతున్నాడుగదా ! అతని పేరనే పన్ను చెల్లుబడి అవుతోందిగదా ! అతని పేరనే title ఉంది. దీనిని ఎట్లా బినామ transaction క్రింద గవర్నమెంటు పట్టుకోంటుంది. ఎట్లా బుజువు అవుతుంది ఆదికూడా చూచి సలహా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా బినాదుగా ఉండి. పట్టా ఎవరిలో ఉంచే, అది సాధ్యం అయ్యేది కాదు. గవర్నమెంటు confidential గా, Recorded గా క్రాత మూలకంగా ఉంచే తప్ప—ఇట్లా బినాదు క్రింద జరిగితే, అరికట్టటం సాధ్యం లేదు. అది ఏ గవర్నమెంటు కయినా సాధ్యం కాదు. అ మ్ము కో ం టు న్నా రు కో ం టు న్నా రు, Sale Deeds ఉన్నాయి వాళ్లు అనుభవిస్తున్నారు. ర సీ దు లు ఉన్నాయి వాళ్ల పేరుతో కట్టుతున్నారు. మంత్రిగారు చెప్పిన cases 10% ఉంచే నేను చెప్పినవి 90% open గా జరిగిపోతున్నాయి. Conditional assignments ఉన్నాయి. Violations జరిగి పోతున్నాయి, అది Viloate అయింది. దాన్ని cancil చేయమని చెప్పే వాళ్లు ఉన్నారు గాని, చేసే వాళ్లు మాత్రం లేరు గ్రామాధికారులకు Report చేద్దామా అంచే, మాకు ఏమీ తెలియదు అంటారు. గ్రామాధికార్ల దగ్గర నుంచి, పేదవాళ్లకి ఏమీ న్యాయం జరగదు. అట్లా అంచే అ తిళయో క్తిగా ఉంటుంది కాని అది జరగదు. ఈ Conditional గ్రాంటులులో పట్టాలు ఇచ్చిన దానిలో కూడా conditions ఉన్నాయి. ఆ conditions violate అయినాయి కాబట్టి ఇది cancil చేయమంచే చేస్తున్నారు గాని, చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి గాని, Results మాత్రం రావటంలేదు అట్లా ఈ C. T. settlers కి ఇచ్చిన పొలాలుగాని, D. C. Landsకి గాని, వాళ్ల ఆధీనంలో ఉన్నాయి. Records కూడా ఉన్నాయి, కనుక సరి అయిన ఆధారాన్ని పురస్కరించుకొని, వెంటనే Resume చేసి ఈ పట్టాలు ఇచ్చే దానికి ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను. బంజరు భూముల విషయంలో settlement గవర్నమెంటు గ్రామాలకు సంబంధించినవి క్లుప్తంగా చెప్పాను. గవర్నమెంటు స్వాధీనం చేసుకున్నవి, taken over గ్రామాలు తీసుకొన్నట్లయితే అక్కడ ఆలజడి జరుగుతున్నది. పేదవాళ్ళు సాగుబడి చేసుకుంటూ ఉంచే temporary గా వాళ్ళకు పట్టాలు యిచ్చి ఉన్నటువంటి పొలాలు Section 11 (a) క్రింద Settlement Officer దగ్గర దరఖాస్తులు పెట్టి కొన్ని సంవత్సరాల నుండి సాగుబడి చేస్తున్నారు. పేదవాళ్ళు ఇది చాలా పెద్ద issue. ఇది legal గా కూడ ఉంటుంది. ఇది ముఖ్యంగా మంత్రిగారు గమనించాలి. చిత్తూరు జిల్లాలో చాలా కేసులు వచ్చినాయి, కాళహస్తి తాలూకాలో మంత్రిగారి దృష్టికి వచ్చినది. Paper లో వేశాము పేదవాళ్ళు అంతా సాగుబడి చేస్తున్నారు. వాళ్ళ ఆధీనంలో ఉన్నది. లోగడ ఈ ప్రభుత్వమే అక్కడ డిప్యూటీ కలెక్టరు హోదాలోనే, తాసిల్దారు హోదాలోపే వాళ్ళకు temporary lease కు యిచ్చిన కాగితాలు వాళ్ళ వద్ద ఉన్నాయి. ఇట్లా ఉండగా Settlement Officer దగ్గరకు వెళ్ళి వాళ్ళ influence తోనో లేకుంచే మరే రీతిగానో కొంతమంది

భూస్వాములు పట్టాలు చేసుకోవడం జరుగుతున్నది. వెంటనే వీళ్ళను కోర్టు ద్వారా ఈ భూములనుంచి గెంటివేయడానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కాళహస్తి తాలూకాలో చాల ఘటనలు వచ్చినాయి. చాల అలజడి జరిగేటటువంటి ప్రమాదం కూడ ఉన్నదన్నమాట. అక్కడ ఉన్నటువంటి settlement officer మీద చాల allegations పెట్టారు. ఇవన్నీ మేము నిరూపిస్తాము. మంత్రిగారిని విచారణ చేయండి అని అడుగుచున్నారు. దానిని ప్రభుత్వం ఏమి పట్టించుకోవడంలేదు. Taken over గ్రామాలలో జరిగినటువంటి అక్రమమైన బినామి పట్టాలన్నీ వెంటనే cancel చేయాలి. అంతకు పూర్వమే పేదవాళ్ళు చేసుకొనే పొలాలన్నీ పరిశీలన చేయించి మళ్ళీ విచారణ చేయించి వాళ్ళకు పట్టాలు దక్కేటట్లు చేయాలిగాని ఏదైన అవసరం అయితే ఆ Section ను సవరించి దానికి ప్రయత్నం చేయాలి. ఇది పేదవాళ్ళకు గొడ్డలిపెట్టుగా ఉన్నది. Estates స్వాధీనం చేసుకొన్న పొలాలలో గ్రామాలలో జరిగేటటువంటి అక్రమాన్ని అరికట్టకపోయినట్లయితే చాల అన్యాయం జరుగుతుంది. దీనికి మంత్రిగారు చాల కఠినమైన చర్య తీసుకొని వెంటనే instructions యిప్పించాలని కోరుతున్నాను. పాగుబడుల గురించి ఒకవైపు రేడియోలలోను, పత్రికలలో ప్రకటనలు యిస్తూ ఉంటారు. Pilot schemes, అని అధికంగా పండించమంటారు. అధికంగా పండించిన వాడిమీద విపరీతమైన పెనాల్టి వేస్తున్నారు. ఇది చాల విడ్డూరంగా కనబడుతుంది. ఒక బంజరు భూమి ఏక్కడనో పట్టాల మధ్య ఉంటుంది అనుకోండి. ప్రక్క పొలాలలో అందరికి పారితే వాని పోలానికి పారుతుంది. Permission లేకుండా నీళ్ళు పెట్టుకొన్నావు కాబట్టి వాడికి ఎకరాకు 200 రూపాయలు పెనాల్టి లేస్తారు. మొదటికారు పండితే చుట్టూ పొలాలు ఉన్నవారు రెండో కారు పెట్టుకుంటే యితను మాత్రం పెట్టుకోకుండా ఎట్లా ఉంటాడు? పెట్టుకోకపోయినా వచ్చిపొలం తడుస్తుంది. రెండో కారు పర్మిషన్ లేదు. కాబట్టి పెనాల్టి వేయడం ఇది ప్రధానంగా ఈ బంజరు భూములు చేసుకొనే దపొగాలపై మీద, రైతుల మీద రెండో కారు అనండి. జిరాయితి రైతుసాలుగురాలాదిని పట్టాలేకావచ్చు. పట్టాలు రానటువంటి బంజరు భూములలో చాల భారుణమైనటువంటిది జరుగుతోంది. ఎవరికైనా objection ఉందా? తను వీరు పారించుకొన్నందువల్ల ఏ ఆయకట్టు fail అయింది? నీరు పారించికొన్నందువల్ల యితర ఆయకట్టుదారులకు ఎవరికైనా యిబ్బంది అయిందా? Technical గా permission లేదు కాబట్టి పెనాల్టి అనే పద్ధతికిపోకూడదు బంజరు భూములకు పేదవాళ్ళు ఎవరైనా నీరు పారించుకుంటే ఆయకట్టుదారులు suffer కాకపోయినట్లయితే వెంటనే దానికి పెనాల్టి వేయకూడదు. మామూలు శిస్తు తీసుకోండి అని ప్రభుత్వం ఏదైన ఒక instruction పంపకపోతే దీనిమీద చాల అవ్యాయాలు జరుగుతూన్నాయి. ఇంతకు ముందు జరిగినాయి. ఇప్పుడు కూడా జరుగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టాలి. అరికట్టకపోయి పట్టుబడితే ఈ పెనాల్టి రూపేణ, మన grow more food అనే ఆశయం fail కావడం, పేదవాళ్ళు చాల దారుణమైన బాధలకు గురి కావడం జరుగుతుంది. కాబట్టి

ప్రభుత్వం యివన్నీ దృష్టిలో పెట్టుకొని సిబ్బందిని యింకా పెచ్చుచేసి, వాళ్ళ. ime యింకా పొడిగించి, Procedure Short చేసి బంజరు భూములు పట్టాలు యిచ్చే పద్ధతి, ఈ deadline ను ఒక period లో పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు:—అధ్యక్షా, తీర్మానం చాల ముఖ్యమైనది వేమయ్య గారు దీనిని non-official resolution గా తీసుకువచ్చే కంటె ప్రభుత్వమే యిటు వంటి తీర్మానాన్ని ఒకటితీసుకు వచ్చినట్లయితే బాగాఉండేదేమోనని నా ఉద్దేశ్యం. భూములు లేనివారికి భూములు యిప్పించాలనేది problem ఇది ఈ నాటిదికాదు. గత 50 సంవత్సరాలుగా మన దేశంలో ఈ problem మనముందు ఉన్నది. జనాభాలో 65, 75% వరకు ఉన్న భూములు లేని వేదవారికి భూములు యిచ్చిగాని లేక మరే విధంగానైనా వారి ఆర్థికాభివృద్ధి తీసుకురావాలని ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. బ్రిటిష్ ప్రభుత్వంలో కొంత జరిగింది గాని అనుకొన్నంత జరగలేదేమో! తరువాత, కాంగ్రెసు గవర్నమెంటులు వచ్చిన తరువాత దాదాపు ఈ 20 సంవత్సరాలలో కొంతవరకు సాగింది ఈ పని. మనకు తెలుసు. Government of India వారు landless poor statistics తీసి దేశంలో ఎంత మంది ఉన్నారు, వారికి భూములు యిచ్చిగాని, లేక వారిని ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఏవిధంగా చేయాలని రెండుమూడు commissions వేస్తే వారు reports దేశం ముందు పెట్టారు. ఈ రిపోర్టులు రిపోర్టు రూపంగానే ఉన్నాయి భూములు లేని వారికి భూములు పంచడం మాత్రం ఎక్కువగా జరగలేదు. మనఅందరికి తెలుసు మన రాష్ట్రంలో బంజరు భూములు చాల ఎక్కువగానే ఉన్నాయి. అయినప్పటికి అనుకున్నంత ప్రక్రమంగా జరగడంలేదు. కొన్ని జిల్లాలలో బృహత్ ప్రణాళిక (master plan) అని waste lands అంతా కలిపి co-operative farming తీసుకు రావాలన్న ఉద్దేశ్యం ఉన్నది. మన రాష్ట్రం మాత్రం ఆ విషయంలో ముందుకు రాలేదు. central government వారు ఈ మధ్య కొంత డబ్బు కూడ కేటాయించి Co-operative farming తీసుకు వచ్చినట్లయితే landless poor ను బాగు చేయడానికి వీలు అవుతుంది. భూములు లేని వారికి భూములు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధి చేయడానికి వీలుఅవుతుందని ఈమధ్య ఒక ప్రణాళిక యిచ్చారు. కాని దానిని కూడ మనం ఉపయోగించలేదు. అన్ని రాష్ట్రాలు వారు యిచ్చిన డబ్బు తీసుకొని రాష్ట్రాలలో ఎంతెంత భూమి ఉన్నది, ఎంతమంది ప్రజలు భూమిలేకుండా ఉన్నారు, దీనిని సక్రమంగా ఉపయోగించే పద్ధతి ఎట్లా అని అన్ని గవర్నమెంటులు ఒక నివేదికను సెంట్రల్ గవర్నమెంటుకు పంపించారు. మన రాష్ట్రం మాత్రం Co-operative farming గాని లేదా landless poor కు land యివ్వడంగాని ఎంత భూమి ఉన్నదో లెక్కలుగాని యివ్వలేదు. ఇది ఎట్లా తెలుసును అనవచ్చు. అక్కడ central government లో land less poor కు advisory committee అని ఒకటి ఉన్నది. దానికి వచ్చిన report మీరు చూచినట్లయితే మన రాష్ట్రం ఈ విషయంలో చాల వెనకబడి ఉన్నది. ఈ విషయంలో ఏమీ శ్రద్ధ తీసుకోలేదు అని చెప్పక తప్పదు. ముఖ్యంగా మన రాష్ట్రంలో హరిజనులుగాని, tribes గాని, యితర వెనకబడినవాళ్ళు—

భూములులేనివారు జనాభాలో 65, 70 శాతము ఉన్నారు. వారిని ఏవిధంగా అభివృద్ధికి తీసుకురావాలి అనేది సమస్య. వారిని అభివృద్ధికి తీసుకురావాలంటే బంజరు భూములన్నీ వారికి యివ్వవలసిందే. అటుసరటుప్పుడు హరిజనులు దాదాపు 20 సంవత్సరాలుగా చేసుకున్నటువంటి భూమిని కూడ వారికి పట్టాలు యివ్వడంలేదు. పట్టాలు యివ్వకపోవడమే కాకుండా కరణాలు, మునసబులు ప్రతి సంవత్సరం వారి యిష్టం వచ్చినట్లు పెనాల్టీలు వేస్తున్నారు. పెనాల్టీలు వేయడం భూమి చేసుకొనే హరిజనులకు, వారికి తెలియకపోవడం, సమయానికి అర్జీలు పెట్టుకోలేకపోవడం, దానివల్ల ప్రభుత్వం వద్దకుగాని, కలెక్టరు దగ్గరకుగాని, R. D. O. దగ్గరకుగాని వెళ్లలేక వారు పెనాల్టీలు చెల్లిస్తున్నారు. ఈమధ్యనే ఒక చిన్న case రెవెన్యూ మంత్రిగారికి యిచ్చాను. దాదాపు 20 సంవత్సరాలుగా హరిజనులు, వేదవారు, భూమిలేనటువంటివారు చేసుకొనే భూమిని ఈమధ్య political sufferers కు యిచ్చారు. Political sufferers కు యివ్వాలంటే భూమి చాల ఉన్నది. మన దేశంలో భూమి లేకపోలేదు. Political sufferers కు pensions యిస్తున్నారు. వారి పాలురకు scholarships యిస్తున్నారు. అక్కడక్కడ బంజరు భూమి కూడ యిస్తూనే ఉన్నారు హరిజనులు తాము చేసుకొనే భూములలో గుంటమెట్ట బాగుచేసి చెట్టుచేను కొట్టించి సాగులోని వచ్చినతరువాత కొద్దిగావండించుకొని ఏదో పొట్టపోసుకుంటే ఆ భూములు political sufferers కు యిచ్చి వారి నోటికాడ కూడ కొడుతున్నారని నేను అనకతప్పదు. రాజకీయ బాధితులకు భూమి యివ్వవద్దని కాదు. దేశములో అనేక చోట్ల భూమిఉన్నది. హరిజనులు, నిరుపేదలు చేసుకునే భూములను తీసుకొని రాజకీయ బాధితులకు యివ్వవద్దని, అంట్లాంటివి జరిగి ఏవైనా ప్రభుత్వ దృష్టికి వస్తే కేన్సిల్ చేసి, ఆ రాజకీయ బాధితులకు వేరే భూములు యిస్తారని ఆశిస్తున్నాను.

మా జిల్లాలో చెరువు పోరంబోకు ఉపయోగం లేని చెరువు భూమి 400 ఎకరాలున్నది. దానిని యివ్వమని కొఆపరేటివ్ ఫార్మింగ్ పెట్టుకుంటామని హరిజనులు 200 కుటుంబాలవారు ప్రభుత్వమునకు అర్జీ పెట్టుకొన్నారు. కాని అది యివ్వకూడదని, పశువులకు ఆ చెరువులో నీరుకావాలని ప్రక్కన ఉన్న రైతు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చి అది హరిజనులకు కాకుండచేశారు. ఒక్కరైతు అడ్డం పెట్టితే కోర్టువారు తక్షణమే స్టే యిస్తున్నారు. నేను కోర్టులను క్రిటిసైజ్ చేయడం లేదు. వారికి ఆ పరిస్థితి తెలియక పోవచ్చును. కోర్టువారు ఆ పరిస్థితులను వెంటనే తెలుసుకొని స్టే వెకేట్ చేస్తేగాని ప్రభుత్వం ఆ భూములు లేండ్‌లెస్ పూర్‌కు యివ్వడానికి వీలు లేదు. ఆది హరిజనులకు యిప్పించాలని ప్రయత్నం చేశాము. సిట్టింగ్ కూడ చేయించాము. నేను మనవిచేసేది — కోర్టువారు కూడ దయచూపించి హరిజనులమీద భూమిలేని వారిమీద ఉన్న కేసులు త్వరగా పరిష్కారం చేస్తే బాగుంటుంది. ప్రభుత్వంతో పాటు కోర్టుకూడ వేదలకు సహాయం చేసినట్లవుతుంది. ఈ కేసులు తొందరగా పరిష్కరించేట్లు ప్రభుత్వం కూడ శ్రద్ధచూపించాలని కోరుతున్నాను.

భూములు లేని సమస్య (శ్రీ వినోబాభావేగారు చాలవరకు తీర్చారు. భూదాన యజ్ఞములో మన రాష్ట్రమే ముందుకు వచ్చింది; అందులో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం. అయితే దానిక్రింద వచ్చిన భూములలో పనికి రానివి కూడ ఉన్నవి. అవి పంచడం ఉపయోగంలేదని ప్రభుత్వంవారు తెలుసుకొన్నారు. ఒక శాసనం చేసి భూదానయజ్ఞములో వచ్చిన భూములుగాని, ప్రభుత్వభూములు గాని సాధ్యమైనంత త్వరగా పంచిపెట్టాలి. ముఖ్యమంత్రిగారు కూడ స్టేటుమెంటు యిచ్చారు. త్వరగా పట్టాలు యిస్తామన్నారు. ప్రతి ముఖ్యమంత్రి అలా స్టేటుమెంట్సు యిస్తూనే ఉన్నారు. సంజీవరెడ్డిగారు యిచ్చారు, సంజీవయ్యగారు యిచ్చారు, బ్రహ్మానందరెడ్డిగారు కూడ యిచ్చారు. గ్రామాలలో హరిజనులు భూములు అడిగినప్పుడు మీకు తప్పకుండ పట్టాలు యిస్తామని చెప్పడం జరుగుతోందిగాని ఆ సమస్యను పూర్తిగా పరిష్కారము చేయడానికి గట్టిగా ప్రయత్నం చేయుటలేదు. మనదేశములో భూములు లేని పేద జనాన్ని అభివృద్ధికి తేవాలంటే, ఆర్థికంగా పైకి తేవాలంటే బంజరు భూములు, ముఖ్యంగా చెరువు బంజర్లు, డొంక పోరంబోకులు, వారికి యిప్పించాలి. ఈ సమస్యను తొందరగా పరిష్కరిస్తారని నేను రెవిన్యూ మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం):— అధ్యక్షా, దేశంలో ఉండే సాగులాయకు అయిన బంజరు భూములను నిరుపేదలకు పంచాలనే సూత్రం చాల సంవత్సరాలుగా మన ప్రభుత్వం ఆమోదించిన విషయం మనకందరకూ తెలుసు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచాలనే వాదాన్ని శాసన సభలోను బయట రాజకీయ పార్టీలవారు కార్మిక సంఘాలవారు, పేద ప్రజలు తరపున పని చేసే వ్యక్తులు రోజూ ప్రభుత్వ దృష్టికి తెస్తూనే ఉన్నారు. భూసంస్కరణల గురించి మాట్లాడేటప్పుడు, జమీందారీలను జాగీర్దారులను ఎబాలిష్ చేశామని, పరకమైన మధ్యవర్తులు లేకుండ ప్రభుత్వమే డైరెక్టుగా శిస్తువసూలు చేసి వ్యవహరించుతున్నదని చెప్పినంతమాత్రాన సామాన్య మానవునకు వచ్చిన లాభం ఏమీ లేదని చెబుతున్నాను. మధ్యవర్తికట్టే పన్ను ప్రభుత్వం తీసుకొన్నంతమాత్రాన్నే ప్రయోజనం లేదు. ఇంకనూ ఒక్కొక్క వ్యక్తివంధలాది ఎకరాలమీద గుత్తాధికారం పెట్టుకొన్నారు. ప్రభుత్వ బంజరుభూములను నిరుపేదలకు పంచి పట్టాలు యివ్వాలి, భద్రతకలిగించి, అప్పులుయిచ్చి, వ్యవసాయ పనిముట్లు యిచ్చి, సాంఘికంగా లాభదాయకమైన అవకాశాలు కల్పించి వారికి తోడ్పడటం ప్రభుత్వంధర్మం. మిత్రులు చెప్పినట్లు ప్రభుత్వ విధానం—డిసెంబరు నెలాఖరులోపున మొత్తం పూర్తి చేసి యీ సమస్యను పరిష్కారం చేయాలనే ఆతృతతో చేయడం మెచ్చుకోతగినదే. కాని డిసెంబరు నెలాఖరులోపున చేయలేకపోతే, బంజరుభూముల వంపిణీ చేయలేకపోతే యీపని ఆగిపోయిందని కాకుండ వేమయ్యగారి తీర్మానంప్రకారం చేసి మొత్తం రాష్ట్రంలోని బంజరుభూముల సమస్య మానవ దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలి. వెనకటి హైదరాబాదు రాష్ట్రములో మెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ సత్యాగ్రహం ప్రారంభించింది. (శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 వేలమంది అరెస్టయి జైళ్లలో ఉన్నారు. కారణం ఏమిటి? పది ఇరవై సంవత్సరాలనుంచి

హరిజనులు సాగుచేసుకునే బంజర్లను రాజకీయబాధితులకు యిచ్చారనే కారణం చేత ఆ నాడు మరాట్వాడా ప్రాంతంలో సత్యాగ్రహం చేశారు. అప్పుడు కేంద్ర ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా ఉండిన డా. అంబేద్కర్ గారు హైదరాబాదు రావడం, రామకృష్ణారావుగారితో మాట్లాడటం జరిగి ఆ సత్యాగ్రహం విరమింప బడి, జైళ్లలోవారిని వదిలిపెట్టి, ఆ భూములను నిరుపేదలకు యివ్వడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించడమే గాక అదనంగా ఉన్న ఫారెస్టు లేండ్సు యిస్తామని నిర్ణయం చేశారు. మహారాష్ట్రంలో ఈస్టిండియాలో ప్రారంభించిన సత్యా గ్రహములో రిపబ్లికన్ పార్టి విజయంసాధించి అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి వై. బి. చవాన్ గారిని ఆంగీకరింపజేసి కొన్ని లక్షల ఎకరాల బంజరుభూములు నిరుపేదలకు లభింపజేశారు. 1964 సం. ప్రాంతంలో భారతదేశం మొత్తంమీద రిపబ్లికన్ పార్టీసత్యాగ్రహం ప్రారంభం చేసినతరువాత 3 లక్షల మందయినా జైల్సుకు వెళ్లిన తరువాత, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారు దేశంమొత్తంమీద ఒక ఫేజ్డ్ ప్రోగ్రాంలో నిరుపేదలందరికీ భూములు పంచాలనే సిద్ధాంతం అంగీక రించారు. సెంట్రల్ గవర్నమెంటుగాని హోండిపార్టుమెంటు గాని సర్కులర్ ద్వారా ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి దీనిని సర్కులేట్ చేశారు.

వేమయ్యగారు ఒక విషయం చెప్పారు. ఇవాళ దేశంలో ఉండే బంజరు భూములు నిరుపేదలకు లేకుండపోయినవి, భూస్వాములు కాజేసి ఆక్రమించు కొని జబర్దస్తీగా చేసుకొంటున్నారని, స్వాధీనంలో పెట్టుకున్నారని మనవిచేశారు. బెంగాలులో యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటు ఒక నిర్ణయంచేశారు — బంజరు భూములు భూస్వాముల ఆక్రమణలో ఉంటే వెంటనేతీసుకొని నిరుపేదలకు పంచా లని ఆ ప్రభుత్వం ఆంగీకరించింది. ఉభయ గోదావరిజిల్లాలలో పరిశీలిస్తే బంజరు భూమి లేదనే సిద్ధాంతం వస్తోంది. ఉన్నటువంటి బంజరు భూమి ఎవరిచేతిలో ఉన్నది? ఎవరి పొజిషన్‌లో ఉన్నది? పంచలకొలది ఎకరాలు భూస్వాముల చేతులలో ఉన్నది. ఆ భూమి ప్రభుత్వం తీసుకొని నిరుపేదలకు ఇచ్చే కార్యక్రమం చేయకపోవటంవల్ల ఇవాళ ఒక సెంటు నేలకూడ నిరుపేదల చేతిలో లేదని మనవిచేస్తున్నాను. టాంక్ బెడ్స్ అని అంటున్నారు. ఇంకో ప్రమాదకరమైన పంగతి ఏమిటంటే-పంచాయితీ సమితు లకు యీ అధికారము దఖలు చేసివారు. గ్రామాలలోని ఎసెస్డ్ వేస్ట్‌లాండ్స్, చెరువు పోరంబోకులు పంచే అధికారం ఒక జి. ఒ. రూపంలో గ్రామ పంచాయి తీలకు దాఖలు చేయటం జరిగింది. ఏ పంచాయితీబోర్డుకూడ ఆ గ్రామంలో ఉన్న వేస్ట్‌లాండ్ ఆ గ్రామంలోని నిరుపేదలకు ఇవ్వవచ్చునని తీర్మానం చేయదని మనవి చేస్తున్నాను. ఈ పంచాయితీల చేతిలోనుండి దానిని తప్పించాలి. జి. ఒ. పూర్తిగా రద్దుచేయాలి. ఈ ఎసెస్డ్ వేస్ట్‌లాండ్స్ మీద ఉన్న ఆధిపత్యాన్ని పంచాయితీల చేతులలోంచి తగ్గిస్తేగాని, ప్రభుత్వం యీ సదాశ్చాతంకూడా నిరుపేదలకు ఉపయోగపర్చలేదని మనవిచేస్తున్నాను. ఈ బంజరు భూములు 20, 30 సంవత్సరాలనుండి సాగుచేసుకొంటూ ఇండ్లు కలిగినవారికికూడ మూడు సెంట్ల నేలకు పట్టా ఇవ్వటంలేదు. 20, 30 సంవత్సరాలు వరుసగా స్వాధీనంలో ఉండి అనుభవిస్తున్నటువంటి నిరుపేదలకు పట్టాలు ఇవ్వటానికి చాలా కాంప్లికేషన్స్

తీసుకువస్తున్నారు. ప్రభుత్వాన్ని మనం అర్థిస్తాము అనుకోండి. రెవిన్యూ మంత్రిగారు సానుభూతిగా ఉండి, దీనికి పట్టా ఇవ్వవచ్చునని కలెక్టర్‌కు ఆర్డర్ వేసినప్పటికి, గ్రామాలలో ఉన్నటువంటి విలేజ్ మునసబు, కరణం, ఆర్. ఐ. మొదలైన రెవిన్యూ ఆఫీషియల్స్ పదో రౌండ్ ఎబౌట్‌గా కాంప్లికేషన్స్ తీసుకువచ్చి దానికి ఆ అబ్‌జక్షన్ ఉంది, పి. డబ్ల్యూ. డి అబ్‌జక్షన్ ఉంది అని చెప్పి, పట్టాలివ్వకుండా సంవత్సరాలు గడుపుతున్నారు. చివరకు మిగిలేది జీరో అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం పెద్ద టెక్నికల్‌గా చూడకుండా రూల్సు అనేటటువంటివి ఎంతవరకు అన్న విషయాన్ని Whether it is advantageous to the poor, whether it is advantageous to the landlord or a rich person. విషయంకూడ మనం పరిశీలించినపుడు కొన్ని కొన్ని రూల్సును రిలాక్స్ చేసి ప్రభుత్వం సాకల్యంగా చూడాలి. తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో కొత్తగా వచ్చిన కెనాల్స్ సైడ్‌వ ఉన్న బంజరుభూములకు పట్టాలు ఇవ్వటానికి వీలులేదని అబ్‌జక్షన్స్ పెడుతున్నారు. వానినికూడ సాకల్యంగా పరిశీలించాలి. 20, 30 సంవత్సరములనుండి కష్టపడి ఎంతో పెట్టుబడి పెట్టి నయాపైస విలువలేని భూములను యీనాడు మూడు, నాలుగువేల రూపాయల కిమ్మతు కలిగిన భూములుగా తయారు చేసినటువంటి సామాన్యమైనటువంటి కష్టజీవికి, రైతుకు, నిరుపేదకు ఇవాళ ఏవో రూల్స్ పేరుమీదుగా వారికి కాకుండా చేయటం ధర్మంకాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం అవసరమైతే ఇంకా ఆరు మాసాలు టైమ్ పెంచి ఒక సంవత్సరకాలంలో స్పెషల్ సిబ్బందిని వేసి, ఇంకా రిప్రజెంటేషన్స్ విని, అందులో ఉన్న న్యాయాన్ని పరిశీలించి యీ దేశంలో ఉన్న భూమిని నిరుపేదకు పంచి అధికాహోరోత్పత్తికి తోడ్పడవలసిందిగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. వైకయ్య (గజ్వేలు):—అధ్యక్షా, ఈ బంజరు భూములమీద తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. గవుటాను భూములు హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వటానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. సిద్దిపేట తాలూకాలో 20 సం. ల నుండి ఆర్. వర్సింహారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పటినుండి చూపెట్టిన భూమి ఇంతవరకు హరిజనులకు ఇవ్వలేదు. 20 సం. ల నుండి వారికి ఇండ్ల స్థలాలు లేక వారు బాధపడుతున్నారు. సిద్దిపేట తాలూకాలో జిట్టి లింగారెడ్డి పల్లి అని ఉంది. అక్కడ 20 సంవత్సరాలనుండి వారు చేసుకొంటున్న కబ్జాలను బోరంబోకు భూములనుండి తొలగించి, వారిని అవమానపరంగా బాధపెడుతూ పోలీసుల పాలుచేసి, దెబ్బలుకొట్టి వదిలిస్తున్నారు. ఆ కేసులుగురించి నేను కూడ కలెక్టర్ దగ్గరకు పోయి చెప్పాను. మంత్రిగారి దగ్గరకు పోయి చెప్పాను. వారు ఇంతవరకు దానిని గురించి ఏమీ చేయలేదు. 30, 40 ఇండ్లవారు ఉన్నారు. వారు ఎక్కడా భూమి లేకుండా ఉన్నారు. ఈ బంజరుభూములు, గవుటాను భూములు పంచటానికి బి. డి. ఓ. కు మీరు హుకుం ఇవ్వవద్దు; అని కోరుతున్నాను. హరిజనులకు భూములు ఇవ్వటానికి, ఇండ్లస్థలాలు ఇవ్వటానికి యీ నమితులకు అప్పగించకుండా ఆ జిల్లా పరిషత్‌లో ఉన్న సోషల్ వెల్ ఫేర్ మండి ఎవరినో ఏర్పాటు చేసి వారి ద్వారా తొందరగా వారికి పట్టాలు ఇప్పించాలి. గవుటాను భూములు

హరిజనులకు మంజూరుచేయాలని కోరుతున్నాను 20 సంవత్సరాలనుండి కబ్జాలో ఉన్న భూములనుండి వారిని లేవదీస్తున్నారు. కూలీ చేసుకొంటున్నటువంటి హరిజనులు గిరిజనులు బాధలు పెడుతూ, గడ్డపలుగులు చూపుతూ, పోలీసుల పాలుచేసి బాధపడుతున్నారు. మొన్న వారు దెబ్బలు తింటూ బాధలు పడుతూ వచ్చారు. నేను మొన్న మినిస్టరుగారిదగ్గరకుపోయి దరఖాస్తు ఇచ్చాను. ఇంతవరకు దానిని గురించి ఏమీ కాలేదు. మంత్రిగారు కొంచెం దయచేసి మా జిల్లా కలెక్టరుగారికి చెప్పి, వారి విషయం పరిష్కారం చేయిస్తే వారు బాగుపడతారు, మొన్న వారు బాధపడుతూ ఏడ్చుకొంటూ వచ్చినారు. నాకు చాలా కష్టం అనిపించింది. కొత్త భూములు, గైరాన్ పట్టాలు వారికి ఇప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆంధ్ర జీవితంలో యీ బంజర్ల సమస్య ఎప్పుడూ ఎడతెగని వ్యవహారంగా ఉన్నది. ఆంధ్ర రాష్ట్రం వచ్చినపుడు ప్రథమంగా యీ తీర్మానం చేసింది. 58 వ సంవత్సరంలో చేసిన తీర్మానం మళ్లీ 67 వ సంవత్సరంలో కూడా అదే తీర్మానం చేయవలసిన దుస్థితి వచ్చింది. ఈ లోగా కొంత పరిణామం జరగలేదా అంటే కొద్దిగా జరిగింది. జరగవలసినంత జరగలేదు. ఈ బంజరుభూములు ప్రభుత్వంక్రింద కొన్ని ఉన్నవి. విడిగా కొన్ని ఉన్నవి. వీటిలో ఇండ్లుకట్టుకొన్నవారు ఉన్నారు. వారికి ఆ భూములు ఇవ్వటానికి ఎట్టి ఇబ్బంది లేదు. అయినా ఇంతవరకు వారికి కూడ ఆ భూమి ఇవ్వటంలేదు. డ్రయిపే సరిగా లేదు. శాసనసభ వాల్తేరులో ఒక తీర్మానం చేసింది. ఊరికి ఆనుకొని ఉన్నటువంటి స్థలాలలో ఇండ్లు కట్టుకొని ఉంటే ఆ స్థలాలు గ్రామకంఠంలో కలిపి వారికి కూడ పట్టా ఎగ్జంప్ట్ చేయమని తీర్మానం దాని మీద జి. ఓ కూడ ఇస్యూ చేశారు. కాని ఇది అమలు జరగలేదు. బంజరు భూమల సమస్య వచ్చినపుడు రాజకీయ బాధితుల సమస్య వస్తుంది. రాజకీయ బాధితులు రెండురకాలు. స్వరాజ్యంకోసం పోట్లాడి జైలుకువెళ్లి—ఆ రాజకీయాల్లో బాధపడ్డవారు ఉన్నారు. రెండు—ఇపుడు వీరి రాజకీయాలవల్ల బాధపడ్డ జనం కొందరు ఉన్నారు. వీరి రాజకీయాలవల్ల బాధపడుతున్న వారికి భూమి ఇవ్వటం అవసరమని చెబుతున్నాను. భూమీ లేదవారికి, పొలంలేనివారికి ఇవ్వమనండి. పేదవాడు 20 సంవత్సరాలనుండి ఒక భూమి కష్టపడి సాగుచేసుకొంటూ దానిని బాగుచేసుకొని ఉంటే, రాజకీయబాధితుడు ఒకరు ఆ భూమి బంచిగా ఉన్నదని, ఆ నెం. పట్టా నాకు ఇపించమంటే—అది న్యాయం కాదు. అది చాలా అన్యాయం అవుతుంది. ఇట్లాంటివి చాలా జరుగుతున్నవి. ఇపుడు మిలటరీ వారికి, రాజకీయబాధితులకు త్వరగా డిస్పోజ్ ఆఫ్ చేయమన్నారు. ఇపుడు నాగార్జునసాగర్ ఆయకట్టు ఏరియాలో నాకు కొంత అనుభవం తెలుసు అక్కడ చెరువులు ఉన్నవి. అక్కడ చెరువులు లేకుండాచేయవచ్చును. వాటిని ఎవరికి పడితే వారికి ఇవ్వమంటున్నారు. ఒక మిలటరీవాడు సైన్యంలో ఉన్నాడు. అతని తండ్రి ఇక్కడ భూమిచేసుకొంటున్నాడు. ఇంకొకమిలటరీవాడు వచ్చి మా అబ్బాయి యుద్ధంలో ఉన్నాడు, ఆ భూమి నాకు ఇవ్వమని అంటే ఇతడిని వెళ్ల గొడుతున్నారు. ఇది ఎట్లా న్యాయం అవుతుంది? ఇద్దరు మిలటరీవారే ఈ కాన్ఫ్లిక్ట్ ఎట్లా సాల్వ్ చేస్తారు? ఇపుడు భూమిలేని వీరుపేదలు ఎవ్వరైతే

ఆ భూమిలో ఉంటున్నారో, వారిని అక్కడే ఉంచాలి. మా తాలూకాలో హరిజనులకు ఇచ్చిన స్మశానాలు పెద్ద రైతులు చేసుకొంటున్నారు. బాక్‌వర్డ్ కమ్యూనిటీస్‌కు సంబంధించిన పార్లమెంట్ కమిటీ దాస్ కమిటీ వచ్చినపుడు చెప్పాము. వారు ఎంక్వయిరీ చేసి నాకు ఒక ఉత్తరం వ్రాశారు. ఆ పేదవారే వారి స్మశానంలో వారి శవాలను పెట్టుకొంటున్నారని వ్రాశారు. నిన్న వారు వచ్చిచెప్పారు. "మీకు ఆర్డర్ వచ్చిందట; మాకు ఆర్డర్ రాలేదు, మేము అక్కడకు పోతే తన్నుతున్నారు. మేము శవాలను తీసుకొనిపోయి బయట పెట్టుకొంటున్నాము" అని చెప్పారు. ఆ ఊరు అబ్బూరు; సత్తెనపల్లి తాలూకా ఇప్పటికీ అది అమలుజరగలేదు. హరిజనులకు స్థలాలు ఇవ్వకపోగా, కనీసం వారి స్మశానంలో వారి శవాలను పెట్టుకొనేందుకు పర్మిషన్ ఇస్తే, మనం సొసైటీలో చాలా సేవ చేసినవారం అవుతామేమోనని మనవిచేస్తున్నాను.

కేశవరావు గారు గ్రామదాన భూముల సంగతి చెప్పారు. అవి అక్కడనే పడి ఉన్నాయి. ఎందువల్ల జరగవో తెలియదు. ఆయన మహోన్నతమైన ఆశయంతో వచ్చారు. అందరు పెద్దలు భూములు ఇచ్చారు. పేరు పెద్దదిగా వస్తుందని యిచ్చిన వారు ఉన్నారు. తొండలు కూడ గ్రుడ్లు పెట్టనటువంటి పొలాలు 150 రూపాయలకు కొని 600 ఏకరాలు యిచ్చాము అని దేశ్‌ముఖ్ గారు వచ్చిన రోజున ఉపన్యాసం యిచ్చిన మంత్రులు, పెద్దలు కూడ ఉన్నారు. వారి సంగతి వదలి పెట్టేయండి వాళ్ళు తెలుసు. అసలు యిచ్చినవి కొన్ని వున్నాయి. ఆ ఉద్యమాన్ని నేను తప్పని చెప్పదలచుకోలేదు. చేసిన ఉద్యమంలో జరిగిన ఫలితం మాత్రం ఎవరికీ, రాకుండా వాళ్ళలో వాళ్ళు, ఎవరో ఒకరు పైన పెద్ద వాళ్ళు తీసుకోవడం న్యాయం కాదు. ఇప్పటికి 12 సంవత్సరాలు అయితే దానిని ఎందువల్ల అమలు జరపలేదో నాకు తెలియలేదు. గరిష్ట పరిమితులు నిర్ణయించాము. గరిష్ట పరిమితులలో కొంత భూమి వచ్చినది. దానిని స్వాధీనం చేసుకోమని ప్రభుత్వం నోటీసు యిచ్చినది. ఆ భూమిని అతడు సాగు చేయడు. ఇంకొకరికి పంపిణీ కాలేదు. ఇది ఎందువల్ల జరుగుతున్నదని నేను అడుగుతున్నాను. నేను ఒక చిన్న మనవి చేయదలచుకొన్నాను. బంజరు భూమి చేస్తున్న వాడిని క్రిందటి సంవత్సరం బి ఫారం ఉన్నదా అని అడుగుతున్నారు. క్రిందటి సంవత్సరం జమాబంది లేదు. అందువల్ల బి ఫారం లేదు. ఆ క్రిందటి సంవత్సరం జమాబంది ఉన్నదా అంటే పన్నులు చెల్లించడంలో అనుమానం వచ్చి కమిషన్ వస్తుందని అది చేయలేదు. నేను వెళ్ళినప్పుడు practical గా జరిగిన సంఘటనలు చెపుతున్నాము. నేను కాసిల్దారును, కలెక్టరును అడిగితే, క్రిందటి సంవత్సరం బంజరు భూమి చేస్తున్నట్లు ఉంటే వాడిని తొలగించము అన్నారు. ఆ principle ను ఒప్పుకున్నా నేను సంతోషిస్తాను. ఆ principle కూడ అమలు జరగడం లేదు. వెళ్ళగొట్టేస్తున్నారు. ఆ క్రిందటి సంవత్సరం భూములు యిస్తారని తెలియగానే గ్రామాలలో ఉన్న గ్రామాధికారులు, అంతకు ముందు 20, 30 సంవత్సరాలనుంచి బి ఫారాలతో పనా చేతులతో పెట్టుకొని ఉన్న వాడి పేరు తొలగించి తమ బంధువుల పేరులన్ని వ్రాశాడు. ఎందుకంటే last పేరు ఎవరిది వస్తుందో వారికి యిస్తున్నారు గదా. వీరికి వస్తుందని, ఏది criteria అని కాసిల్దారును కలెక్టరును

అడిగితే ఏమి చేయమంటారండి అన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి ఉంటే, అతను బీదవాడై ఉంటే, అతను పొలం చేస్తూ ఉంటే వాడిని Secondary గా consideration కైనా తీసుకోవచ్చు కాని అది కూడ చేయడం లేదు. రాజకీయ బాధితులు అని పలుకు బడి గల వాడికి, బీదవాడు 20 సంవత్సరాల నుంచి చేసుకొన్నటువంటి పొలాన్ని తీసుకువచ్చి యిస్తున్నాడు. ఇంకొకటి వీటన్నిటి కన్న అఘాయిత్యమైన అన్యాయం జరిగింది. వాడు ఒక ఆఫీసుకు పోయి 20 సంవత్సరాల నుంచి చేస్తూ ఉన్నటు వంటి ఫారం కాగితాలు యిస్తే check చేస్తాము అని ఆయన ఆ కాగితాలు తీసుకొని చించి పారేశాడు. మళ్ళీ పోయి అడిగితే ఏవయ్యా, నీ కాగితాలు అంటాడు. ఇంకా కాగితాలు ఏమి ఉన్నాయి? నేను అందుకే వారికి చెప్పాను. మీరు ఎవరి చేతికి కాగితాలు యివ్వవద్దు, మీ దగ్గరే ఉంచుకోండి. మీరు చచ్చి పోయేటప్పుడు శ్మశానంలో తగల పెట్టడానికి వనికి వస్తుంది. ఏ ఆఫీసరుకు, ఎవరికీ చూపించినప్పటికి కావాలంటే నకలు తీసుకోమనండి. గాని యివ్వవద్దు అని చెపుతున్నాను. ఈ విధమైన పరిస్థితి ఉన్నడు అందువల్ల నిజంగా అసలు వాడు ఎవడు చేస్తున్నాడో విచారించాలి. బీదవాడి, ఎవడు ఉన్నాడో వాడికి యిప్పించాలి. గిరిజనుల సమస్య ఒకటి ఉన్నది. అది కూడ ఈ సమస్యలో చెప్పాలి. గిరిజనులకు ఆ ముఠాదారి system రద్దు చేయక పోయినట్లయితే వాళ్ళకు భూములు వచ్చే పరిస్థితి లేదు. అదేదో చేస్తాము అంటున్నారు. చెప్పేది ఏదో త్వరగా చెడితే నయం గాని చచ్చిన తరువాత చెడితే ప్రయోజనం ఏమిటి? అందువల్ల చేసే ప్రయత్నం వెంటనే చేయాలి. ఏమి యివ్వలేక పోయినా, ప్రభుత్వం వాళ్ళ శ్మశానాలలో వాళ్ళ శవాలను పెట్టుకొనే permission యిప్పిస్తే కొంత వరకు బ్రతుకుతారు. ఈ major issues ఉన్నాయి. priority ఎవరికి యివ్వాలి, political sufferers కు యివ్వాలా? నాగార్జున సాగర్ area లో చెరువులన్ని ఎందువల్ల రద్దు చేస్తున్నారో Serious గా ఆలోచన చేసి యిప్పుడు అప్పుడే తీసుకోవద్దని మనవి చేస్తున్నాను. అది చాలా Serious Consideration. తీసుకోకుండా ఉంటే దానిమీద conflicts వస్తాయి. ఇది అమలు జరిపేందుకు ఈ సంవత్సరంలోగా ఏదో చేస్తున్నాము అంటున్నారు. ఈ విధంగా చేస్తే బాగా ఉంటుందని ప్రభుత్వానికి చెపుతూ నేను ముగిస్తున్నాను.

(శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ):— అధ్యక్షా. Opposition party సభ్యుడైన వేమయ్యగారు ఏదైతే ప్రవేశపెట్టినారో అది సమస్య మాత్రం మంచిదే. అయితే అది ప్రభుత్వం ద్వారా వచ్చి ఉంటే చాలా మంచిగా ఉండేది. ప్రభుత్వంకూడ యిదివరకే దీనిని శాసనం చేసినది. కాని అమలుమాత్రం సక్రమంగా జరగడంలేదు. అమలు జరగకపోవడం అనే లోపం ఎవరిదో వాకు అర్థం కావడంలేదు. ఎవరిది ఈ తప్పు, ఈ తప్పు ఎక్కడనుంచి వచ్చినది అని ఆలోచిస్తే యిది విద్యాబోధనలోనే వచ్చినదా లేకపోతే మనిషి అనే భావంలోనే మనిషి మనిషిగా ఉండకపోవడంవల్ల వచ్చినదా? ప్రజలు పట్టా sanction లేకపోయినా గట్ పోరంబోకు భూములు అనేకం permission లేకుండానే చేసుకుంటున్నారు. చేసుకోవడంలేదు అనడానికి వీలులేదు. Reserve వరకు

తున్నారు. unreserve నరుకుతున్నారు. భూములు నేద్యం చేసుకుంటూనే ఉన్నారు. కేసులు పెట్టేవి పెడుతూనే ఉన్నారు. కాని ఆమలుజరగనటువంటి లోపం ఎవరిదగ్గర ఉన్నది. ఇది ఎట్లా solve కావాలి, ఎట్లా పరిష్కారం కావాలి అన్నదే పెద్ద ఆలోచనలో ఉన్నది. ఈ బాధ్యత ఎవరిది? పూర్వం చరిత్రలో "ప్రజలు దుర్జనులైన ప్రభుని తప్పు" అన్నారు. కోయలు ఉట్టి గోచులు పెట్టుకొని ఉంటారు. వాళ్లు కల్లు సారా విపరీతంగా త్రాగి జీవితాలనే పాడుచేసుకుంటున్నారు. వాళ్లు మనుష్యులుగా పుట్టినారుగాని వాళ్ళ గుణగణాలు చూస్తే మానవులుగా లేరు. గోచులు పెట్టుకుంటారు. కల్లు సారా త్రాగి బాటలలో అడ్డగోలుగా పడిపోతూ ఉంటారు. ఇది ఎక్కడనుంచి వచ్చింది. అసలు కల్లులేదు. అసలు సారాలేదు. ఇది మందుమాకులతో పోసేకల్లు. మరి యిది ప్రభుత్వానిది తప్పు అని చెప్పడానికి వీలులేదు. ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం—ఇంతో అంతో వేతనాలు తీసుకొనే అధికారుల బాధ్యత ఉన్నది. ప్రభుత్వాన్ని నడిపే నాయకుడు, ఏ పార్టీవారు అయినా ఆ నాయకులు ప్రభుత్వ ఉద్యోగస్థులు, వీళ్ళందరు సక్రమమైన మార్గంలో నడిస్తే కొంతవరకు పరిష్కారం జరుగుతుంది, అధికారులు పట్టా యివ్వకపోయినా పోరంబోకులు, గట్ నంబర్లు నేనే స్వయంగా అనేకచోట్ల వీదలకు కొలిచి ఒప్పజెప్పుతూ ఉండేవాడిని. అది శాసన విరుద్ధం అయినా, ప్రభుత్వం యివ్వకపోయినప్పటికీ, అట్లా యిస్తూ ఉంటే పెట్టుబడిదారులతో పెద్ద చిక్కువచ్చింది. వీదవాడి చేను కాస్త వంట మంచిగా ఉండేది చూసి, ఆ పెట్టుబడి దారు అక్కా, బావ అంటూ వాళ్ళదగ్గరకు పోతాడు. చేను బాగా ఉండే టప్పుడు చూసి రూపాయికి ఒక సేరు నువ్వులు పెచ్చు అని, లేక సేరు జొన్నలు పెచ్చు అని యిట్లా పెచ్చు, వంటకు పరిపోయేంత పెట్టుబడి పెడతాడు, అక్కా ...నీకు బావ గాజులు పరిగా కొనిపెట్టలేదే, చీరలు కొనియివ్వలేదే అని చేమ బాగా ఉంటే చెప్పుతాడు పెట్టుబడిదారు. చేను చెడిపోతూ ఉంటేమాత్రం చెప్పడు. అట్లా చేను బాగా ఉన్నవాళ్ళకే యిట్లా చెప్పి చేస్తూ ఉన్నారు. నిజంగా వీరప్రజలు వాసనం కావడానికి ఎక్కువ పెట్టుబడిదారులు, తరువాత గ్రామ పటేల్ పట్వారీలు ఉద్యోగస్థులు యిట్లా చాలమంది ఎటుచూసినా ఒక్కటికూడ మంచిదిలేదు. తల్లి ఏడు శాఖలు దొంగబఱ్ఱెలు లాగానే కనబడుతున్నాయి. భగవంతుడే దీనిని పరిష్కారం చేయవలెనా లేక మానవమాత్రుల చేత అవుతుందా కాదా? ఒకసారి మహాత్మాగాంధి చెప్పివారు. విధానాలు మూడు. కాంగ్రెసు సూత్రాలు మూడు, మొదటిసూత్రం— తిట్టినవాడి దగ్గరికే, కొట్టినవాడికి దగ్గరకేపోయి బ్రతిమాలి దండం పెట్టాలి, కడుపు చల్లపెట్టాలి, కాళ్ళు పట్టుకోవాలి. అట్లా వినకపోతే నీదగ్గరనే ప్రాణం తీసుకుంటాను అని, అహింస మన ప్రభుత్వాన్ని క్రిప్పి మనవైపు మార్చుకోవాలి అనే సిద్ధాంతం. రెండవది, వాళ్లు ఎన్ని తిడుతున్నా, ఎన్ని కొడుతూ ఉన్నా ఊరికే మౌనీభావంగా ఊరుకోవడం. మూడవది, త్యాగంచేసి పరోపకారం కోసం ప్రాణాన్ని అయినా అర్పించి సాధించడం. ఆ ఆశ్రమంలో చెప్పిన సిద్ధాంతాలు

ఇవన్నీ చాలా ఉన్నాయి. ఇవన్నీ చెప్పుకుంటే ప్రయోజనంలేదు. అసలు జరగడంకూడ కష్టం.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— సమాజంలో మొదటి రెండు ఇయి పోయినట్లు ఉన్నాయి. ప్రభుత్వం సరిగా చేయకపోతే మూడవదానికే వెళ్ళాల్సి వస్తుంది.

(శ్రీ పి. పిచ్చయ్య:— మూడవ సిద్ధాంతం, ఎ. పి. సుబ్బారెడ్డిగారు చనిపోయినారుగాని ఆయనలో ఆ సిద్ధాంతం ఉన్నదని అనుకోవచ్చు. కొన్నిచోట్ల వారికి యింకేమీ పని లేనట్లుగా వేద్యం చేసుకుంటున్న భూమిని రిజర్వు ఫారెస్టులో కలుపుతున్నారు పేద ప్రజలకు యిది ఎంత యిబ్బందికరంగా వుంటుందో ఆలోచించమని చెబుతున్నాను. అసలు యిటువంటి విషయాలు ఎందుకు జరుగుతున్నవి? మానవ సమాజములోనే తప్పు వుందంటారా? మనం వేర్పుకుంటున్న విద్యావిధానములోనే తప్పు వుందంటారా? ప్రభ్వాండంగా చదువుతున్న ఉద్యోగులు, అన్ని విషయములూ సాకల్యంగా తెలిసిన ఉద్యోగులు యీ విధంగా చేస్తూవుంటే మరి ఏమనుకోవాలి? అలాగే చదువుకున్న వాయకులు వున్నారు. ప్రజలలోకి వెడితే మాత్రం యిటువంటివి మనకు ఆవేశం తెలుస్తాయి. కోట్లాది ప్రజలు యిటువంటి వ్యవహారాలవలన యిబ్బందులకు, బాధలకు గురి అవుతున్నారు. దీనిని ఎవరు పరిష్కరించాలి? భగవంతుడే పరిష్కరించాలా? రెవిన్యూ మంత్రిగారు చాలా మంచివారు. వారు సక్రమమైన మార్గములో దీనిని పెట్టుటకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదములు తెలుపుకుంటూ యింతటితో వెలుపుతీసుకుంటున్నాను.

(శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య (వెంకటగిరి):— అధ్యక్షా, గౌరవనీయులైన వేమయ్యగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును మేము బలపరుస్తున్నాము. పెద్దలు చాలామంది చాలా విషయాలు మన దృష్టికి తీసుకువచ్చినారు. మేము కూడా యీ సందర్భంలో కొన్ని సలహాలు యివ్వదలచుకున్నాము.

అంజరు భూములకు సంబంధించి ఎంతో మంది ఒక రూపాయి స్టాంపులో దరఖాస్తులు పెట్టుకున్నారు. అవి పెండింగులో వున్నవి. ఈ దరఖాస్తులకు యిప్పుడు ఒక ఫారం పెట్టాము. ఆ ఫారంలో ఎన్నో షరతులు వున్నాయి. కాని అర్థం కాలేదు. అంతేగాక, పేద ప్రజలకు అవి వూరికే దొరికే పరిస్థితిలేదు. ఇదివరకు ఒక రూపాయి స్టాంపు అయితే, దానిని యిప్పుడు పెట్టిన రూపాయలకు పెంచినట్లుగా వున్నారు. ఆ ప్రకారంగాకూడా దొరికే పరిస్థితి లేదు. అందువలన పేద ప్రజలు పడుతున్న యిబ్బందిని గమనించవలసినదిగా కోరుతున్నాను. అంతేగాక, పెండింగులోవున్న దరఖాస్తులను తిరిగి వారిని దరఖాస్తు పెట్టమనకుండా మరిజూరు చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ సమయంలో అటవీశాఖామాత్యులుకూడా యిక్కడ వుంటే బాగుండేది. నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకాలోని పేద హరిజనులు పెట్టిన దరఖాస్తులు వున్నవి. నేటివరకు ఒక్కరు కూడా యిదివరకు ఒకపాటి ఉచాపరుచుకోలేదు. కూలి మనిషి అడ్డు తగలడం జరుగుతున్నది. అలాగే విడిగల్లు అనే గ్రామం వుంది.

అక్కడకూడా అడ్డువడుతున్నారు. సూళ్లూరుపేట తాలూకాలో వెయ్యి ఎకరాలకుపైగా వుంది. 40 ఎకరాలకు దరఖాస్తుల పెట్టుకుంటే అడ్డు పడుతున్నారు. గౌ. రమణయ్యగారు యిందాక ఒక విషయం చెప్పారు. పంచాయితీ తీర్మానం చేయాలనేది రద్దు చేయాలని నేనుకూడా కోరుతున్నాను. ప్రత్యేకమైన స్టాఫ్‌ను నియమించి వెంటనే యీ బంజరు భూముల పంపిణీ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):— అధ్యక్షా! గౌరవ సభ్యులు వేమయ్యగారు ప్రతిపాదించిన తీర్మానముతో నేను ఏకీభవిస్తున్నాను.

లాండ్ లెస్ పూర్‌కు భూమి పంచే సమస్య తరతరాలుగా వస్తున్నది. కాంగ్రెసు ప్రభుత్వం దీనిని త్వరితంగా పరిష్కరించడానికి ఎటువంటి చర్యా తీసుకోలేదు. పాశ్చాత్యదేశాలలో ఆయా పార్టీలు ఎన్నికలకు ముందు తమ మానిఫెస్టోలో తాము చేయదలచుకున్న అంశాలను పొందుపరచి ప్రజలకు పెట్టడం జరుగుతూ వుంటుంది. మన ప్రభుత్వాలు మాత్రం మేము యీ పనిని చేయదలచుకున్నామని కూడా పొందుపరచలేదు దీనినేమీ వారు పట్టించుకున్నట్లుగా కనబడడంలేదని మనవి చేస్తున్నాను.

నేను చిత్తూరు జిల్లాకు సంబంధించిన ఒకటి రెండు విషయాలు తమ ముందరకు తీసుకురావడానికి సాహసిస్తున్నాను రాజకీయపరమైన పేరుతో అక్కడ అంతా వంచుకుంటూవుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకుంటున్నదని భావిస్తున్నాను. బస్సు ఆపరేటర్సు, వేద కాంగ్రెసు వర్కర్సునని చెప్పుకునే వారు కళావెంకటాద్రిగారి సర్టిఫికేటు వున్నదని వారు ఎవరెవరో భూములు గ్రాబ్ చేయడం జరుగుతున్నది. తిరుపతి ప్రక్కనవున్న భూములను కబళించడం అక్కడ నివాసాలున్న, యితర బిజినెస్ కేంద్రాలను ఏర్పాటుచేసుకోవడం జరుగుతున్నది. వేద ప్రజలు కోరుతూవున్నా వారికి మాత్రం యివ్వడం జరగడంలేదు. ఇటువంటి ఉదాహరణలు నేను ఎన్నో చెప్పగలను. పేరూరు, సుక్కలసూరప్పగుంట అనే చెరువు వుంది. అక్కడ కమ్యూనిటీ వర్పసెస్ కొరకు వినియోగించుకునే పరిస్థితి లేదు. ఆభూమిని కబళించాలని కొంతమంది బస్సు ఆపరేటర్సు, సమితి ప్రెసిడెంటు దానిపై పడ్డారు.

(శ్రీ ఎ. వాసుదేవరావు (పులిచర్ల):— కళావెంకటాద్రిగారి సర్టిఫికేటు ఏమిటి?

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:— వారు కాంగ్రెసు ప్రెసిడెంటుగా వుండగానో, భూతపూర్వులో యిచ్చిన సర్టిఫికేటు పుచ్చుకుని దరఖాస్తులు పెట్టుకుని భూములు పొందుతున్నారు వారు చాలామంది వున్నారు. ఆ ఉదాహరణలు నేను యిచ్చాను. ప్రభుత్వం పేదవారికి భూములు యివ్వడం విషయమై ఏమీ శ్రద్ధచూపడంలేదు.

డిప్యూటీ స్పీకర్ — ఇరిగి మూడు గంటలకు సమావేశమవుతుంది.

The House then adjourned for Lunch till three of the clock

The House re-assembled after Lunch at three of the clock.

[Mr. Deputy Speaker in the Chair]

GOVERNMENT BILL

The Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967.

CCAUSE 6

Sri T. Nagi Reddy :—Sir, I move.

"In sub-clause (1) of clause 6 for the figure "1967" substitute the figure 1953".

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

In sub-clause (1) of clause 6 for the expression "July, 1967" substitute the expression "July, 1962."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

In sub-c.ause (1) of clause 6 after the words "on all the lands held by him" delete the rest of the sentence and add the following :

"upto 2½ standard acres shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of such lands held by him."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Vavilala Gopalakrishnaiah :—Sir, I move :—

"In sub-clause (1) of clause 6 for the words 'rupees ten' substitute the words '2½ standard acres'."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words 'rupees ten' substitute the words 'an amount equal to land revenue payable for the extent of three standard acres.'"

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Latchanna :—Sir. I move:

"In sub clause (1) of clause 6 for the words 'amount not exceeding rupees ten' substitute the following 'an amount equal to land revenue for the extent 4½ standard acres."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Latchanna :—Sir, I move -

"In sub-clause (1) of clause 6 for the words 'not exceeding rupees ten' substitute the following amount equal to land revenue payable to three standard acres in Andhra area and four standard acres in Rayalaseema area and 4½ acres in Telangana area."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Vavilala Gopalakrishnaiah :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words 'rupees ten' substitute the words 'five standard acres'."

Mr. Deputy Speaker :—Amenment moved.

Sri Vavilala Gopalakrishniah :—Sir, I move :

"In sub-clause (1) of clause 5 for the words rupees ten substitute the words not exceeding ten standard acres."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words rupees ten substitute the words rupees fifteen."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Vavilala Gopalakrishniah :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words rupees ten substitute the words rupees twenty."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Latchanna :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words rupees ten substitute the words Rupees twenty for Andhra area, rupees twenty five for Royalaseema area and thirty for Telangana area."

Mr. Deputy Speaker :—Amentment moved.

Sri Vavilala Gopalakrishniah :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words rupees ten substitute the words twenty five".

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Latchanna :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 of the words rupees ten substitute the repees forty."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 for the words rupees ten substitute the words rupees fifty."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move.

"In sub-clause (1) of clause 6 after the words towards land revenue delete the rest of the sentence and add the following :

"assessed at 1952 rates of land revenue assessment, shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of lands held by him."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 after the words 'towards the land revenue' add the words 'assessed at 1960 rates of land revenue assessment shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of the lands held by him."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy ;—Sir, I move :

"In sub-clause (1) of clause 6 after the words "towards the land revenue" delete the words and the additional land revenue."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I moves :—

"In sub-clause (1) of clause 6 delete the word "dry".

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

"In sub-clause (1) of clause 6 after the word "dry" insert the words 'and wet' "

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Siviah :—Sir, I move :

"Add the following at the end of sub-clause (1) of clause 6—

"including the cess thereon."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri K. Govinda Rao :—Sir, I move :

"Add the following proviso at the end of sub-clause (1) of clause 6.

"Provided that for the purpose of calculation of the aggregate amount referred to above, the village shall be the unit."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Siviah :—Sir, I move :

For sub-clause (1) of clause 6 substitute the following—

Every pattadar, who is liable to pay for the Fasli year which commenced on the first day of July, 1967, or for any subsequent fasli year, on all the lands held by him, an aggregate amount not exceeding rupees ten towards the land revenue shall be exempt from the land revenue and the additional land revenue payable in respect on all the lands held by him."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sir, G. Siviah:— I move :

In sub-clause (2) of clause 6 delete the wod "dry".

Sri R. Mahananda :—Sri, I move :

In sub-clause (2) of clause 6 after the words "dry" insert the words "and wet".

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Latchanna :—Sri, I move:

In sub-clause (2) of clause 6 for the words "Tahsildar" substitute the words "Revenue Divisionol Officer.

Mr. Deputy Speaker :—Amedmant moved.

Sri T. Nagi Reddy :—Sir, I move :

Delete sub-clause (3) of clause 6.

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Vavilala Gopalakrishniah :—Sir, I move :

Delete the explanation I in clause 6.

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri G. Siviah :—Sir, I move :

Delete the explanations in clause 6.

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri V. B. Raju :—Sir, I move :

In explanation I to clause 6 of the said Bill add the expression "other than a source of irrigation specified in sub-section (1) of section 4" at the end.

Mr. Speaker :—Amendment moved.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా! ప్రభుత్వం తరపున నోటి మాటలతో హామీలివ్వడమేగాని ఆచరణలో పెట్టడానికి వీలుండేట్లుగా ఇప్పుడు బిల్లులో పొందుపరచడానికి శయారైనట్లు లేదు. 1958 వ సం.లో ప్రకాశంగారు యిచ్చిన హామీని పునరావృత్తంచేసి మెట్టకు సంబంధించినంతవరకు 10 సం.ల తోపు శిస్తు కట్టేవారికి మినహాయించే ఏర్పాటుచేస్తామన్నారు యీ 6 వ క్లాజులో ప్రభుత్వం ఇదివరకు వన్నులు పెంచుతూ చేసిన చట్టం కోర్టువారు కొట్టేయడం వల్ల ఇప్పుడు మళ్లా ఆనాటినుంచి పన్నులు పెంచుతూ యీ మినహాయింపు మాత్రం యీ చట్టం వచ్చిన తరువాత — 67 నుంచి యిస్తాము అంటున్నారు. ఇది ఒకవిధంగా కొంటి పొందిక పడదని మనవి చేస్తున్నాను. నన్నకారు రైతులకు న్యాయం చేయాలనే వుద్దేశం వున్నదని చెబుతూ అసెంబ్లీలో, ఆనాటి గవర్నమెంటులో మెజారిటీలో వున్న ప్రజానాయకుడు యిచ్చిన హామీని అమలు చేస్తామన్నందు వారిని గౌరవించడమే కాకుండా, నన్నకారుల రైతులకు సహాయం చేయాలనే వుద్దేశం నిజంగా వున్నట్లయితే, యీ మినహాయింపు కూడ అప్పటినుంచే అమలు చేయడం మంచిదనే విషయం ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులు సెలక్టు కమిటీలో ఎన్నో విషయాలు చెప్పారు. అవన్నీ చాల శీఘ్రమైనవి, అమలు చేయడానికి వీలులేదు, చేస్తే వష్టం వస్తుంది అన్నారు. పది రూపాయల శిస్తు తగ్గింపు వల్ల రెండు కోట్ల రూపాయల నష్టం వస్తుందంటే వాగిరెడ్డిగారు ప్రభుత్వమిచ్చిన లెక్కలద్వారానే 70 లక్షల కంటె ఎక్కువ నష్టం రాదని రుజువు చేశారు. రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రప్రాంతములలో, ఉత్తరాంధ్ర జిల్లాలతో కొన్ని మెట్ట లాభం కలిగినట్లుగా కనబడుతున్నదేకాని రాయలసీమ జిల్లాలలో లోగడ బాకీలతో కొన్నవడం రూపాయలు ఎక్కువ అన్నట్లుంది. మెట్టకు సంబంధించి మంచారకు మినిమం, మాక్సిమం అనే లోగడవుండే పద్ధతి తీసేయడం వల్ల అయోమయంగా వష్టం కలుగుతుంది. లోగడ నష్టంలో వున్నదానికంటె ఎక్కువ వసూలుచేయము అని అభయమిస్తున్నది. యీ 15 క్లాజు పెట్టాము అని,

ఎక్కడైనా ఎక్కువ వుంటే సరిచేసి తగ్గిస్తామని చెబుతున్నారు. కాని ఫండమెంటల్‌గా ఇందులో పెచ్చుతగ్గుల భేదం కనిపిస్తోంది ఇది న్యాయమైని విషయం కాదు. వారు ఉదారంగా యిస్తున్న కొద్దిపాటి మినహాయింపు కూడ 1961 నుంచి యివ్వడంగాని, ఫామిలీ ఇకానామిక్ హోల్డింగు అనే పద్ధతిగాని— ఇలాంటివి చేయకపోయినా యీ శిస్తు పెంచుతామన్నప్పటినుంచి యీ మినహాయింపు కూడ పర్శాటు చేయడం మంచిది. మెట్టకు మాత్రమే యీ మినహాయింపు అన్నారు. ఎకరం, రెండు ఎకరాలు బావుల క్రింద, కుంటల క్రింద, చిన్న చిన్న చెరువుల క్రింద సాగుచేసేవారున్నారు. రెండు మూడుపార్లు పండిచేదే గాని పనికిరాని మాగాణి ప్రాంతాలుగా వున్నాయి అవి. ఆ ప్రకారం చేస్తే ఎకరాలు మెట్ట చేసుకునేవారు, రెండు ఎకరాలు కుంట క్రింద చేసుకునేవారు ఒకే ఆర్థిక స్థితిలో వుంటారు. ఈ పది రూపాయల మినహాయింపు వల్ల, ఆ మెట్టవారికి లాభం కలిగితే వారిని చూచి వీరు బాధపడాలా? ఎద్దును చూడకుండా చేసే నేద్యంగాని కోడలును చూడకుండా చేసే కోడంట్రీకముగాని న్యాయం కాదని ఇదివరకే మనవిచేశాను. పన్నకారు రైతులకు పెచ్చు లాభం కలుగజేయాలంటే మెట్టకు, మాగాణికి కూడ యీ మినహాయింపు అన్వయించేట్లు చేయాలి. ఇది 67 మంచి కాకుండా, కనీసం 62 నుంచి అయినా అమలుకు వచ్చేటట్లు చేయాలి. 40 లక్షలు, 50 లక్షలు అంటున్నారు. వారు చెప్పిన మాటకు పరిహారమేట్లుగా యిన్ని లక్షలమందికి అవకాశంచేటట్లుగా యిది చేస్తామనే హామీని— యీ కాలంలో పొందువరిస్తే నిజమే, అమలు చేస్తారు అనుకోవచ్చు. ఇది బాగా ఆలోచించి న్యాయం [illegible] ఉన్నాయని భావిస్తున్నాను.

[illegible]— ఉదాహరణకు ప్రకృతిపరమైన యీ విలువలో యీ కాఫీ ఒక జీవామృతం వంటివని వారు దీనిని గురించి మాట్లాడదలచుకున్నారు. దీనివల్ల దేశానికి బ్రహ్మాండమైన ఉపకారం చేసినట్లుగా ప్రచారం ప్రారంభమైందనుకోండి. ఇంకా పెద్దఎత్తున ప్రారంభం కాబోతోంది.

వారు చేయాలనే నా ఆశ, వారు అనుకున్నంత ఉపకారం జరగడం లేదనే నాచింత, వారు ఉపకారం చేస్తే ఆపరేషన్‌కు వ్యయం పెరుగుతుందని వారు భయపడలేదు. ఒక వేళ వ్యయం పెరిగినా దేశానికి లాభం వస్తే ఆపరేషన్‌కు ఖర్చు తచ్చినా ఫరవాలేదు. వారికి కొన్ని విషయాలు చెప్పవలసుకొన్నాను. ఈ క్లాజు సక్రమంగా అమలు జరిపితే the first principle of progressive taxation is being accepted in this clause, అనేటి ఆ మాత్రం number one— uneconomic holdings మనం మినహాయించడం, This is the basic principle of a progressive taxation. ఆ principle ను అంగీకరించామని మంత్రి వర్గం చెబుతోంది. అంగీకరించింది, ఎప్పుడో అంగీకరించారు. ఇప్పుడు అమలు చేసేటప్పుడు కోసరు ఎందుకు? Why limit yourself to a particular place and especially distinguish between two different types of small peasants. కనుక మేము వారిని కొలిచి మినహాయింపు చూడవద్దని, వచ్చే చిన్న రైతులనీ చిన్న రైతులు ఈ వేడా చూడవద్దని వీళ్లు తక్కే చిన్న రైతులవరకు— అర ఎకరం వున్నవారు, Maximum [illegible]

ఒక ఎకరం ఉన్నవాడు. On an average, if I were to take it, it will come to about half an acre. అయినపుడు మనం ఈ మినహాయింపు చూపడం న్యాయమైనది కాదు. వారి లెక్కల ప్రకారం మినహాయింపు వల్ల వచ్చే ఉపయోగం 7.23 వేల ఎకరాలి wet land కు ఈ మినహాయింపు వల్ల లాభం Dry and wet కు మినహాయింపు ఇస్తే వచ్చే లాభం ఏడు లక్షల ఎకరాలకు మాత్రమే, ఈ ఏడు లక్షల ఎకరాలవల్ల ప్రభుత్వానికి ఆదాయం 70 లక్షలు averageన రావచ్చును, వేమ వేసిన లెక్కల ప్రకారం 85 లక్షలు వరకు రావచ్చుము. 85 లక్షల నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని wet ను ఎందుకు మినహాయింపు చేయాలని అనుకోడం న్యాయంకాదు. ఇది నేను వారిసూత్రం ప్రకారమే చెబుతున్నాము. ఇది ప్రధమంగా దృష్టిలో పెట్టుకోవాలి. ఇది మీ మేలుకోసం చెప్పేమాట, అయితే నేను కోరేది వేరేటుంది—This small peasent is not benefiting from out of his lands. Production తీసుకొన్నా prices తీసుకున్నా మనం వానికి వస్తున్న taotality of income తీసుకున్నా he is not benifiting అయితే ఎందుకు ఉన్నాడు అంటారు. ఏదైతు అయినా ఉన్న దానికి మరి పెట్టుకుని పోడు, దివాళా తీసినా భూమిని కరుచుకునే ఉంటాడు. That is a psychological feature. Leech మాదిరి కరుచుకొని ఉన్నాడు లాభం రాకపోయినా, even a leech కరుచుకొని వదలి పెట్టదు. It has to die before it leaves. So it the peasant. The peasent is such and especially so when he is no other avocation, when he has nothingelse to do, when he connot keep idle, even though he is receiving blow after blow every year, he just stays on his land. అది psychology of the peasant. అయినప్పుడు my request to the Government is, from every aspect, the small peasant is the loser. ధరలు పెరిగినా he is the loser, ఎక్కువ inputs పెట్టాలని ఎంత ప్రయత్నం చేసినా he alone is not able to do it, that way also he is the loser. ధరలు పెరిగినా loser inputs బాగా పెడుతున్నాం అనుకుంటే inputs పెట్టలేని దురవస్థలో ఉన్నవీడు— To give an exemption to him is economically important. To create a psychological impact on the economy itself, it is very necessary and to create that incentive amongst the peasants also it becomes necessary for greater production. ఇప్పటికి ఇదివరకు ఉన్న సందర్భంలో ప్రభుత్వం జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకోవాలి. మళ్ళీ మంత్రిగారికి మళ్ళీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. I have told them in the general debate small peasant అన్నది తక్కువ ధరలు, I will give you an example, ఇప్పుడు big peasant లకు 8 లక్షలు మాగాణి వేలు వైనగా ఉన్నవే small peasant అరువున్నరవే అమ్మాడు. Probably this maund is the local maund in Rayalaseema, may be in Anantapur, [illegible] he had gone to one of the villages in Anantapur district and he made a sample survey : [illegible]

always much below the highest price in that particular year and as different as from for 99 to 112. /99 Farm harvest prices, the highest price comes upto 112. What is the differfince in points ? That is how the small peasant loses. Therefore, it is that economics, be it the Revenue Bank of India or it be the enquiries that the Government of India have made, including the State Governments that have previously underfaken some surveys of that nature. it has been proved that the small peasant is in greater indebtedness after the rise in prices than he ever was in the past. That is the reality of the small peasant. In the interests of the small peasant economy, I would suggest that the Government reconsider this question immediately. ofcourse నేను ఇచ్చిన amendments చాలా చిన్నవి. మంత్రి మహదయ ఒక్కటే అయినా అంగీకరించి ఆదరిస్తారు అనుకొంటాను. Let us hope be cause man ever nloses hope even at the time of death-the last hope

Sri V. B. Raju :- Lost or Last.

(శ్రీ వి. నాగిరెడ్డి :— Last-లాస్టే.

Of course, if you want to tell me that you can say it in the last but not lost, I am still hoving some hopes thot you would reconsider this. My first request to the Government would be that as per my amendment "assessed at 1953 rates of land-revenue assessment shall be exemt from the land-revenue and additional land-revenue in respect of the land held by him"—whether they are wet or dry. చూస్తే అంగీకరించేట్లు లేదు, ఎందరు చూస్తున్నారు అని వెళ్ళి చూడకపోలేదు. మొత్తమ్మీద శ్రీనాగు చాలాగాను ఎలాగైతే అలాగే ఉన్నా కుంటాను అన్నాడు. Everything is left into the hands of Sri V. B. Raju now, నాకి వెళ్ళిపోక పదవి వేసారు కాబట్టి. ఇది అడుగుతూ, రెండవది వెట్టాము, Towards the land revenue ఉన్నచోట "assessed at 1960 rates of land-revenue assesament shall be exempt from the land-revenue and the additional land-revenue payable inrespect of the land held by him". This is the second reasoneble proposal. We are very reasonable from the opposition. We would like to give as many amendments as possible to think the matter and finally our amendment is that atleast if you do not agree to anyof these things అన్నాము. ఎల్లాగా ప్రభుత్వంలోకి వేరు చెప్పి కాయలు అమ్ముకోదలచుకొన్నారు. అమ్మేటి చిన్న కాయ లే నామంచిని అమ్ముకోండి, కుళ్ళి పోయినవి ఎందుకు ? Dry & Wet అని చెప్పండి That is in your owu interests, in the interests of the Government that they will not be able to divide and rule and it is not a good policy ; that they will satisfy the peasants on that by saying that we are not showing disinction between small peasant and small peasant, be he in Rayalaseema or Telengana or Circars. Therefore, this small concession which you want to give, you give it fully so that there is not that distinction made between the same type of small peasants, from person to person. ఇదే నేను last లో మనవి చేశాను. I do hope Sir, that the Government would agree to this and as for the rest of the amendments, I am sure that the Government would .....

దీనిని కూడా అంగీకరించక పోతే వావిలాల గోపాలకృష్ణయ్య గారు మరొక amendment పెట్టారు. వారు మాట్లాడేటప్పుడు ఆ విషయం మాట్లాడుతారు, గవర్నమెంటుకు అవసరమైన సూచనలు చేయడానికి రకరకాలైన amendments పెట్టి-we are trying to probe into his mindbut this is so very difficult,it has become almost so much upon people, that one is not able to pierce here. Atleast he should come out with his mind and say as to whieh of the amendments he is going to accept.

(శ్రీ జి. శివయ్య:—అధ్యక్షా, ఇక్కడ క్లాజు 6 తీసుకున్నప్పుడు యేదో దయతలచి ప్రకాశం పంతులుగారి పేరు చెప్పి 10 రూపాయలు లోపల యెగ్జంప్షను యిస్తున్నామన్నారు. ప్రకాశం పంతులుగారు 53 లో చెప్పారు. ఇప్పుడు 1967 వ సంవత్సరం పూర్తికావస్తున్నది. అడిషనలు టాక్సు వేసిన తరువాత 10 రూపాయలు అంటున్నారు వెనుక 5.74 పైసలు చెల్లించేవారికి ఈ రోజున యెగ్జంప్షన్ వస్తుంది. ఆ రోజున 10 రూ. చెల్లించేవారికి వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. కొంచెము వెనుక తిరిగి చూడాలి అని కోరుతున్నాను. యే రైతులకు యెగ్జెంప్షను యిచ్చి సహాయం చేయాలని అనుకుంటున్నారో వారి విషయం తీవ్రంగా ఆలోచిస్తే చాలా బాగుంటుంది అందుకని రెండు రకాలయిన అమెండుమెంట్సు యిచ్చాను. ఒకటి 1—7—62 కేదికి ముందున్న 10 రూపాయలు శిస్తు చెల్లించేవారికి యెగ్జెంప్షను యివ్వాలి. అట్లా కాకపోతే అడిషనలు అసెస్మెంటు వేసిన తరువాత యిరవై రూపాయలు కట్టేవారికి యెగ్జెంప్షను యివ్వాలి. ఆ విధముగా యిస్తే ఆ వాడు 11.40 పైసలు చెల్లించేవారికి యెగ్జెంప్షను రావడానికి అవకాశం ఉంటుంది. అందుచేత 20 రూపాయలైనా చేర్చాలి. లేక 1—7—62 ముందు 10 రూపాయలు చెల్లించేవారు అనైనా ఉండాలి. తరువాత దాని యెక్సుప్లనేషనులో ఒక చిన్న విషయం చెప్పారు. "For the purposes of this section, the expression 'dry lands' shall not include dry lands which are irrigated during the fasli year from any Government source of irrigation" అంచేత్రడ్రయి లాండ్సు ఉంటాయి. గవర్నమెంటు బోర్వెసు అదనపు కార్యములు అప్పుడప్పుడు వీరు వస్తే ఆటువంటి లాండ్సును యెగ్జెంప్షను చేయడానికి వీలు లేదనే ఆలోచవుంది. ప్రభావంగా రాయలసీమను ప్రాంతం యెఫెక్టు అవుతుంది. ఒక్కొక్కప్పుడు చెరువులో యెక్కువ నీరున్నప్పుడు డ్రయిలాండ్సుకు నీరు పారిస్తాము. దానిని యెగ్జెంప్షను చేయకుండా ఉండడానికి యీ క్లాజు పెట్టినట్లు ఉన్నది. ఇది దృష్టిలో పెట్టుకుని నా సవరణ అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ జి. రామకోటయ్య:—అధ్యక్షా, అసలు యీ క్లాజు 10 రూపాయలు యెగ్జెంప్ట్ చేయాలనేటువంటిది యే లేవేలు పైన బేసి అయినదో అర్థం కాలేదు. ప్లేసు మెంటాఫ్ అసెట్సు అంటు కీలక్ష్యంలో గాని మంత్రిగారు చేసిన స్పీచు మెంటులో గాని వ్యవసాయంగారు చెప్పినటువంటి మాట ఆ రోజు కేబినెట్టు మీటింగులో అనుకున్నట్టి అనుకుంటారో ఉద్దేశ్యంతో చేస్తున్నామన్నారు. అంతకు

తప్పితే ఒక సెంటిఫిక్కుగా ఆలోచన చేసినట్టుగాని రేషనలుగా బేసిసుగాని కనిపించదు. ప్రభుత్వం దానిగురించి యేమీ వివరించలేదు. మొన్న నేను ఒక విషయం చెప్పాను. రివిన్యూ బోర్డు చేసిన యెంక్వయిరీ రిపోర్టులో వెట్టుకు క్లాసిఫికేషను యిచ్చారు. డ్రయి క్లాసిఫికేషను యిచ్చారు. ఆ దృష్టినిబట్టి చూస్తే యీ మూడు రీజియన్సులోను డ్రయికి సంబంధించి చాలా ఆధ్వాన్నమయిన పరిస్థితిఉన్నది రాయలసీమ. డ్రయికి సంబంధించి కూడా 5 క్లాసిఫికేషన్ను యిచ్చారు. అధ్యక్షా. డ్రయిలాండులో ఉత్పత్తి యెక్కువగా వస్తే 400 కేజీల కంటె యెక్కువ రావని వారి రిపోర్టులో యిచ్చారు. ఆ తరువాత 5 క్లాసిఫికేషను లకు సంబంధించి ఎ. బి లకు సంబంధించి 800 కే. జీలనుంచి 400 కే. జీలు పైబడి వచ్చేవి. యెక్కువ 91% డెల్టా యేరియాలో ఉంది. వీటికి సంబంధించి వమ్ను నిర్ణయించి రు. 8.50 నయాపైసలు వేయాలని వారు సలహా యిచ్చారు. అక్కడ నుంచి సి.డి లకు సంబంధించి సర్కారు జిల్లాలో 6% యెక్కువెంటు ఉంది. రాయలసీమలో 45% ఉంది. తెలంగాణాలో 9% సి.డి క్లాసిఫికేషనుకు సంబంధించి 200 కే. జీలనుంచి 100 కే. జీలవరకు ఉండి. ఆ తరువాత యీ ఉంది. 100 కే. జీలకు తక్కువ. 50 పైసలకంటె యెక్కువ వేయకూడదని అన్నారు. ఈ క్లాసిఫికేషను రాయలసీమ 84% లాండు, సర్కారు 0.2% తెలంగాణా 4% ఉంది. అందుకని యీ అమెండుమెంటు సబ్మిట్ చేసేటప్పుడు కూడా నాన్ రకాలుగా నాగిరెడ్డిగారు చెప్పినట్లు యెన్ని అమెండుమెంట్సు యిచ్చినప్పటికి కనీసం రాయలసీమ సర్కార్సు తెలంగాణా యీ మూడు రీజియన్సుగా కాన్స్టిట్యూటు చేసి ఆక్కడ ఉన్నటువంటి పొగిడక్టవిటీనిబట్టి, ఔటుటర్నుబట్టి అసెస్మెంటు వేయుడర్సాలా ఆవసరం. 10 రూపాయల యెగ్జంప్షను కియులు కాంక్రీటు టర్మ్సులో డెల్టా యేరియాలో ఒక విధముగా లాభదాయకంగా ఉంటుంది. రాయలసీమలో యింకొకరకంగా ఉంటుంది. డెల్టా యేరియాలో ఔటుటర్ను యెక్కువ వస్తుంది. అక్కడ యెక్కువ లాభం వస్తుంది. యెక్కడ ఔటుటర్ను తక్కువగా వస్తుందో అక్కడ తక్కువగా ఉంది. డిస్ట్రిక్టులు అట్లానే ఉన్నాయి. ఇక్కడ ప్రాపోర్షనేట్ అసెస్మెంటునుబట్టి చూస్తే రాయలసీమలో యావరేజి పైన 2.90 డ్రయి అసెస్మెంటు పడుతుంది. 50 పైసల కంటె తక్కువ వేయాలని రికమెండేషన్సు ఉండగా 2.90 పైసలు వేస్తే ఎంత వ్యాయమో ఆలోచించండి అని మనవి చేస్తున్నాను. ఆ తరువాత జాయింటు పట్టాలు వండి వైడు అవుతున్నాయి లాభం వస్తుంది. సింగిలి పట్టాలకు యెక్కువ లాండు 10 రూ. యెగ్జంప్షను క్రిందికి వస్తున్నాయని అంటున్నారు. యే విధముగా వస్తుందో అర్థంకాదు. ఇప్పటికే చాలమట్టుకు పట్టాలు డివైడు అయినవి. చాలా చేశాయి. మొత్తం డ్రయిలాండు పట్టాదారుడు యెందుకు యెగ్జంప్షను అవుతాడో అర్థం కాదు. యెకనామిక్సు సర్వేలో యే విధముగా 10 రూపాయలు యెగ్జంప్షను జాయింటు పట్టాలను సెపరేటు చేసినందువల్ల ఒక్కొక్క వ్యక్తికి పట్టాదారుకు యెట్లా వస్తుందో అర్థం కాలేదు. డిటెయిల్సు యివ్వలేదు. అవన్నీ అలోచించి చేసి నాగిరెడ్డిగారు కనీసం పెట్టయినా చేర్పించండి అన్నాను. కేవలంగా యీ రీజియన్సును సెపరేటు చేయకుండా యెగ్జంప్షను గాని యేమీ ఇవ్వకుండా

రాయలసీమవారు యెక్కువభారం మోయవలసి వస్తుంది. అందువల్ల మంత్రి వర్గానికి తెలియచేసుకుంటున్నాను. ఈ బిల్లును పునరాలోచనచేసి సవరణలను ఒప్పు కోవాలని కోరుతున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, మనం చాలా క్రూమియలు క్లాజుకు వచ్చేశాము. ఇది గవర్నమెంటు పాలసీకి గాని ప్రజల క్షేమానికి గాని మేము ప్రజల తరపున మాట్లాడే ప్రయోజనం యీ క్లాజు మీద ఆధారపడిఉంది. దానిలో మూడు పరిధానమైన పాయింట్సున్నాయి. ఆ రోజున 1954 వ సంవత్సరంలో పరికాశం పంతులు గారు మినిష్ట్రీలో ధైర్యముగా 10 రూపాయలు యెగ్జెంప్షను చేస్తామని చెప్పారు. వెంటనే ప్రభుత్వం పడిపోవడం దానితో ఆ రోజు కాంగ్రెసు వారు ఒక్కరు ధైర్యంగా కంక్లూజ్ చేయలేక యునైటెడ్ ప్రంటు చేశారు. కాంగ్రెసు, లోకుపార్టీ, విశ్వనాధం గారి ప్రజా పార్టీ యీ ముగ్గురు కలిసి జాయంటు మానిఫెస్టో యిచ్చారు. 10 రూపాయలు శిస్తును మేము తొలగిస్తామని యెలక్షన్సులో చెప్పారు. తరువాత అసెంబ్లీలో గోపాల రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. యెలక్షను మానిఫెస్టోలో ప్రజల ముందు చెప్పారు, 10 రూపాయలు యెందుకు తీయరు అని మేము అడిగితే యునైటెడ్ ప్రంటు అప్పుడే పోయింది. కాంగ్రెసు మాత్రమే ఉంది అన్నారు. అప్పటికి లచ్చన్నగారు ఉన్నారు, విశ్వనాధంగారిపార్టీ తరపున నాగేశ్వరరావుగారున్నారు. కాని యేమీ చెప్పే స్థితిలో లేకపోయారు. అప్పుడు యెలక్షన్లలో ఆ విధముగా ఆవేదగడవంబెట్టుకున్నారు. ఇప్పుడు బ్రహ్మానందరెడ్డి గారు వచ్చిన తరువాత పాతవి జ్ఞాపకం చేసుకుని చేస్తామనిచెప్పినందుకు అంతవరకుమాత్రం అభినందించక తప్పదు.

అలుతే అభివందన దేనికి ? Unconditional గా అభినందన పొందేటట్లు వారు వుండాలి. Unconditional గా అభినందనలు ఇవ్వగలిగిన స్థితిలో మేము వుండాలి. Condition గా వారు చెబుతున్నారు ఈ లోగా పెంచుతాము. పెంచిన తరువాత పాత లెక్కలు వేస్తాము. రు. 10/—ఆ శిస్తు అనేది తీసుకుని వచ్చినపుడు దానిని యథాతథముగా ఎందుకు సమన్వయము చేయరు అని అడుగుతున్నాము. రు. 10/—లే ఎందుకు అని ఒకసారి ఎవరో అడిగారుట. రాములు వారు 12½ సంవత్సరాలు అరణ్యవాసానికి పోవాలని కైకేయి ఎందుకు కోరినది అని. దానికి కారణము ఏమీలేదు. అలాగే రు. 10/—లు అయితే బాగా వుంటుందని ఒక అభిచారా. Land revenue system మీద గాని, administration మీద గాని scientific గా చదవడము వృధా అయిపోతుంది. ఎన్నో పుస్తకాలు వరుసగా చదివేది. ఎన్నో accounts base చేసుకొనేది. Pros and cons discuss చేసుకొనేది. ఎవరో ఒక అభిప్రాయం తీసుకుని వస్తే దానితో unscientfic గా ఒకటి మొద్దు లెక్కతో పడిపోతుంది. ఇదివరకు చదివినంతగాని, ఇదివరకు పరిశీలన చేసినంతగాని scientific aspect గా social problems కన్సిడరేషన్ లేదు. Mathematical calculations కన్సిడరేషన్ లేదు. 10 రూ॥ అన్నారు. ఆ రోజున ప్రకాశం గారు చెప్పిన 10 రూలు అవ్వాలి. కనుక దానిని ఇవ్వగలిగాము.

దానిని ఎందుకు అనులు జరుపరు అంటే సమాధానము చెప్పరు. అదనపు భూమి శిస్తు వేసినపుడు భూమి ధరలు పెరిగినవి దానిపైన ప్రయోజనము ప్రభుత్వమునకు ఎందుకు రాకూడదు. అందువల్ల తీసుకుంటున్నారు. భూముల ధర పెరిగినదని ఒప్పుకొన్నప్పుడు నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద గాని, ఇంకొకచోట గాని భూములను acquire చేసేటప్పుడు ఆ పెరిగిన రేటు ప్రకారము compensation ఎందుకు ఇవ్వరు. ఆ ప్రయోజనము ఆ రైతాంగానికి అక్కర లేదా? ఆ 58 లో వున్న లెక్క ప్రకారమే ఇస్తాము అంటారు. ఆక్కడ ఒక న్యాయ సూత్రము. ఇక్కడ ఒక సూత్రము జరుగుతోంది. ఆరోజున చెప్పినప్రకారమే compensation ఇస్తున్నాము అంటారా ఈ రోజున concession కూడ ఆ రోజు వున్న రేటుపైనే ఇవ్వండి లేకపోతే ఇప్పుడున్న ధర ప్రకారం compensation ఇవ్వండి. ఆ రోజున concession ఇవ్వడానికి మెట్ట, మాగాణి అని ఎక్కడా చెప్పలేదు. ఎవరైతే రు. 10/- లు చెల్లిస్తున్నారో అది అంతా మాఫ్ అవుతుంది అన్నారు. ఇప్పుడు dry lands కి మాత్రమే కాని, wet lands కి concession లేదు అంటున్నారు. Dry land అని అనడములో కారణము assessment direct గా వుందని, మాగాణి శిస్తులో consolidated wet and dry కలిపారు కనుక దానిని తీయడానికి వీలులేదని అంటున్నారు. మనము ఎటూ calculate చేస్తున్నాము. 5 కోట్ల రూపాయలు water rate క్రింద రెవెన్యూ అకౌంట్సులో నుంచి refund చేస్తున్నారు. 15 కోట్ల రూపాయలు భూమి శిస్తు వేస్తే దానిలో water rate క్రింద 5 కోట్లు మినహాయింపు చేశారని ప్రతి బడ్జెటు అకౌంట్సులోను వస్తున్నది దానిలో 1/3rd అని clear గా account కన్పిస్తున్నది. ఆ 1/3rd దీనిలో తగ్గిస్తాము అని చెప్పండి వారు water rate తో కలిపి ఇచ్చే మొత్తములో 1/3rd తగ్గించి అప్పుడు కనుక రు 10/- లు పైన వస్తే తీసుకోండి. లేకపోతే లేదు. 2/3rds మిగులు తుంది. అది కనుక రు. 10/-ల పైన అయితే తీసుకోండి. Standard assessement అని మంత్రిగారు చెప్పారు. మరల వరాసరి లెక్కలు కడతాము అన్నారు సైన్సు అంతా మరచిపోతే మనకు ఒక్కటే పనికి వస్తుంది. ఎక్కాల పుస్తకము ఒక్కటే మనకు మిగిలినది. పాత పుస్తకాలలో $1 \times 1 = 1$; $1 \times 2 = 2$ అని వుండేది. ఇపుడు $1 \times 30 =$ ఎంత, $1 \times 50 =$ ఎంత అని అంటున్నారు. అనాటి రు. 10/-ల పన్ను మీద వేస్తున్నాము అని చెప్పండి. ఈ నాటికి ఆ పన్ను ఎంత అవుతుందో దానికి exemption వస్తుంది. మెట్ట, మాగాణి రెండింటికి వర్తింపచేయాలి. తుంగభద్ర ప్రాజక్టు క్రింద ఇప్పటికి మెట్ట శిస్తు వసూలు చేస్తున్నారు. తరువాత water rate కలిపి వసూలు చేస్తున్నారు. వారు యిచ్చే concession రు. 10/-ల లోను సెస్సులు వేయగా ఇవ్వాలని అంటున్నారు. మినహాయింపు ఇచ్చినపుడు మరల సెస్సులు వసూలు చేయడము. కరువు కాటకాలు వచ్చినప్పుడు సెస్సులు మినహాయిస్తున్నాము కాని ఇక్కడ మినహాయించము అంటున్నారు. ప్రకాశం గారు రు. 10/-ల వరకు ఈ మినహాయింపును ఇచ్చారు. కాని ఈ ప్రభుత్వము సెస్సులు మినహాయింపు లేదు అంటున్నారు. రైతుకు land revenue పదో, సెస్సులు పదో మీకు తెలుస్తుంది. వీరితో exemption వస్తుందని సంతోషము పొందడానికి అవకాశము లేకుండా

పోతున్నది. ఈ aspects లో ఏ వైపు తీసుకొంటారో చూడండి. దీనిని తహశీల్దారు నిర్ణయించాలని అన్నారు. ఇప్పుడు ప్రధానముగాని పాయింట్సు వున్నవి. ఈ మినహాయింపు సెస్సులతోనా, సెస్సులు కాకుండానా? మెట్టా, మాగాణీయా ఇప్పటికయినా మించిపోయినది ఏమీలేదు. ఈ ప్రకటన చేయడములో మన రాష్ట్రమే ముందు వున్నదని బ్రహ్మానందరెడ్డిగారు, వి. బి. రాజుగారు చెప్పారు. ఒప్పుకొంటాము. ఈ credit వీరినే తీసుకోమనండి. ముందు ప్రకాశంగారే దీనిని ప్రారంభించారు. అందువల్ల ఈ మినహాయింపులో సెస్సులు కలసి వుండవు అంచే గ్రామాధికారులు యిబ్బందులు పెడితే ఏమీ అయినదో తెలుసుకోలేని అమ్మను శైశాంగానికి ఎందుకు కల్పిస్తారు వీరు యిచ్చిన ప్రయోజనాన్ని పొందాము అనే సంతృప్తి లేకుండా పోతుంది వీరు ఉపన్యాసాలు చెప్పినప్పటికి ఇచ్చారులెద్దురూ. మరల వసూలు చేశారనేది ఎందుకు రావాలి? అందువల్ల standardisation 1956 లో వచ్చినది. అనాటికి ఏ ధరవుందో అదే వేయండి. అందువల్ల ప్రకాశంగారు ప్రకటించిన రు. 10 ల లోపు ఏదయితే వుందో అది. మినహాయించండి. మెట్ట, మాగాణి అనే తేడా లేకుండా చూడాలి. ఎప్పుడయితే రు. 10 లు మినహాయించారో దానిమీద సెస్సులుకూడ లేవు అని చెప్పగలిగితే వీరు యిచ్చిన దానికి ఉపయోగము వుంటుంది. లేకపోతే వ్యతిరేకత వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, దీని వైన ఒక్కటే విషయము ఈరోజు దృక్పథముతో ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చి దీనివైన న్యాయము చేస్తారో లేదా అనేది వారికే వదలిపెట్టదలచుకొన్నాము. ఈ బిల్లుపైన చర్చ జరుగుతున్న సందర్భములో రు. 10/-ల లోపు చిన్నకారు రైతులు ఎంతమంది వస్తారు. వారికివ్వ మొత్తము లాభముజరుగుతుంది అనే ఉద్దేశ్యముతో మా జిల్లాలో దాదాపు 60, 70 గ్రామాలకు సంబంధించిన 200 చిన్న కారు రైతులను interview చేసి, పరిశీలించడానికి ప్రయత్నము చేశాను. 12 విషయాలలో వాస్తవము కన్పించినది. అది ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తాము. చిన్న కారు రైతులు 10,14,15 లు అని చెల్లించే వారు ఏ పరిస్థితులలో కూడ పంట ధాన్యాన్ని మిగులు తాత్కాలికముగా నిలువచేసి అమ్ముకోవే వారు కానే కాదు అని తేలినది.

వారు మార్కెటుకు తెచ్చుకొని, షావుకార్లకు అమ్ముకొనే పరిస్థితిలో లేరు వారి నిత్యావసరాలకు సరిపడినపుంటమాత్రమే వారికి వుంటుంది. వారి నిత్యావసరాలకోసం షావుకార్లమండి అప్పుతెచ్చుకొని పంటరాగానే వారి అప్పు తీర్చివేస్తూ వుంటారు. షర్ప్లస్ అనేది ఆటువంటి రైతుల వద్దలేదు. ఆహారధాన్యాల ధరలు పెరిగాయి కాబట్టి 600%, 700% వరకు పెరిగాయి కాబట్టి ఆ పెరుగుదల ప్రకారం relief యివ్వాలని ప్రభుత్వ వాదన. ఈ వాదనను, ఈ సూత్రాన్ని ఆట్టడుగున వుండి, వికృష్ట జీవితాన్ని గడుపుతూ తమ జీవితావసరాలకు కూడా సరిపోని రైతులకు వర్తింప చేయటం న్యాయంకాదు. ఏ సూత్రంపై ఆధారపడి శిస్తులు పెంచాలని వాదిస్తున్నాము 700% 600% ధరలు పెరిగాయి కాబట్టి శిస్తులు పెంచాలనే వాదన ఈ పూర్ పెజంట్రీకి వర్తింపచేయకూడదు. ఒక్కసారి

లెక్కలు పరిశీలిస్తే తెలంగాణాను దృష్టిలో పెట్టుకొంటే భూమి శిస్తు wet rate లో నయా పైసలు పెంచుతున్నాము ఇదివరకే అత్యధికంగా వున్న rate ను మళ్ళీ పెంచటం జరుగుతున్నది. Dry rate 75% పెంచినప్పటికీ గ్రామాల్లో purely dry lands గల వారు చాలా తక్కువ మంది వుంటారు. గ్రామాలలో చాలా మంది dry, wet కలసివున్నవారే వుంటారు. కేవలం dry గలవారు 10, 15 నుండికంటే ఎక్కువ వుండరు. 10, 15 కుంటల తరి భూమి, 1, 2 ఎకరాల కుమ్మి భూమి వుంటే 10, 12 రూపాయలు తహసిల్ చెల్లిస్తున్నానని అనుకోండి. ఇప్పుడు ప్రభుత్వంవారి లెక్కల ప్రకారం 10 రూపాయలలోపు dry మొదలే మాఫిచేస్తున్నారు కాబట్టి 4, 5 రూపాయలు పోయినా మిగిలిన 6, 7 రూపాయలు wet rate కట్టవలసివుంటుంది. అంటే ఇదివరకు 5 రూపాయలు wet rate కట్టే వాడు ఇవాళ 7, 8 రూపాయలు రూపాయలు కడుతున్నాడు. Dry కు 10 రూపాయలలోపు మాఫి చేసినప్పటికీ అతనకట్టే మొత్తం ఎమాల్యూమెంటు చూస్తే గత సంవత్సరం ఎంత కట్టాడో అంతే ఈ సంవత్సరంకూడా అంటే కడ్తాడు గత 10 సం॥ రాల నుండి ఎంత కట్టాడో అంతే ఈ సం॥ము కూడా కట్టవలసివస్తున్నది. 10 రూపాయలలోపు dry కి మాఫి ఇచ్చామనేది ఆత్మ సంతృప్తికే కాని పన్ను చెల్లించవలసి వచ్చేటప్పటికి అతను ఇదివరకు చెల్లించేదానికంటే ఇప్పుడు మెటీరియల్ గా మార్పు రావటంలేదు. ఇవాళ మంత్రిగారిచ్చిన లెక్కల ప్రకారం 6ర అతుల 6ర వేల 891 మంది పట్టేదార్లు వుండవచ్చు. రాబాబు వారందరూ ఇంతవరకు ఎంత శిస్తు కడుతున్నారో dry మాఫి ఇచ్చినా వాళ్ళు అంతే కట్టవలసివస్తుంది. 10 రూపాయలు dry కి తగ్గిస్తున్నామనేది అంతా గారిడి తప్ప వాస్తవంలో వారికి దక్కిన benefit లేదు. నిరుపేదలైన వారి ఆర్థిక వ్యవస్థ. వారి బుణగ్రస్థమైన జీవితాలను దృష్టిలోపెట్టుకొని ఆలోచిస్తే కనీసం 10 రూపాయలలోపు wet ను కూడా మినహాయిస్తే వారికి మేలు కల్గించిన వారు అవుతారు. దీనిని సానుభూతితో, జీవకారుణ్య మానవతాదృక్పథంతో, ఆలోచించి ప్రతిపక్షాల అభిప్రాయాన్ని గౌరవిస్తారనే ఆశతో 10 రూపాయలలోపు wet ను కూడా మినహాయించి ఆ కీర్తి దక్కించుకొంటారని ఆశతో మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా, సభ్యులు సెలవిచ్చినట్లు క్లాజు 6 చాలా ముఖ్యమైనది. దీనివల్ల ఎంతమంది లాభిస్తున్నారు లేక ఎంత డబ్బు ప్రభుత్వానికి నష్టం వస్తున్నది అనే ప్రశ్న కాదు దీనిలోవుంది. ఈ క్లాజు ద్వారా రియల్యిజు తున్న విషయం ఏమిటంటే నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో లాభసాటిగా లేని, లాభం ఇవ్వని భూమిమీద వ్యవసాయంచేసే ప్రజానీకానికి ఎంతవరకు సహాయం చేయగలుగుతుంది, అసలు సహాయం చేయాలనే దృక్పథం వున్నదా లేదా అనేది, భవిష్యత్తులో ఏదైనా ఇంకో అడుగు ముందుకువేయాలంటే దానికి ప్రతిపాదిక వుండాలి. ఎప్పుడుకూడా మోటారుశాతంకాని, రైతుశాతం, ఎంతో క్రాప్ట్ కాని మొట్టమొదటి 5 నిమిషాలు, పది నిమిషాలు దూరం మెమెంట్ సభ్యులకంతవరకు పడే శ్రమ, కష్టం, ఉపయోగించవలసిన ఎనర్జీ అతీతం అయినది

(శ్రీ టి. వాగిరెడ్డి :— 20 సంవత్సరాలవరకు అక్కడే వున్నారా?

(శ్రీ వి. బి. రాజు :— తరువాత వచ్చే ప్రభుత్వాలకు ఇంత ఆలోచన అవసరం వుండదు. ఇవ్వి గంటలసేపు చర్చ వారికి అనవసరం, ఇవాళ రత్న సభాపతిగారు, వాగిరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, గోపాలకృష్ణయ్యగారు వారు చెప్పినదానిలో అభిప్రాయభేదం లేదు. ఇంకా ఎక్కువ దూరం పోవడానికి అవకాశం ఉండి, కాని అవకాశం వుందికదా అని పరిగెత్తే శక్తి ప్రభుత్వం దగ్గర, స్టేటు దగ్గరా వుండాలి కదా. ప్రతి పార్టీకి సిద్ధాంతం వుండితీరాలి. లేకపోతే అది పొలిటికల్ పార్టి కాదు. గత 80 సంవత్సరాల చరిత్ర, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 20 సంవత్సరాల చరిత్ర తిరగేసి నేను మొదటే ఘనవిచేశాను. కాంగ్రెసు ఎప్పుడు ముందడుగువేసినా అటు ఇటుచూసి అడుగు వేస్తుంది. దానిని మీరు లిబరిలిజం అనండి, కన్సర్వేటివ్స్ అనండి, లిమిటెడ్ రాడికలిజం అనండి అడుగువేసేటప్పుడు అటు ఇటూ, ముందూ వెనుకా చూసి అడుగు వేస్తుంది; భాషా సమస్యకాని, మరేదైనా కాని. ఈ విషయం సభ్యు అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకొంటారు. రైతాంగంలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రభాసనందరెడ్డి ప్రభుత్వం నిర్మిస్తున్నది. నేను శ్లాఘించడం కాదు, నేను ప్రభుత్వంతో వుండి శ్లాఘించడం మంచిదికూడా కాదు. గోపాలకృష్ణయ్యగారు ప్రభుత్వం ఒకడుగు ముందుకు వేసిందని చెప్పారు. గోపాలకృష్ణయ్యగారియొక్క సంస్కృతి. ఆపోజిషన్ సభ్యులందరిలోవుంటే వారు ఎంత విమర్శించినా మాకు బిగులులేదు. మంచిగా అంటారు, చెడుగా అంటారు అదీ మాకు సంతోషమే.

(శ్రీ టి. వాగిరెడ్డి :— ఇది ఏదో ప్రమాదమే (నవ్వు)

(శ్రీ వి. బి. రాజు :— ప్రమాదంకాదు. వేదాంతంలోకూడా, పురాణాల్లో కూడా నాయనా నువ్వు మంచిచేస్తే మోక్షానికిఅని ఆశ చూపిస్తారు. అందులో ఉద్దేశం ఏమిటి? ఆశ అయినా వెడితే మంచివని చేస్తారని. మంచి మాట సైకలాజికల్‌గా ఇంకో మంచి పని చేయించవచ్చు కదా.

(శ్రీ టి. వాగిరెడ్డి :— అట్లా చేస్తాం అంటే నాలుగు అంటాము

(శ్రీ వి. బి. రాజు :— ముఖ్యమంత్రిగారి ఎదుటే చెబుతున్నాము. ఆ రహస్యం ఇప్పుడు చెప్పక తప్పదు. అయ్యా ఈ మాటలు ముందు ఎందుకు చెబుతారు, చివరకు చెప్పండి, వారు తృప్తిపడతారు, మనకు తృప్తిగా వుంటుంది అంటే అట్లాకాదు, ఈ బిల్లుకు ఒక కొత్త పద్ధతి ఏర్పాటుచేయాలి, మనం ఏదైనా చేసిన తరువాతనే చెప్పాలి. ముందు చెబితే చేయగల్గించే చెప్పాలి అంతేకాని ముందు చెప్పి తరువాత చేయకపోవడం అదేది వుండకూడదు. బలవంతంమీద శాశ్వతంగా వుండకూడదు, మనస్ఫూర్తిగా చేసినట్లు చేయాలని చెప్పారు. I would like to establish a defence of this offer or concession by facts and figures.

(శ్రీ టి. నాగిరెడ్డి :— వెంటకు ఒప్పుకొంటున్నారా? కోటి 50లక్షలేకదా.

(శ్రీ) వి. బి. రాజు :— వారికన్న ఎక్కువ [పేమ కలిగి వున్నాము. అయితే 1962 కు పూర్వం మనము Dry Assessment 3 క్రోట్ల 29 లక్షలు వసూలుచేస్తూ వుండేవారము— ఈ figures విషయములో ఎవరికి తకరారులేదు. ఈ బిల్లు చేయకపోయినాకూడా వసూలుచేసే హక్కు వుంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— మీ figures కు ఆభ్యంతరము పెట్టడంలేదు. కాని అవి correct అవునో కాదో మీకు తెలియదు—

(శ్రీ) వి. బి. రాజు :— అది పోనీండి. We both have to depend upon the Administration. There is no question— దేవాలయములోకి వెళ్ళిన తరువాత పూజారి ప్రసాదం యిస్తే అది తీసుకోవాలి— తప్పదు— మూడుకోట్ల 29 లక్షల dry assessment వసూలుచేస్తూ వుండేవారము—అప్పుడు ఎవరు అడుగలేదు— 1962 కు పూర్వం dry assessment ను తీసివేయండని ఎవరు అడుగలేదు. [పకాశంగారు చెప్పారు— అప్పుడే పడిపోయింది....

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ మాట అంటే ఒప్పుకోను—

(శ్రీ) వి. బి. రాజు :—అప్పుడు నేను లేను. ఆంధ్ర రాష్ట్రానికి ముప్పు వచ్చింది— ఢిల్లీలో కూర్చున్నారు— అప్పుడు గవర్నరు [శ్రీవేదిగారు ఉన్నారు— అంతా most impracticable అన్నారు, అది తీసి పారవేశారు. అది పుట్టుకలోనే చచ్చిపోయింది. నామకరణం ఏమీ లేదు— conception లోనే చచ్చిపోయింది. అయితే మూడుకోట్ల 29 లక్షలు వసూలుచేస్తూవుంటే, ఈ proposal [పకారం 75% increment [పకారం, యిప్పుడు చేయబోయే శాసనముకింద— అయిదుకోట్ల 75 లక్షలు వసూలు చేయబోతున్నాము— అంటే ఈ Dry Assessment ద్వారా ఎంత వస్తుంది— కాగితంమీద— 2 కోట్ల 46 లక్షలు. ఈ చట్ట అంతా 2 కోట్ల 40 లక్షల వసూలుకొరకు. దీనితో యీ clause "6" [పకారం మనము కొట్టి వేస్తున్నాము. నాగిరెడ్డిగారుచెప్పిన లెక్కలే— ఎందుకంటే ఇందులో విశాఖపట్టణం లెక్క రాలేదు— నిజామాబాదు లెక్క రాలేదు— చిత్తూరు లెక్కకూడా రాలేదు— మూడు జిల్లాలు లేవు— నిజంగా మా డిపార్టుమెంటువాళ్ళు మొట్టమొదట యీ మూడు జిల్లాల గురించి లెక్కలు [పానివుంటే వాళ్ళు వాగిరెడ్డిగారికి తగాదా వుండేదికాదు. పోనీ మొత్తము వచ్చాయని వాళ్ళు లెక్కలు తీసుకున్నారు. నేను ఒకప్పుడు చానిమీదే ఆధారపడినాను— చివరకు— అంతా అంటుంటే ఇదేమిటీ ఇట్లా ఎందుకు వచ్చిందని పరిశీలిస్తే.....

(శ్రీ) టి. నాగిరెడ్డి :— కాదు కాదు—నిజామాబాదుకు సంబంధించి joint పట్టాలు ఒకటీ రాలేదు. Joint pattas in Telangana are very few.

(శ్రీ) వి. బి. రాజు :— పోతే విశాఖపట్టణం తీయండి. చిత్తూరు తీయండి. ఆరవ వంతుకు తీసుకున్నాము—మూడు జిల్లాలుగదా.. .....

(శ్రీ) టి. వాగిరెడ్డి :—29 జిల్లాలలో రెండు జిల్లాలూ రాలేదు.

(శ్రీ వి. బి. రాజు :—పోనీ ఏడవవంతు తీసుకుందాము—మీరు ఎంత చెబితే అంత. మీకు మాకు భేదం లేదు. ఇక్కడ యిచ్చిన figures ప్రకారం average కట్టి చూస్తే ఒక కోటి 82 లక్షల లెక్క కనబడుతుంది. Dry అంటే joint పట్టాలలో వున్న dry, single పట్టాలలో వున్న dry.

(శ్రీ టి. నాగిరెడ్డి :—దేనికి. Dry కా ?

(శ్రీ వి. బి. రాజు :—మళ్లీ లెక్కలు వేసుకుందాము—నా అంచనాప్రకారం ఒక కోటిన్నర. నాగిరెడ్డిగారి అంచనాప్రకారం ఒక కోటి. ఇద్దరము కలసి సంసారపక్షంగా పంచుకుందాము. నా ఉద్దేశంప్రకారమైతే ఒక కోటిన్నరకంటే తక్కువ పోదు. ఎందుకంటే ఇదివరకు ముఖ్యమంత్రిగారు అనేకచోట్ల చెప్పారు. ఇది యింకా పెరిగేదిగాని తగ్గేది కాదని. రత్నసభాపతిగారు ఏవిటో కొ త్తపద్ధతి తీశారు. కాని యీ joint pattas లక్షలకొలది ఎకరాలు ఉన్నాయి— divide అవుతాయి. వాటిలో చాలామంది కూడా యీ concession లోకి వస్తారు. అందుకని యిది ఎక్కువ అయ్యేదేగాని తక్కువ అయ్యేది కాదు. ఎందుకంటే fragmentation. కాలం గడచినకొద్దీ, population పెరిగినకొద్దీ, యిది fragment అయ్యే property గాని. యిదేమి Communist Countries లో మోషంగా కుదిచేశి గుండా భూమిని పంచి ఎడమ చేతికుండా collective farm అనేది కాదు. వారి theory ఏమంటే—రాజేశ్వరరావుగారికి, నాగిరెడ్డిగారికి తెలుసు, మాకు చెబుతారు, peasant, peasant అని. ఆదేమంటే peasantry hunger అట. What they satisfy is actually a sense of ownership and psychologically ఆ hunger పోతాడు. Peasant కు భూమి యివ్వగానే వాడి hunger పోయింది. తరువాత వాడిదగ్గరనుండి భూమి తీసుకోవాలి నేను చెబుతుండేవాడిని—భారత దేశములో 47-48 లో సైదరాబాదును కలుపుకు మొట్టమొదట మావంతు, రిపబ్లిక్ వచ్చేసరికి తుపాకులు గొట్టాడం—రెండవ వంతు. Integration, dis-integration ఏమిటో? Thesis, Anti-thesis మూడవది. ఏమో Synthesis—Re-integration అంటూ కలవడం—అలాగే కమ్యూనిస్టుల theory వుంది. Thesis, Anti-thesis, Synthesis మనదగ్గరా! మొట్టమొదట యీ జమీందారీ రద్దు చేయడం, peasants కు అంతా భూమి యివ్వడం, రెండవది Anti-thesis ఏమిటో? వాడిదగ్గరనుండి భూమి లాక్కోవడం, మూడవది ఏమిటో? Classless, Stateless Society ఆ రకంగా పోతుంది. ఏద్దేవ కానిష్టండి, వారి సిద్ధాంతము వారిది, మా సిద్ధాంతము మాది, అయితే ఒక కోటిన్నర దీనిలో పోతుంది. రెండవది—ఈ పర్రెకాలవలు, నద్దీనాలాలు ఉన్నాయి, వాటిలో అన్నీ కూడా—ఆ మెండుమెంటు తీసుకొచ్చినగతా—దానిప్రకారం అది dry land అయిన తరువాత వేదవారి భూమి చాలావరకు—వారుకూడా—రు. 10/—ల లోపు concession లోకి వస్తారు. అజా 40 వేల ఎకరాల్లు వచ్చి దీనిలో పడుతాయి. వా ఉద్దేశంల్లో అది అంతా వేదవారిదే వుంటుంది. ఫది ఎకరాలకన్నా—ఇటు తెలంగాణా rates చూసుకున్నపటికి కూడా 1 : 5 వేసుకున్నా అరు ఎకరాలవాడికికూడా వచ్చేందిగదా! Average గా ఈ ఆరు ఎకరాల

కన్నా నద్దీనాలాక్రింద భూమి ఉన్నవారు ఎవరు ఉన్నారు? పట్టెకాలవక్రింద ఎవరు ఉన్నారు? చాలావరకు వారందరుకూడా దీనిక్రిందనే వస్తారు—అది రెండవ వంతు—joint pattas వదిలిపెట్టి కోటిన్నర వేసుకుందాము—ఆ రెండు కోట్ల 46 లక్షలలో ఒక కోటిన్నర పోయిందనుకుంటే, యీ తిప్పలు అంతా యీ తిట్లు అన్నీ ఒక కోటి dry assessment కొరకా? నిజంగా నేను opposition లో ఉన్నట్లయితే బ్రహ్మానందరెడ్డిగారితో ప్రత్యేకంగా కలసి చెప్పేవాడిని, అయ్యా! ఈ కోటికోసం యీ బాధ ఎందుకు పడతారు .....

(శ్రీ టి. నాగిరెడ్డి:—అందుకని యింకొక కోటి యిస్తే wet land కూడా వస్తుందిగదా, మీకు ముక్తి వుంటుంది.

(శ్రీ వి. బి. రాజు:— ఈ సభ సమావేశం కాకముందు శివయ్యగారు చెప్పారు—ఏమిటి రాజుగారు, మీకు కొత్తపేరు పెట్టారు, "యమధర్మరాజు". ప్రజలను పీడిస్తున్నారట—నేను చెప్పాను—నాకు దున్నపోతు ఇవ్వు నా యాత్రకు నేను పోతాను. చాలు నేను చేసిన సేవ—ఈ రకంగా ప్రజలలో చిత్రితే ఏమి చెప్పాలి? ఇంత concessions యిచ్చాము—ఇట్లా be-little చేస్తే ఎట్లా? ఇంత important clause ను నిజంగా బహిరంగంగా శాసన సభలోనే, అందరు వచ్చి ముఖ్య మంత్రి గారికి పూలదండ వేయవలసిన అవసరం ఉన్నప్పుడు యీ రకంగా వ్యవహరిస్తే ఎట్లా? వారు అడగవచ్చు. మేము చెప్పవచ్చు. వాస్తవ విషయ మేమంటే we have made a beginning to give relief. అచ్చున్న గారు ఉంటే చెప్పేవాడిని. Dry assessment తీసివేయి, తీసివేయి—తీసివేయకపోతే మేము చేసిన పని ఏమిటి ఇక్కడ! మొట్ట మొదట చెప్పాను. This is not actually an Enhancement Bill. It is a Bill of Concessions.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఏమి Concessions?

(శ్రీ వి. బి. రాజు:— ఔనమ్మా? మీకు ఎట్లా తెలిస్తుంది. ఆ కమ్యూనిష్టు ప్రభుత్వము వస్తే తెలుస్తుంది మీకు కూడా! ఇక పోతే నేను ఒక amendment ను తీసుకువచ్చాను, గవర్నమెంటు ఏదైతే Select Committee తో ఒప్పుకుందో. ఈ పట్టెకాలువలక్రింద వచ్చే Concessions—దేనిలో ఏమాత్రం ambiguity లేకుండా ఉండడానికి, లేపు గ్రామాధికారులు గాని, రెవిన్యూ అధికారులు గాని ఏమి పొరపాటు చేయకుండా ఉండడానికి in explanation (1) to Clause 6 of the Bill, the expression specified in sub-section (1) to Clause 4 at the end . . ,

It is not taxation. It is a matter of concession. ఇప్పుడు ఈ Clause '4' చెప్పినట్లుగా, ఉన్నటువంటి భూములకు ఇందులో concession దొరకదు అని చెప్పి దాని క్రింద రాదు. అంటే concession తప్పకుండా దొరుకుతుంది అనేది చాలా స్పష్టముగా చెప్పబడింది. Select Committee లో చాలా విపులంగా చర్చ జరిగింది. ఇంతకన్నా ప్రభుత్వము ముందుకు పోలేదు

It is not taxation. It is a matter of concession. ఇప్పుడు ఎవరైన భోజనం పెడితే, భోజనం చేసి తాంబూలం యివ్వలేదని తిడతారా?

(శ్రీ) టి. నాగిరెడ్డి :— భోజనానికి నలుగురు వస్తే, ఇద్దరికి పెట్టి ఇద్దరికి పెట్టకుండా ప్రక్కన కూర్చోపెడితే, పాపం వారి నోట్లో నీళ్లు ఊరవూ?

(శ్రీ) వి. బి. రాజు :— అట్లా గాదు. It is a matter of principle అధ్యక్షా! Cessess గాని, water రేటు గాని—Element of water రేటు దీనిలో ఉంది. Social Justice క్రింద ఈ విషయం చెప్పటం లేదు. అది చేసినట్లయితే చాలా దూరం పోతుంది. ఆ బండి అక్కడ ఆగేది కాదు. ఒకవేళ భవిష్యత్తులో ఇవ్వాలంటే చాలా ఆలోచించి ఇవ్వాలి. మేము పేద వాళ్లకి వ్యతిరేకం అని ఎవరైనా ప్రచారం చేస్తే, వారు ద్రోహం చేసిన వారు అవుతారు. మీరు ఎప్పుడూ divide and rule అంటారు. కాని మాది unite and rule. మిమ్ములనందరిని unite చేసి Rule చేస్తున్నాం. It is not divide and rule.

(Mr. Speaker in the Chair)

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చెప్పింది ఎట్లా ఉందంటే, మా ఇంటిలో ఊరికే వే భోజనం పెడతాం గాని, అడా పెట్టి విస్తరికొని తెచ్చుకో అన్నట్లుంది. ఊరికే cess యివ్వండి అంటే ఇస్తాం అంటే ఎట్లాగండి.

(శ్రీ) వి. బి. రాజు :— ఈ Wet Land విషయంలో నాగిరెడ్డి గారితో committe లో కూడా చెప్పి ఉన్నాను. దీనిలో చాలా implications ఉన్నాయి. లచ్చన్న గారు కూడా అన్నారు. Dry land కి మొత్తం తీసి పారేయండి అన్నారు. Water మీద తీసుకోండి అన్నారు. దానికి, దీనికి contradict అవుతుంది. ఎవ్వరికి కూడా సమాధానం చెప్పలేం. ముఖప్రీతి కోసం popularity కోసం, ఇచ్చాం అని ఒప్పుకోవటం కాదు. దానిలో basic principles ఎన్నో ఉన్నాయి. రెండవది cessess మనవి కావు. ఇదండా, ఎవరిదో మనం దానం చేసినట్లు, పంచాయతీ Act క్రింద ఉంటే, ఈ బిల్లు క్రింద మనం తీసివేయటం, నాగిరెడ్డి. రాజేశ్వరరావు గార్కి లేక పోవచ్చుగాని, రత్నసభాపతి, పురుషోత్తమరావు, రామనాథం గార్కి కూడా విశ్వాసం లేదంటే ఒప్పుకోను. నా దృష్టిలో, ఆ భూమికి, అడా లేక బేడ యిచ్చి, రశీదు వాడి చేతిలో వుంటే, అది వాడికి రక్షగా అవుతుంది. ఈ బంజరు భూములను వాళ్లందరికి పంచాలని ప్రభుత్వం మొత్తు కొంటోంది. లేక పోతే బలవంతులు దాన్ని లాక్కొంటారు. ముందర వాళ్లకి D. Form పట్టాలు యిచ్చి వేయాలని అంటూ ఉంటే, వాళ్లకి ఇంకా తొందరగా అందటం లేదని మరీ విమర్శించారు ఈవాటికీ గ్రామాలలో నూటికిపదిమంది చదువు రానివాళ్లు ఉన్నారు. అటువంటప్పుడు వాళ్లకి ఒక రశీదుగాని, పట్టాగాని, ఉంటే, అది వాళ్ల రక్షణకి పని చేస్తుంది. We do not want to leave the peseantry in the lands of small Petty Officers. That is our conviction. We want to stand by them

and we want to save them. అటువంటి పరిస్థితులలో, ఇది అంతా కొట్టి పారవేయటం అంటే. ఎవరి భూమి ఏదో ఎట్లా చెప్పటం, డబ్బు పెట్టటమే పెద్ద evidence కాదు. ఈ దృష్టిలో ఆ cess కోసం అయినా, ఆ గ్రామాధికార్ల దగ్గరకు ఆ రైతు పోతాడు. రశీదు తెచ్చుకొంటాడు. Cesses కూడా లేకపోతే, ఆ రైతు పోనేపోడు. పానుగంటి పిచ్చయ్యగారు కూడా వట్వారీవని చేశాడు. పళ్ళేళ్లు కూడా ఇచ్చుట చాలామంది ఉండవచ్చు. మీకు అందరికీ తెలుసు. అడంగల్లో ఒక కాలం ఉంటుంది ఈ సంవత్సరం ఈభూమిని ఎవ్వరు వ్యవసాయం చేశారు. ఎవరి కబ్జాక్రింద ఉంది. ఈరైతు అక్కడకుపోతే, రశీదు ఆతడి బావమరది పేర రశీదువ్రాస్తూ ఉంటాడు. ఒక 10 సంవత్సరాలు అట్లాగే చేస్తాడు. అందుచేత ఈ ప్రమాదాలు ఉన్నాయి. ఈవాళకూడా అట్లా చేస్తున్నారంటే, మీరు ఇంకా అవకాశం ఇస్తున్నారన్నమాట. రైతులను తీసుకువచ్చి వీళ్ళ మెహర్బానీ క్రింద mercy క్రింద పడవేయకూడదు. Cesses పంచాయతీకి పోయేవి. ఇక్కడ తీసుకొనేదిలేదు. దీనిని చర్చించి, చర్చించి దూరదృష్టితో ఈ concession ఇవ్వగలిగింది. ఇది మొట్టమొదటి మెట్టు. ఇంకా అనేక రకాలుగా ఈ concessions ఉన్నాయి. Fertilizer లో గనుక 10% , 15% తగ్గిస్తే ఎంత వస్తుంది లేదా వాళ్లకి సరసమైన రేటుకోసం అని, రేపు వచ్చేసంటకు కొంచం పెంచండి మీకు తెలుసు. ధాన్యం ధరవచ్చినప్పుడు పెంచాలని అంటారు. మరల హైదరాబాదులో Sultan Bazar లో మీటింగు పెట్టి ధరలు పెంచరని చెబుతారు. పోయి విశాలాంధ్ర, జనశక్తిలో వేస్తారు కాని మాకు ఉన్న చిన్న కాగితాల్లో మేము వ్రాసుకోవాలి. ఇంతకన్నా ఎక్కువ concession ఇచ్చేది లేదు. చెప్పవలసింది committee లో కూడా చెప్పాం. ఇంతకన్నా ఇచ్చేది ఈ clause ని ఏకగ్రీవంగా pass చేయాలని కోరుతున్నాను.

(శ్రీ టి. నాగిరెడ్డి:—మంత్రిగారు ఇప్పుడు కొంచం ఒప్పుకొవేట్లుఉన్నారు.

(శ్రీ వి. బి. రాజు:—మేము ఏమీ ఆట్లా మొండికేసి కూర్చోలేదు. దీనిలో ఒక కోటి రూపాయలు తీసుకున్నాం.

మిస్టర్ స్పీకర్:—ఆయన చేయగలిగింది చేశారు. అంతే.

(శ్రీ టి. నాగిరెడ్డి:—ఒకటి మాత్రం ఏం ఆలోచించి వదిలిపెట్టారండి. దానికి amendment మేము పెట్టలేదు. Wet land కి 10 రూపాయలు వదలి పెట్టవచ్చు. Wet land మీద ఉన్నటు వంటి ఆ dry rate తీసివేస్తాం అనుకొన్నాం గదా ఒకసారి దానికి లెక్కలు తయారుచేయడానికి మీరు పూనుకొన్నారు గదా! Atleast why not we do that? A minimum of the minimum.

(శ్రీ వి. బి. రాజు:— ఇదంతా ముఖ్యమంత్రిగారితో చర్చించిన తర్వాతనే....

(శ్రీ టి. నాగిరెడ్డి:— Concession ఇచ్చేది మీభాగము, తీసివేసేది ఆయన భాగమా?

శ్రీ వి. వి. రాజు:— Dry element తీసివేస్తే, అసలు దానిని వగుల గొట్టటమే కష్టం. 5 ఎకరాలు మాగాణి ఉన్నవాడు ఉన్నదనుకోండి. He gets a concession. ఏమిన్యాయం అది? 5 ఎకరాలు మాగాణి చేసుకొనేవాడికి; మీరు ఎందుకు concession ఇవ్వాలి?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ 10 రూపాయిలు concession ఇదివరకు ఉన్నదాని ప్రకారం అయితే, 20 రూపాయిలు చేయాలి. ఆమధ్యలోన యినా వస్తారా మీరు. Amedments వస్తాయి? 15 రూపాయలకు అయినా మీరు agree అవుతారా?

మిస్టర్ స్పీకర్:—మధ్యే మార్గంగా వారు 15 రూ॥లు Suggest చేస్తున్నారు.

శ్రీ వి. వి. రాజు:— అధ్యక్షా! ఈ భారతదేశం, ఆంధ్రప్రదేశ్ కొన్ని వేల సంవత్సరాల పాటు ఉండేవి. చేయవలసింది చాలాఉంది. అప్పుడు చేసుకోవచ్చు.

Mr. Speaker :—I am now putting the amendments to vote.

The question is :

"in sub-clause (1) of clause 6 for the figure "1967" substitute the figure "1953".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

In sub-clause (1) of clause 6 for the expression "July, 1967" substitute the expression "July, 1962."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

In sub-clause (1) of clause 6 after the words "on all lands held by him" delete the rest of the sentence and add the following—

"upto 2½ standard acres shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of such lands held by him."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

In sub clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "2½ standard acres."

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "an amount equal to land revenue payable for the extent of three standard acres."

The amendment was negatived.

Mr. Speaker :—The question is

In sub-clause (1) of clause 6 for the words "amount not exceeding rueés ten" substitute the following "an amount equal to land revenue for the extent 4½ standard acress."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "not exceeding rupees ten" snbstitute the following "amount equal to land revenue payable to three standard acres in Andhra area and four standard acres in Rayalaseema area and 4½ acres in Telangana area."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "five standard acres."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "not exceeding ten standard acres."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "rupees fifteen"

The amendment was declared negatived.

Sri Ch. Rajeswararao pressed for division and the House then divided thus.

Ayes–18, Noes–81, Neutrals–1.

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "rupees twenty."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "Rupees twenty for Andhra area, rupees twenty five for Rayalaseema area and thirty for Telangana area."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "twenty five:"

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "rupees forty".

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 for the words "rupees ten" substitute the words "rupees fifty."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 after the words "towards land revenue" delate the rest of the sentence and add the following—

"assessed at 1953 rates of land revenue assessment, shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of lands held by him."

The amendment was declared negatived.

Sri T. Nagi Reddy :—Pressed for division and the House then divided:

Ayes–19, Noes–83, Neutrals–1.

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

In sub-clause (1) of clause 6 after the words "towards the land revenue" add the words "assessed at 1960 rates of land revenue assessment shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of the lands held by him."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 after the words "towards the land revenue" delete the words "and the additional land revenue."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 delete the word "dry".

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (1) of clause 6 after the word "dry" insert the words "and wet".

The amendment was declared negatived.

Sri T. Nagi Reddy pressed for division and the House then divided:

Ayes-21, Noes-85, Neutrals-1.

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

Add the following at the end of sub-clause (1) of clause 6—

"including the cess thereon."

The amendment was declared negatived.

Sri Vavilala Gopalakrishnayya pressed for division and the House then divided:

Ayes-22, Noes-85, Neutrals-1.

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

Add the following proviso at the end of sub-clause (1) of clause 6.

"Provided that for the purpose of calculation of the aggregate amount referred to above, the village shall be the unit."

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

For sub-clause (1) of clause 6 substitute the following—

Every pattadar, who is liable to pay for the Fasli year which commenced on the first day of July, 1967, or for any subsequent fasli year, on all the lands held by him, an aggregate amount not exceeding rupees ten towards the land revenue shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of all the lands held by him."

The amendment was negatived.

Mr. Speaker :— The question is

In sub-clause (2) of clause 6 delete the word "dry"

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (2) of clause 6 after the words "dry" insert the words "and wet".

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In sub-clause (2) of clause 6 for the word "Tahsildar" substitute the words "Revenue Divisional Officer"

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

Delete sub-clause (3) of clause 6.

The amendment was negatived,

Mr. Speaker :— The question is

Delate the explanation I in clause 6.

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

Delete the explanations in clause 6.

The amendment was negatived.

Mr. Speaker :— The question is:

In explanation I to clause 6 of the said Bill and the expression "other than a source of irrigation specified in sub-section (1) of section 4 at the end;

The amendment was adopted.

Mr. Speaker :— The question is:

That clause 6, as amended, do stand part of the Bill.

The motion was adopted.

Clause 6, as amended, was added to the Bill.

Clause 7.

Sri A. Madhava Rao :— Mr. Speaker, Sir, I beg to move:

In sub-clause (2) of clause 7 after the word "Tahsildar" insert the word "with reference to the village accounts."

Add the following at the end of sub-clause (3) of clause 7.

"After recording evidence required therefor and that the same shall be communicated to the party by registered post acknowledgement due."

Mr. Speaker :— Amendments moved.

Sri G. Sivaiah :— Mr. Speaker, Sir, I beg to move:

In sub-clause (3) of clause 7 for the words "thirty days" substitute the words "farty five days."

Mr. Speaker :— Amendment moved.

Sri. T. Nagi Reddy:— Mr. Speaker, Sir, I beg to move

In Sub-Clause (3) of clause 7 for The words " thirty days" Substitute the words " sixty days"

Mr. Speaker:—Amendment moved:

Sri G. Latchanna :—Mr. Speaker, Sir I beg to move:

In sub-clause (3) of Clause 7 for the words "thirty days" substitute the words "sixty days."

Mr. Speaker :— Amendment moved.

(శ్రీ) వి. రత్నసభాపతి :— అధ్యక్షా, ఈ amendment కూడా చాలా చిన్నది. దీంట్లో ఒక ప్రమాదం ఉన్నది. 30 రోజులు notice ఇచ్చారు. ఇది వరకు, Estates Abolition Act యొక్క అనుభవము చూస్తే, వాళ్లకు నోటీసు తెచ్చేటప్పటికి 30 రోజులు అయిపోతుంది. అప్పుడు ఆసలు notice చేరకుండానె proceedings చేసేటటువంటి వ్యవహారం ఒకటి జరుగుతూ ఉన్నది. కనుక ఆ notice ఆ మనిషి పైన serve చేయాలని తరువాత notice time 60 రోజులు ఇవ్వాలని ఒక amendment పెట్టాము. దానికి Select Committee లో ఏమో ఆ notice serve కావడానికి ఒప్పుకొన్నారు. ఈ 60 రోజులు అనేది కూడా మంత్రిగారు ఒప్పుకొన్నారంటె రైతుకు చాలా relief వస్తుంది. ఆ time limit లోపల appeal చేసుకోడానికి అన్యాయం జరిగిందంటె, ఆ అన్యాయాన్ని సర్దుకోడానికి ప్రభుత్వానికి, రైతుకు అవకాశం వస్తుంది. అనే ఉద్దేశంతో ఈ amendment ప్రతిపాదించినాము. దీనిపైన చర్చకూడా జరిగింది మంత్రిగారికి ఇందులో objection ఉండదని నేను అనుకొంటాను, accept చేస్తారని అనుకొంటాను. ఎందుకంటె సామాన్యంగా ఇదివరకు Assistant Settlement officer వాళ్లు చేస్తున్నటువంటి వద్దతి మనకు తెలుసు. అదే విధంగా ఈ notice లో వాళ్లకు చెందుతాయని నమ్మకం ఇప్పటికి కూడా లేదు. చాలా instances లో చేరకుండా పోవడం జరిగింది. దానివల్ల రైతుకు నష్టం కలుగుతుంది. కనుక కనీసం 60 రోజులు అయిన time ఇవ్వాలని. Notice serve చేసిన తరువాత తహశీల్దారు వద్దగాని, R. D. O. వద్దగాని appeal చేసుకోవలసి యుంటుంది. అందువల్ల 30 రోజులు చాలదు, చాలా తక్కువ, notice ముట్టకుండా పోతూ ఉన్నది.

Sri G. Sivayya:— Mr. Speaker, Sir. This is a very small amendment. While generally the Revenue authorities are serving the notices to the Pattadars either by tom tom or any such thing, this period of 30 days is very small becacse there are many politics in the villages some village officers though they know the need to serve to ordinary pattadars, they won't serve it and it will be difficult for pattadar to come to the Tahsildar with a petition within the 30 days.

If it is extended by 45 days, my amendment is only for 45 days, atleast if it is extended by another 15 days there will be some discus sion in the village and one after another they will try to reach the Tahsildar. Therefore, the time may be extended to atleast 45 days.

There is another difficulty also there Mr. Speaker, Sir. Under Section 5 of the Limitation Act it will be difficult for every pattadar to file a petition under Sec 5 of the Limltation Act praying the Tahsildar to condone the delay and all such things. So, these Sections have to be operated on these lines. If it is extended from 30 days to 45 days it will be very convenient for the Agriculturists.

(శ్రీ) వి. బి. రాజు:- అధ్యక్షా, మొట్టమొదట బిల్లుప్రవేశ పెట్టినప్పుడు దాంట్లో ఇలావున్నది. " Any person interested and objecting to the land revenue or the additional land revenue specified in the notice may

make an application in writing to the Tahsildar within thirty day. from the date of communication of the notice to him". The word 'communication to' have been replaced 'from the date of service on him'. This improvement, the Committee had made after long deliberation. That is the Committee wanted to make sure that the service is actually served on him and the pattadar is in the know of it and that notice has been served and from that date it is thirty days. It is not merely communication. Communication may mean anything. Despatch may mean anything. Therefore, it has been actually immensely improved and it is very difficult ... The notice has to be issued then his counter has got to be filed and then it has to be heard and again a decision has to be given. All these are there. After due consideration this improvement has been made and I am sure the hon. Members will not press their amendments because, I should say this has been done almost unanimously in the Committee.

(శ్రీ) ఆర్. మహానంద:—30 రోజులే యిచ్చినట్లయితే నోటీసు సర్వ్‌చేసిన తరువాత రైతులు చెప్పుకొనుటకు వ్రాయముచాలదు. రైతులకు అసలు విషయాలు తెలియవు. వారు ఎవరినో పట్టుకు తెలుసుకోవాలి. కనీసం 45 రోజులయిన ఉండాలి.

మిస్టర్ స్పీకర్ :— 30 Days from the date of service– అని చెబుతున్నారు కాబట్టి వ్రాయముఉంటుంది.

Mr. Speaker:— The question is :

"In sub-clause (3) of clause 7 for the words "thirty days" substitute the words "sixty days".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

" In sub-clause (2) of the Clause 7 after the word 'Tahsildar" insert the word "with reference to the village accounts".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"Add the following at the end of sub-clause (3) of clause 7.

"after recording evidence required therefor and that the same shall be communicated to the party by registered post acknowledgment due".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"In sub-clause (3) of clause 7 for the words " thirty days', substitute the words "forty five days".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"In sub-clause (3) of Clause 7 for the words " thirty days" substitute the words "sixty days".

The amendment was negatived.

Mr. Speaker:— The question is:

"The Clause 7 do stand part of the Bill".

The motion was adopted.

Clause 7 was added to the Bill.

Clause 8

Sri R. Mahananda:— Sir, I beg to move:

" In clause 8 for the words "thirty days" substitute the words "sixty days".

Mr. Speaker:— Amendment moved.

Sri V. Ramarao:— Sir, I beg to move :

add the following at the end of clause 8—

"The R. D. O. may stay all further proceedings pending the disposal of appeal".

Mr. Speaker:— Amendment moved.

(Pause)

Mr. Speaker:— The question is :

"In clause 8 for the words "thirty days" substitute the words "sixty days."

The amendment was negatived.

Mr. Speaker:— The question is :

"Add the following at the end of clause 8 —

"The R. D. O. may stay all further proceedings pending the disposal of appeal."

The amendment was negatived.

Mr. Speaker:— The questions :

"That clause 8 do stand part of the Bill".

The motion was adopted.

Clause 8 was added to the Bill.

Clansc 9.

Sri B. Ratnasabhapathi & Sri T. Nagi Reddy:— Sir, I beg to move :

In clause 9 delete the words "additional land revenue".

Mr. Speaker:— Amendment moved.

(శ్రీ టి. నాగిరెడ్డి:— నాకూ సందేహం ఏమంటే—యీ క్లాజు ఉద్దేశం ఏమిటి ? ఇది పెట్టకపోతే చట్టములో ఉన్నట్లు అర్థం అవుతుందా కాదా ? మంత్రిగారికి భయం ఎందుకు ? ఇది పెట్టితేనే హక్కు ఉన్నది, లేకపోతే లేదనా?

He seems to be afraid of himself. He is not sure of his own powers, and therefore he seems to have come with this particular Clause. I cannot understand why this Clause should be here at all.

(శ్రీ) వి. బి. రాజు:— Legal formalities పూర్తిచేయాలి. అది నాగిరెడ్డిగారికి తెలియదా ?

(శ్రీ) టి. నాగిరెడ్డి:— ఇంతకుముందు ఎన్నడైనా చేసియుంటిమా మనం?

(శ్రీ) వి. బి. రాజు:— ఇది policy matter కాదుకదా ?

(శ్రీ) టి. నాగిరెడ్డి:— కాదులెండి.

(శ్రీ) వి. బి. రాజు:— మనకు వివాదం వచ్చినప్పుడు లాయరు ఏమిచెబితే అది కళ్లుమూసుకు వప్పుకోవాలి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— లాయరు చెప్పింది అంతా వప్పుకుంటే కొంప మునుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :— అందులో ఒక లాయరు ఒకవిధంగా చెబుతాడు, యింకొకలాయరు యింకొకవిధంగా చెబుతాడు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— అదే నేను చెప్పేది.

(శ్రీ) వి. బి. రాజు:— ప్రభుత్వానికి Legal Department, Advocate General—వారేదేవుళ్ళు !

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— Additional Assessment Act చేశాము. దానిలో యిట్లాంటి క్లాజు లేదు. ఇంతవరకు చేసినటువంటి Land Revenue Act లో లేదు. ఇప్పుడు ఎందుకువచ్చింది ?

(శ్రీ) వి. బి. రాజు:— ఇది ఉండటంవల్ల మీకు ఏమి నష్టం లేదుకదా ?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— వష్టమే — అనవసరమైనవన్ని ఉండటం.

(శ్రీ) వి. బి. రాజు:— ఇది ఉండటంవల్ల ఏమినష్టం ?

Mr Speaker:— The question is:

"In clause 9 delete the words "additional land revenue".

The Amendment was negatived.

Mr. Speaker:— The question is:

"That Clause 9 do stand part of the Bill".

The motion was adopted.

Clause 9 was added to the Bill.

CLAUSE 10

Sri Vavilala Gopala Krishnaiah:— Sir, I move;

"In Sub-clause (1) of, clause 10 after the word 'stand' insert the word 'completely' and delete the words after by such amount..... such land'

Mr. Speaker:— Amendment moved.

Sri Vavilala Gopalakrishnayya:— Sir, I beg to move:

'Add the words "and the cess thereon" at the end of sub-clause (1) of clause 10".

Mr. Speaker:- Amendment moved.

Sri T. Nagi Reddy:- Sir, I beg to move:

"In sub-clause (1) of clause 10 delete the rest of the words after the words "shall stand remitted".

Mr. Speaker:- Amendment moved.

Sri T. Nagi Reddy:— Sir, I beg to move:

"In sub-clause (1) of clause 10 after the words "under this Act" insert the words "and the cesses".

Mr. Speaker:- Amendment moved.

శ్రీ బి. రత్నసభాపతి:— అధ్యక్షా, ఇది రెమిషన్‌కు సంబంధించిన క్లాజు. Crops fail అయినప్పుడు రెమిషన్ యిచ్చే పరిస్థితి వస్తుంది. Remission నిర్ణయించడంలో grades ఉన్నవి—రెండు బస్తాలకు తక్కువ అయితే పూర్తి రెమిషన్, 4 బస్తాలు అయితే అర్ధ రెమిషన్. అంతకంటె పై పంట full crop అని ఆ విధంగా ఏవో రూల్సు ఉన్నవి. ఆ rules change చేయాల్సిన అవసరం ఉన్నది. కాని additional land revenue కు సంబంధించిన క్లాజులో, land revenue లో ఎంత proportion revenue యిస్తున్నామో ఆ proportional additional land revenue లో రెమిషన్ యివ్వాలన్నారు. మేము యిచ్చిన సవరణ ఏమంటే—land revenue లో ఎంత రెమిషన్ అయినా యివ్వండి, పంట రెండు బస్తాలకు తక్కువ ఉన్నప్పటికీ 4 బస్తాలకు తక్కువ ఉన్నప్పటికి మొత్తం additional land revenue అనేది సంపూర్ణంగా రెమిషన్ యిస్తే, రైతుకుయిచ్చే relief adequate గా ఉంటుందనే ఉద్దేశంతో యీ అమెండుమెంటు ప్రతిపాదించాము. మంత్రిగారు యీ [illegible] అమెండుమెంటునయినా వప్పుకుంటారని కోరుతున్నాను.

Sri T. Nagi Reddy:— My amendment is very small Sir, Because I do not like at any time a sentence which is too long. So, I wanted to reduce it and make it short and sweet. I am sure the Minister would agree to it. My amendment is delete all these words from by such amount which bars to the total additional land revenue to the end. This sentence will be sharp, short and also very clear. Then the sentence will read "where on account of total or part,

failure of crop, the land revenue has been remitted in respect of any land in accordence with such rules as may be prescribed, the additional land revenue payable in respect of such lands under this Act shall stand remitted". How beautifully it looks after that ? Therefore, it is reasonable also. If he does that, people in famine areas will always remember Mr. Raju for a long time.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇందాక మంత్రిగారు ఏమి చెప్పారంటే—సెస్సులు జనరల్ గా ఎగ్జంప్షన్ కు ఒప్పుకోము గాని—కరువు కాటకాలు వచ్చినప్పుడు మేము రెమిషన్ ఇస్తే సెస్సులు కూడ దాని ప్రపోర్షనేట్ గా తగ్గుతుంది అన్నారు. కాని ఆ మాట ఇందులో లేదు. మంత్రిగారు ఆ విషయం చెబితే, నా అమెండ్ మెంట్ పై మాట్లాడాలో అక్కరలేదో ఆలోచించు కొంటాను.

(శ్రీ) వి. బి. రాజు :—అది చెబితే మీ అమెండ్ మెంట్ విత్ డ్రా చేసుకోరు కదా?

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—మీరు వసూలు చేయము అంటే నా అమెండ్ మెంట్ ఎందుకు?

(శ్రీ) వి. బి. రాజు :—అధ్యక్షా, ఇపుడు "లాండ్ రెవిన్యూ," "ఎడిషనల్ లాండ్ రెవిన్యూ" అనేవి—ఇపుడు యీ బిల్లు మనం పాస్ చేసేంతవరకు ఆ మాటలేగాని—తర్వాత మొత్తం లాండ్ రెవిన్యూయే, ఎందుకంటె—యీ మధ్య యీ ఖర్మ కాండ జరిగింది కనుక దానికోసమని ఆ రెంటిని విడివిడిగా ఉంచాము. ఎక్స్ డైతే రెమిషన్ ఇస్తామో, ఎటువంటి రెమిషన్ ఇచ్చినా—యీ ఎడిషనల్ లాండ్ రెవిన్యూను కొట్టి పారేయండి అని మీ అమెండ్ మెంట్ లో అంటున్నారు. దానికి ఏమి కారణం ఉన్నది ? ఏమీ కారణం లేదు. ప్రపోర్షనెట్ గా సెస్సులు తగ్గించమని మీ దాంట్లో ఎక్కడా లేదే? మీరు తగ్గించమని చెప్పటం లేదు కదా?

Sri T. Nagi Reddy :—My amendment 124 reads as "In sub-clause (1) of clause 10 after the words "under this Act" insert the words "and the cesses".

Any reasonable man who comes from the famine area will immediately accept it.

Mr. Speaker :—The remission of additional land revenue shall be same thing as pro-rata.

(శ్రీ) వి. బి. రాజు :—25 పర్సెంట్ తగ్గించాము అనుకోండి. దీనిలో 25 పర్సెంట్ పోతుంది. దాంట్లోనూ పోతుంది. అది తగ్గి పోతుంది. క్లాజు కూడ ప్రపోర్షనేట్ గా తగ్గి పోతుంది. మిగిలింది 75 పర్సెంట్—అదిగాని; ఇదిగాని.

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పేదేమంటే కరెవిన్యూలో 50 పర్సెంట్ రెమిషన్ ఇచ్చినపుడు ఎడిషనల్ లాండ్ రెవిన్యూకూడ 50 పర్సెంట్ రెమిషన్ వస్తుంది; అంతేకదా?

(శ్రీ) వి. బి. రాజు :—అంతే, దీనికి 50 పర్సెంట్ రెమిషన్ ఆన్నప్పుడు, ఎడిషనల్ లాండ్ రెవిన్యూకు కూడ 50 పర్సెంట్ తగ్గుతుంది. గోపాలకృష్ణయ్య గారు కోరేది ఏమిటంటే—మీరు సెస్సులు కూడ ప్రోరేటా తగ్గించమని—అంటున్నారు. మేము చెప్పేది ఏమిటంటే—పెద్దవారు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు కనుక—మనం కాదనలేము యీ మాట. సెస్సెస్‌లో తగ్గించాలంటే—యీ బిల్లులో కాదిది. ఆ రెమిషన్ రూల్సులో—నేను ప్రభుత్వ పరంగా వాదన చేస్తున్నాను—దానికి అక్కడ మార్పు తీసుకు వచ్చి ప్రోరేటా కూడా సెసెస్ తగ్గిస్తాము.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—కాని యిది యీ బిల్లులోనే .....

(శ్రీ) వి. బి. రాజు :—వారు చెప్పింది ఒప్పుకొన్నా కూడ వదలి పెట్టరు....

Mr. Speaker :—Mr. Gopalakrishnaiah, to that extent you must be thankful to the Minister.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—థ్యాంక్స్ చెబుతున్నాము. కాని సెస్సులకు సంబంధించినంతవరకు యీ యాక్టులోనే—జిల్లా బోర్డ్సు యాక్టను కూడ అమెండ్ చేశాము.

(శ్రీ) వి. బి. రాజు :—ఎడ్మినిస్ట్రేషన్ ఒపీనియన్ లీగల్ ఒపినియన్ తీసుకొని నేను మాట్లాడుతున్నాను ఇపుడు పాలసీమేటర్ ఒప్పుకొన్నాము కదా. ఒక్క లీగల్ యాస్పెక్టు అంతే.....
The position has been made clear earlier that a provision for remission of cesses cannot be incorporated in this Bill and it needs the amendment of the District Board Act and Educational Act అని క్లియర్ గా ఒపినియన్‌గా వచ్చి నప్పుడు How can I dare to accept it here ?

Sri Vavilala Gopalakrishnaiah :—It is true Sir. In this Act we are amending the District Board Act as in Telengana and Andhra-తమరు కాస్త ఆరవసెక్షన్‌లో చూడండి ఉన్నదో, లేదో—

(శ్రీ) టి. వాగిరెడ్డి :—18 వ సెక్షన్‌లో మనం అమెండ్‌మెంట్ డిస్ట్రిక్టు బోర్డ్సు యాక్టు అని పెట్టి—అందులో ఏమి చెప్పాము ? "for the words 31 np. words18n.p.shall be substituted." అని అన్నాము. అదంతా దేనికి? సెస్సులకు కాదా ? సెస్సులకే మనం అమెండ్‌మెంట్ పెట్టి 31 నుండి 18 కి తగ్గిస్తున్నామని, తెలంగాణా డిస్ట్రిక్టు బోర్డ్సు యాక్టులో 31 న. పై. నుండి 28 వ. పైసకు సబ్‌స్టిట్యూట్ చేయమని మనం అమెండ్‌మెంట్ సెస్సులకు ఇందులోనే పెట్టాము కదా ? ఈ అమెండ్‌మెంట్‌కు మాత్రమే ఎందుకు సందేహం వచ్చింది ? మీరు హామీ ఇస్తే ఒప్పుకొంటాము, అది కాదు పాయింట్.

(శ్రీ) టి. సి. వెంకన్న—చీఫ్ మినిస్టర్ గారు, రెవిన్యూ మినిస్టర్ గారు సెలక్ట్ కమిటీలో ఇక్కడ కూడ ప్రామిస్ చేశారు. ఎందుకు వాగిరెడ్డి గారికి అనుమానం వచ్చిందో తెలియదు.

మిస్టర్ స్పీకర్ :—What he says stands to reason. If you do it here, Why not you do it there?

(శ్రీ) వి. బి. రాజు :—అధ్యక్షా, ఇదంతా రూల్సులో ఉంది. ఆ యాక్టు క్రింద రూల్సులో ఉంది. అక్కడ అమెండ్ చేయవలె. అది చేస్తామని ప్రభుత్వం ఒప్పుకొంటున్నది. ఇక్కడ చేస్తే ఏమి? అక్కడ చేస్తే ఏమి? ఎక్కడ చేసిన—ఒప్పుకొన్న తర్వాత యీ బిల్లు పాస్ చేసుకొని చంకన పెట్టుకొని వెళ్లి పోతానా?

(శ్రీ) టి. నాగిరెడ్డి :—మంగళసూత్రం పైమ్‌న కట్టేదానికి పైమ్ అయిపోయిన తర్వాత కట్టేదానికి బేధం లేదా?

(శ్రీ) వి. బి. రాజు :—రూల్సుక్రింద-

Mr. Speaker :—Even this amendment, it should be done only in that Act.

Strictly speaking, according to rules and law, it is only that Act, which should be amended.

(శ్రీ) వి. బి. రాజు :—అధ్యక్షా, నేను అదే మనవి చేశాను సెలక్ట్ కమిటీలో కూడ, అసలు ఇది ఇక్కడ రాకూడదు. 18 వక్లాజు కూడ ఆ యాక్టులో రావాలి. 62 యాక్టులో మెన్షన్ చేశారు కనుక—As a Member of the Government also I opposed it. అది ఉంచారు గనుక, ఇది కూడ ఉంచమని వారు చెబుతున్నారు. అటువంటప్పుడు ఇక రెండు యాక్టుస కంబైన్ చేద్దాము.

Mr. Speaker :—Now the Government have agreed.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—వారు ఒప్పుకొన్నారు, బాగానేఉంది. కాని తర్వాత ఏమి వస్తుందంటే—ఇపుడు ఇది స్టాట్యూట్‌లో ఉన్నది గనుక, దానిలో ఆ ఎగ్జంప్షన్ రాలేదు గనుక, మేము ఎందుకు ఇవ్వాలి—అని రేపు యీ లా డిపార్టుమెంట్ అడ్డం వస్తుంది.

They may say that it is not in the statute. అని అంటారేమో.

Mr. Speaker :—If necessary, they will also amend the Acts.

Sri V. B. Raju :—Certainly, for this purpose; if we want to amend we will amend it.

Sri T. Nagi Reddy :—I hope it will come into effect imediately i. e. from December 1967.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య :—వారు చెప్పిన దానికి వెనక్కు పోతారని గాని, అమలు జరపరని కాని కాదు. తర్వాత సెక్రిటేరియట్‌కు పోయి, సెక్రికల్ డిఫికల్టీ వచ్చిందని చెబుతారు. మనం అసలు యాక్టుయే ముట్టుకోకుండా ఉంటే-తమరు చెప్పి వట్లుగా-అది నిజమే; వారు చెప్పింది కరక్టే. మనం సెక్షన్లు మార్చుచేయ బూనితి దీనిలో పెట్టాము. దాంతో మనం డిస్ట్రిక్ట్‌బోర్డ్స్ యాక్టు అమెండ్

చేశామా? లేదా? The section of it already amended in this Act. So when we amend certain thing where is bar for other things?

(శ్రీ) వి. బి. రాజు:—ఒక యాక్టును, ఇంకో యాక్టు తర్వాత, సబ్‌సిక్వెంట్ యాక్టుద్వారా అమెండ్ చేయకూడదని లేదు.

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య:—మన శాసనసభలో ఒక యాక్టులో ఆరు యాక్ట్స్ అమెండ్ చేశారు.

(శ్రీ) వి. బి. రాజు:—చేయవచ్చును. నేనుకూడ అదే చెలుతున్నాను. చేయకూడదు అని ఏమీలేదు. కాని దానికి కూడ ఏదో మితం ఉన్నది.

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య:—కాని ఇక్కడ సెస్సులు ముట్టుకొన్నాము.

We have toehed the clause of cesses. When we did not touch the clause, we may not be able to do. But when we have touched this section of the cesses in Zilla Board Act, we are saying that it will be exempted.

(శ్రీ) వి. బి. రాజు:—అక్కడ అమెండ్ చేస్తామని చెప్పినపుడు అది ప్రభుత్వం ఒప్పుకొన్నప్పుడు ఇంకా దానిమీద ఎందుకు తర్జనభర్జన?

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య:—అక్కడ అమెండ్ చేయటానికి వీల్లులేదు. మళ్లీ యాక్టు వస్తేగాని వీలులేదు.

(శ్రీ) వి. బి. రాజు:—ఎందుకు?

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య:—మీరు యాక్టులేకుండా ఎట్లా చేస్తారు? ఈ యాక్టులో సెస్సులు వసూలు చేయమని ఇక్కడ అమెండుమెంట్ చేస్తున్నాము.

(శ్రీ) వి. బి. రాజు:—ప్రొరేటాగా ఆ రెమిషన్‌గా మెయిన్ యాక్టులో కాకుండా రూల్సులో అమెండ్‌మెంట్ చాలు అన్నారు.

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య:—ప్రొరేటా అన్నది మేజర్ యాక్టులో పెడుతున్నారు. దానికి ఎగ్జంప్షన్ - తగ్గించడానికి వీలున్నది అనేది రూల్సులో పెడతామంటున్నారు, లాండ్ రెవిన్యూకు, లాండ్ సెస్సులకు- యీ రెండింటికి కూడ దానిలో పెడతామంటే నాకు అభ్యంతరములేదు, మీరు లాండ్ రెవిన్యూవరకు యాక్టులో పెడుతున్నారు. లాండ్ సెస్సుకు వేరే పెడుతున్నారు. సెస్సులతో ఉన్నది వదలివేశారు, లాండ్ రెవిన్యూతో ఉన్నది పెట్టారు. తర్వాత అంటారు-నిజమే, అవుడు ఏదో అనుకొన్నాము. కాని తర్వాత డిఫికల్టీ వచ్చింది, Unless we amend the Act we may not be able to do it-- అని అంటారు. నాకు ఇంకా ఐదు నిమిషాలు టైమ్ ఇస్తే ఆ విధంగా జరిగిన ఉదాహరణలు చెప్పగలను. ఈ చిక్కులు వచ్చి తర్వాత ఇబ్బంది పడ్డాం.

They have completely accepted. As you said, we have to congratulate. But that congratulations must go on record.

Mr. Speaker:—The only point is whether that should be done in this Act or in the District Boards Act.

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య:— క్లాజు 6లో డిస్ట్రిక్ట్‌బోర్డుయాక్టు మనం ఆమెండ్ చేశాము. So far related to the cesses

శ్రీ వి. బి. రాజు:—ఇపుడు ప్రొపోర్షనేట్ సెస్సులలో డిడక్ట్ చేయడానికి that is covered by the rules under the District Board Act. Therefore the Government feels that by amending the rule it is quite sufficient.

Sri.Vavilala Gopala Krishnaiah:—How can it be?

Mr. Speaker:- You can say that in all cases the cesses leviable shall be proportionately so much.

Sri V. B. Raju:- Certainly. That is the intention, and that is the procedure not only in the rules, but in the Act also if necessary we shall do it.

Mr. Speaker:- I am asking the Government to do it.

Sri T. Nagi Reddy:- Yes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కాని యిక్కడ జరిగింది తమకు మనవి చేస్తున్నాను. Select Committee report లో 7వ పేజి చూడండి. "Clause 5 (3) (i) : The expression 'cess' means' (i) in relation to the Andhra area, the land cess leviable under section 78 of the Andhra Pradesh (Andhra Area) District Boards Act, 1920 and the education tax leviable under sub-section (2) of section 34 of the Andhra Pradesh (Andhra Area) Elementary Education Act, 1920 ;

(ii) in relation to the Telangana area, the local cess leviable under section 135 of the Andhra Pradesh (Telangana Area) District Boards Act, 1955." అని దానిలో వ్రాశారు. Section, it is said 'For purposes of this section and Section 11, the expression 'cess' means అని వ్రాస్తున్నారు. వ్రాసినప్పుడు ఈ cess దానిలో రాదు.

Mr. Speaker :— What I feel is, the purpose will be served if the amendment is made, if necessary, in the very Act itself which imposes this cess.

Sri V. B. Raju :— Even for Clause 11, we have to prepare rules actually for giving pro rata concession. Already rules have been framed for the cesses under the District Boards Act. If we can amend it there, it will be more appropriate.

Mr. Speaker :— You must do it in the Act also.

Sri V. B. Raju :— We shall get it examined. There is no difference of opinion in the policy position. It is a legal necessity. Where to do it is the point.

Mr. Speaker :— A similar clause 'Remission of Additional Land Revenue' can be made in the other Act also,

Sri Vavilala Gopalakrishnayya :— Sir, we must see that the purpose is achieved. That concession should be given, there is no difference. ఇప్పుడు తీసుకొన్నా లేపు వచ్చేటప్పటికి మేము ఏమి చేస్తాము అంటారు. ఆ మాటమీద ఆధారపడ్డాము. కాని amendment చేయక తప్పదు అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— The Government is giving an assurance that they are going to amend the Act also.

Sri V. B. Raju :— Immediately we are not going to collect cesses.

Sri Vavilala Gopalakrishnayya :— We entirely depend on the word of Sri V. B. Raju, the Minister for Revenue.

Sri V. B. Raju :— On the word of the Government.

Sri Vavilala Gopalakrishnayya :—You are giving the assurance as Revenue Minister but not as Government.

Mr. Speaker :— Once the assurance is given on behalf of the Government, it is the duty of the Government to see that it is implemented.

Sri V. B. Raju :— We have got a Committee on Assurances to safeguard these assurances.

Sri Vavilala Gopalakrishnayya :— I am not doubting the assurance given by the Minister, but at the same time I must point out that the assurances are not statutory obligations.

Sri T. Nagi Reddy :— He will disprove the doubts in December when we meet.

శ్రీ వి. బి. రాజు :— ఇంక దానికోసం ప్రమాణంచేసి చెప్పవలెనా, దేమునిపేరు చెప్పవలెనా ? ఏమిచేయాలి ?

Mr. Speaker :— The question is :

"In sub-clause (1) of clause 10, after the word 'stand' insert the word 'completely' and delete the words by such amount ..... such land.

The amendment was negatived.

Sri T. Nagi Reddy :— Sir, I beg leave of the House to withdraw my amendments.

The amendment was by leave of the House, withdrawn.

Sri Vavilala Gopalakrishnayya :— Sir, in view of the assurance given by the Minister I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

Mr. Speaker :— The question is :

"That Clause 10 do stand part of the Bill."

The motion was adopted.

Clause 10 was added to the Bill.

CLAUSE 11

Sri T. Nagi Reddy :— Sir, I move :

"In sub-clause (b) of Clause 11 after the words 'the pattadar' insert the words 'cxcept those pattadars who have been exempted from payment of land revenue and additional land revenue under clause 6."

Delete sub-clause (b) of clause 11."

"Add the following as sub-clause (c) of Clause 11-'if in the opinion of the Government the enforcement of clause (b) of this section causes undue hardship to a pattadar or class of pattadars, the Government by notification and for reasons recorded therein grant exemption from the liability to pay the balance".

Mr. Speaker :— Amendments moved.

Sri A. Madhava Rao :—Sir, I move :

"Add the following at the end of sub-clause (b) of clause11:—

'the Government shall love the right to waive the collection."

"Add the following as sub-clause (c) of Clause 11.—

'the Government shall have the right to pay off the excess revenue standing to his credit inspite of clauses (a) and (b)."

Mr. Speaker :—Amendments moved.

Sri B. Rathnasabhapathi :— Sir, I move :

"In clause 11, add the following as new sub-clause (2)"

'The amount refundable by the Government to the pattadar should be refundable to the person who paid it."

Mr. Speaker .— Amendment moved.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇదికూడ ఒకరకంగా చాల ప్రధానమైన clause. Retrospective effect కలిగినటువంటి clause. Retrospective effect కలిగిన ఈ clause లో యింత క్రితం లేనటువంటివి కొన్ని Select Committee లో చేర్చారు. Retrospective effect లోనే సెస్సులు కూడ వసూలు చేయబడతాయని, రెమిషన్ యివ్వబడతాయని, పది తక్కువ అయితే అది యివ్వబడతాయి అనేది చేర్చారు. The most dangerous clause in this section is clause (b)

"11 (b) Where the sum so paid is less than the said amount, the pattadar shall be liable to pay the balance in such manner and in such number of instalments as may be prescribed." ఇది సాధారణ పరిస్థితులలో అయితే పెద్ద ప్రమాదకరమైనది ఏమికాదు. దీనిని నేను

చూపించేటప్పటికి రాజుగారు యింకా average figures తీసుకుంటారని నాకు తెలుసు. వారికి average figures అంటే చాల యిష్టం. ఆ ప్రమేయమును ఎట్లా తగ్గించాలనో. ఈ నాలుగు రోజులు, ఆ Select Committee రోజులతో I was not able to do it. I hope he will leave it some time or other. At least he will have to do it now. ఈ క్లాజే అమలు జరిగితే ఎంత dangerous అంటే ఒక దృష్టాంతం చూపిస్తాను. తెలంగాణ జిల్లాలలో 1962 చట్టం ప్రకారం 50 ఎకరాలు అంతలోపు ఆయకట్టు కలిగినటువంటి tanks క్రింద Twelve Rupees was the highest amount that has been paid by the peasent అయితే ఈ చట్టం ప్రకారం the highest amount will come up to Rs. 32/-. It might be Rs. 30/-. ఇప్పుడు 35% మంచి 80% చేశాము. It might be thirty Rupees. ఎకరాకు 18 రూపాయలు ఎక్కువ యివ్వాల్సి వస్తుంది. ఎకరాకు 18 రూపాయలు ఎక్కువ యివ్వవలసియున్నది అంటే మనం 5 సంవత్సరాలకు లెక్క కట్టుకున్నట్లయితే ఎంత dangerous clause అనేది మనకు అర్థం అవుతుంది. Original గా యివ్వవలసింది 12 rupees. The excess will be eighteen, i.e. 1½ times more than the original payment that has already been made. మంత్రిగారు హామి యిచ్చారు. ఆ హామి I take it seriously. Excess Pay చేయవలసివస్తే, in toto, మొత్తం మీద ఒక్కొక్క ఎకరాకు, వేరువేరుగా కాకుండా మొత్తంమీద రైతు చెల్లించిన దానికన్న ఎక్కువ pay చేయవలసి వస్తే, ఆ ఎక్కువ మేము వసూలు చేయము అని హామి యిచ్చారు. If that is true and if I were to take it as a serious assurance that has been given to the House, then there should not be any trouble to withdraw that clause, viz. "where the sum so paid is less than the said amount, the pattadar shall be liable to pay the balance in such manner and in such number of instalments as may be prescribed." Then it becomes unnecessary. అది తెలంగాణకు సంబంధించినంతవరకు నేను మీ ముందు పెట్టే సమస్య. ఇక రెండో సమస్య మీ దృష్టికి తీసుకురావలసియున్నది. ఈ clause వల్ల మనకు అర్థం కాబోయే టటువంటిది-4 జిల్లాలలో చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలో average లెక్కల ప్రకారం, ఏ లెక్కల ప్రకారం ప్రభుత్వం తీసుకొన్నా సంవత్సరానికి రూ. 11,56,000 లు అదనంగా చెల్లించవలసివస్తుంది అనేది ప్రభుత్వం వారి లెక్కల ద్వారానే తేలి ఉన్నది. Select Committee కి వారు సమర్పించిన లెక్కలలో సంవత్సరానికి రూ. 11,56,000 రాయలసీమ 4 జిల్లాలలో ఎక్కువ అవుతుంది. 5 సంవత్సరాలుగా లెక్క కట్టుకుంటే అది దాదాపు 66 లక్షల రూపాయల వరకు రైతాంగం అదనంగా చెల్లించుకవలసి వస్తుంది because of the Restrospective effect. వసూలు చేయనని ఆయన అంగీకరించారు. I am always afraid of the assurance which is generally incorporated in any Act. Whether he has incorporated it in the manner I have suggested by deleting that sub-clause, has to be seen.

(శ్రీ వి. వి. రాజు :—అధ్యక్షా, యీ క్లాజు చాలా ముఖ్యమైనటువంటిది.

మిష్టర్ స్పీకర్ :—ఈ శాసనం అమలులోకి వచ్చినతరువాత ప్రభుత్వం గనుక రిఫండ్ యివ్వవలసిన పరిస్థితి వస్తే అది దరిమిలా చెల్లించవలసివచ్చేదానికి జమకట్టుకోవచ్చు; ఒకవేళ రైతే యివ్వవలసిన పరిస్థితివస్తే అప్పుడేమిటి చేయడం?

(శ్రీ) వి. బి. రాజు :—దానిక్రిందకూ వచ్చేవారున్నారు. వారిని తప్పించాలని కూడా నాగిరెడ్డిగారి అభిప్రాయం కాదనుకుంటాను. కొంతమంది నాలుగు పంవత్సరాలనుండి కట్టలేదు. ఈ క్లాజు ఎందుకు యిక్కడ పొందుపరచడం జరుగుతున్నదంటే—కట్టవలసినవారినుండి వారికి యిబ్బందికలిగేట్లు ఒక్కసారే కట్టమనడం కాకుండా ఎటువంటి యిబ్బంది కలుగకుండావుండేటట్లుగా అయా పరిస్థితుల ప్రకారం తీసుకోవలసినదిగా సూచిస్తూ దీనిని పొందుపరచడం జరుగుతున్నది. ఇందులో రైతులకు ఎటువంటి యిబ్బందికూడా కలుగకుండా చూడాలనే ఉద్దేశంతోనే చేయడం జరుగుతున్నది; కనుక సవరణపై ప్రెస్ చేయవద్దని నేను మనవి జేస్తున్నాను.

(శ్రీ) బి. రత్నసభాపతి :—పైన సెస్‌లు అని యాడ్ చేయలేదు. ఇక్కడ ఎందుకని యాడ్ చేస్తున్నారు?

(శ్రీ) వి.బి. రాజు :—చెప్పాను. తిరిగి అనుమానంరాకుండా వుండడానికి వెనక వసూలుచేశామోనని. సెలెక్టుకమిటీలో సెస్సులు, రెమిషన్లు యీ మొదలైన విషయాలన్నింటినీ గూర్చి దీర్ఘంగా చర్చించడం జరిగింది. అన్ని విషయాలమీ దృష్టిలో పెట్టుకునే దీనిని తీసురావడం జరిగిందని మనవి జేస్తున్నాను.

Mr. Speaker :—I will now put the amendments to vote of the House.

The question is :

"In sub-clause (b) of clause 11 after the words 'the pattadar' insert the words 'except those pattedars who have been exempted from payment of land revenue and additional land revenue under clause 6.''

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"Delete sub-clause (b) of clause 11."

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"Add the following as sub-clause (c) of clause 11—

'if in the opinion of the Government the enforcement of clause (b) of this section causes undue hardship to a pattedar or class of pattedars, the Government by notification and for reasons recorded therein grant exemption from the liability to pay the balance.''

The amendment was negatived.

Mr. Speaker :— The question is : ఈ కంప్యూటేషన్

"Add the following at the end of sub-clause (b) of Clau.. ఈ క్లాసిన

'the Government shall have the right to waive the collection.

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

Add the following as sub-clause (c) of clause 11—

'the Government shall have the right to pay off the excess revenue standing to his credit in spite of clauses (a) and (b)."

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

'In clause 11 add the following as new sub-clause (2)—

The amount refundable by the Government to the patt edar should be refundable to the person who paid it.'

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That clause 11 do stand part of the Bill."

The motion was adopted.

Clause 11 was added to the Bill.

Clause 12

Sri V. Rama Rao :—Sir, I move ;

" In clause 12, before the words 'Board of Revenue' insert the word 'Government'.

" Add the following at the end of clause 12 before the proviso

' and they may also grant stay pending the disposal of such revision."

Mr. Speaker :—Amendments moved :

(Pause)

Mr. Speaker :—The question is ;

" In clause 12, before the words 'Board of Revenue' insert the word 'Government".

"Add the following at the end of clause 12 before the proviso–

'and they may also grant stay pending the disposal of such revision.".

The amendments were negatived.

Mr. Speaker ;—The suestion is :

" That Clause 12 do stand part of the Bill."

The motion was adopted.

Clause 12 was added to the Bill.

CLAUSE 13

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I move :

" Delete clause 13."

Mr Speaker :—Amendment moved.

Sri B. Ratnasabhapathi :—Sir, I move :

" Delete clause 13."

Mr. Speaker :—Amendment moved.

Sri B. Ratnasabhapathi —Sir, I move :

"In sub-clause (I) of Clause I3 delete the words ' and shall be deemed always to have had' and also the words ' and all land revenue levied and collected — — — under the authority of law."

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ) బి. రత్నసభాపతి :—అధ్యక్షా, అసలు యీ క్లాజు ఎందుకువచ్చిందో నాకు అర్థంకాలేదు. బోర్డు స్టాండింగ్ ఆర్డర్ కష్టమరీలాగా తీసుకుంటూ మన్నారు; అంటూ మళ్లీ రైట్ తీసుకుంటున్నారు. కస్టమరీలాలో బోర్డు స్టాండింగ్ ఆర్డర్సుకు గనుక లీగల్‌గా బేస్ లేకపోయినట్లయితే యీ సర్వే సెటిల్మెంట్స్‌కు లీగల్‌గా బేస్ వుంటుందో వుండదో నాకు అర్థం కావడంలేదు.

(శ్రీ) వి. బి. రాజు :—హైకోర్టులో పెద్దలు యీ విషయాలన్నింటికి సంబంధించి వ్యాఖ్యానం చేసి వదిలిపెట్టారు. దానిని పట్టుకుని.....

(శ్రీ) బి. రత్నసభాపతి :—ఆ విషయం తప్పకుండా గమనించవలసి వుంటుంది. లెజిస్లేటివ్ శాంక్షన్ అనేది—బోర్డు స్టాండింగ్ ఆర్డర్సు లేనప్పుడు ఆ సర్వే సెటిల్మెంట్సుకు ఏమి బేస్ వుంటుంది? లెజిస్లేటివ్ శాంక్షన్ బోర్డు స్టాండింగ్ ఆర్డర్సుకు లేనప్పుడు—ఆ విషయం గమనించాలని కోరుతున్నాను. అంతేగాని అక్కడ హారు వ్యాఖ్యానం చేశారు కాబట్టి యిక్కడ మేమీ డౌట్స్ అన్నీ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నామనుకోవడానికి వీలులేదు. ఆ విషయాన్నికూడా క్లియర్ చెయ్యవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) వి. బి. రాజు.— ఒక సబ్జెక్ట్ విషయంలో రత్నసభాపతి గారు కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. ఇంతవరకు జరిగిన పనంతా బోర్డు స్టాండింగు ఆర్డరుల వల్ల, సెటిల్మెంటు నోటిఫికేషనులవల్ల, ఇంకా ఇతర మార్గాలవల్ల పన్ను వసూలు చేసిన కార్యక్రమమంతా శాస్త్రీయంగావే చేయబడిందని ఒక ముద్ర వేయడం. ఎందుకంటే—గడిగడికి కోర్టుకు పోతామని బెదిరిస్తున్నారు కాబట్టి ఒకవేళ పోతే దీనివంతా ఎందుకు ఎక్స్‌పోజ్ చేయాలని—as an abundant caution, as a precaution, this has been incorporated under the advice of legal experts.

(శ్రీ) బి. రత్నసభాపతి:— ఆ సర్వే సెటిల్మెంటుకూడ శాస్త్రీయంగానే చేశారో, చేయలేదో అదికూడ ఓవర్ పోమేపీ ఫీరియడ్స్. యియర్స్ జరిగింది.

అందువల్ల ప్రైసెస్ వేరియేషను చాల వున్నది. డిస్పారిటీ ఇన్ కంప్యూటేషన్ ఆఫ్ ప్రైసెస్, ఫర్టిలిటీ ఆఫ్ సాయిల్ వుంది. హైకోర్టులో కేసు కొట్టేసిన తరువాత రెవిన్యూ బోర్డు ద్వారా ఎంక్వయిరీ చేయించారు.

Sri V. B. Raju:—The clause begins for the removal of doubts. There is no ambiguity.

Sri B. Ratnasabhapathi:—The clause begins for the removal of doubts. Let us take legislative sanction by this clause. డౌట్ వచ్చింది కనుక లెజిస్లేటివ్ శాంక్షను లేదు కనుక లెజిస్లేటివ్ శాంక్షను యీ క్లాజువల్ల తీసుకుందాము అంటున్నారు. లెజిస్లేటివ్ శాంక్షను అన్నది సర్వే అండ్ సెటిల్మెంట్సులోకూడ లేదు. అందువల్ల సర్వే సెటిల్మెంట్సు ఇప్పుడు మళ్లా చేయవలసివుంటుంది. అది చేస్తేనేగాని యీ బిల్లుకు శాంక్షను రాదు.

You have got to do survey and settlement once again.

You are basing the entire classification and assessment of rates on the survey and settlement done some 50 to 60 years back.

Sri V. B. Raju:— What is your point?

Mr. Speaker:— His point is, in the past land revenue was based and collected on the basis of settlement notifications issued under Board's standing orders. Unless those things are validated, the question of collecting land revenue does not arise.

Sri V. B. Raju:— It is only to remove those doubts that this clause is being incorporated now.

Mr. Speaker:— In the past, land revenue was based on.....

(శ్రీ) వి. బి. రాజు:—సర్వే చేసిన తరువాత సెటిల్మెంటు ద్వారా లాండ్ రెవిన్యూ డిటర్మిన్ చేశారు. ఆ ప్రకారం జరిగినదానివెనుక ప్లాట్యూట్ లా లేదు. ఆ నోటిఫికేషన్సు వెనుక ప్లాట్యూట్ లా లేదు—సైక్వారీ విషయం ఆఫ్ ఆంధ్ర ఏరియా. ప్లాట్యూట్ లా లేదు కనుక లెకువా వుందని ఎవరైనా అంటే లేదు. దీనివల్ల వాలిడేట్ చేస్తున్నాము అంటున్నాము.

Mr. Speaker:—That is what I am saying.

(శ్రీ) వి. రత్నసభాపతి:—హైకోర్టు దీనిపైనవే కొట్టేసింది. కొట్టేయడానికి చాల కారణాలలో ఇదికూడ ఒకటి. దీనిమీద బేస్ అయిన ఆక్టు కొట్టేసింది. అది పోయిన తరువాత దీనికి శాంక్షను ఎట్లా వస్తుంది?

Sri V. B. Raju:— That was not based on these things. It was struck off for independent reasons.

(శ్రీ) వి. రత్నసభాపతి:— ఆ బోర్డు స్టాండింగు ఆర్డరు అన్ని దీనిమీద ఆధారపడినవేకదా.

Mr. Speaker:— The 1962 Additional Assessment Act was set aside, but not the original right to collect land revenue.

శ్రీ బి. రత్నసభాపతి:—హైకోర్టువారు కొట్టేసిన తరువాత బోర్డుద్వారా ఒక ఎంక్వయిరీ చేయించారు. ఎందుకు చేయవలసి వచ్చింది? A new method of settlement on the grain out-put on the land.

Sri V. B. Raju:— That is a different thing.

Sri B. Ratnasabhapathi:— They had doubts about the legal sanctity behind the survey and settlement. That is why the Board of Revenue had to go through the whole question of cesses and rates.

Mr. Speaker:— What is it you are suggesting now ?

శ్రీ బి. రత్నసభాపతి:— అందువల్ల యీ క్లాజు కొట్టేయమని చెబుతున్నాము. సర్వే అండ్ సెటిల్మెంటు మళ్లా చేయించాలి.

మిస్టర్ స్పీకర్:— ఈ క్లాజంతా కొట్టేస్తే —You will have very good reasons for questioning this Act in the High Court.

శ్రీ వి. బి. రాజు:— అంతు తెలిసితప్పువారం కాదు. We know what exactly the hon. Member is up to.

శ్రీ బి. రత్నసభాపతి:— ఈ క్లాజు వున్నా లేకపోయినా కోర్టుకు పోతున్నారు అమకోండి. ఈ సెటిల్మెంటు మళ్లా చేయిస్తారా?

Sri V. B. Raju:— It has nothing to do with this clause. What he is referring to is an entirely different proposition and different activity.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— ఈ సమస్యపై సెలక్టు కమిటీలో చాలా చర్చ జరిగింది. ఎలిమెంట్ ప్రికాషను కోసం మంత్రిగారు ఇది పెట్టుకున్నారు. అయితే ఒక విషయం గమనించవలసివుంది. శాసనసభ శాసనాలు చేసేటప్పుడు దేశంలోని హైకోర్టులు, సుప్రీం కోర్టు చేస్తున్న విమర్శలను కూడ గమనంలో పెట్టుకొని చక్కని శాసనాలు రూపొందించుకునే విధంగా శాసనసభలకు తగినవిధంగా వుండాలి. గౌరవంగా శాసనాలు చేసే శక్తి సామర్థ్యాలు వున్నాయని చాటుకునే పద్ధతిలో వుండాలనేది నేను తమకు ప్రత్యేకంగా మనవి చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వం తమ అవసరాలకోసం, సేవ్ చేసుకోడానికి ఒక క్లాజు పెట్టడంలో పెట్టుకోవచ్చుగాక. అది ఒకసారి ఆపందర్భంగా, అసంబద్ధంగా వుండడంవల్ల టెక్నికల్‌గా కొట్టేయవచ్చు. ఇప్పుడు యీ క్లాజు యిక్కడ తీసేయాలనికూడ నేను అనడంలేదు. జరిగేది జరుగుతుంది. ఆంధ్రలో సెటిల్మెంటు విషయం—మనకూడ సెటిల్మెంటులో అవ్వలేదు, కొన్ని రూల్సు ప్రకారం జరిగింది. బాంబే సిస్టం ప్రకారం తెలంగాణాలో సెటిల్మెంటు జరిగింది. ఈ రెండు విభిన్న సెటిల్మెంట్లను ప్రకారం లాండ్ రెవిన్యూ విధానం జరిగింది. ఈ రెండు పద్ధతులను క్రోడీకరిస్తూ అదే సెటిల్మెంటు పోగిస్తున్నాము. ఈ మధ్య తెలంగాణాలోకూడ అప్పుడప్పుడు కొన్ని రివిజన్సు—కొన్నిచోట్ల ఎస్టాబ్లిష్మెంటు చేశాము. బాంబే

సిస్టమ్‌లోవున్న రూల్సు, జి. ఒ. లు టాక్సేషను విధానం ఇక్కడ అమలులో వుంది. మదరాసులో వున్న పద్ధతి ప్రకారం లాండ్ రెవిన్యూ వున్న భాగాన్ని —పీటిని పెంచాలన్నప్పుడు ఏవిధంగా పెంచాలనే విషయంలో ఆయారూల్సులో ఏవిధంగా పెంచాలని చెప్పారో వాటికి కాలదోషం పట్టింది. వాటిని అనుసరించడం లేదు. వారు చూపించిన స్టాట్యూటరీ పరిమితులలో యీవాడు మనం చదవడం లేదు. బేస్ అనేవారీ, తరం బేసిస్ పట్టుకొని సాగుతున్నాము కాని మిగతా పద్ధతులు-ప్రొవిజన్సు, లాండ్ రెవిన్యూ సిస్టం రెగ్యులేట్ చేయడంలో వదలుకుంటున్నాము. 80 సంవత్సరాలు అయిపోయింది. ధరలు పెరిగాయి కాబట్టి వంద శాతం పన్నులు పెంచుతున్నాము. తెలంగాణా-ఆంధ్ర పన్నులు సమన్వయం చేయాలి కాబట్టి ఇక్కడ 80 రెట్లు అని, అక్కడ 100 రెట్లు అని ఆర్బిట్రరీగా యిష్టం వచ్చినట్లు, ఊహించుకొని పోతున్నాము కాని సెటిల్మెంట్సు గురించి ఆక్టుగాని, ల్సూరూ గాని. బోర్డు స్టాండింగు ఆర్డరులుగాని-థరో రివిజన్స్‌లో వుండి చేస్తున్నాము అంటే అట్లకాకి, యిష్టం వచ్చినట్లు చేస్తున్నాము. పర్‌ఫక్ట్‌గా లీగల్‌గా ఎప్పుడు వుంటుందంటే రీసెటిల్మెంటుగాని-యిరిగేషన్ సోర్సులమట్టి గాని చేసినట్లయితే ఆ పరిమితులలో పన్నులు పెంచినప్పుడే వుంటుంది. There would have been justification based on rational for the enactment of this legislation. యీ క్లాజు సేవ్ చేసుకోడానికి, అబండెంట్ కాషనుగా పెట్టారు గాని The only rationale we have is the basis, that basis which was given by Bombay system on that side and Madras system on this side. The other rationales have nothing to do with the object. The object is to have equality, near parity. This will never be appreciated as a good piece of legislation. It would be criticised as a bad piece of law for which the Legislature is responsible. I therefore request you, this is not a befitting piece of legislation, for this august House.

Mr. Speaker:— If you want the Government to undertake a perfect piece of legislation, as suggested by you, I think we have to undertake resettlement.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రాజ్యాంగం వచ్చినతరువాత అంతకు ముందు ఉన్న శాసనాలు ఒకవిధంగా రద్దు అయినవి. అవన్నీ adaptation జరుగకపోతే పోయినట్లే లెక్క— ఆంధ్ర వీరియాకు మద్రాసుకు పంబంధించి, 1902 లో ఒక resolution ను కేంద్రప్రభుత్వం చేస్తే మద్రాసులో దానిపై Board of Revenue వారు assessment చేసుకుని వారి ఇష్టంవచ్చినట్లు చేసుకున్నారు. అది పూర్తిగా executive order కూడా కాదు. Board standing order తో నడుస్తోంది. Independence వచ్చిన తరువాత వాటిని ratify చేసే Act చేస్తే మనం question చేయడానికి లేదు. ఎవరు question చేశారు అంటారు. ఇదివరలో ఈ విషయం విశ్వనాధంగారు raise చేశారు. హైకోర్టులో ఈ సమస్య ఆలోచించారు. వారు వేసిన పాయింట్సు ఈ point ఒకటి కాబోవడంవల్ల discuss చేసి, అనుమానంగా ఉంది ఆఖరివరకు వెళ్ళి verdict చెప్పకుండా purview లో లేదు అన్నారు. సుప్రీంకోర్టుకూడా అదే

చెప్పింది. మన శాసనసభ ఇదివరకు లేనివాటిని ప్రక్క క్లాజులో పెట్టి వాటిని ratify చేస్తున్నాము అనడం న్యాయం అవుతుందా? Constitution ను గౌరవించినట్లు అవుతుందా? High Court. Supreme Court observations ను గౌరవించినట్లు అవుతుందా? ఇదివరకు ఉన్న Act ఈ ప్రకారంగా ఉంది, మేము చేస్తున్నామంటే సరిపోతుందా? మనం చేసినబిల్లుకు ambiguity మీద ఆధారపడ్డాము. Enhance చేసాము అంటూ మొదటినుంచి validation ఇస్తున్నాము అనడం రాజ్యాంగాన్ని గౌరవించినట్లు కాదేమో అని అభిప్రాయ పడుతున్నాను.

(శ్రీ) వి. బి. రాజు :—Constitution ను గౌరవించడమనే విషయం ఇందులో fit in కాదు. Doubts ఎందుకు వచ్చాయో చెప్పడానికి మరల repeat చేయవలసిన అవసరం లేదు. అందరికి తెలిసిన విషయమే. Statute, law లేదు అక్కడ. ఎన్నోవందల సంవత్సరాలుగా ఒక పద్ధతి జరుగుతోంది. రాజ్యాంగంక్రింద వచ్చిన తరువాత ఆ ప్రాంతం కాని ఈ ప్రాంతం కాని దానికి ఒక స్వరూపం ఇచ్చి ఒక law pass చేయలేదు. ఎన్నోవందల సంవత్సరాలుగా జరిగిన దానిని legalize చేయాలికదా, అంటే ఒక శాసనం చేసే చేయాలికదా.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Illegal అనడంలేదు; unconstitutional అంటున్నాం.

(శ్రీ) వి.బి. రాజు :—Unconstitutional కాదు. ఎన్నో మనదృష్టిని ఆకర్షించకుండా ఉండిపోతాయి. మన దృష్టికి వచ్చినప్పుడు దానికి constitutional and legal shape ఇవ్వాలి. మనది written constitution కామాకో, ఫుల్‌స్టాపుకో ఎవరైనా కోర్టుకు పోవచ్చును. వారు అన్యాయంగా ఏ law లేకుండా ఇన్ని వందలు సంవత్సరాలుగా పన్ను వసూలుచేస్తూ వచ్చారు, మీకు అధికారం లేదు అని పదే పదే బల్లగుద్ది చెబుతున్నారు. అందువల్ల 20 సంవత్సరాలుగా legal గా constitutional గా వసూలుచేస్తామని చెప్పవలసిన అవసరం ఉన్నది. ముందు విషయం అట్లా వుంచండి. వెనుక జరిగిన కార్యక్రమం విషయంలో చెప్పాలికదా. 17th Amendment to the Constitution విషయం వచ్చినపుడు సుప్రింకోర్టువారు ఏమి చేసారు— వెనుక జరిగింది అంతా సక్రమంగా జరిగింది అమకుని ముందుజరిగేది జరుగకూడదు అన్నారు. జరిగింది validate చేయాలనేది ముఖ్యమైన ఉద్దేశం. ఈ క్లాజు ఉండడంవల్ల రాజ్యాంగాన్ని కాని సభను కాని అగౌరవం చేయడంలేదు. This is a declaratory clause intended to remove certain doubts. అంతకంటె ఏమీలేదు. Government as a responsible institution has to take precaution about everything; and therefore, it is taking a precaution and incorporating this clause.

Mr. Speaker :—The question is :

"Delete Clause 13".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

" In sub-clause (I) of Clause I3, delete the words 'and shall be deemed always to have had', and also the words 'and all land revenue levied and collected shall be deemed to have been and collected by the Government under the authority of law"

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

" That Clause 13 do stand part of the Bill".

The motion was adopted.

Clause 13 was added of the Bill.

CLAUSE 14.

Sri G. Latchanna ;—I beg to move :

"Delete Clause 14".

Mr. Speaker :—Amendment moved.

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move :

" Delete Clause 14"

Mr. Speaker ;—Amendment moved.

Sri G. Sivaiah :—I beg to move :

" In clause 14 for the words ' shall not be ', substitute the words 'may be'.

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ) బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఈ బిల్లులోని మొత్తం క్లాజులలో ఈ క్లాజు 14 most reactionary clause. ఏమైనా అక్రమం జరిగితే, assessment ఎక్కువకాని తక్కువకాని వేస్తే మున్సఫ్ కోర్టుకో జిల్లా కోర్టుకో పోవడానికి అవకాశం లేకుండా బిల్లులో క్లాజు పెడితే న్యాయం ఎక్కడ జరుగుతుంది ? ప్రతి రైతు writ వేసి హైకోర్టుకు రావాలంటే ఎంత ఖర్చు అవుతుందో మనకు తెలుసు, Rates fixation లో కోర్టులకు jurisdiction లేకుండా చేస్తున్నారు, ఇది అన్యాయం. దానిని delete చేయడానికైనా ఒప్పుకుంటారా ? The clause reads : "The rates of additional land revenue or of the land revenue levied in accordance with the provisions of this Act shall not be questioned in any court of law".

(శ్రీ) వి. వి. రాజు :—ఇది అంతా రైతుల క్షేమం కోసమే చేస్తున్నారు.

Sri G. Sivayya :—You know very well, Sir, that judiciary is one of the three wings of the State; and, in a democracy, for the legislature to try to curb the powers of the judiciary is very bad.

Mr. Speaker :—They are trying to curb the right of the citizen, sfor the rates of additional land revenue or of the land revenue levied hall not be questioned in any court of law.

Sri G. Sivayya :—The judiciary safeguads the individual's rights as against those of the State. The Legislature is not making a good law here. It may not be good for us to curb the individual's rights by means of this clause. I therefore oppose it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Act చేస్తూ దాని క్రింద relief కు కోర్టు లకు వెళ్లకుండా bar చేస్తే కోర్టులను ఎత్తివేస్తే సరిపోతుంది. వాటికి ఖర్చు ఎందుకు ?

శ్రీ టి. నాగిరెడ్డి :—మంత్రి వర్గానికి చాలా భయాలు పట్టుకున్నట్లున్నాయి, కోర్టుకు పోతే ఏమై పోతుందో : అందుచేత కోర్టుకు పోనీయకుండా- దీనికి వద్దకి ఏమిటి ? చాలా చిన్న క్లాజు పెట్టారు, ఎవరైనా ఈ బిల్లు క్రింద నూటికి నూరుపాళ్లు శిస్తు పెంచ్చించడం తప్పు అనుకుంటే ప్రభుత్వం వారికి తాము న్యాయం చేస్తున్నామని నమ్మకం ఉంటే కోర్టుకు వెళ్లడానికి వారికి అభ్యంతరం ఎందుకు ? నేను అన్యాయం అనుకుంటాను, 75% dry land కు 100% మాగాణికి గ్రుడ్డిగా పెంచేసారు, అని అనుకుంటాను, The rates of additional land revenue or of the land revenue levied in accordance with the provisions of this Act shall not be questioned in any Court of law. నేను దీనిపై కోర్టుకు పోతాను అంటే నువ్వు పోవడానికి వీలులేదు, నేను చెప్పినదే న్యాయం అంటే ఎట్లా ? Additional land revenue rates..75% dry rate. 100%..నాకు కోర్టుల మీద పెద్ద నమ్మకం లేదు అనుకోండి. But I do not think there is any reason, rhyme or anything behind it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కాన్స్టిట్యూషనులో శాసనసభలో చర్చలుగాని ప్రొవిజను మీద గాని కోర్టుకు వెళ్లకూడదని ఉంది. తమకు గుర్తు వుందనుకుంటాను. కర్నూలులో 500 రూపాయలు మంత్రుల జీతాలు యివ్వాలని తీర్మానం పాసయింది. దాని మీద కోర్టుకు వెళ్లాగు. గవర్నమెంటు యేమి స్లీడు, చేశారంటే కాన్స్టిట్యూషనులో ఉన్న ప్రొవిజను ప్రకారం ముట్టుకొనడానికి వీలులేదని అన్నారు. అప్పుడు మనం మదరాసు హైకోర్టులో ఉన్నాము మాకు తప్పు లేదనడం తప్పు అని అడ్మిట్టు చేసుకొని మాకు లేదని ఒప్పుకోమని చర్చ చేసే అధికారం ఉందని మెరిట్సుమీద యేదో చేశారనుకోండి. దానిలో ఉన్నవన్నటికి హక్కు ఉందని చెప్పినారు. అందుచేత అసంగతి జ్ఞాపకం ఉంచుకోకుండా చేస్తే తరువాత అభాసు అవడం జరుగుతుంది. కాన్స్టిట్యూషనులో ఉన్నదానికే కోర్టులో ఆవిధముగా అయితే అసెంబ్లీలో జరిగిన దానికి కోర్టుకు తీసుకుని వెళ్లితే చెల్లుతుందా ?

శ్రీ ని. బి. రాజు :—అది మనం ప్రత్యేకంగా యీ బిల్లు ఒకదానిలో పెట్టడం జరిగింది. అవలు టాక్సేషను సెజ్లేషను అన్నింటిలో ఉంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—అన్నింటిలోనూ తప్పే.

శ్రీ వి. వి. రాజు :—తప్పయితే చూద్దాము. యే. పి. జనరలు సేల్సు టాక్సు ఆక్టులోనూ ఇండియను యివ్వం టాక్సు ఆక్టులోనూ, మదరాసు జనరలు

సేల్సుటాక్సు ఆక్టులోనూ యీ క్లాజు పెట్టడం జరిగింది. టాక్సుకు సంబంధించి వివాదాలలో యింప్లిమెంటేషనులో యేదయినా పొరపాటు ఉంటే కోర్టుకు పోవడానికి యెప్పుడు అవకాశం ఉంది. దాని విషయం చదువుతున్నాను. It was observed by the Privy Council : It is settled law that the exclusion of the jurisdiction of civil courts is not to be readily inferred but the such exclusion must either be explicitly expressed or clearly implied. It is also well settled that even if jurisdiction is so excluded, civil courts have the jurisdiction to examine into cases where the provisions of the Acts have not been complied with or the statutory tribunal has not acted in conformity with the fundamental principles of juridical procedure.

యేదయినా లీగలు ప్రొసీజరులో గాని జూరిడిక్షలుగా ప్రొసీజరు అడాప్టు కాకుండా ఆక్టు యింప్లిమెంటు, చేసేటప్పుడు పొరపాటు జరిగితే జూరిస్డిక్షను ఉంది. రిట్ జూరిస్డిక్షను యెప్పుడూ ఉంది. టాక్సు లెవీ చేయగానే రెమిడీ కావలి కదా ? నోటీసు యివ్వగానే దానిమీద ఆబ్జెక్షన్లు ఉంది వెంటనే కౌంటరు చెప్పుకోవచ్చు, దాని మీద కలెక్టరుకు ఆఫీలు ఉంది. రివిన్యూ బోర్డుకి ఆప్పీలు ఉంది. రెమిడియలు మెజర్సు ఉన్నాయి. ఇన్ని ప్రొవైడు చేస్తున్నప్పుడు మళ్లీ కోర్టు మీద రివెన్యూలాలో యింప్లిమేషన్సు గురించి కోర్టుమీద పెటిషనేఆర్డర్సు తెచ్చి వకీళ్ల ఫీజుతో వేద రైతులను కోర్టుకు రచ్చకెక్కించాలనా వారి ఉద్దేశ్యము? హైదరాబాదు లాండు రెవిన్యూ ఆక్టు చూడండి. కోర్టుకు వెళ్లే వసతి కావాలని వకీళ్లు కోరినారు. కాని యెగ్జిక్యూటివు అథారిటీ సమ్మరీ డిస్పోజలు చేయవచ్చు నని పెట్టినందువల్ల త్వరగా పని జరిగింది. లేకపోతే మీదవారికి, భూమి దొరికేదా ? కోర్టుకు భాగ్యవంతుడే పోతాడు. వేదవాడు పోడు. అమషఫరంగా వేదవానిని యెందుకు కోర్టుకు యీడ్వడం? జూరిస్డిక్షనులో లీగాలిటీ విషయంలో కానిస్టిట్యూషనుకు విరుద్ధముగా పోతే కోర్టుకు వెళ్లడానికి యెప్పుడూ ఉంది. కాని టాక్సు విషయంలో 60 అతుల పట్టాదారులను కోర్టుకీడ్వడం యెందుకు ?

(శ్రీ టి. నాగిరెడ్డి :—వారు చెప్పింది యేమిటంటే కలెక్టర్వున్నారు. I agree. An appeal lies to them. రివిన్యూ బోర్డు ఉంది. ఇంకొక ఆఫీలు బహుశా గవర్నమెంటుకు పోవచ్చు. All this forms part and parcel of the general thing known as Government. ఆంధ్రాన్ గవర్నమెంటు లేకపోతే యెట్లా ? It must be an independent authority which is capable of judging the whole thing in an independent manner, not in the Governmentmental way of thinking. దానికి గాను కోర్టుకు పోతారు. కోర్టుకు పోవడానికి వాళ్ళు ఉండాలి. Not otherwise. రిట్టు వేయడానికి అధికారం ఉందని యెవరికి తెలియదు ? వారికే అధికారం ఉంటే రిట్టుకు కూడా పోవడానికి వీలులేదని ప్రాసిఉండేవారు. But you do not have that authority. Otherwise, you would have done it.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు 21వ ఆర్టికలులో యేముందంటే.

(1) The validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure.
అంతా బారు చేశారు. దానిని హైకోర్టువారు యింటరు కావడానికి హక్కు ఉందన్నారు. మనం చేస్తున్నదేమిటంటే.

"The rates of additional land revenue or of the land revenue levied in accordance with the provisions of this Act, shall not be questioned in any court of law".
లెజిస్లేచరుకే లేకపోతే ప్రస్తుతం బిల్లుకి యెట్లా ఉంటుంది? ఇటువంటి క్లాజు పెట్టి కోర్టులో అభాసు కావడం మంచిది కాదని మంత్రిగారికి గుర్తుచేస్తున్నాను.

Sri V. B. Raju :—This clause is not ultra vires of the Constitution. This clause is perfectly within the provisions of the Constitution, and the Legislature can enact such a clause in this Bill because it has the competence to do so. The legislative authority of this House cannot be questioned on this ground.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— యే ఆర్టికలు కిందన? Under which article are we empowered?

Sri V. B. Raju:—The very life nerve is the supreme competence of the Legislature

Sri T. Nagi Reddy :—To stop any one from going to a court of law.

Mr. Speaker :—Now I shall put the amendments to vote :

"Delete Clause 14"

The amendment was declared negatived.

Sri B. Ratnasabhapathi pressed for a Division.

The House divided :

Ayes 20, Noes 70

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"In Clause 14, for the words "shall not be", substitute the words "may be"".

The amendment was negatived.

Mr. Speaker ;—The question is :

"That Clause 14 do stand part of the Bill".

The motion was declared adopted.

Sri T. Nagi Reddy pressed for a division.

The House divided :

Ayes-77 Noes——20

The motion was adopted.

Clause 14 was added to the Bill

CLAUSE 15.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move ;

" Delete sub-clause (1) (b) of Clause 15".

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :— Cancel or vary such exemption,reduction or other modification అన్నప్పుడు ఏ ఉద్దేశ్యముతో ప్రాశారో అర్థములో కాదు,

(శ్రీ) వి. బి. రాజు :— అధ్యక్షా, ఇందులో పెద్ద Policy matter ఏమీ లేదు. ఇది exemption clause దీనికి అభ్యంతరం ఉండకూడదు. 15 (1) (a) లో grant exemption make a reducion వగైరా వగైరా (b) లో cancel or vary such exemption ఈ exemption ఇవ్వడములో ఈ పవరును గవర్నమెంటు తన చేతుల్లో వుంచుకొనకుండా క్రిందివారు ఏది చేస్తే అది వెళ్లి పోవాలంటే అది కాస్త loose administration అయిపోతుంది. కేవలం గవర్నమెంటు ఈ పవరును తన చేతులో వుంచుకొనడము కోసము పెట్టుకొన్న ప్రొవిజన్ గాని పై purpose ని nullify చేయడముకోసము కాదు. Grant exemption అని positive గా చెబుతున్నాను. Cancel or vary such exemption, reduction or other modification. ఈ పవరును గవర్నమెంటును చేతులలో వుంచుకోవద్దని అంటారా. ఏదైన పొరపాటు జరిగితే గవర్నమెంటు interfere అయి rectify చేయడానికి అవకాశము వుంటుంది.

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :— అధ్యక్షా, అదవపు భూమి శిస్తు చట్టమును తీసుకుని వచ్చినపుడు కొన్నింటిని exempt చేయడానికి గవర్నమెంటు తనచేతుల్లో కొంత అధికారము పెట్టుకొన్నది. ప్రభుత్వము ఎవరికి చేసినది అంటే తమ యొక్క పార్టీలోవుండి ఆటా ఇటా ఏ గ్రూపులోకి పోతారా అని అనుకొన్నప్పుడు వారికి exemption ఇచ్చారు. అలాంటిది లేకుండా చూడాలని వామనవి.

(శ్రీ) వి. బి. రాజు :— వారి పార్టీ అధికారములోకి వస్తేనో, Law ఏదేది శాశ్వతముగా చేస్తామో, కాని ఒక పార్టీ కోసము చేస్తామా ? ఒక గవర్నమెంటు కోసము చేస్తామా ?

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :— అది చేశారని జ్ఞాపకము చేస్తున్నాను.

(శ్రీ) టి. వాగిరెడ్డి :— మా పార్టీ గవర్నమెంటు వస్తే ఇంత అధికారమును మీసుకుని బాధపడము.

(శ్రీ) వి. బి. రాజు :— Classeless society కాస్తా Landless society చేస్తారు.

Sri T. Nagi Reddy :— Not that I am opposing this clause, but then I would like to state that I am not generally in favour of such omnibus power into the hands of the Government. దీని వల్ల గవర్న్ మెంటు తలకు మించిన భారాన్ని నెత్తిన వేసుకొంటున్నదేమో అని నా భావము. ఈ క్లాజు రావడానికి మేముకూడ కొంత కారణము. ఎన్నో concessions అడుగుతూవస్తే ప్రతి చోట దానికి ఒక ప్రొవిజను చేర్చడము సాధ్యము కాక, for various reasons, legally అడ్డము వచ్చియో ఇంకొంటి అడ్డము వచ్చియో అక్కడ చేర్చడానికి వీలులేక omni bus clauseఒకటి పెట్టి ఇంతవరకు announce చేసిన exemptions అన్నీ ఈ క్లాజుద్వారా ఇవ్వడానికి వీలుగా సెలక్టు కమిటీలో దీనిని ప్రభుత్వము propose చేసినది. It was in the process ofdiscussions in the Select Committee that this Cluase came to be formed and it came to be included in the Bill. The greatest danger with such a clause as this is that it leads to certain influences on the Government. దానినుంచి ప్రభుస్వము బయటపడగల్గిన శక్తివుంటే మంచిది. ఎన్నో powerful Influences అన్నివైపులనుంచి వచ్చి ప్రభుత్వాన్ని చుట్టివేస్తాయి.

(a) Grant exemption, make a reduction in the rate or order other modification,not involving an enhance mnnt in the rate of land revenue or adidtional land ravenue payable

(i) by any pattadar or class of pattadars;

(ii) in respect of any land or class of lands held by such pattadar or class of pattadars; and

(b) cancel or vary such exemption, reduction or other modification.

It is a huge power that the Government is taking by means of this Clause, into its hands. తెలంగాణాలో 31 రూపాయలు అయినది. అవంతపురంలో 25 రూపాయలు అయినది. పెరిగినది . అని ఆంటూ ఉంటే పెరగకుండా చేయడానికి చట్టములో అధికారము లేదు. కనుక ఆ అధికారమును వారికిస్తే సరిదిద్దుతాము అన్నారు. గవర్న్ మెంటుకు అధికారమువుంటే executive orders ద్వారా చేయగలుగుతాము. అని ఒక opinion express చేసినందువల్ల ఈ క్లాజు దీనిలో incorporate చేయడము జరిగింది. దీనిని జాగ్రత్తగా ఆమలు జరపవలసిన అవసరము వుంది నేడు ప్రభుత్వము దృష్టిలో పెట్టుకోవాలి. సొంత చీలలో వున్న వారము కాబట్టి రకరకాల influences తీసుకురాకుండానికి వీలుంటుంది. సెలక్టుకమిటీలో ఇచ్చిన హామీలను ఎక్కడ reiterate చేసిన హామీలను దృష్టిలో పెట్టుకొని అమలు జరపడానికి శాయశక్తులా ప్రయత్నము చేయాలి. ఏ రకమైన వత్తిడులకు లోబడకుండా జాగ్రత్త పడటానికి వెంటనే చేయడము మంచిదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :— Please see that it is not misused.

(శ్రీ) వి. వి. రాజు :—ఈ క్లాజు ద్వారా గవర్న్ మెంటు తీసుకున్న పవరు misuse అవుతుందేమో అనే భయాన్ని వెలిబుచ్చారు. 15 (1) (a), లో grant

exemption, make a reduction in the rate or order other modification not involving an enhancment in the rate not invoving an enhanament in the rate, that is the greatest safe guard. ఏమార్పు తీసుకొని వచ్చినాసరే తగ్గించుకొని ఎక్కువ చేయడానికి వీలులేదు. గవర్న్మెంటు ఒకవేళ favour చూపిస్తుందనుకుందాము. cancellation లో ఏమి favour చూపించ గలుగుతుంది ?

శ్రీ టి. నాగిరెడ్డి: —కొంతమందికి తగ్గించి, కొంతమందికి తగ్గించక పోవచ్చుకదా.

శ్రీ వి.బి. రాజు:-క్రింద వున్న ఆఫీసరు తగ్గించి proposals పంపించారు. అప్పీలు వచ్చిందనుకోండి వస్తే ఏదైన గవర్న్మెంటు.అన్యాయము చేస్తే వున్నది వుంచుతుంది కాని ఎక్కువ చేయడము అనేది లేదు. పెంచడానికి గవర్న్మెంటు అధికారమును తీసుకొనడములేదు. Not involving on enhancement అనేది greatest safequard for the pattadars. Favour చూపిస్తారు అని గోపాల కృష్ణయ్య గారు అంటున్నారు. Cancellation లో favour ఏమి వుంది క్రింది వారు తగ్గించిన దానిని cancl చేయడము అంటే ఇంకా అన్యాయము చేసినట్లు అవుతుంది. అన్యాయముచేసే దానికి దీనివల్ల ప్రభుత్వానికి అధికారము వస్తున్నది అంటే అర్థము చేసుకుంటాను కాని favour చేయడానికి గవర్న్మెంటుకు అధికారములేదు. అన్యాయము కూడ ఎంతవరకు చేయగలుగుతుంది. It cannot enhance. Its hands are tied.

Mr. Speaker:—I shall put the amendment to vote.

The question is :

"Delete sub-clause (1) (b) of Clause 15".

The amendment was negatived.

Mr. Speaker:—The question is :

"That Clause 15 do stand part of the Bill".

The motion was adopted.

Clause 15 was added to the Bill.

CLAUSE 16.

Mr. Speaker :—The question is:

"That Clause 16 do stand part of the Bill".

The motion was adopted.

Clause 16 was added to the Bill.

CLAUSE 17.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

"Delete sub-clause (2) of Clause 17".

Mr. Speaker : Amendment moved.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—సర్చార్జి యాక్టును రద్దు చేయకుండా వుంచితే.....

(శ్రీ) వి. బి. రాజు:—ఇది సర్చార్జి యాక్టు కాదు. చచ్చి పోయిన యాక్టును లా ద్వారా బతికించమంటే వీలులేదు కదా.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇక్కడ తప్పు పడింది. నేను మనవి చేసింది (1) (సి) లాండ్ రెవెన్యూ సర్ చార్జ్ యాక్టును రద్దు చేయవద్దని.

మిస్టర్ స్పీకర్:—ఆంధ్రప్రదేశ్ లాండ్ రెవెన్యూ సర్చార్జి రిపీల్ చేయ వద్దంటారా ?

Sri Vavilala Gopalakrishnaih:—Yes sir.

Mr. Speaker:—why.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—అప్పుడు కామ్‌చార్జి పద్ధతి వస్తుంది.

(శ్రీ) వి. బి. రాజు:—రిజి లో టెక్నికల్‌గా యాక్టు కొట్టివేయబడ్డా ఆ స్పిరిట్‌ను మైన్‌టైన్ చేస్తున్నాము. అప్పుడు ఏదో నిర్ణయం తీసుకొన్నారు. ఇవన్నీ తీసి ఒక కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ తీసుకువచ్చి ఇన్ని యాక్ట్స్ లేకుండా కమర్షియల్ యాక్ట్స్, కామ్‌క్రాప్స్ యాక్టు లేకుండా... .... రాజేశ్వరరావుగారు కూడా జనరల్ డిబేటులో ఎలిమెంట్ ఆఫ్ ప్రోగ్రెషన్ లేదు అన్నారు పైవారికి పన్ను వేసి చూద్దాం, వారి మీద ఎంత భారం పడుతుంది ? క్రింది వారికి తగ్గించినా ఇంకా క్రిందివారిమీద భారం పడుతుంది పడుతుందిఅనిలచ్చన్నగారు,రత్న సభాపతిగారు గోల పెడుతున్నారు. ఇంకా సర్చార్జి యాక్టు పెట్టి పన్నులు వేస్తే కొంప ముంచుతున్నారని ప్రచారం చేస్తారు. కనుక ఇది పాలిటికల్‌గా మంచిది కాదు, పైనాన్షియల్‌గా మంచిదికాదు. తరువాత చూసుకోవచ్చు.

(శ్రీ) వి. రత్నసభాపతి:—సర్చార్జి యాక్టు ఎప్పుడు వుంచమంటున్నామంటే ఈ ఎడిమనల్ లాండ్ రెవెన్యూ వేయకపోతే, అప్పుడు సర్చార్జి యాక్టు వికమ్స్ మీనింగ్‌ఫుల్.

(శ్రీ) వి. బి. రాజు:—చెప్పారు, బాగుంది, ఒప్పుకొన్నాము కదా.

(శ్రీ) పి. హెచ్. రాజేశ్వరరావు:—సర్చార్జి యాక్టు వుంచమని గోపాల కృష్ణయ్య గారు సవరణ పెట్టినా, మేము బలపరుస్తున్నా అది సింబాలిక్‌గా, ఈ బిల్లు జనరల్ డిస్కషన్‌లోనూ, సెలక్ట్ కమిటీలోనూ చెప్పాము. ఈ క్వేషన్ పద్ధతిలో మీరు పెద్ద రాడికల్ అవరేషన్ తీసుకురాలేదు, క్వేషన్ మార్చలేదు, పెట్రోల్ మెంట్ చేయలేదు. కొన్ని మినహాయింపులు ఇప్పామన్నారు కాని ఇస్తారో లేదో స్పష్టంగా లేదు. ఈ సవరణ ద్వారా మేము ప్రభుత్వముపై వత్తిడి తెచ్చేందుకే ప్రయత్నం చేసినట్లు మీరు అనుకోవలసిన కోటి రూపాయలే కాదు, రెండు కోట్లే కాదు. వాళ్ళు కోట్లు సంపాదించుకోండి తప్పకుండా

వస్తుంది. ఇటువంటి టాక్సేషన్ పద్ధతిలో మేము సర్చార్జి పద్ధతి వైన పన్ను వేయటానికి తయారుగా వున్నామని లచ్చన్నగారు. రత్నసభాపతిగారు, నాగిరెడ్డిగారు, నాతో ఏకీభవించి సవరణ పెట్టి ఆమోదించడానికి తయారుగావుంటే సోపతిన్లు చెప్పే మంత్రులు ఈ సర్చార్జి పద్ధతిని చూస్తాం, చేస్తాం అని చెప్పి దాటవిడిచి ఇప్పుడు పన్నులు పెంచుతారనే అర్గ్యుమెంటు చెబుతున్నారే ఇది నిజంగా ప్రభుత్వపక్షం పూర్తిగా విఫలత చెందినదనిచెప్పి ఈ ప్రిన్సిపల్‌ను తీసుకురావడం కోరకు ఈ సవరణ తీసుకు వచ్చాము.

శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య:— మేము చెప్పిందేమిటంటే కరాచి రిజల్యూషన్‌లో ఏమి వున్నదో ఆ ప్రోగ్రెషన్ తీసుకురండి. ఎగ్జెమ్షన్స్ తీసుకురండి అని. వారు కొద్దిగా ఎలుకను చూపించి పనుగ అనుకోమన్నట్లు ఎగ్జెమ్షన్స్ ఇచ్చామని చెబుతున్నారు. మీరు యాక్ట్సు అన్నీ రద్దు అయినవి అంటారా లేదా? మేము రద్దు అయ్యాయి అని అన్నాము. వున్నాయని వారు అంటున్నారు ఇది వున్నదో లేదో కోర్టుకు వెడితే తెలుస్తుంది. హైద్రాబాదు స్టేటులో ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్ వేశారు. టాక్సేషన్ ఎంక్వయిరి కమీషన్ జాన్ మత్తాయ్ రిపోర్టులో కూడ అన్ని స్టేట్స్‌లో ప్రోగ్రెసివ్ టాక్సేషన్ రావాలి. బేసిస్ అఫ్ టాక్సేషను ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌కు వుండాలి అని చెప్పారు. దాని మీద వేశారు. ఆంధ్రస్టేటులో ప్రారంభించారు. అది ఇక్కడకు వచ్చేవరికి కొంత ఎన్‌హాన్స్‌చేసి ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి చేశారు. ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్ టాక్సు తీసేసి, ఇది తీసేసి ఇంకా యాక్టు తీసుకువచ్చారు. ఆ వ్యాసు మేము అడిగింది మీరు ఎందుకు తీసేస్తున్నారు. పెద్దవారి మీద వేయడం ఇష్టంలేకనా? ఏదైనా బేస్ తీసుకొందామంటే కష్టం అవుతుంది యాజ్ ఇట్ ఈజ్‌గా మనీ మీద ఆధారపడితే బాధ లేకుండా పోతుందని చెప్పాము. మీరు మనీ మీద అధారపడుతున్నామంటే ఈ భూమి మీద ఇంత పన్ను వస్తున్నది. ఈ పన్ను 100,200,300, రూపాయలు వస్తుంది అంటే 100 రూపాయలు ఎగ్జెమ్టు చేయండి. 200 వాడిమీద పావలా వేయండి, 250 వాటిమీద అర్ధ రూపాయి వేయండి. 500 వాడిమీద రూపాయి వేయండి ఎడిషనల్‌గా వస్తుంది అవి మేము చెప్పి వ బేసిస్ ఏమిటంటే బీదవారి మీద వేయవద్దు, బరువు మోసేవాడి మీద వేయండి. రెండింటికి కావలసిన ప్రతిపాదిక దీనితో వుంది రాజేశ్వరరావుగారు చెప్పినట్లు సింబాలిక్ అవుతుంది. ఇప్పుడున్న కాంటెక్స్టులో సింబాలిక్ కావచ్చు. అసలు ప్రభుత్వం పెద్దవాడికి వేయటానికి సంపిదంగా వున్నదా అని. నేను మొట్ట మొదటే అప్పోజిషను అంతా కలసి జాయింట్ స్టేటుమెంటు తయారుచేసిందని కావచ్చుతో మనవి చేశాను. అదే కారణంతో చెప్పాము. అసలు గవర్నమెంటు దొక్కి పాతిని ధనవంతుల మీద, పెద్ద భూస్వాముల మీద పన్ను ప్రోగ్రెసివ్‌గా వేయడం వున్నదా లేదా అనేదానికి ఇది ఉదాహరణ అని మనవిచేస్తున్నాము.

శ్రీ టి. హాగిరెడ్డి:— అధ్యక్షా, దీని గురించి కొద్దిగా పెలక్టు కమిటీలో చర్చ జరిగింది. ఆ విషయం తీరిగి మరోసారి మంత్రిగారి దృష్టికి తీసుకొనిపోవడం చట్ట అవసరం అవలు ప్రభుత్వంవారుఎప్పుడు మాట్లాడవా, ఎప్పుడు [illegible]

